25-8Pg1exHMNWJQE.qxd OK:25-8Pg1exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

మిస్ యూనివర్స్ ఇండియా కజియా లిజ్‌మెజో
కేంద్ర కేబినెట్ ప్రక్షాళనకు ముహూర్తం ఖరారు
5లో

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

25-8-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 206 పేజీలు: 16 వెల: 6.50

# ఆన్‌లైన్ సేవలు ఇక సులభతరం

## ప్రభుత్వ శాఖల్లో సమర్థత, నాణ్యత
## సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కోసం డేటా ఇంటిగ్రేషన్
## డెంగ్యూ, మలేరియా నివారణకు హాట్‌స్పాట్ల గుర్తింపు
## ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు



సోమవారం సచివాలయంలో జరిగిన ఆర్టీజీఎస్ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,, ఆగస్ట్ 24, ప్రభాతవార్తప్రతినిధి:** ఏ ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే పని లేకుండా సేవలు అందించాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కృత్రిమ మేధ(ఎఐ) అసిస్టెంట్, డిజి వెరిఫై, డేటా లేక్, బ్లాక్ చెయిన్.. వంటి సాంకేతికతను వినియోగించుకుని ఆన్‌లైన్ సేవలు మరింత సులభతరం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా అందిస్తున్న 1,204 సేవలకు సంబంధించి డేటా ఎంట్రీ సమాచారాన్ని మరింత సంక్షిప్తం చేయాలన్నారు. సర్టిఫికేట్స్ అప్‌లోడ్ చేసే పని లేకుండా డేటా ఇంటిగ్రేషన్ జరగాలని సిఎం స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ సమీక్షలో వివిధ శాఖల పనితీరు, పురోగతి గురించి ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖలు మరింత సమర్థత పెంచుకోవాలని, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో పారదర్శకత ఉండాలన్నారు. ప్రతి అంశంపైన అధికార యంత్రాంగం శ్రద్ధ పెట్టాలన్నారు. మన ప్రభుత్వ ప్రజలకు సేవలను అత్యంత సులభతరంగా అందించాలనుకుంటున్నదన్నారు. ఈ విషయంలో ఎటువంటి నిర్వహణా లోపం ఉండకూడదన్నారు. ప్రజా ప్రయోజనాంశాలపై అత్యంత శ్రద్ధ చూపించాలన్నారు. మనం సేవలు అందించడంలో సంస్కరణలు తీసుకుని వచ్చాం, అవి సమర్ధవంతంగా ఉన్నాయనే సంతృప్తి ప్రజల్లో స్పష్టం కన్పించాలన్నారు.

**క్రాప్ అలర్ట్‌లపై పర్యవేక్షణ..**

ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో పంటల పరిస్థితిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈసారి వ్యవసాయ దిగుబడులు సాధారణం కన్నా 20 శాతం తగ్గే అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా కృష్ణా డెల్టాకు సెప్టెంబర్ నెలాఖరు వరకు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు అందించగలమని చెప్పారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు సమృద్ధిగా నీరందించేలా చూడాలని సిఎం ఆదేశించారు. ఇప్పటికే సాగు మొదలు పెట్టని చోట వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ప్రోత్సహించాలని నిర్దేశించారు. రైతులకు ఎప్పటికప్పుడు క్రాప్ అలర్ట్ పంపడంతో పాటు దానిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఇందుకోసం ఎపిటిఎస్ అనలిటిక్స్ కూడా వినియోగించుకుని... అవేర్‌తో సమ న్వయం చేసుకోవాలని సిఎం అన్నారు. మంచి >>2

## ఖరగ్‌పూర్ నుంచి అమరావతి దాకా..
# గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కారిడార్

**విజయవాడ, ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి తూర్పు భారతదేశంతో రవాణా అనుసంధానాన్ని మరింత పటిష్ఠం చేసేలా పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి అమరావతి వరకు 1,107 కిలోమీటర్ల సుదీర్ఘ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ హైవేకు అనుమతినిచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి సిఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ చొరవతో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ఆమోదం లభించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీలకు ఎపి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో రాష్ట్రానికి అవసరమైన నేషనల్ హైవేలు, హైస్పీడ్ కారిడార్లు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలను తీసుకొస్తోంది. తాజాగా రాష్ట్రానికి మరో హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించి కీలక ముందడుగు పడింది. ఉత్తరాంధ్ర నుంచి అమరావతిని కనెక్ట్ చేసేలా.. పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ టు అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నాలుగు లైన్ల హైస్పీడ్ కారిడార్ అలైన్‌మెంట్‌కు కేంద్రం నుంచి ఆమోదం వచ్చింది. నాలుగు రాష్ట్రాల్లో కలిపి ఈ కారిడార్ 1,107 కిలోమీటర్లు కాగా.. ఆంధ్రప్రదేశ్ పరిధిలో మొత్తం 457 కిలోమీటర్లు ఉంది. ఏపీలో అంచనా వ్యయం రూ.32 వేల కోట్లుగా ఉంది.. ఈ కారిడార్ గిరిజన ప్రాంతాలు, గోదావరి జిల్లాలు, అమరావతిని కనెక్ట్ చేయనుంది. ఏపీలోని 457 కిలోమీటర్ల నాలుగు వరుసల హైస్పీడ్ రోడ్ కారిడార్‌కు సంబంధించి.. సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గాన్ని మోర్త్ ( కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ) ఏఏసీ (అలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ) ఆమోదించింది. ఈ కారిడార్ పశ్చిమబెంగాల, జార్ఖండ్, ఒడిశా మీదుగా ఎపి వరకు ఉంటుంది. రాష్ట్రానికి సంబంధించిన అలైన్‌లెమంట్ విషయానికి వస్తే.. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, >>2



## మాజీ మంత్రి కారుమూరికి
# జ్యుడీషియల్ రిమాండ్
## చంచల్‌గూడ జైలుకు తరలింపు
### ఎపి లిక్కర్ స్కాం కేసు

**విజయవాడ.ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు హైదరాబాద్ కోర్టు 2 వారాలు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. కారుమూరిని ఇడి అధికారులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఎపి మద్యం రవాణా కుంభకోణంలో కారుమూరి నిందితుడిగా ఉన్నారు. నిన్న ఆయనను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్ నిమిత్తం హైదరాబాద్ కోర్టులో హాజరు పరిచారు. కారుమూరి నాగేశ్వర రావు రిమాండ్‌పై ఇరువర్గాల న్యాయవాదులు తమ వాదనలు న్యాయస్దానంలో విన్పించారు.. రెండు గంటలకుపైగా వాదనలు కొనసాగాయి. కారుమూరి రిమాండ్‌పై తీర్పును న్యాయమూర్తి రిజర్వ్ చేసినట్లు తొలుత ప్రకటించారు. ఈ రోజు సాయంత్రం కారుమూరికి రిమాండ్ విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ఆ వెంటనే కారుమూరి న్యాయవాది ఆయనకు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేసారు. న్యాయస్దానం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టవలసిఉంది. ఇక కోర్టు హాజరు పరిచే ముందు గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత కారుమూరిని ఇడి కోర్టులో హాజరు పరిచారు. అయితే ముందస్తు అరెస్టును ఊహించి మిత్రుడి ఇంట్లో తలదాచుకున్న కారుమూరి నాగేశ్వర రావును ఇడి అధికారులు ఆదివారం మజీద్‌బండలోని షార్క్‌హైట్స్ అపార్ట్‌మెంట్‌లో అదుపులోకి తీసుకు >>2

## నూకరాజు ఆత్మహత్య కేసు
# నిందితుడు సాదిక్ అరెస్టు
## మతమార్పిడి బెదరింపులపై సమగ్ర దర్యాప్తు: ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ, ఆగస్టు 24, ప్రభాత వార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనాత్మకంగా మారిన పిఠాపురం పంచాయతీరాజ్ శాఖ ఎఇ టిల్లపూడి నూకరాజు, అతని భార్య మీనా, కుమార్తె కొవ్వూరి సౌజన్య ఆత్మహత్యకు కారకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు షేక్ సాదిక్ ఖాన్‌ను కాకినాడ జిల్లా పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సంచలన హత్య కేసుపై సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ పలు సంచలనాత్మక విషయాలను వెల్లడించారు. కేసుతీవ్రతను దృష్టిలో ఉంచు కుని జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ప్రత్యేక చొరవతో ఆరు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. ఈ నెల 16వ తేదీన ఉదయం 10.30 నుంచి 11.30 గంటల మధ్య జగదీష్ రెడ్డి భార్య కొవ్వూరి సౌజన్య, ఆమె తల్లిదండ్రులు తిల్లపూడి నూకరాజు, మీనా, కుమారుడు రియాన్స్ కార్తికేయ రెడ్డి రాజమహేంద్రవరం వద్ద గోదావరి నదిలో జరిగిన ఘటనకు సంబంధించిన సమాచారం పోలీసుల దృష్టికి >>2

# తాగు నీటికే కృష్ణా జలాలు
## నీటి వాటాలపై ఇంకా నిర్ణయం తీసుకోని కెఆర్ఎంబి త్రిసభ్యకమిటీ
## సెప్టెంబరు 4న మరోసారి భేటీ

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ నీటి వాటాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే వాయిదా పడింది. హైదరాబాద్ జలసౌధలో కెఆర్ఎంబి సభ్య కార్యదర్శి సతీశ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. భేటీకి తెలంగాణ ఇఎన్సీ రమేశ్ బాబు, ఎపి తరపున ఇఎన్సీ నరసింహామూర్తి హాజరయ్యారు. నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి పంపిణీపై ఈ భేటీలో చర్చలు జరిపారు. ఈ వివరాలను ఎపి ఇఎన్‌సీ నరసింహామూర్తి మీడియాకు తెలిపారు. రాయల సీమ, పల్నాడు ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకుగానూ నీటి విడుదలపై చర్చించేందుకు త్రిసభ్య కమిటీని సమావేశ పర్చినట్లు వివరించారు. సమావేశంలో . శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి ఈ యేడాది మొత్తం నీటి వాడకంపై తెలంగాణ ప్రతిపాదించగా ఎపి తరపున అక్టోబర్ వరకే ప్రతిపాదించినట్లు తెలిపారు. అప్పటివరకు 47 టిఎంసిలు అడిగామని ఇందుకు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు చెప్పారు. రెండురాష్ట్రాల వాటా అంశం చర్చకు రాలేదని సెప్టెంబర్ 4న మరోసారి సమావేశమై చర్చిస్తామని ఇఎన్‌సీ నరసింహామూర్తి స్పష్టం చేశారు. ఎల్ నినో దృష్ట్యా శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణా జలాలను తాగునీటినే వాడుకోవాలని సూత్రప్రాయంగా నిర్ణయించామని తెలిపారు. యేడాది మొత్తం నీటి వాడకంపై తెలంగాణ ప్రతిపాదించింది. మేం అక్టోబర్ వరకే ప్రతిపాదించామన్నారు. అప్పటివరకు 47 టీఎంసీలు అడిగాం, సూత్రప్రాయంగా అంగీకరించారు. రెండు రాష్ట్రాల వాటా అంశం చర్చకు >>2



సోమవారం ముసునూరులో నూతన మొక్కజొన్న వంగడాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తదితరులు

# సరికొత్త మొక్కజొన్న వంగడం
## ముసునూరులో ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు
### గోర్మే పాప్‌కారన్ విదేశాలకు ఎగుమతి
### 100 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా

**ఏలూరు/ ముసునూరు, ఆగష్టు, 24 : ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా ముసునూరులో గోర్మే పాప్‌కార్నికా సంస్థ ఆధ్వర్యంలో జన్యుపరంగా మార్పు చేయని (నాన్‌బిటీవీ) మొక్కజొన్న వంగడాన్ని భారత ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ గోర్మే పాప్‌కార్నికా సంస్థ ఆవరణలో సోమవారం పండుగ వాతావరణంలో జరిగిన కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబులతో కలిసి ఆవిష్కరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ఉప రాష్ట్రపతి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ మాట్లాడుతూ విదేశీ హైబ్రిడ్ విత్తనాల దిగుమతులపై ఆధారపడటాన్ని >>2

## గురుకుల పాఠశాల ఉద్యోగుల
# రిటైర్మెంట్ పెంపు

**విజయవాడ.ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది అందరికీ వర్తించేలా గిరిజన సంక్షేమశాఖ జీవో 33ను జారీ చేసింది. జులై 2026 నుంచి రిటైర్ అయ్యే ఉద్యోగుల సర్వీసును కొనసాగించేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఈ వయోపరిమితి పెంపునకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక షరతులను విధించింది. ఉద్యోగులు రిటైర్ అయి, తిరిగి విధుల్లో చేరే మధ్య కాలానికి ఎలాంటి వేతన బకాయిలు చెల్లించబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే అప్పటికే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద గ్రాట్యుటీ, పెన్షన్ పొంది ఉంటే, జీవో 45 ప్రకారం వాటిని రికవరీ చేయాలని పేర్కొంది. ఈ నిర్ణయానికి అనుగుణంగా సర్వీస్ రూల్స్‌లో అవసరమైన సవరణలు చేయాల్సిందిగా గురుకులం సెక్రటరీని ప్రభుత్వం ఆదేశించింది. 2026-27 బడ్జెట్ పరిధిలోనే వ్యయం చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవసరమైతే 28 మంది బోధన సిబ్బందికి కూడా రూ.4.12 కోట్ల అదనపు నిధుల ప్రతిపాదన చేస్తామని తెలిపింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ జీవో ఎంఎస్ నంబర్ 33ను జారీ చేసింది.

# ఇన్‌సర్వీస్ టీచర్ల కోసం స్పెషల్ టెట్ నోటిఫికేషన్ జారీ
## సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం టెట్ అర్హత సాధించేందుకు అవకాశం
## ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 24 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

**విజయవాడ.ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగంలో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో, తప్పనిసరి అర్హతగా మారిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను ఇన్‌సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సోమవారం స్పెషల్ ఎపిటెట్ ఆగస్టు 2026 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 2011కు ముందు నియమితులై, ఇంకా టెట్ అర్హత సాధించని వేలాది మంది ఉపాధ్యాయులకు ఈ పరీక్ష ద్వారా అర్హత పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా 'ఎక్స్'లో వెల్లడించారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు టెట్ అర్హత సాధించడం తప్పనిసరి అని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసిన విషయం తెలిసిందే. 2025 సెప్టెంబర్ 1న సివిల్ అప్పీల్ నెం.1385/2025లో ఇచ్చిన తీర్పు, ఆ తర్వాత 2026 మే 29న రివ్యూ పిటిషన్లపై వెలువరించిన ఉత్తర్వుల ప్రకారం, 2028 ఆగస్టు 31వ తేదీలోగా ఇన్‌సర్వీస్ టీచర్లు ఈ అర్హతను తప్పనిసరిగా పొందాలని సర్వోన్నత న్యాయస్థానం గడువు విధించింది. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఆచరణాత్మక ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, ఈ గడువును పొడిగించింది.

అంతేకాకుండా, ఉపాధ్యాయులకు తగిన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి టెట్ పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రత్యేక టెట్ నిర్వహణకు చర్యలు చేపట్టింది. ఈ ప్రత్యేక టెట్ కేవలం 2011కు ముందు నియమితులై, ప్రస్తుతం ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఏపీ రెసిడెన్షియల్, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ సంక్షేమ సొసైటీల పాఠశాలలు, ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్‌సర్వీస్ టీచర్లకు (రెగ్యులర్, మినిమమ్ టైమ్ స్కేల్) మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, ఈ పరీక్షలో సాధించిన అర్హత భవిష్యత్తులో >>2

## గుంటూరు కార్పొరేషన్‌లో
# భారీగా ఎసిబి దాడులు
## 156 పనులకు సంబంధించి ఫైల్స్ స్వాధీనం
## నేడు కూడా తనిఖీలు కొనసాగే అవకాశం

**గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఎసిబి డిఎస్పి ప్రతాప్ కుమార్ నేతృత్వంలో మధ్యాహ్నం 12 గంటలకు కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగానికి వచ్చిన అధికారులు సాయంత్రం 8 గంటల వరకు రికార్డులను స్వాధీనం చేసుకొని, కంప్యూటర్లు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా 2017 నుంచి 2025 వరకు కార్పొరేషన్ ఇంజనీర్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులకు సంబంధించి, సిసి రోడ్లు, డ్రైన్లు, వాటర్ పైప్ లైన్ ఇంటర్ లింకేజీ పనులు, పైప్ లైన్ లీకేజీ మరమత్తు పనులకు సంబంధించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ పనులకు సంబంధించి భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయని, కాంట్రాక్టర్లతో కొమ్మక్కై అధికారులు టెండర్ల పర్సంటేజీలు మార్చేసి భారీ అవకతవకలకు పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలపై ఈ దాడులు నిర్వహించడం జరుగుతుందని ఎసిబి డి.ఎస్.పి వివరించారు. అయితే ఈదాడుల్లో భాగంగా అధికారులకు సంబంధించి లంచాల రూపేణా నగదు వంటివి దొరకలేదని, కేవలం అభివృద్ధి పనులకు సంబంధించి చేసిన అవకతవకలపై రికార్డులు, ఆన్లైన్ టెండర్ విధానం, తదితర అంశాలకు సంబంధించి పూర్తి దర్యాప్తు కొనసాగుతుందని వివరించారు.

**ఈ దాడులు నేడు కూడా కొనసాగుతాయి**

గుంటూరు కార్పొరేషన్‌లోని ఇంజనీరింగ్ విభాగంలో సోమవారం దాడులు నిర్వహించడం జరిగిందని, ఈ దాడులు మంగళవారం కూడా కొనసాగుతాయని >>2

ఇరాన్‌లో భారీ గ్యాస్ నిక్షేపాలు!
2లో



సోమవారం ఎస్వీబిసి కార్యాలయంలో ఉద్యోగులతో ముఖాముఖి సమావేశం నిర్వహిస్తున్న బి. శ్రీధర్ వర్మ

# జాతీయస్థాయిలో ఉన్నతస్థాయికి ఛానల్

## -ఎస్వీబిసి ఛైర్మన్ శ్రీధర్‌వర్మ

**తిరుమల, ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీబిసిని భవిష్యత్తులో మరింత వినూత్నమైన కార్యక్రమాలతో శ్రీవారి వైభవాన్ని, భారతీయ సనాతన హైందవ ధర్మాన్ని, దేశ విదేశాల్లోని భక్తులకు చేరవేసేలా కార్యక్రమాలను రూపొందించాలని ఎస్వీబిసి చైర్మన్ బి.శ్రీధర్ వర్మ అధికారులను సూచించారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఛానల్ ప్రసారాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఎస్వీబిసిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలంటే ప్రతిఉద్యోగి సమష్టిగా కృషి చేయాలని, అంకితభావంతో సేవలందించాలని శ్రీధర్ వర్మ పిలుపునిచ్చారు. శ్రీవారి వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించడమే లక్ష ంగాతో సరికొత్త కార్యక్రమాలతో మరో స్థాయికి తీసుకెళ్తామన్నారు.

ఎస్వీబిసిచైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బి. శ్రీధర్ వర్మ సోమవారం సాయంత్రం ఎస్వీబిసి కార్యాలయంలో ఉద్యోగులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఉద్యోగిని వ్యక్తిగతంగా పరిచయం చేసుకుని, వాళ్లు నిర్వహిస్తున్న విధులు, బాధ్యతలు, శాఖల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్వీబిసి ఛానల్ ప్రసారాలపై సమీక్ష నిర్వహించిన శ్రీధర్ వర్మ, శ్రీవారి మహిమను ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు చేరవేయడంలో ఎస్వీబిసి విశిష్ట సేవలు అందిస్తోందని ప్రశంసించారు. భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన ఈ ఛానల్ ఇప్పటికే భక్తుల ఆదరణను పొందిందని పేర్కొన్నారు.

# స్పెషల్ టెట్ నోటిఫికేషన్ జారీ

>> ఎలాంటి ప్రత్యక్ష నియామకాలకు (డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) ఉపయోగపడదని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలి. ఈ స్పెషల్ టెట్‌లో ఉత్తీర్ణత సాధించడం ద్వారా కేవలం ప్రస్తుత ఉద్యోగ కొనసాగింపు, తదుపరి ప్రమోషన్లకు మాత్రమే అర్హత లభిస్తుంది. ఈ టెట్ సర్టిఫికెట్ వ్యాలిడిటీ జీవితకాలం ఉంటుంది. స్పెషల్ ఎపిటెట్ రెండు పేపర్లుగా ఉంటుంది. 1 నుంచి 5వ తరగతి వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటి), ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్లు పేపర్‌కు హాజరుకావాలి.డి.ఇఐ.ఇడితో పాటు బిఇడి అర్హత ఉన్న ఎస్జిటి కూడా పేపర్ -1 రాయవచ్చు. ఇక 6 నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్లు, టిజిటిలు, లాంగ్వేజ్ పండిట్లు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేపర్-11 కు హాజరుకావాల్సి ఉంటుంది. ప్రాథమికోన్నత పాఠశాలల హెడ్ మాస్టర్లుగా పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు తమ సంబంధిత సబ్జెక్టులో పేపర్-11 రాయాలి. డి.ఇ.ఇడితో పాటు బిఇడి రెండూ ఉన్న అభ్యర్థులు పేపర్-1, పేపర్- 11 రెండింటికీ హాజరుకావాలనుకుంటే, వేర్వేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రత్యేక నోటిఫికేషన్ సోమవారం విడుదల అయింది.ఆన్‌లైన్ దరఖాస్తులు, ఫీజు చెల్లింపుకు ఈ నెల 25 నుంచి 24 సెప్టెంబర్ వరకు అవకాశం ఉంటుంది.ఆన్‌లైన్ మాక్ టెస్ట్ 25 సెప్టెంబర్ నుంచి అందుబాటులో ఉంటుంది.హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కు 5 అక్టోబర్ నుంచి పరీక్షల తేదీలు గమనిస్తే 11 అక్టోబర్ 2026 నుంచి 21 అక్టోబర్ 2026 వరకు జరుగుతాయి, 15 నవంబర్‌లో ఫలితాలు విడుదలవుతాయి.

# గంట వర్షానికే గురుగ్రామ్ అతలాకుతలం

**గురుగ్రామ్, ఆగస్టు 24:** హర్యానాలోని గురుగ్రామ్‌లో భారీ వర్షం నగరాన్ని మరోసారి అతలాకుతలం చేసింది. కేవలం గంటపాటు కురిసిన వర్షంతో నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ఉద్యోగస్తులు, విద్యార్థులు నరకయాతన పడ్డారు. ఇళ్లకు చేరుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. కార్యాలయాల్లో ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునేలా చూడాలని సూచించింది. అలాగే పాఠశాలల్లో ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని ఆదేశించింది.

గురుగ్రామ్‌లో మధ్యాహ్నం 1.30 గంటల వరకు సుమారు 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. రాజీవ్ చౌక్, ఇఫ్కో చౌక్, రైల్వే రోడ్, సెక్టార్5, ఓల్డ్ ఢిల్లీ రోడ్, మెహ్రౌలి రోడ్, బసాయ్ రోడ్ తదితర ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. భారీ వర్షంతో నగరంలోని ప్రధాన రహదారులు నీటితో నిండిపోయాయి. వరద నీటిలో వాహనాలు చిక్కుకోవడంతో పలువురు వాహనదారులు వాటిని అక్కడే వదిలి వెళ్లాల్సి వచ్చింది. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాఠశాలల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్తున్న విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపై భారీగా నీరు నిలవడంతో బురద నీటిలో కనిపించని ఓపెన్ మ్యాన్‌హోల్స్‌లో పడకుండా ఉండేందుకు ఎత్తైన బస్‌స్టాప్‌లు, ఇతర సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. వర్షం కారణంగా ఢిల్లీజైపూర్ ఎక్స్‌ప్రెస్‌వేపై కూడా ట్రాఫిక్ తీవ్రంగా ప్రభావితమైంది. రహదారి వెడల్పుగా ఉన్నప్పటికీ వాహనాలు నెమ్మదిగా కదిలాయి. సాధారణంగా సిగ్నేచర్ టవర్ నుంచి హీరో హోండా చౌక్ వరకు సుమారు 15 నిమిషాల్లో చేరుకునే ప్రయాణానికి కనీసం 50 నిమిషాలు పట్టిందని ప్రయాణికులు తెలిపారు. సైబర్ హబ్ సమీపంలో గేట్‌వే టవర్ మెట్రో స్టేషన్‌కు ఎదురుగా ఉన్న ఎక్స్‌ప్రెస్‌వేలోని కొంత భాగం పూర్తిగా నీట మునిగిపోయింది. దీంతో నగరంలోని ప్రధాన రహదారుల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గురుగ్రామ్‌ను మిలీనియం సిటీగా పిలుస్తారు. భారీ అపార్ట్‌మెంట్లు, షాపింగ్ మాల్స్, ప్రముఖ కంపెనీల కార్యాలయాలకు ఈ నగరం ప్రసిద్ధి. అయితే కొద్దిసేపు భారీ వర్షం కురిసినా మౌలిక వసతులు దెబ్బతినడం, రోడ్లు జలమయం కావడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాకాలంలో ఇప్పటికే వరదలకు గురయ్యే ప్రాంతంగా మారిన షీత్లా మాతా రోడ్ కూడా తాజా వర్షాలతో తీవ్రంగా ప్రభావితమైంది. ప్రతి సారి కొంత ఎక్కువ సమయం వర్షం కురిసినప్పుడు నగర మౌలిక వసతులు కుప్పకూలుతున్నాయని గురుగ్రామ్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇరాన్‌లో భారీ గ్యాస్ నిక్షేపాలు!

**టెహ్రాన్, ఆగస్టు 24:** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న చమురు డిమాండ్ నేపథ్యంలో తాజాగా ప్రపంచ దేశాలకు ఇరాన్‌నుంచి భారీ ఉపశమనం లభిస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం కారణంగా తీవ్రంగా సతమతం అవుతున్న ఇరాన్‌కు భారీ ఉపశ మనం కలిగించే వార్త ఒకటి వచ్చింది. అమెరికా ఆంక్షలతోపాటు. ఇంధన ఎగుమతులపై ఆంక్షలు, యుద్ధ పరిస్థితులతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఇరాన్‌కు భారీ గ్యాస్ నిక్షేపం వెలుగులోకి రావడం ఊరటనిచ్చే పరిణామంగా మారింది. దక్షిణ ఫార్స్ ప్రావిన్స్‌కు సమీపంలోని ఒగ్యాస్ క్షేత్రంలో ఏకంగా 7.5 ట్రిలియన్ క్యూబిక్ ఫీట్లకు పైగా సహజ వాయువు ఉన్నట్లు గుర్తించినట్లు ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్నెజాద్ వెల్లడించారు. ఈ చమురు నిక్షేపాలను వాణిజ్యపరంగా వినియోగించుకోవడం ఇరాన్‌కు అంత సులభం కాదని నిపుణులు భావిస్తున్నారు. దేశీయంగా గ్యాస్ వినియోగం అధికంగా ఉండటంతో పాటు పాతబడిన మౌలిక వసతులు, విదేశీ పెట్టుబడులపై ఆంక్షలు, ఆధునిక టెక్నాలజీ వంటి సమస్యలు ఇరాన్ ఇంధన రంగాన్ని తీవ్రంగా వేధిస్తున్నాయి. తాజాగా గుర్తించిన నిక్షేపం ఈ పరిస్థితుల్లో ఇరాన్‌కు దీర్ఘకాలికంగా కీలకంగా మారే అవకాశం ఉంది. ఆ గ్యాస్‌ను వెలికితీసి మార్కెట్‌కు తీసుకురావడానికి భారీ పెట్టుబడులు, ఆధునిక డ్రిల్లింగ్ టెక్నాలజీ కావాల్సి ఉంటుంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో అంతర్జాతీయ సంస్థల నుంచి పెట్టుబడులు, టెక్నికల్ సహకారం పొందడం ప్రస్తుతం ఇరాన్‌కు సవాలుగా మారింది. తాజా ప్రకటనకు ముందు గతేడాది అక్టోబర్‌లో దక్షిణ ఇరాన్‌లోని పజాన్ గ్యాస్ ఫీల్డ్‌లో 10 ట్రిలియన్ క్యూబిక్ ఫీట్ల గ్యాస్ ఉన్నట్లు తేలింది. కనీసం 200 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు కూడా ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. అందులో సుమారు 7 ట్రిలియన్ క్యూబిక్ ఫీట్ల గ్యాస్‌ను వెలికితీయగలమని అంచనా వేసింది. అక్కడ ఉత్పత్తి ప్రారంభించేందుకు దాదాపు 40 నెలలు పట్టవచ్చు అప్పట్లోనే ఇరాన్ అధికారులు తెలిపారు. ఇరాన్ ప్రస్తుతం తన గ్యాస్ అవసరాల్లో ప్రధానంగా ఖతార్‌తో పంచుకుంటున్న సౌత్ పార్స్ గ్యాస్ ఫీల్డ్‌పై ఆధారపడుతోంది. యుద్ధ పరిస్థితుల్లో ఈ కీలక ఇంధన మౌలిక వసతులపై దాడులు జరగడం ఆ దేశ ఇంధన రంగంపై మరింత ఒత్తిడిని పెంచింది. ఇరాన్ చమురు ఎగుమతులపై అమెరికా ఆంక్షలు మరింత కఠినంగా మారడంతో దేశానికి విదేశీ మారకద్రవ్య ఆదాయంపై ప్రభావం పడుతోంది. 2026 మార్చి నుంచి జూలై మధ్య చమురు విక్రయాల ద్వారా వచ్చిన 7.5 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య ఆదాయాన్ని ఇరాన్ కేంద్ర బ్యాంకుకు బదిలీ చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

# సరికొత్త మొక్కజొన్న వంగడం

>> తగ్గించి, స్వదేశీ పరిజ్ఞానంతో ఆహార భద్రత మరియు స్వయం సమృద్ధిని సాధించడం అత్యంత కీలకమైన అంశం అన్నారు. భారతదేశం భవిష్యత్తులో పాప్‌కార్న్ దిగుమతి చేసుకోకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతోందని ప్రశంసలు అందుతున్నాయన్నారు. దేశ జీడీపీ, స్థూల విలువ జోడింపు లో వ్యవసాయ రంగం సుమారు 1/5వ వంతు వాటాను కలిగి ఉండటమే కాకుండా, 46.1 మందికి ఉపాధిని, 55 జనాభాకు జీవనాధారాన్ని అందిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోంద న్నారు. ఈ క్రమంలో 8 రాష్ట్రాల్లో దాదాపు 17,500 మంది రైతులు 40,000 ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తూ, ఎటువంటి అప్పుల ఊబిలో పడకుండా మంచి లాభాలు అర్జిస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎంకిసాన్, పిఎం ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డులతో పాటు మహిళా సంఘాలకు ఆధునిక సాంకేతికతను జోడించే నమో డ్రోన్ దీదీ వంటి పథకాలు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. అదే సమయంలో, వ్యవసాయాభివృద్ధికి సిఎం చంద్రబాబు నాయుడు రైతు బజార్లు, సహజ వ్యవసాయం వంటి విధానాల ద్వారా అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు. దీనికితోడు భవిష్యత్ వ్యవసాయ సమృద్ధి కోసం దక్షి ణ భారత నదుల అనుసం ధానం మరియు అన్ని జిల్లాలకు సమగ్ర సాగునీటి సౌకర్యాల కల్పన అత్యంత ఆవశ్యకమని స్పష్టమవుతోం దన్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ముసునూరులో దేశంలోనే మొట్టమొదటి నాణ్యమైన, నాన్‌జీఎమ్‌ఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాలను ఆవిష్కరించడం మరియు 8 రాష్ట్రాల ఉత్తమ రైతులకు సన్మానం చేయడం సంతోషకరమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు రైతాంగమే వెన్నెముక అని, 140 కోట్ల మందికి అన్నం పెడుతూ 45 శాతం మందికి వ్యవసాయ రంగం ఉపాధి కల్పిస్తోందని గుర్తుచేశారు. వరి, గోధుమల తర్వాత మొక్కజొన్న దేశంలో 3వ అతిపెద్ద పంటగా నిలుస్తోందని, ఎల్‌నినో వంటి వాతావరణ సవాళ్లను తట్టుకునేలా పరిశోధనలు మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారతీయ వాతావరణానికి అనువైన హైబ్రిడ్ విత్తనాలను అభివృద్ధి చేసి, ఐసిఎఆర్ ప్రశంసలు పొందిన "గౌర్మెట్ పాప్‌కార్నికా సంస్థను అభినందించారు. ఈ సంస్థ 8 రాష్ట్రాల్లోని 17,500 మందికి పైగా రైతులతో 39,500 ఎకరాల్లో సాగుచేస్తూ, గతంలో అర్జెంటీనా, బ్రెజిల్‌లకు వెళ్లే ఆదాయంలో 70 శాతం నేరుగా మన భారతీయ రైతులకు దక్కేలా చేస్తోందని, తద్వారా 100 మిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేస్తోందని కొనియాడారు. అరకు కాఫీ లాగే ఈ పాప్‌కార్న్ కూడా ప్రపంచ స్థాయి బ్రాండ్‌గా ఎదగాలని ఆకాంక్షి స్తున్నానన్నారు. సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ మన రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడించే ప్రక్రియను చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు పిలుపునిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలిగి సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. ఏ ."రైతులపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఏలూరు జిల్లాకు వచ్చి రైతులు పండిస్తున్న జన్యుమార్పిడి జరగని మొక్క జొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారన్నారు. గార్మె పాప్ కార్న్ సంస్థ భారత నేలపైనే దేశీయంగా జన్యుమార్పిడి జరగని విత్తనాలను రైతులతో కలిసి ఉత్పత్తి చేస్తోంది. మన నూజివీడు గడ్డ నుంచే పండే పాప్ కార్న్ మొక్క జొన్న దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతుంది. గార్మె పాప్ కార్న్ దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ఉత్పత్తి సంస్థగా అవతరించింది. ఈ సంస్థ ప్రతినిధుల్ని అభినందిస్తున్నాను. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ నాన్ జీఎంఓ హైబ్రిడ్ మొక్కజొన్న ఉత్పత్తి చేస్తున్నారు. నూజివీడు సమీపంలోని ముసునూరు వద్ద దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయటం సంతోషదాయకం. దేశవ్యాప్తంగా పాప్ కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉన్న గార్మె సంస్థకు అభినందనలు తెలిపారు.. యాంత్రీ కరణ, విత్తనాలు, సాగులో సాంకేతికత, రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు ఇలా అన్నీ వ్యవస్థీకృతంగా ఉన్నాయన్నారు. ఇప్పటి వరకూ మనం కొనుగోలు చేసిన పాప్ కార్న్‌పై పెద్ద ఎత్తున బ్రెజిల్ సహా ఇతర దేశాలకు వెళ్లింది. ఇక నుంచి మన దేశంలోనే ఈ సంపద ఉంటుందని,. ఒక్క ఆసియానే కాదు గ్లోబల్ మార్కెట్ కు కూడా మన పాప్ కార్న్ ఎగుమతి కావాలన్నారు. ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ తాగేలా రైల్వే స్టేషన్లలోనూ కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామన్నారు. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు విలువ జోడించి ఎగుమతి చేయాలన్నదే మా లక్ష్యం. పసుపు, మిరప, మొక్క జొన్న, ఆక్వా తదితర ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌కు చేరాలి. వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెస్ చేసి విలువ జోడించి ఓ మంచి బ్రాండ్‌తో అంతర్జాతీయ మార్కెట్లకు తరలిద్దాం. అప్పుడే విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రాసెసింగ్ పెరిగితేనే ఉత్పత్తులకు విలువ**

"ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వాటిలో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెసింగ్ చేయగలుగుతున్నాం. ప్రాసెసింగ్ పెంచితే అధిక సంపదను ఆర్జించే ఆవకాశం ఉంటుంది. ప్రత్యేకించి యువత ఈ రంగంపై దృష్టి పెట్టాలి. ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామిక వేత్త రావాలి. మన వద్ద ఉత్పత్తి అయ్యే వాటిని గ్లోబల్ ప్రొడెక్టుగా అభివృద్ధి చేయాలి. ఆహారపు అలవాట్ల అనుగుణంగా పంటలు కూడా మారాలి. నూజివీడు వద్ద ఇప్పుడు పామాయిల్, కోకో ఆక్వా లాంటి వాణిజ్య పంటలు పెరిగాయి. వ్యవసా యంతో పాటు ఉద్యాన పంటల్లో మనం అగ్రగామిగా మారాం. వచ్చే 2030 యేళ్లలో ఎలాంటి పంటలు ఉండాలి, ఎలాంటి ఆర్థిక వ్యవస్థ ఉండాలో మనం నిర్దేశించు కుందాం. రాయలసీమను కూడా ఉద్యాన పంటల హబ్‌గా మార్చేలా కార్యాచరణచేపట్టాం. ఈ యేడాది ఎల్ నినో ప్రభావం ఉన్నా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడాం. చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ ప్రాంత భవిష్యత్తు కూడా మారుతుంది. వెలిగొండ ప్రాజెక్టును ఈ నెలాఖరులోనే ప్రారంభించి మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాకు నీరు ఇస్తాం. నీటి భద్రత సాధించి ప్రతి ఎకరాకూ నీరు ఇచ్చేలా చర్యలు చేపడతాం. దేశం అంతా నదుల అనుసంధానం జరిగి నీటి సద్వినియోగం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన. గోదావరి కృష్ణా, తుంగభద్ర, పెన్నా కావేరీ నదులను అనుసంధానించటం ద్వారా 4 రాష్ట్రాల్లో సమస్య పరిష్కారం అవుతుంది. గంగా, మహానది, గోదావరి నదుల్ని కూడా అనుసంధానించుకుంటే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోగలం. అప్పుడు దేశానికి తిరుగులేదు. నీటి భద్రత సాధిస్తే దేశ అభివృద్ధి అన్ స్టాపబుల్." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# కృష్ణా జలాలు

>> రాలేదని తెలిపారు. సెప్టెంబర్ 4న మళ్లీ సమావేశమై చర్చిస్తామన్నారు.తొలుత ఈ నెల 13న సమావేశం అయ్యేందుకు తేదీని ఖరారు చేశారు. తర్వాత 17కు వాయిదా పడింది. ఆ సమయంలో ఏపి అసెంబ్లీ సమావేశాల నేప థ్యంలో మరోసారి వాయిదా పడింది. దీంతో నేడు ఈ భేటీని నిర్వహించారు. శ్రీశైలం, సాగర్ జలాశ యాల్లో నీటినిల్వలు, రెండు రాష్ట్రాల అవసరాలపై చర్చించారు. తాగునీటి కోసం చెరిసగం వాడుకోవా లని సమావేశంలో ప్రస్తావించింది. అయితే ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా సెప్టెంబర్4న మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు.

# బ్రిక్స్ అధినేతల సమావేశానికి భారత్‌కు వస్తున్న జిన్‌పింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ఢిల్లీలో సెప్టెంబర్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలలో పాల్గొనేందుకు భారత్‌కు వస్తున్న జిన్‌పింగ్ తనవెంట మెగా ప్రతినిధి బృందాన్ని కూడా తీసుకువస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశాలకు సభ్య దేశాలను భారత్ ఆహ్వానించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌సైతం రాబోతున్నారు. అయితే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వస్తున్నారా లేదా అన్నది ఇప్పటి దాకా తేలలేదు. తాజాగా భారీ బృందంతో భారత్‌కు వస్తున్నట్లుగా రాయిటర్స్ తెలిపింది. డోక్లాం ఘర్షణ తర్వాత దాదాపు ఏడేళ్ల తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రాబోతున్నారు.

దీంతో బ్రిక్స్ సమావేశాలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలో జరగనున్నాయి. జిన్‌పింగ్ వచ్చే నెలలో బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీకి వస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పర్యటన ముఖ్యమైనదని భారత్‌చైనా మధ్య మెరుగుపడుతున్న సంబంధాలకు సంకేతమని రాయిటర్స్ పేర్కొంది. జిన్‌పింగ్ హాజరు ఎంత ముఖ్యమైనదంటే బ్రిక్స్ సదస్సు కంటే ఆయన గురించే ఎక్కువగా చర్చ జరిగే అవకాశం ఉంది. ఇరు దేశాలు ఇటీవల కొన్ని చర్చలు జరిపాయి. ఈ సమయంలో అజిత్ దోవల్ కూడా చైనాలోనే ఉన్నారు. పలు ముఖ్యమైన చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

25-08-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం, మఖకార్తె
తి.ద్వాదశి ఉ.6.21
న.ఉత్తరాషాఢ రా.10.49
వ.రా.3.08-తె.4.52
దు1. ఉ.8.24-ఉ.9.14
దు2. రా.11.27-రా.12.17
రాహు మ.3.00-సా.4.30 శుభ లేదు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత ప్రయాణాలు, వీసా పాస్పోర్ట్ వంటి అంశాలు కలిసి వస్తాయి. విందు, వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం :** ఉన్నత స్థానంలోని వారు మీ సలహాలను, సూచనలను పాటిస్తారు. జరిపే చర్చలు ఫలిస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తాయి.

**మిథునం :** గణితానికి సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవడం మంచిది. తండ్రి నుండి ధనలాభం.

**కర్కాటకం :** గృహావసరాలకు గాను ధన వ్యయాన్ని అధికంగా చేస్తారు. వీసా పాస్పోర్ట్ వంటి అంశాలు కలిసి వస్తాయి.

**సింహం :** న్యాయబద్ధమైన మీ వాదనలకు సంబంధిత అధికారుల అండదండలు లభి స్తాయి. ధనాన్ని పొదుపు చేస్తారు.

**కన్య :** వ్యక్తిగత పురోభివృద్ధికి ఉపకరించే లిఖితపూర్వక ఒప్పందాన్ని సానుకూల పరచు కోగలుగుతారు. దూర ప్రయాణాలు.

**తుల :** ఉన్నత స్థానంలో ఉన్నవారు సహాయ సహకారాలను అందిస్తారు. నూతన అవకా శాలు కలిసివస్తాయి. వాటిని సద్వినియోగం.

**వృశ్చికం :** మీలో పోటీతత్వం పెంపొందు తుంది. చిన్నచిన్న విషయాలను కూడా నిర్లక్ష్యం చేయరు. తాకట్టులను విడిపిస్తారు.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగ వ్యక్తిగత వ్యవహా రాల తాలూకు బరువు బాధ్యతలు అలసటకు వత్తిడికి గురి చేస్తాయి.

**మకరం :** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. గృహనిర్మాణాల ఆలోచనలు.

**కుంభం :** రాజకీయ స్నేహాలు ఉపకరిస్తాయి. తనఖా వస్తువులను విడిపిస్తారు. ఆవేశాన్ని కలిగి ఉంటారు. కుటుంబ ప్రోత్సాహం.

**మీనం :** క్రీడారంగంలోని వారికి అనుకూ లంగా ఉంటుంది. మీలో పోటీతత్వం పెం పొందుతుంది. ప్రముఖుల కలయిక.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్





రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న దృశ్యం. చిత్రంలో సిఎం చంద్రబాబు ఉన్నారు

# కారుమూరికి జ్యుడీషియల్ రిమాండ్

>> న్నారు. ఇదే కేసులో ఇప్పటికే కారుమూరి కుమారుడు సునీల్‌కుమార్‌తో పాటు వాసుదేవరెడ్డి, రాజ్ కెసిరెడ్డిని ఇడి అధికారులు అరెస్టు చేశారు. మద్యం రవాణా కాంట్రాక్టులో భారీగా అక్రమాలు జరిగినట్లు ఇడి ఆరోపణలున్నాయి.రవాణా ధరను కిలోమీటర్‌కు రూ.13 నుంచి రూ.35కు పెంచినట్లు ఇడి అధికారులు గుర్తించారు. సుమారు రూ.195.33 కోట్ల మేర అక్రమ లబ్ధి పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. సునీల్‌కుమార్ ఇంట్లో రోలెక్స్ వాచీలు, రేంజ్ రోవర్ స్వాధీనం చేసుకున్నారు. హవాలా లావాదేవీల్లో కారుమూరికి రూ.15 కోట్లు చేరినట్లు ఇడి దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. కారుమూరికి సంబంధించిన రూ.87.7 కోట్ల ఆస్తులను ఇప్పటికే ఇడి జప్తుచేసింది. ఈ కేసులో తనకు ఎలాంటి సంబంధం లేదని కావాలనే రాష్ట్ర ప్రభుత్వం తనపై కుట్రలు చేస్తోందని కారుమూరు నాగేశ్వరరావు ఆరోపిస్తున్నారు. ఇక ఈ కేసులో విచారణ జరిపిన సిట్ కోస్తాంధ్రలో రవాణా వాహనాల కోసం సుదర్శన్ కన్‌స్ట్రక్షన్స్ అనే సంస్థతో సిగ్మా సంస్థ ఒప్పందం కుదుర్చుకుందని తెలిపింది. ఈ సంస్థను నాటి మంత్రి, వైఎస్సార్సీ నేత కారుమూరి నాగేశ్వరరావు రంగంలోకి దించారని తన కుమారుడు కారుమూరి సునీల్, కోడలు కీర్తి ఆ సంస్థతో మరో ఒప్పందం చేసుకున్నట్లు సృష్టించారని గుర్తించింది. పేరుకే సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ తప్ప నిర్వహణ మొత్తం కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీలే చూసుకున్నారని సిట్ దర్యాప్తులో తేలింది. ఈడీ విచారణలోనూ ఇదే వెల్లడైంది. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ సంస్థ వల్లు సందీప్ అనే వ్యక్తిదని సిగ్మా నుంచి ఆ సంస్థ ఖాతాల్లోకి రూ.68 కోట్లు చేరగా అందులోంచి రూ.15 కోట్లు కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్, కోడలు కీర్తి ఖాతాల్లోకి జమైనట్లు వెల్లడైంది. మరికొంత సొమ్ము నగదు రూపంలో వారికి అందినట్లు ఇడి గుర్తించింది. రెండు నెలల క్రితం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన సోదాల్లో ఈ హవాలా లావాదేవీల ఆధారాలు, సుదర్శన్ కన్‌స్ట్రక్షన్‌తో కుదిరినట్లు చెబుతున్న ఒప్పంద పత్రాలు లభ్యమయ్యాయి. ఒప్పందపత్రం అసలైనదేనా? హవాలా లావాదేవీల ఇతర వివరాలేంటనే కోణంలో ఇడి దర్యాప్తు ముమ్మరం చేస్తోంది.

# మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కీలక ఫెసిలిటేటర్‌గా వ్యవహరించారు: ఇడి

**విజయవాడ.ఆగస్టు 24.ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం రవాణాలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కీలక ఫెసిలిటేటర్‌గా వ్యవహరించారని ఇడి తెలిపింది. కారుమూరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఇడి ప్రకటించింది. ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్ల నష్టం జరిగిందని కేసు నమోదైనట్లు వెల్లడించింది. మద్యం రవాణా నిబంధనలను కొన్ని సంస్థలకు అనుకూలంగా మార్చారని ఇడి స్పష్టం చేసింది. సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్స్ ఫ్రంట్ సంస్థలుగా పనిచేశాయని తెలిపింది. కారుమూరి, సునీల్, డమ్మీ సబ్ కాంట్రాక్టర్‌ను ఏర్పాటు చేశారని తెలిపింది. సుదర్శన కనస్ట్రక్షన్స్ ద్వారా నిధులు మళ్లించినట్లు ఇడి ఆరోపణలు చేసింది. కారుమూరి, కుటుంబసభ్యుల ఖాతాలకు బదిలీ చేసినట్లు దర్యాప్తులో తేలిందని స్పష్టం చేసింది. అక్రమ ఆదాయాన్ని లగ్జరీ కార్లు, ఖరీదైన వాచీలకు ఖర్చు చేశారని తెలిపింది. స్థిరాస్తుల కొనుగోలు, రాజకీయ నిధులు, వ్యక్తిగత ఖర్చులకు వాడారన్న ఇడి తెలిపింది. ఇప్పటికే రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి, సునీల్‌కుమార్‌ను ఇడి అరెస్టు చేసింది. ఇప్పటికే రూ.37.79 కోట్ల విలువైన ఆస్తులు అటాచ్ చేసినట్లు ఇడి వెల్లడించింది. కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని ఇడి అధికారులు వెల్లడించారు.

# భారీగా ఎసిబి దాడులు

>> ఎసిబి అధికారులు స్పష్టం చేశారు. పూర్తిస్థాయి నివేదిక అందాక తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఇదిలా ఉంటే ఇంజనీరింగ్ విభాగంలో అధికారుల ఫోన్లను ముందుగానే స్వాధీనం చేసుకొని, ఏ అధికారిని, సిబ్బందిని బయటకు పోనీకుండా ఉంచి అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చిన ఫైళ్లు మొత్తం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటువంటి అవకతవకలు జరిగిన, అవినీతి కార్యకలాపాలపై, అధికారులు లంచం డిమాండ్ చేసిన వెంటనే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం అందుకున్న వెంటనే దాడులు చేయటం జరుగుతుందని ఎసిబి అధికారులు వెల్లడించారు. ప్రజలు లంచాలు ఇచ్చి అధికారులను ప్రోత్సహించవద్దు అని కోరారు.

# నిందితుడు సాదిక్ అరెస్టు

>> వచ్చింది. ఈ ఘటనలో రియాన్స్ ప్రాణాలతో బయటపడగా, మిగిలిన వారి ఆచూకీపై ఆందోళన నెలకొంది. ఈ ఘటనపై రాజమహేంద్రవరం టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సూసైడ్ నోట్లు స్వాధీనం చేసుకున్నారు.సూసైడ్ నోట్ ఆధారంగా తమ మరణానికి సాదిక్ ఖాన్ వేధింపులే కారణమని, అలాగే జగదీష్ రెడ్డికి సాదిక్ ఖాన్ కెమికల్ పాయిజన్ ఇచ్చి చంపాడని పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

**మీరట్‌లో నిందితుడి అరెస్ట్..**

విశ్వసనీయ సమాచారం ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ చేరుకుంది. స్థానిక పోలీసుల సహకారంతో ఈ నెల 22న ఉదయం సుమారు 9 గంటలకు నౌచండి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో షేక్ సాదిక్ ఖాన్‌ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం మీరట్‌లోని చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో నిందితుడిని హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్ తీసుకున్నారు. అనంతరం నిందితుడిని కాకినాడకు తీసుకొచ్చి కాకినాడ స్పెషల్ మొబైల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**పలు కోణాల్లో కొనసాగుతున్న దర్యాప్తు..**

మృతుల సూసైడ్ నోట్లు, నిందితుడి పాత్ర, జగదీష్ రెడ్డి మరణానికి సంబంధించిన కారణాలు, అనుమానాస్పద అంశాలు, మతమార్పిడికి సంబంధించిన ఆరోపణలు, మృతులపై నిందితుడు చేసినట్లు పేర్కొన్న బెదిరింపులు తదితర అంశాలపై పోలీసులు సమగ్ర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా మొబైల్ ఫోన్లు, డిజిటల్ ఆధారాలు, సిసిటివి ఫుటేజ్, కాల్ డేటా రికార్డులు, వైద్య రికార్డులు, బ్యాంకు లావాదేవీలు తదితర ఆధారాలను శాస్త్రీయంగా పరిశీలిస్తున్నారు.

# ఆన్‌లైన్ సేవలు ఇక సులభతరం

>> నీటి వరకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పారు. అటు మలేరియా, డెంగీ కేసుల నివారణకు హాట్ స్పాట్‌లు గుర్తించి, నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అయితే గత యేడాది ఇదే సమయానికి 1,361 డెంగీ కేసులు నమోదైతే... ఈ యేడాది ఇప్పటికి 401 కేసులు నమోదైనట్టు అధికారులు తెలిపారు.ప్రజారోగ్యం విషయంలో అశ్రద్ధ ఉండకూడదన్నారు.తరుణ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని మందులన్ని సిద్ధంగా ఉంచుకోవాలని సిద్ధం చేసారు. మరోవైపు రాష్ట్రంలో కార్బన్ న్యూట్రల్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే రెన్యువబుల్ ఎనర్జీపై ఎక్కువ దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. సోలార్ రూఫ్ టాప్‌లు పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కారిడార్

>> పోలవరం, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాలలోని..కురుపాం, పార్వతీపురం, సాలూరు, మక్కువ, అరకు, పాడేరు, చింతపల్లి, గోకవరం, కన్నాపురం, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి, కామవరపుకోట, ద్వారకా తిరుమల, నూజివీడు మీదుగా ఆగిరిపల్లి దగ్గర అమరావతి ఔటర్‌రింగ్ రోడ్‌లో కలుస్తుంది.ఈ కారిడార్‌కు సంబంధించి ఐదు జిల్లాల్లో అవసరమైన భూసేకరణకు సంబంధించిన బాధ్యతల్ని జాయింట్ కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ వంటి అధికారుల్లో ఎవరినైనా నియమించనున్నారు. ఇప్పటికే పార్వతీపురం మన్యం, తూర్పుగోదావరి జిల్లాలకు సంబంధించి భూసేకరణ అధికారులను ఎంపికచేసి గెజిట్ జారీ చేసేందుకు మోర్త్ ఉన్నతాధికారులకు ఆ వివరాలను పంపారు. త్వరలోనే మిగిలిన జిల్లాల అధికారుల పేర్లను మోర్త్‌కు పంపిస్తారు. భూసేకరణ 90 మీటర్ల వెడల్పుతో చేయనున్నారు. అలాగే గంటకు 110 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా ప్లాన్ చేశారు. ఈ కారిడార్ మొత్తానికి ప్రాజెక్ట్ వ్యయం రూ.75,629 కోట్లు. కేంద్రం ఈ కారిడార్ ప్రాజెక్ట్‌ను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే మంజూరు చేయడంపై ఫోకస్ పెట్టింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ పశ్చిమబెంగాల్, ఒడిశాలలో కూడా అలైన్‌మెంట్‌పై స్పష్టత వచ్చాక ఖరారు చేయనున్నారు.ఖరగ్‌పూం- అమరావతి కారిడార్‌లో దాదాపు 457 కిలోమీటర్లు రహదారి ఆంధ్రప్రదేశ్ మీదుగానే వెళుతుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఏపీకి రవాణా రంగంలో వేగవంతమైన పురోగతి సాధిస్తుందన్నారు. ఈ కారిడార్ ఏపీకి చాలా కీలకమని చంద్రబాబు అన్నారు.

25-8Pg3FVRSP.qxd OK:25-8Pg3FVRSP.qxd 1/1/02 5:57 AM Page 1



# హిందూ ధర్మంపై దాడికి కుట్ర

## ఎపి బిజెపి అధ్యక్షుడు పివిఎన్.మాధవ్



**విజయవాడ, ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మం, దేవాలయ వ్యవస్థలను నాశనం చేసేందుకు పెద్ద కుట్ర జరుగుతోందని, శబరిమల పవిత్రతను కాపాడటానికి అయ్యప్ప భక్తులు, హిందూ సమాజం నడుం బిగించాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపు నిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన అయ్యప్ప గురుస్వాముల రాష్ట్ర సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, నాస్తికులు, కొందరు అన్యమతస్థులు హిందూ ధర్మంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. గతంలో తిరుమలలో ఏడుకొండలను రెండు కొండలుగా మార్చేందుకు, ఆచారాలను మార్చేందుకు ప్రయత్నాలు జరిగాయని గుర్తు చేశారు. అప్పుడు హిందూ సమాజం పోరాడి తిరుమల పవిత్రతను కాపాడుకుందని, అదే స్ఫూర్తితో ఇప్పుడు శబరిమల రక్షణకు కూడా పోరాడాలన్నారు. 'స్వామియే శరణమయ్యప్ప అంటూనే, ధర్మాన్ని నాశనం చేసే శక్తుల పీచమణిచేందుకు కూడా సిద్ధం కావాలి' అని ఆయన ఉద్బోధించారు. ఈ సమావేశంలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప భక్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తా మని హామీ ఇచ్చా రు. కేరళలోని ప్ర భుత్వం మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. గతంలో టీటీడీ నిధులపై జరిగిన చర్చను ప్రస్తా విస్తూ, 'వెంకటేశ్వర స్వామి వడ్డీ కాసుల వాడే కానీ,వడ్డీ వ్యాపారి కాదు' అని తాను అధికారు లకు స్పష్టం చేసినట్లు తెలిపారు. టీటీడీ చట్టం ప్రకారం ఇతర దేవాలయాల్లో అన్నప్రసాదం అం దించేందుకు అవకాశం ఉందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేలా మాధవ్‌తో చర్చిస్తామన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో భక్తులు లేవనెత్తిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఇది కేవలం అయ్యప్ప భక్తుల సమస్యకాదని, యావత్ హిందు వుల సమస్యగా భావించి పరిష్కారం కోసం కలిసి కట్టుగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

# కుటుంబ సభ్యుల వివాదాన్ని రాజకీయం చేస్తున్నారు: మాజీ మంత్రి జోగి రమేష్

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** తమ కుటుంబ సభ్యుల నడుమ వివాదాన్ని రాజకీయం చేస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ ఆరోపించారు. తన కుటుంబంలో కుమారుడు,కోడలు మధ్య తలెత్తిన వివాదంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడు రాజీవ్, కోడలు మేఘన మధ్య ఉన్న విభేదాలను కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో ఒక టీడీపీ ఎమ్మెల్యే ప్రమేయం ఉందంటూ వీడియో ద్వారా ప్రకటన విడుదల చేసారు. జోగి రమేశ్ మాట్లాడుతూ, 'నా కోడలు మేఘన కుటుంబ సభ్యులు మైలవరం టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కార్యాలయానికి వెళ్లారు. కేవలం నా కుటుంబాన్ని రాజకీయంగా లక్ష్యంగా చేసుకోవాలనే దురుద్దేశంతోనే ఈ వివాదంలోకి రాజకీయాలను లాగుతున్నారు' అని ఆరోపించారు. ఇది తనను, తన కుటుంబ సభ్యులను మానసిక ఇబ్బందులకు గురిచేసేందుకు జరుగుతున్న కుట్ర అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

జోగి రమేశ్ చేసిన ఆరోపణలపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్పం దించారు. ప్రజాప్రతినిధిగా తన కార్యాలయానికి ఎవరైనా రావొచ్చని, ఆ క్రమంలోనే మేఘన కుటుంబ సభ్యులు కూడా తనను కలిశారని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ ఆరోపణ లకు సంబంధించి పూర్తి వివరాలతో స్పష్టత ఇస్తానని ఆయన వెల్లడించారు. ఈ పరిణా మాలతో జోగి రమేశ్ వ్యక్తిగత కుటుంబ వివాదం కాస్తా వైసీపీ, టీడీపీ నేతల మధ్య పరస్పర రాజ కీయ ఆరోపణలకు దారితీసింది.

# ఎన్నికల షెడ్యూల్ పేరుతో దుష్ప్రచారం

## ఎస్ఇసి అనిల్‌చంద్ర పునేతా



**విజయవాడ,ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ పేరుతో దుష్ప్రచారం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేతా వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కీలకంగా వాట్సాప్‌లో తిరిగే ఎన్నికల తేదీలను నమ్మవద్దు అని ఆయన తెలిపారు. తప్పుడు ప్రచారం చేసేవారిపై సైబర్ చట్టాల కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ఇంకా ఎన్నికల ఓటరు జాబితా వెల్లడి ,రిజర్వేషన్లు కల్పన తదితరంశాలపై నిర్ణయాలు స్పష్టం జరగవలసి ఉందన్నారు. ఇవన్ని పూర్తయిన తరువాత ఎన్నికల నిర్వహణంశం కొలిక్కి వస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సమాచారం మీడియా ద్వారానే వెల్లడిస్తామని వివరించారు. అధికారిక ప్రకటన వచ్చేవరకు ఇలాంటి వాటిని నమ్మవద్దు అని ఎస్ఈసీ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నకిలీ జీవోలు, షెడ్యూల్‌ను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వారిపై ఇప్పటికే సైబర్ నేర పరిధిలో ఫిర్యాదులు చేసామన్నారు. బాధ్యులను గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ అంశంపై తమను సంప్రదించాలని ఎస్ఈసీ మీడియాకు విజ్ఞప్తి చేసారు.

# మైలవరంలో ఫేక్ ఫుడ్ ఆఫీసరు బెదరింపు

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరంలో ఓ హోటల్‌లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పేరుతో ఓ వ్యక్తి హాల్‌చల్ చేశాడు. హోటల్‌ను సీజ్ చేస్తామని, తనిఖీ సమయంలో తీసిన వీడియోలను మీడియాలో ప్రచారం చేస్తామని బెదిరింపులకు దిగాడు. డబ్బులు డిమాండ్ చేయడంతో పోలీసులను బాధితుడు ఆశ్రయించాడు. ఆధునిక టెక్నాలజీ సురక్షా 360 సీసీ టీవీ కెమెరాల ద్వారా సదరు వ్యక్తి కారును పోలీసులు గుర్తించారు. ఆ కారును స్వాధీనం చేసుకున్న సమయంలో తుపాకీ లాంటి ఒక బొమ్మ పిస్టల్‌ను గుర్తించారు. అది సిగరెట్ లైటర్ మాత్రమే అని, నిజమైన తుపాకీ కాదని పోలీసులు నిర్ధారించారు. ఫేక్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కుంభా గోవిందును పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

# ఓ ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులపై కేసు నమోదు

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులపై సత్యనారాయణపురం పోలీసులు కేసు నమోదు చేశారు. 2023 అక్టోబర్‌లో ఈ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అప్పయమ్మ అనే వృద్ధురాలు మృతి చెందింది. అయితే అర్హత లేని వైద్యులు చికిత్స అందించడం వల్లే తన తల్లి మరణించిందని బాధితుడు కృష్ణమూర్తి కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో, విజయవాడ మూడో అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు సదరు వైద్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇంద్రకీలాద్రిపై రూ.13కోట్లతో రెండో ఘాట్‌రోడ్డు



**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం బెజవాడ ఇంద్రకీలాద్రిపై రెండో ఘాట్‌రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. ఈ గిరిపై కొలువైన కనకదుర్గమ్మ తల్లి సన్నిధికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రెండో ఘాట్ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి స్పష్టం చేసారు. ఈ క్రమంలో దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం, ఆర్అండ్‌బీ శాఖ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఎన్ఐఆర్ఎం)సంయుక్త ఆధ్వర్యంలో రెండవ ఘాట్‌రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. కొత్త ఘాట్‌రోడ్డు నిర్మాణానికి రూ.13 కోట్లతో బడ్జెట్ అంచనాలను ఆర్అండ్‌బీ సిద్ధం చేసి దేవస్థానానికి ఇచ్చింది. త్వరలో డీపీఆర్ తయారీ బాధ్యతలను ఆర్అండ్‌బీ ద్వారా ఓ సంస్థకు అప్పగించను న్నారు. ప్రస్తుతం దుర్గాఘాట్ ఎదురుగా ఉన్న ఘాట్‌రోడ్డును 50 ఏళ్ళ పూర్వం నిర్మించారు. అప్పటితో పోలిస్తే ఆలయా నికి వచ్చే భక్తులు, వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఈ మార్గం తీవ్ర రద్దీని ఎదుర్కొంటోంది. హైదరాబాద్ వైపు నుంచి ఎన్‌హెచ్65 మీదుగా వచ్చే మార్గంలో కనకదుర్గ ఫ్లైఓవర్ కింద కుమ్మరిపాలెం జంక్షన్ దాటిన తర్వాత కొత్త ఘాట్‌రోడ్డు ప్రారంభం కానుంది. కొండపై ప్రస్తుతం ఉన్న 'ఓం టర్నింగ్' వద్ద కలిసేలా ప్రతిపాదనలు రూపొందించారు. దీంతో ఆలయానికి వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గం అందుబాటులోకి రానుంది. దుర్గగుడి ఈవో వి.కె. శీనానాయక్‌ను వివరణ కోరగా, రెండో ఘాట్‌రోడ్డుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఆర్అండ్‌బీ, ఎన్ఐఆర్ఎం అధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించామని, దసరా ఉత్సవాల అనంతరం ఈ ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తామని వెల్లడించారు.

# అభివృద్ధిని ఓర్వలేక గొడ్డలిపార్టీ అరాచకాలు

## వైసిపి నేతల అక్రమాలపై కఠినచర్యలు: మంత్రి అనగాని





**తిరుపతి,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సఃక్షేమమే లక్ష్యంగా అభివృద్ధిదిశగా పనిచేసుకువెళుతుంటే వైసిపి గొడ్డలిపార్టీ నేతలు ఓర్వలేక అరాచకాలకు పాల్పడుతోందని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. అక్రమాలకు,అవినీతికి పాల్పడి, భూకబ్జాలు చేసిన వాళ్ళు పెద్దమనుషులుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. తిరుపతి ప్రజలు వైసిపి నేతల అక్రమాలు తెలుసుకున్నారని అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఓ హోటల్‌లో మీడియా సమావేశం మంత్రి అనగాని నిర్వహించారు. తిరుపతికి సమీపంలోని దామినేడు భూములకు కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిష్కరిస్తున్నామన్నారు. మఠానికి సంబంధించి నటువంటి భూములకు కూడా సమస్యల్ని పరిష్కరించేలా చూస్తున్నామన్నారు. గొడ్డలి పార్టీ నేతలకు ప్రజలు బాగుండడం ఇష్టం లేదని, కులాల మధ్య మతాల మధ్య,నాయకుల మధ్య అధికారుల మధ్య చిచ్చులు పెడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయంగా దమ్ము ధైర్యంతో ఎదుర్కోవాలని,అడ్డదారుల్లో వ్యక్తిగతంగా ఎవరినీ విమర్శించొద్దని మంత్రి హితవు చేశారు. గతంలో తిరుపతిలో వైసిపి నేతలు భూములను దోచుకున్నట్టు విజిలెన్స్ విచారణలో తేలిందన్నారు. తిమ్మనాయుడుపాలెం,మంగళం ,తిరుచానూరు వివిధ ప్రాంతాలలో భూకబ్జాలు పాల్పడ్డారని ఆయన తెలిపారు. వైసిపి నేతలు చేసిన పాపాలు పండే రోజులు దగ్గరపడ్డాయని, తిరుపతి ప్రశాంతతకు భంగం వాటిల్లేలా వైసిపి నేతలు ప్రతి రోజూ ఏదో ఒక రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు. మీలాంటి వాళ్ళు ఎంతమంది వచ్చినా తిరుపతి ప్రజలకు హాని చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని మంత్రి అనగాని ఘాటుగా హెచ్చరించారు. డిఎస్సీ పై తప్పుడు లెక్కలు చెబుతున్నారని, దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. 16,263 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, తొలి సంతకం చేసింది చంద్రబాబు డిఎస్సీ పైనే అని తెలుసుకోవాలన్నారు. వైసిపికి 18 స్థానాలు ఉంటేనే ప్రతిపక్ష హోదా అనేది తెలుసుకోవాలని,రానున్న ఎన్నికల్లో పార్టీ జెండా కూడా కనిపించదన్నారు.

# పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం: హోంమంత్రి అనిత

**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళల భద్రతతోబాటు పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. తిరుపతి నగరంలో నూతనంగా నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషమన్నారు. ఆ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన అవగాహన బోర్డులు కూడా ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించేలా ఉన్నాయని పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆమె కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఇక్కడ పోలీస్ కమిషనరేట్ ప్రతిపాదనల్లో ఉందని హోంమంత్రి పేర్కొంటూ పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లాలో నేరాల శాతం బాగా తగ్గిందని, కొత్త జిల్లాల్లో నూతన మహిళా పోలీస్టేషన్ల నిర్మాణం జరుగుతోందని హోంమంత్రి అనిత తెలిపారు.



# డ్రోన్ బ్యాటరీ తగిలి హోంమంత్రికి స్వల్పగాయం

**తిరుపతి,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో అట్టహాసంగా ప్రారంభమైన అమరావతి ఛాంపియన్‌షిప్ కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు ఓ డ్రోన్‌కు చెందిన బ్యాటరీ ప్రమాదవశాత్తు ఆమె చేతిపై పడటంతో స్వల్ప గాయమైంది. అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఓ డ్రోన్‌కు సంబంధించిన బ్యాటరీ ఛార్జింగ్ తగ్గిపోయింది. దాంతో ఆ డ్రోన్ కిందికి పడిపోగా, దాంట్లోని బ్యాటరీ ఊడి, నేరుగా వేదికపై ఉన్న మంత్రి అనిత కుడిచేతిపై పడింది. ఈ అనూహ్య ఘటనతో అక్కడున్న అధికారులు, భద్రతా సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమైన తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు మంత్రి అనితకు ప్రథమ చికిత్స అందించి, గాయమైన చేతికి బ్యాండేజ్ వేశారు. చేతికి గాయమైనప్పటికీ అనిత బ్యాండేజ్‌తోనే తన ప్రసంగాన్ని పూర్తి చేశారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించారు. ప్రమాదానికి కారణమైన డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సాంకేతిక లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన నేపథ్యంలో వివిపిల భద్రత, కార్యక్రమాల్లో డ్రోన్ల వినియోగంపై ఉన్న నిబంధనలను సమీక్షి ంచనున్నట్లు తెలుస్తోంది.

# ఏషియా బుక్ ఆఫ్‌రికార్డ్స్‌లో ఎపి మల్టీస్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్

## అమరావతి ఛాంపియన్‌షిప్-2026 రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం







**తిరుపతి/తిరుపతి క్రీడ,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి చేపట్టిన ప్రతిష్టాత్మక మల్టీ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ కార్యక్రమం నూతన రికార్డు సృష్టించింది. రాష్ట్రవ్యాప్తంగా తిరుపతి వేదికగా నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అధికారికంగా స్థానం సంపాదించింది. 175 నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రాథమిక పోటీల్లో సుమారు 2,07,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో సుమారు 84,000 మంది పోటీపడగా, ప్రతిభ కనబరిచిన 9,911 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 12 క్రీడా విభాగాల్లో అండర్-17, అండర్-23 కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ, యూనివర్సిటీ స్థాయిల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీయడమే ఈ క్రీడల పోటీల లక్ష్యంగా నిర్దేశించారు.

తిరుపతి ఎన్టీఆర్ స్టేడియం వేదికగా అమరావతి ఛాంపియన్‌షిప్-2026 రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్రీడల శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ,శాప్స్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు జ్యోతిప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడ, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా అమరావతి ఛాంపియన్‌షిప్‌ను రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు 92లక్షల రూపాయలు ప్రైజ్ మనీతో బాటు గుర్తింపు, ప్రోత్సాహకాలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్రం సహకారంతో రాష్ట్రంలోని క్రీడా మైదానాల అభివృద్ధికి 2025లో 75కోట్లు కేటాయించారని, ఈ ఏడాది కూడా సుమారు 200-250 కోట్ల వరకు నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వచ్చే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో క్రీడా మౌళిక వసతులను భారీగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్రీడా కోటా రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచడంతో పాటు, డీఎస్సీ ద్వారా 382 క్రీడా కోటా పోస్టులను భర్తీ చేసి ఉపాధ్యాయ ఉద్యోగాలకు అవకాశం కల్పించినట్లు మంత్రి తెలిపారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలోని పాఠశాలలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మట్టిలో మాణిక్యాలైన క్రీడా ప్రతిభను తీసుకురావడంలో శాప్స్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ క్రీడలతో విద్య-విద్యతో ఉద్యోగం అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. శెట్టిపల్లిలో సుమారు 20 ఎకరాల్లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, ఎం ఎల్ సి లు బల్లి కల్యాణ చక్రవర్తి, కంచర్ల శ్రీకాంత్, రాం భూపాల్ రెడ్డి, తిరుపతి,చిత్తూరు జిల్లాల ఎమ్మెల్యేలు శ్రీనివాసులు, పులివర్తి నాని, ఆదిమూలం, బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, మురళి మెహన్, పాశం సునీల్, ఆరవ శ్రీధర్, గురజాల జగన్మోహన్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

## ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం వహించే క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి హెచ్చరించారు. ఎస్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ సిఎండి జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా సంస్థ పరిధిలోని 9 జిల్లాల నుంచి 56 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను విన్నవించారు. గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరులో నిరక్ష్యం వహిస్తున్నారని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సర్వీసుల మంజూరులో జాప్యం వహించే అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సంబంధిత నోడల్ ఆఫీసర్లను సిఎండి ఆదేశించారు. ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు, ఓల్టేజ్ సమస్యలు, పేరు మార్పిడి తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది పనితీరుపై ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్‌ఏసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, ఆర్. పద్మ, ఎం. మురళి కుమార్, ఎన్. శోభా వాలెంటీనా, సిహెచ్ రామ చంద్ర రావు, కే. సంపత్ కుమార్, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు శ్రీకాంత్, చక్రపాణి, జగదీష్, భాస్కర్ రెడ్డి, హేమలత, లత, పిఆర్ఒ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.



# రెండో రోజు పరీక్షకు 73 శాతం హాజరు

**తిరుపతి, ఆగస్టు24ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పీడిసిఎల్ పరిధిలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న నియామక పరీక్ష రెండో రోజు సోమవారం 73శాతం మంది హాజరయ్యారు. ప్రశాంత వాతావర ణంలో ఈ పరీక్షలు జరిగిందని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఎస్పీడీసీఎల్ పరిధిలోని 21 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 2,427 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి వుండగా, 1,779మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు.

# మృతుల కుటుంబాలకు డి.సిఎం పవన్, ఎమ్మెల్యే నానాజీ ప్రగాఢ సానుభూతి

**కాకినాడ రూరల్, ఆగస్టు 24 ప్రభాత వార్త:** సూర్యరావుపేట ఎన్టీఆర్ బీచ్ వద్ద అలల ఉధృతికి నలుగురు యువకులుగల్లంతై, ఇద్దరు మృతి చెందినఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. వారి ఆదేశాల మేరకు రెస్క్యూ బృందాలు, గజఈతగాళ్ళు, మెరైన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి ఇద్దరి మృతదేహాలనువెలికితీశారు. సురక్షి తంగా బయటపడిన మరో ఇద్దరు యువకులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే నానాజీ తనయుడు

పంతం సందీప్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకులను పరామర్శించి, మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని సందీప్ భరోసా ఇచ్చారు.

# 2029లో ఆలూరు గడ్డపై టిడిపి జెండా ఎగరాలి

## స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలి

## సాగు, తాగునీటిపై ప్రత్యేక దృష్టి

## మంత్రులు నిమ్మల రామానాయుడు, సవితమ్మ



**సోమవారం ఆలూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల**

**ఆలూరు,ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాబోయే 2029 ఎన్నికలలో ఆలూరు గడ్డపై టిడిపి జెండా రెపరెపలాడాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. సోమవారం ఆలూరులోని ఆర్ అండ్‌బి అతిథి గృహం ఆవరణ నందు జరిగిన నియోజకవర్గ టిడిపి నాయకుల సమన్వయ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి సమన్వయంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గానికి ఇన్‌చార్జి మంత్రిగా తనతో పాటు మంత్రి సవితమ్మను పంపించారని తెలిపారు. ఈ సమావేశానికి జనసేన ఇన్‌చార్జి వెంకప్ప,బీజేపీ ఇన్‌చార్జి తిమ్మప్ప, రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ బుజ్జమ్మ,ఇతర కార్పొరేషన్ల ఛైర్మన్లు,ఏఎంసీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు,టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,పాత్రికేయులకు మంత్రి నిమ్మల రామానాయుడు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ,మూడు పార్టీలు ఒకే మాటపై నడవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే ఐక్యతను కొనసాగించి అత్యధిక స్థానాలలో విజయాలను సాధించాలన్నారు. 2029 ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ఇప్పటి నుంచే పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం ఆర్థికంగా తీవ్రంగా వెనుకబడిందని రామానాయుడు విమర్శించారు. రాయలసీమలో సాగు,తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రామానాయుడు తెలిపారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని,సుమారు రూ.1,607 కోట్ల విలువైన పనులను రెండేళ్లలో పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికలలోపు పనులను పూర్తి చేసి ప్రజలకు సాగు,తాగునీటి సౌకర్యం మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంతాన్ని సుభిక్షంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు అవసరమని రామానాయుడు కోరారు.

# విస్తృతంగా సేవా కార్యక్రమాలు: ఆవుల ఈశ్వర్ రెడ్డి

**తిరుపతి,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలో లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస సేవలు మరింత విస్తృత పరు స్తామని, పేదలను ఇతోధికంగా ఆదుకోవడమే ఈ క్లబ్ ప్రధాన లక్ష్యమన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస చాప్టర్ నూతన అధ్యక్షుడిగా ఆవుల ఈశ్వర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఉదయం ఓ హోటల్‌లో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతిని ధులు విజయభాస్కర రెడ్డి, రాజారెడ్డి నేతృత్వం లో నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. వెంటనే ఈశ్వర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనం తరం లయన్స్ పిన్ గావెల్ , హామర్‌ను జోన్ ఇంచార్జ్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్ ఇంటర్నేషనల్ ప్రతినిధి రాజారెడ్డి మాట్లాడుతూ నూతన సభ్యత్వం పొం దిన సభ్యులను పరిచయం చేసి వారి విధి విధానాలను తెలియజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నో నూతన కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలియజేశారు.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-530 013.
"ape-Procurement Tender Notice"
Tenders are invited from APEPDCL for supply of AB Switch spares, LT HG Fuse sets through ape-Procurement. For further details please visit www.apeprocurement.gov.in Phone No.: 0891-2582302,303, Email: cgm_pmm@apeasternpower.com
Advt-45
Chief General Manager /P&MM

వార్త

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని భ్రమల్లో పడిపోతారు.

న- అరిస్టాటిల్

# సంస్కరణలే కాదు, నిత్యం నిఘా ముఖ్యం!

***ఈ మధ్యన నేరాలకు అలవాటుపడ్డవారికి సైబర్ క్రయిం తేలిక అనిపిస్తుంది! అలాంటి నేర ప్రవృత్తి ఉన్న వారికి సహకారం అందించి, తెలివితేటలతో, చేతికి మట్టి అంటకుండా డబ్బు సంపాదించే వారిసంఖ్య ఎక్కువయింది! వీరి మీద నిఘా మరింత అవసరం! రాష్ట్రాల పరిధులను దాటి జైళ్లల్లో స్నేహాలు పెంచుకొనే అనుభవజ్ఞులైన నేరస్థుల మీద జైలు అథార్టీలు, పోలీసులు ఎక్కువ నిఘా ఉంచక తప్పదు! గొలుసులు తెంపుకొని పోయేవారు, కార్లు, స్కూటర్లు దొంగిలించే వారు, మాయమాటలు చెప్పి సొమ్ము అపహరించే వారు ఇలాంటి వారికై పోలీసులు అప్రమత్తంగా వుండక తప్పదు! ఇలాంటి వారే జైలులో నేరాలు నేర్పరితనంలో నిష్ణాతులైన పాత నేరస్థుల దగ్గర శిక్షణ పొంది బయటకు వస్తారు! వారిని నిరంతరం నేరాలు చేయ కుండా అదుపులో వుంచుకోవటానికి పోలీసులు ఒక కన్నేసి వుండకతప్పదు! నేరాలు, నిఘా,నేరస్థులూ, పోలీసులూ, జైలులోపల, బయట, ఆనేర ప్రపంచమే మరో లోకం లాంటిది!***



రావులపాటి సీతారాంరావు

పోలీసుల సంస్కరణల గురించి చాలా చర్చలు దేశంలో జరిగాయి! ప్రస్తుతం మేధావులు, మీడియా ఫోకస్ పెట్టాల్సింది, జైళ్లలో సంస్కరణల గురించి! ఈమధ్యన విచ్చల విడిగా పెరుగుతున్న నేరాల వెనక ఏం జరుగుతున్నది అని శోధిస్తే జైళ్ల ల్లో వున్న నిందితులు, నేరస్థులే 'క్రయిం' అనే అగ్నికి ఆజ్యం పోస్తున్నట్లుగా అనేక ఉదంతాలు సోదాహరణలతో సహా బయటకు రావటం దీర్ఘంగా, లోతుగా ఆలోచించాల్సిన అంశంగా కనపడుతున్నది! సంస్కరించబడాల్సిన నేరస్థులు జైళ్లల్లో వృత్తి నైపుణ్యాలకు పదును పెట్టుకుంటున్నారన్న వార్త విభ్రాంతి కలగజేయటమే కాదు ఆధునిక జీవన శైలికి అలవాటుపడినవారికి కలవరపాటు కలిగిస్తున్నది! అంతా బాగుంది, సాంకేతికంగా అభివృద్ధి పథంలో పయనిస్తున్నాం సంస్కరణలు అన్ని శాఖలలో చేపట్టాం అని చంకలు గుద్దుకుంటున్న ప్రభుత్వాలూ, సంబంధిత అధికారులూ, ఒక్క క్షణం ప్రసిద్ధి గాంచిన జైళ్ల వైపు దృష్టి మరల్చి లోతుపాతులలోకి వెళ్తే నేర సంబంధిత నైపుణ్య చరిత్రలో దేశం ఎంతగా కూరుకొనిపోయి వుందో ఇట్టే అర్థమవుతుంది! కానీ ఆ విషయం మీద దృష్టి పెట్టే అధ్యయనపరులూ, అనుభవజ్ఞులు కనుమరుగవటంతో ఈ విషయం నివురు గప్పిన నిప్పులా వుంది! జైళ్లల్లో కొత్తగా నేరాలు ఆపాదించబడిన వారు, కొద్దిపాటి శిక్షలు పడినవారూ, పశ్చాత్తాపంతో కృంగిపోతూ, జైలు గోడలు దాటగానే బుద్ధిగా వుండాలనే మానసిక దృక్పథంతో సహజంగానే వుంటారు! నేరస్థులుగా ముద్రించబడటం అలాంటి వారిని కృంగదీస్తుంది! కొత్తగా జైలు గోడలు మధ్య అడుగు పెట్టిన వారికోసమే సంస్కరణలు విజ్ఞులు తలపోసారు! ఓపెన్ ఎయిర్ జైళ్ళు అందుకోసమే నిర్మించారు! జైలులో కృంగిపోతూ, నిరంతరం చేసిన తప్పును గురించి ఆలోచించకుండా, బయటనే ఆకాశం, ప్రకృతి, చెట్లూ, చేమలు చూస్తూ జైలు జీవితం మరిచిపోయేలా చేసే ప్రయత్నమే ఓపెన్ ఎయిర్ జైళ్ళ ప్రయోగం! సేద్యం చేయటం, పంటలు పండించటంతో పాటు చదువు కోవటం, పరీక్షలురాయటం, డిగ్రీలు సంపాదించుకొని బయటకు వచ్చి నేర ప్రవృత్తిని పూర్తిగా వదిలేసి నేర రహిత జీవితాన్ని గడిపేందుకు అవకాశాలు కల్పించాలనే ఆలోచన చాలా గొప్పది! కానీ ఎంత వరకు ప్రభుత్వాలు ఈ విషయంలో సఫలీకృతులవుతున్నారనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది! సైబర్ క్రయిం వచ్చింతర్వాత ఈ నేరాల తర్ఫీదు జైళ్లల్లోనే లభ్యపడుతున్నదనే విషయం గూడా ఈమధ్య వెలుగులోకి వస్తున్నది! 'హేబిట్యుయల్ అఫెండర్స్' పేరుతో (హెచ్.ఓస్) (పోలీసు పరిభాషలో) నిరంతరం నేరాలు చేసేవాళ్లను రికార్డుల కెక్కిస్తారు! డోషియర్ క్రిమినల్స్ (డి.సి) లాంటి గుర్తింపుతో క్రయిం రికార్డ్ బ్యూరోలలో జిల్లాలలో, రాష్ట్ర పరిధులను, దేశ పరిధులను అతిక్రమించి చేసే వారిని జాబితాల్లో నమోదు కాబడుతాయి! నేషనల్ క్రయిం రికార్డ్ బ్యూరోలో వారి చరిత్ర నిక్షిప్తపర్చ బడివుంటుంది! ఈ రికార్డులకు తోడు కొత్తగా సైబర్ క్రైం నేరస్థుల జాబితా గూడా ప్రత్యే కంగా చేర్చబడింది! హేబిట్యుయల్ అఫెండర్స్ జైళ్లల్లో కొత్తవారిని చేరదీసి, మాయమాటలతో లొంగదీసుకొని జైళ్ళ బయటకు వెళ్ళగానే ఏవిధంగా లింక్లు ఏర్పరుచుకొని నేరా లు చేయాలనే 'జ్ఞానాన్ని' వారు



ప్రసాదిస్తున్నారు! కొత్తవారు అవిధంగా బయటకు వచ్చింతర్వాత గూడా మరిన్నినేరాలు, మరింత అనుభవంతో చేయటానికి సాహసిస్తున్నారు. జైళ్ళ ల్లో నిఘా బయటకు రాగానే ఏర్పరిచే పోలీసుల నిఘాతో బాటు, జైళ్లల్లో వుండే నేరస్థుల్లో గూడా కొందరు పోలీసు లకు ఇన్ఫార్మెంట్సుగా మారి అవసరమైన 'క్లూస్' యిచ్చే సహకారం గూడా అందిస్తున్నమాట ప్రక్కనపెడితే ఏవిధంగా జైళ్ల్లో మరింత కట్టుదిట్టంగా ఇలాంటి నేరప్రక్రియను ఆపు చేయాలనే అంశం మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఏర్ప డింది! ఈ మధ్యన తెలంగాణా పోలీసుల దృష్టికి నేరస్థుల జైలు లింకులు కొన్ని కేసుల ద్వారా బయటకు వచ్చాయి.! ఒక నేరస్థుడు, జైలు నుంచి బయటకు రాగానే, అమాయకుడైన కారు డ్రైవర్ను పెద్ద రెంట్ను చెల్లించి, ఆ కారుడ్రైవర్ వాష్ రూంకు వెళ్ళినప్పుడు ఆ కారుతో ఉడాయించిన సంగతి, మరో కారును అతను దొంగిలించినప్పుడు బయట పడింది! సిద్దిపేట పోలీసులు ఈ కేసులను పరిష్కరించటంతో జైళ్ళల్లో నేరస్థుల లింక్లు బాగా బయటకు వచ్చాయి! సుదర్శన్ అనే ఈ నేరస్థుడికి జైలులో వున్న ఒరిస్సా నేరస్థుడితో స్నేహం ఏర్పడిన తర్వాత విడుదల అయిన సుదర్శన్ ఒరిస్సాకు వెళ్ళి అక్కడ నేరస్థులతో సంబంధాలు ఏర్పరుచుకొని వివిధ రకాల నేరాలకు పాల్పడిన విషయం పోలీసుల దర్యాప్తులో తేలింది! నేరస్థుడితో జైలులో ఏర్పడిన సంబంధాలు, జైలు బయటకు వచ్చే నేరస్థుడికి బాగా ఉపయోగపడ్డాయి! కొత్తగా పెళ్ళయిన పిల్ల మంగళ సూత్రం చైన్ స్నాచర్లు తెంపుకొని పోవటంతో ఆ పిల్ల తల్లిదండ్రులు, సెంటిమెంట్ దృష్టిలో పెట్టుకొని బాధపడ్తుంటే అనుభవజ్ఞుడైన పోలీసు ఆఫీసర్ 'మీ అమ్మాయి మంగళసూత్రం తప్పక దొరుకుతుంది' అని హామీ యిచ్చి ఆ సాయంత్రాని కల్లా ఆ మంగళ సూత్రం చెక్కు చెదరకుండా తీసుకొని వచ్చి ఇవ్వగానే పిల్ల తల్లిదండ్రులు ఆ ఆఫీసర్ను దేవుడిగా భావించారు! పోలీసు ఆఫీసర్కు క్రితం రోజు రాత్రి జైలు నుంచి బయటకు వచ్చిన నేరస్థుడు మరో నేరస్థుడు ఇలాంటి దొంగతనాలలో ఆరితేరిన వాడని చెప్పిన సంగతి జ్ఞప్తికి తెచ్చుకొని తనకు ఆచూకీ ఇచ్చిన నేరస్థుడి సహకారంతో మంగళ సూత్రం దొంగిలించిన నేరస్థుడిని పట్టుకోగలిగాడు. జైలు నుంచి బయటకు వచ్చే నేరస్థుల మీద నిరంతర నిఘా అవసరం! అనుభవజ్ఞులైన క్రయిం పర్యవేక్షించే పోలీసులు చేసే పని అదే! అయితే నిఘా, ఇన్ఫార్మెంట్సును డెవలప్ చేసే విధానాలు, బయట మంచిగా బ్రతుకుదామని వచ్చే నేరస్థులను టార్గెట్ చేయగూడదు!. నిజానికి బయటకు వచ్చే నేరస్థుల్లో చాలామంది బుద్ధిగా బయట బ్రతుకుదామని వచ్చేవారే ఎక్కువ మంది! వారికి ఉపాధి కల్పించే అవకాశాన్ని అధికారులూ ప్రభుత్వమూ, సంస్కరణల్లో ఒక భాగంగా తీసుకోక తప్పదు! ఈమధ్యన నేరాలకు అలవాటుపడ్డవారికి సైబర్ క్రయిం తేలిక అనిపి స్తుంది! అలాంటి నేర ప్రవృత్తి వున్న వారికి సహకారం అందించి, తెలివితేటలతో, చేతికి మట్టి అంటకుండా డబ్బు సంపాదించే వారి సంఖ్య ఎక్కువయింది! వీరి మీద నిఘా మరింత అవసరం! రాష్ట్రాల పరిధులను దాటి జైళ్ళల్లో స్నేహాలు పెంచుకొనే అనుభవజ్ఞులైన నేరస్థుల మీద జైలు అథార్టీలు, పోలీసులు ఎక్కువ నిఘా ఉంచక తప్పదు! గొలుసులు తెంపుకొని పోయేవారు, కార్లు, స్కూటర్లు దొంగి లించే వారు, మాయ మాటలు చెప్పి సొమ్ము అపహరించే వారు ఇలాంటి వారికై పోలీసులు అప్రమత్తంగా వుండక తప్పదు! ఇలాంటి వారే జైలులో నేరాలు నేర్పరితనంలో నిష్ణాతులైన పాత నేరస్థుల దగ్గర శిక్షణ పొంది బయటకు వస్తారు! వారిని నిరంతరం నేరాలు చేయకుండా అదుపులో వుంచుకోవటానికి పోలీసులు ఒక కన్నేసి వుండక తప్పదు! నేరాలు, నిఘా, నేరస్థులూ,

## వంటబట్టని 'పట్టా' భద్రత

'చదివిన చదువు ఒకటైతే చేసే ఉద్యోగం వేరు' అనుకుంటూ చాలా కాలంగా నిరుద్యోగులు సద్యోగులుగా మారి కాలం గడిపేసారు. సద్యోగమంటే మంచి ఉద్యోగం. ఏమాత్రం ఉపాధి లభించినా ఎలాగోలా బతికేస్తారులే అని సరిపెట్టుకునే రోజులు పోయాయి. సాధారణ డిగ్రీలుగా పేరుపడిన బిఎ, బికాం, బిఎస్సీ కోర్సులు ప్రస్తుత పరిస్థితుల్లో కాలం చెల్లినవిగానే చెప్పుకోవాలి. అంతకన్నా మంచి విజ్ఞానం లభించే కోర్సులకు ప్రత్యేక రూపకల్పనంటూ ఏమీ లేదు. ఆర్ట్స్, సైన్స్ అని విడివిడిగా ఉండే ఆయా సబ్జెక్టులను అటు చేసి ఇటు చేసి కాంబినేషన్లు మార్చి కొత్త కోర్సుల రూపకల్పన జరుగుతోందే తప్ప మరో ప్రయత్నం కానరాదు. పనికి రావని ఉద్యోగ ప్రవేశాల సమయంలోనే తెలియవస్తోంది. ఆ తర్వాత మళ్లీ అనుబంధ కోర్సులు తప్పనిసరి. వాటిపై అవగాహన పెంచుకుంటేనే ఏదో ఓ ఉపాధి దొరుకుతుంది. లేదంటే అంతే. బతుకు బస్టాండ్లో వెళ్లదీయాల్సిందే. పూర్వం అయితే 'సత్ర భోజనం మఠం నిద్ర' అనే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడాపరిస్థితి లేదు.కఠోర శ్రమ ద్వారా విద్యావంతులై ఆపై ఉన్నత ఉద్యోగాల్లోకి వెళ్లిన వారు లేకపోలేదు. అలాంటి వారు బహుతక్కువ. అందుకనే విద్యావిధానంలో కోర్సుల్లోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందంటుంటాం. కానీ అసలు సిసలు లోపమెక్కడుందో కనిపెట్టడానికి వేగిరం పూనుకోలేం. సంస్కరణలు చేపట్టలేం. అదే జరిగితే ఉన్నత విద్యావంతులంతా ఉత్తమ ఉద్యోగ పీఠాలు ఎక్కేవారే. దానాదీనా ఇటీవల 'నీతి అయోగ్' వెల్లడి చేసిన రిపోర్టులో 'సాధారణ డిగ్రీలకు ఉపాధి దొరక్క ఉద్యోమూ దక్కదంటూ చేసిన వ్యాఖ్యానాలను బట్టి భారతీయ విద్యావిధానం డొల్లతనం అర్థమవుతోంది. భారతదేశంలో 15 నుంచి 29 ఏళ్ల మధ్య యువత 8.7 కోట్ల మంది నిరుద్యోగులుగా ఉన్నా వారి ఆర్థిక పరిస్థితుల కారణంగా వారు ఏమీ పనిచేయకుండా ఖాళీగానే ఉన్నారని నీతి అయోగ్ స్పష్టం చేసింది. వికసిత్ భారత్ కోసం 'నైపుణ్యాభివృద్ధి పునఃకల్పన 2047' పేరిట నీతి ఆయోగ్ విడుదల చేసిన పుస్తకంలో ఎన్నో ఆసక్తికర అంశాలున్నాయి. 2021లో తన 78వ జాతీయ శాంపిల్ సర్వే ఆధారంగా ఈ నివేదిక రూపుదిద్దుకుంది. దేశంలో 8.5శాతం మంది పట్టభద్రులకే వారి అర్హతకు తగిన ఉపాధి దొరుకుతోంది. మిగిలిన వారికి తగిన ప్రాక్టికల్ నైపుణ్యత లేకపోవడంతో ఉపాధి మృగ్యమౌతోంది. 2014-15 నుంచి ప్రస్తుతం వరకు 7.67 కోట్ల మందికే సరైన శిక్షణ లభించినట్లు తేటతెల్లం చేసింది. చాలా మంది తమకు ఆర్థిక స్తోమతలేక సంప్రదాయ 'డిగ్రీ' కోర్సులు చదివాకతక్కువ వేతనాలకు చిన్నాచితకా ఉద్యోగంలో చేరి కుటుంబాన్ని పోషించుకుంటూ లేక చదువుల లక్ష్యాన్ని మరచిపోతున్నారు. అదీ గత్యంతరం లేక. ఇది నిజమేకావచ్చు. కానీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయా?లేవా? అన్నది ప్రశ్న. యువత చదివిన చదువుల్లో పసలేదని వారి అత్తెసరు చదువులకు వాళ్లే బాధ్యులని చెప్పడమే అసలు బాగోలేదు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్న వారెవరూ వారి చదువులను పక్కన బెట్టడంలేదు. భవిష్యత్తుకోసం ఆరాటపడుతూనే ఉన్నారు. కానీ వాళ్ల చదువులే వాళ్లకు శాపంగా ఉన్నాయనే ధోరణిలో నివేదికల విశ్లేషణలు సమంజసం కాదు. ప్రధానంగా విద్య నేర్చుకున్న వారందరికీ ఉపాధి లభించకపోవడానికి కారణాన్ని ఆ నివేదికలో విశ్లేషిస్తూ కళాశాలల్లో బోధించే సిలబస్కు,పరిశ్రమల వాస్తవ అవసరాలకు మధ్య ఏమాత్రం పొంతన ఉండటం లేదన్నది నీతి ఆయోగ్ ఉవాచ.చాలా విద్యాసంస్థల్లో పాఠ్యప్రణాళికలు కాలం చెల్లినవిగా ఉండి నేటి పారిశ్రామికావసరాలకు తగినట్టుగా లేవన్నదినివేదిక సారాంశం. ఇదంతా ఇలా ఉంటే ఉద్యోగవకాశాలు పరిమితంగా ఉన్నందున కూడా నిరుద్యోగుల్లో పోటీ వలన సంక్షోభానికి కారణమని నీతి ఆయోగ్ చెబుతోంది. వారి నివేదికలో ఒక ఉదాహరణను జోడిస్తూ ఇటీవల కేవలం 55 వేల ప్రభుత్వ పోస్టుల కోసం ఏకంగా 1.86 కోట్ల దరఖాస్తులు రావడం నిరుద్యోగ సమస్య తీవ్రతను తెలియచేస్తోంది. ఇలా వృత్తి ఉద్యోగాలేమీ లేకుండా ఖాళీగా ఉన్నవారిని 'నీట్' కేటగిరిగా విభజించింది. ఈకేటగిరీలో ఉన్న 88 శాతం మంది గృహసంబంధిత 'ఇంటిపనుల్లో' నిమగ్నమై ఉన్నారని పేర్కొంది. అంటే వారెవరికీ మంచి ఉద్యోగాల శిక్షణ ఏమీలేనందున ఖాళీగా ఉన్నారని చెబుతూనే వాళ్లకు శిక్షణనిచ్చే అవకాశాలను ప్రధానంగా చర్చించింది. దేశంలోని వర్క్ఫోర్స్ను పాఠశాల విద్యార్థులో, ఉన్నత విద్య, ఫార్మల్, ఇన్ఫార్మల్ వర్కర్లు, 'నీట్' యువత మహిళలు అనే ఐదు విభాగాలుగా విభజించి నైపుణ్య శిక్షణ ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియచేస్తోంది. ప్రభుత్వమే వారికి ఆర్థిక సహాయం చేయాలని సూచిస్తోంది. ఆయా రాష్ట్రాలు తమ ప్రాంతానికి అవసరమైన స్కిల్స్, నేర్పే దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని స్పష్టం చేసింది. మార్కెట్ డిమాండ్కు తగినట్లుగా నేటి పట్టభద్రులు తమ నైపుణ్యాలను పెంచుకుంటేనే పేద, మధ్య తరగతి విద్యార్థులకు కాలేజీ ఫీజులు భరించడమే కష్టమౌతున్న తరుణంలో కొత్తగా కోర్సులు నేర్చుకోవడం వారి తలకుమించిన భారమౌతోంది. ఈ నేపథ్యమేవారిని ప్రభుత్వ ఉద్యోగాల కోసం వెంపర్లాడే పరిస్థితి తెస్తోంది. అవేమీ కానరాక కేవలం కాగితం 'పట్టా'లతో తృప్తి పొందుతున్నారు. ఆ తర్వాత 'పని'కి రాకుండాపోతున్నారు. ఈ దేశ యువశక్తిని సక్రమంగా వినియోగించే దిశగాఆలోచనచేసి 'పట్టా' లిచ్చే కర్మాగారాలస్థానే 'స్కిల్డ్' శిక్షణనిచ్చి ప్రభుత్వమే వారికిఉద్యో గాలివ్వడం వల్ల యువతలో నైరాశ్యం తొలగుతుంది. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 8.23 లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఇటీవలనే సమాచారం బయట కొచ్చింది. వీటిని భర్తీ చేస్తే కొంతమందికైనా కొలువులు దొరకుతాయి కదా!

యుద్ధ వినాశన కాలంలో, ఆ మారణహోమం సమయంలో ఏ అమెరికా పౌరుడు భోగభాగ్యాలను సంపాదిస్తూ మత్తెక్కి ఉండకూడదని విశ్వసిస్తాడు.



రూజ్వెల్ట్

రాకుమారులు యుద్ధం గురించి మాత్రమే అధ్యయనం చేయాలి. వారికి శాంతి ఓ ఆటవిడుపు. మరో యుద్ధానికి సంసిద్ధత అవడానికి అవకాశం.



మాకియవెల్లి

## కృత్రిమ మేధతో మారుతున్న ఉపాధి ప్రపంచం..

డాక్టర్ మోటె చిరంజీవి

కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాల భవిష్యత్తుపై చర్చ మొదలైంది. నిన్నటి వరకు మనిషి గంటల తరబడి చేసిన పనిని నేడు ఏఐ కొన్ని నిమిషాల్లో పూర్తి చేస్తోంది. కంటెంట్ రచన నుంచి సాఫ్ట్వేర్ కోడింగ్ వరకు, కస్టమర్ సేవల నుంచి డేటా విశ్లేషణ వరకు అనేక రంగాల్లో ఏఐవినియోగం వేగంగా పెరుగుతోంది. దీంతో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళన సహజమే. అయితే అసలు ముప్పు సాంకేతికతలో కాదు.దానికి అనుగుణంగా మన నైపుణ్యాలను మార్చుకోకపోవడంలో ఉంది. ఏఐ కొన్నిరకాల పునరావృత పనులను సులభంగా నిర్వహించగలదు. ఒకప్పుడు ఒక పనికి పలువురు ఉద్యోగులు అవసరమైతే.. ఇప్పుడు సాంకేతికత సహాయంతో అదే పనిని తక్కువ మంది పూర్తి చేయగలుగుతున్నారు. సంస్థలకు ఇది వ్యయ నియంత్రణ, వేగం, ఉత్పాదకతను పెంచే మార్గంగా కనిపిస్తోంది. ఫలితంగా సంప్రదాయ ఉద్యోగాల్లో మార్పులు తప్పనిసరిగా వస్తున్నాయి.అయితే ఏఐ మనిషిని పూర్తిగా భర్తీ చేస్తుందనే భయం అంతగా వాస్తవికం కాదు.యంత్రానికి సృజనాత్మక ఆలోచన, మానవీయ అనుభూతి, పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకునే సామర్థ్యం పరిమితమే.ఏఐ ఇచ్చిన సమాచారాన్ని పరిశీలించి, సరైనదేదో నిర్ణయించి, దానికి మానవీయవిలువను జోడించేది మనిషే. ఏఐ వేగంగా విస్తరిస్తుండటంతో ప్రపంచ ఉపాధి రంగం పెనుమార్పులకు లోనవుతోంది. మనిషి గంటల తరబడి చేసే పనులను ఏఐఆధారిత సాధనాలు నిమిషాల్లో పూర్తి చేస్తున్నాయి. కంటెంట్ తయారీ, సాఫ్ట్వేర్, కస్టమర్ సేవలు, డేటా విశ్లేషణ, అకౌంటింగ్, మార్కెటింగ్ వంటిరంగాల్లో దీని వినియోగంపెరుగుతోంది. దీంతో ఉద్యోగ భద్రతపై ఆందోళన కూడా పెరుగుతోంది. అయితే ఏఐ వల్ల ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఎంత మందిఉద్యోగాలు కోల్పోయారన్నదానికి ఖచ్చితమైన గణాంకం లేదు. కంపెనీలు ఉద్యోగ కోతలకు ఏఐతో పాటు పునర్వ్యవస్థీకరణ, ఆర్థిక పరిస్థితులు, ఆటోమేషన్ వంటి పలు కారణాలను చూపుతున్నాయి. అమెరికాలో ఉద్యోగ కోతలను నమోదు చేసే సంస్థ మాత్రం 2023 నుంచి ఏఐను ప్రత్యేక కారణంగా నమోదు చేస్తోంది.ఆ సంస్థ తాజా గణాంకాల ప్రకారం 2023 నుంచి 2025 చివరి వరకు అమెరికాలో 71,825ఉద్యోగ కోతలప్రకటనలకుఏఐ కారణంగా పేర్కొన్నారు.ఇందులో 2025లోనే 54,836 ఉద్యోగ కోతలు ఏఐతో అనుసంధానించబడ్డాయి. అంటే కేవలం రెండేళ్ల వ్యవధిలోనే ఏఐ ప్రభావం గణనీయంగా పెరిగిందని ఈ గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచ ఆర్థిక వేదిక అంచనాలు మరింత ఆసక్తికరంగా ఉన్నాయి.2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక, ఆర్థిక,జనాభా, పర్యావరణ మార్పుల ప్రభావంతో 9.2కోట్ల ఉద్యోగాలుకనుమరుగయ్యే అవకాశం ఉండగా, 17కోట్ల కొత్త ఉద్యోగాలు ఏర్పడవచ్చని అంచనా వేసింది. అంటే మొత్తంగా 7.8 కోట్ల ఉద్యోగాల నికర పెరుగుదల ఉండొచ్చని పేర్కొంది. అందువల్ల సమస్యఉద్యోగాలు పూర్తిగా అంతరించిపోవడమేకాదు. ఉద్యోగాల స్వరూపం మారడం.పాత నైపుణ్యాలకు డిమాండ్ తగ్గుతూ, ఏఐ, బిగ్డేటా, సైబర్ సెక్యూరిటీ, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మక ఆలోచన, కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం వంటి మానవ నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతోంది.కాబట్టి ఏఐని ఉద్యోగాల శత్రువుగా చూడటం కంటే.. దానిని ఉపయోగించగల నైపుణ్యాన్ని పెంచుకోవడమే పరిష్కారం.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సామాన్యులకు చేరేదెన్నడు?

ఐ.ప్రసాదరావు

సుమారు 200 సంవత్సరాల బ్రిటిష్ సామ్రాజ్య పతనం కోసం 90 సంవత్సరాల సుదీర్ఘ స్వాతంత్ర్య పోరా టం చేసి ఎందరో మహానుభావులు, స్వాతంత్ర్య సమర యోధులు తమ జీవితాలను త్యాగం చేసిన ఫలితంగా 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్ర్యం సాధించు కుని నేటికి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుని 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నాం. మన స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ఆశయాలు లక్ష్యాలు స్వాతంత్ర్య ఫలాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సామాన్యులకు అందుతున్నాయా అంటే నిస్సందేహంగా అందరికీ సమానంగా అందడంలేదు అనేది నిర్వివాదాంశం.అయితే పాలకులు త్వరలో భారత్ మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది అంటూ, 500ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది అని, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది అని చెప్పడం విడ్డూరంగా ఉంది. అయితే 1947 నాటికి నేటికి కొన్నిరంగాల్లో అభివృద్ధి చెందిన మాట వాస్తవమే. అక్షరాస్యత యనభై శాతం సాధించాం. ఐ.టి,ఫార్మా, రక్షణ, ఉత్పత్తిలో ముందంజలో ఉన్నాము. కొంతమేరకు మౌలిక వసతులు అభివృద్ధి పరచుట జరిగింది.అంతరిక్షంలో విజయ విహారం చేస్తున్నాం. అయినప్పటికీ నేటికీ 145కోట్ల మంది భారత జనాభాలో సుమారు ఎనభై శాతం ప్రజలు ప్రభుత్వాలు అందించే ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలు మీదే ఆధారపడి జీవిస్తున్నారు అని గణాంకాలు చెబుతున్నాయి. ఇటీవల సుప్రీంకోర్టు, వివిధ రాష్ట్రాల హైకోర్టులుకూడా ఈ పథకాలు పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కోకొల్లలుగా దేశంలో ప్రభుత్వ పథకాలపై ఆధారపడి బ్రతుకుతున్న ప్రజలను చూసి ఆశ్చర్యపోయారు. అసలు ప్రభుత్వాలురాజ్యాంగ నిర్మాతలు ఆశించిన విధంగా అందరికీ విద్య, వైద్యం,ఆర్థిక సామాజిక న్యాయం అందిస్తున్నాయా? ప్రభుత్వ ఆధీనంలో ఉండవలసిన అనేక అంశాలు, శాఖలు ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ చేస్తూ ప్రజాసంక్షేమం నుంచి ప్రభుత్వాలు పక్కకు జరుగుతూ, బడా పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ ప్రపంచానికి రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా వారి సంపదే దేశాభివృద్ధికి సూచిక అంటూ సంబురం పడిపోతున్నారు. దేశంలో సుమారు అరవై శాతం సంపద కేవలం ఒక శాతం ధనికుల వద్ద పోగుపడటం సమంజసమేనా? పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ఉపయోగించవలసిన ప్రజాధనాన్ని 'రైటాఫ్'లద్వారా బడా పారిశ్రామిక వేత్తలకు ధారాదత్తం చేస్తూ, ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేయడం ప్రజాస్వామ్య పాలనా?ఈ డెబ్బై తొమ్మిది సంవత్సరాల కాలంలో వివిధ పార్టీలు, ప్రభుత్వాలు అటు కేంద్రంలో, ఇటు వివిధ రాష్ట్రాల్లోపాలన కొనసాగించాయి. కేవలం ఆయా పార్టీల మనుగడకోసం,అధికారం సుస్థిరం చేసుకోవడం కోసమే ఓటుబ్యాంకు రాజకీయాలు చేసారు తప్ప దేశాభివృద్ధికి ముఖ్యంగా పేద మధ్య తరగతి ప్రజల జీవితాలు ఆర్థికంగా సామాజికంగా మెరుగుపరచడానికి, ముఖ్యంగా యువత విద్యార్థుల్లో ఆకాంక్షలను నెరవేర్చడానికి, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి, వ్యవసాయ పారిశ్రామిక రంగాలను బలోపేతం చేయడానికి ఏ మాత్రం ఇటీవల కాలంలో చిత్తశుద్ధితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయటలేదు అనేవాస్తవాన్ని మరువరాదు.అందు



చేతనే ఇటీవల కాలంలో రైతులు, శ్రామికులు, ముఖ్యంగా యువత జెన్జెడ్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా దేశం అభివృద్ధి చెందితే వలసలు వెళ్ళడం ఉండవు. ఏ రంగం నుంచి నిరసనలు వ్యక్తం కావుకదా!. ప్రభుత్వాలు చెబుతున్న అభివృద్ధి మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని వివిధరంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో మన దేశ ర్యాంకులు చూస్తే అర్థమవుతుంది. ముఖ్యంగా డాలర్తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు పతనం అవుతోంది. దాదాపు 96 వద్ద అటుఇటుగా కొనసాగుతోంది అంటే మన ఆర్థికవ్యవస్థ ఎంత బలహీన పడిందో అర్థం అవుతుంది. ప్రపంచ స్థాయిలో మన దేశం ఆకలి సూచిలో హంగర్ ఇండెక్స్లో 102వ ర్యాంకు, పౌర స్వేచ్ఛలో 110వ ర్యాంకు, ఆరోగ్య సూచికలో 45, విద్యా సూచికలో 101, అవినీతిలో 91, పత్రికా స్వేచ్ఛలో 157, ప్రజాస్వామ్య సూచిలో 104, మానవ అభివృద్ధిసూచికలో (హెచ్ డి ఐ) 130లో ర్యాంకు, తలసరి ఆదాయంలో149వ ర్యాంకు, జెండర్ గ్యాప్లో 148వ ర్యాంకు,శాంతి విషయంలో 127, సంతోష సూచిలో 116వ స్థానంలో ఉన్నట్లు వివిధ అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి. ఇక ఎంత సంపాదించినా కనీసం తినడానికి తిండి లేక ప్రజలు అలమటిస్తున్నారు. దీనికి కారణం అధిక ధరలు దేశంలో నేడు ద్రవ్యోల్బణం 4.38శాతం పైనే కదలాడుతుంది.ఇక ప్రపంచ దేశాల్లో కన్నా అతి తక్కువ తలసరి ఆదాయం సగటున 2.35 లక్షల రూపాయలు సంవత్సరం ఆదాయంతో చాలా మంది బ్రతుకుతున్న పరిస్థితి. జూన్ 2026గణాంకాలు ప్రకారం దేశంలో నిరుద్యోగం 5.5శాతం పైబడి ఉంది. సరికదా అరకొరగా అప్పుడు అప్పుడు ఎన్నికల్లో ఓట్లు సంపాదించుకోవడం కోసం జాబ్ క్యాలెండర్ అని చెబుతూ చేపట్టే పోటి పరీక్షలు దాదాపు అన్ని అవినీతి, పారదర్శకలేమితో జరుగుతున్న సందర్భంలో నేడు దేశంలో జన్జీ యువత నిరసన వ్యక్తం చేస్తున్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వాలు జవాబుదారీతనం లేకుండా నియంతృత్వ ఆధిపత్య ధోరణితో నిరసనలు అణిచివేసేందుకు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. ఇదేనా మన స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ఆశయాలు. ఇకనైనా పాలకులు మారాలి. నేడు మనదేశంలో ప్రతీ సంవత్సరం 100 కోట్ల రూపాయలు పైబడి సంపాదించే అపార కుబేరులు బిలియనీర్ల సంఖ్య 576మంది అని గ్రహించాలి. అదే సమయంలో పేదవాడు మరీ పేదవాడుగా మారుతున్న పరిస్థితి. అనేకమంది రైతులు,ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ప్రతీ సంవత్సరం ఆత్మహత్య చేసుకుంటున్నారు.అదే సమయంలో ప్రతీఒక్కరి నెత్తిమీద దాదాపు 1.5లక్షల రూపాయలు ప్రభుత్వ రుణం ఉందనే విషయాన్ని మరువరాదు. అభివృద్ధి పేరుతో కార్పొరేట్ వ్యక్తులు తీసుకున్న రుణాలు చెల్లించకపోవడంతో 'రైటాఫ్' పేరుతో ఈ పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం పది లక్షల కోట్ల రూపాయలు రద్దు చేసింది. అదే పేదవాడు, నిరుద్యోగి సామాన్య ప్రజలుఒక్క రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్న పరిస్థితి.అనర్హులకు కూడా ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలు అమలు చేయడం శోచనీయం. ప్రతీ విషయంలో రాజకీయ జోక్యంపెరుగుతుంది. ఇకనైనా పాలకులు ప్రభుత్వాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నిస్తే వారి ఆకాంక్షలను, ఆక్రందనలు పరిశీలించి పరిష్కారానికి కృషిచేయాలి. నైతికతతో, జవాబుదారీతనం ఉండటం ముఖ్యం. రాజ్యాంగ బద్ధమైన సంస్థలను స్వతంత్ర ప్రతిపత్తిగా పనిచేసే విధంగా చూడాలి. వ్యవసాయ పారిశ్రామిక రంగాలను బలోపేతం చేయాలి. నోటి మాటలతో స్వదేశీ అని కాకుండా, అందరూ స్వదేశీ వస్తువులు వాడేవిధంగా ప్రోత్సాహించాలి. ఎగుమతులు పెరగాలి. దిగుమతులు తగ్గాలి. విద్యా రంగంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంచాలి.రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్కు, నైపుణ్యాభివృద్ధి పెద్దపీట వేయడం ద్వారా అభివృద్ధి చెందు తుంది. సమన్యాయం, సామాజిక

## ప్రజావాక్కు



### ప్రణాళిక అత్యవసరం

**భారత్** వేగంగా పట్టణీకరణ చెందుతున్న వేళ, నగరాభివృద్ధిని కేవలం ఎత్తైనభవనాలు,ఎక్స్ప్రెస్వేలు, మెట్రో రైళ్లతో కొలవడం సరిపోదు.స్వచ్ఛమైన గాలి, తాగునీరు, సురక్షిత రహదారులు, సమర్థవంతమైన ప్రజా రవాణా, వరదలేని వీధులు,అందుబాటులో ఉండే గృహాలు కూడా నగర ప్రగతికి కీలక ప్రమాణాలే. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం భారత పట్టణ జనాభా 2050 నాటికి సుమారు95కోట్లకు చేరవచ్చు.దీనికిఅనుగుణంగా మౌలిక సదుపాయాల ప్రణాళిక అత్యవసరం.వాతావరణ మార్పులతో పట్టణ వరదలు,తీవ్రఉష్ణోగ్రతలు, కాలుష్యం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. కాబట్టి చెరువులు, కాలువలు, పచ్చనిప్రాంతాలను రక్షిస్తూ వర్షపునీటి నిర్వహణను బలోపేతం చేయాలి. 2025 తొలి అర్ధభాగంలో పరిశీలించిన 239 నగరాల్లో 122 నగరాలు జాతీయ పీఎం 2.5 ప్రమాణాన్ని మించినట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి.ఇది పట్టణ ప్రణాళికలో పర్యావరణానికి మరింత ప్రాధాన్యం అవసరమని స్పష్టం చేస్తోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బోధనలో నైతిక విలువలు భాగమవ్వాలి

**భర్తృహరి,** భాస్కర, సుమతీ,వేమన, శ్రీ కాళహస్తి శతకాలందు సమాజంలో ఎలా నడుచుకోవాలి, పెద్దలను ఎలా గౌరవించాలి, మంచి వారి సావాసంవల్ల కలిగే ప్రయోజనాలు, చెడు వారి దూరాలు,కష్టాల్లో కూడా ధర్మం తప్పకుండా ఉండటం,ఎప్పుడూ నిజంమాట్లాడటం, నమ్మకంగాఉండటం,ఇతరుల అభిప్రాయాలను హక్కులను, వ్యక్తిత్వాన్ని గౌరవించడం,తోటివారి కష్టాలను అర్థంచేసుకుని సహాయం చేయడం, మనం చేసే పనులకు నిర్ణయాలకు మనమే బాధ్యులమని గుర్తించడం. ఇవి సమాజంలో శాంతిని,వ్యక్తుల మధ్యపరస్పరనమ్మకాన్ని పెంచుతాయి. మంచి వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయి.

- డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### విద్యార్థులు నడవడికను అలవర్చుకోవాలి

**నేటి** యువత చిన్న చిన్న విషయాలను సైతం జీవితంలో పెద్ద విజయాలుగా భావిస్తున్నారు.వారికి నచ్చింది సంపాదించడంలో ఎంతవరకైనా బరి తెగిస్తూ తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తూ ప్రాణాలు తీసుకుంటున్నయువత భారీగా పెరిగిపోయింది. కుటుంబ నేపథ్యం తెలుసుకుని భవిష్యత్ జీవితంపట్ల అవగాహనతో ముందుకెళ్లాలి.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### పథకాలతో పెరుగుతున్న అవినీతి

**నేడు** మన దేశంలో ఆధునిక సాంకేతిక విజ్ఞానం పెరుగుతుంటే అవినీతి, అక్రమాలు తగ్గకపోగా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్న సామెత వలె ఇంకా పెరుగుతున్నాయి. ఈ మధ్య మన రాష్ట్రంలో అవినీతి అనూహ్యంగా పెరగటానికి మరోకారణం అనుచిత జనాకర్షక పథకాలు. కొందరు స్థితి పరులు వాటిని ఆశిస్తుంటే, వారికి అనుచితలబ్ధి కల్పిస్తున్నం దుకు సదరు ఉద్యోగులు డిమాండ్ చేస్తుంటే, కష్టపడకుండ వచ్చే డబ్బేనని లబ్ధిదారులు ఉదారంగా ఇస్తున్న కారణంవల్ల అవినీతి బాగా పెరిగిపోయింది. కనుక ఇక ముందు ఎవరైనా ప్రభుత్వోద్యోగంలో చేరేముందు గానీ, పార్లమెంటు,శాసన సభ్యులు,న్యాయ శాఖల్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టే ముందు గానీవారూ, వారికుటుంబీకుల ఆస్తుల వివరాలను బహిరంగంగా తెలపాలని కేంద్రప్రభుత్వం ఒక చట్టం తేవాలి.అప్పటి,ఇప్పటి ఆస్తులకి పొంతనలేని భారీతేడాఉంటే, ఆ అక్రమఆస్తులను అవినీతినిరోధకశాఖతక్షణం జప్తుచేయాలి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### తొండ ముదిరితే ఊసరవెల్లి

**మందులు** డాక్టరుగారి చీటి ప్రకారం ఇవ్వడం మందులు అమ్ముకునే దుకాణదారుల పని. తొండ ముదిరి ఊసరవెల్లిగా రంగులు మారుస్తుంది. మందులమ్ముకునే దుకాణాలు మందులు తయారుచేసి అమ్ముతున్నారు. ఆస్పత్రులు నడుపుతున్నారు. ప్రభుత్వం ఎంత మొత్తుకున్నా జనం చౌకయిన జనరిక్ మందులు వాడరు. ఏలనంటే డాక్టర్లు వారు మార్కెట్ చేయదలచిన మందులు రాసానతరు. జనాన్ని చైతన్యపరిచే ఉద్యమాలు ఈ దిశగా రావాలి.

- వి.ఆర్.ఆర్.ఎ. రాజు, హైదరాబాద్

### ధరలను తగ్గించాలి

**ప్రస్తుత** బ్లాక్ మార్కెట్ కారణంగా సిలిండర్ల అమ్మకాలు తగ్గడంతో సరఫరా గొలుసు సాధారణ స్థితికి వచ్చింది. అయితే, హోటల్స్ లోదొరికే టిఫిన్, భోజనం,కాఫీ, టీ,ధరలు మాత్రం తగ్గలేదు. హోటల్ యజమానులు ధరలు తగ్గించకపోవటంతో వినియోగదారులు చాలా నిరాశ చెందుతున్నారు. సిలిండర్ ధరను యాభై లేదా వంద రూపాయలు పెంచినవెంటనే, ఒక రకమైన టిఫిన్, భోజనం, టీ, కాఫీ ధరలను అమాంతం పది రూపాయలు పెంచారు. సిలిండర్ ధరల తగ్గింపు హోటళ్లకు ప్రయోజనకరమైనప్పటికీ, ఇది వినియోగదారులకు చాలా భారంగా మారింది. ధరలను వెంటనే తగ్గించాలి.

-డి. వెంకటరెడ్డి, బెంగుళూరు

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ప్రజారక్షకుల భద్రత మన బాధ్యత



## నిరసన తెలిపే హక్కు హింసగా మారకూడదు..
## పోలీసులపై భౌతిక దాడులు ప్రజాస్వామ్య విరుద్ధమే
## ప్రజల భద్రత కోసం పోలీసులు చేసే త్యాగాలను గుర్తించాలి

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ఏ ప్రజాస్వామ్య వ్యవస్థ సజావుగా పనిచేయాలన్నా నిరసన తెలిపే హక్కు, భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ, వ్యవస్థలో జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే హక్కు అత్యంత కీలకం. పౌరులకు తమ సమస్యలను గళమెత్తి చెప్పే, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే, మార్పు కోసం డిమాండ్ చేసే ప్రాథమిక స్వేచ్ఛ ఉంది. అయితే, చట్టబద్ధమైన పౌర నిరసన హింస, విధ్వంసం, చట్టవ్యతిరేక చర్యలు, ప్రజా శాంతి భద్రతలను కాపాడే పోలీసులపై ప్రత్యక్ష దాడులుగా మారినప్పుడు పరిస్థితి తీవ్రంగా మారుతుంది. ఢిల్లీలో ఇటీవల ఉద్రిక్తతలుతీవ్రరూపం దాల్చి, రాళ్లు రువ్వడం, బారికేడ్లను ధ్వంసం చేయడం వంటి ఘటనల్లో 100 మందికి పైగా పోలీసు సిబ్బంది గాయపడటం తీవ్రంగా పరిగణించాల్సిన అంశం. ఇది కేవలం నిరసన కాదు. చట్టబద్ధమైన సమాజ వ్యవస్థను కాపాడేందుకు విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ సిబ్బందిపై జరిగిన హింసాత్మక దాడిగా చూడాల్సి ఉంటుంది. యూనిఫాం వెనుక ఉన్న మానవీయ కోణంపోలీసు వ్యవస్థను కేవలం ప్రభుత్వ ప్రతినిధులుగా లేదా నిరసనకారులకు అడ్డుగా నిలిచే వ్యక్తులుగా చూడటం సరికాదు. హెల్మెట్లు, రక్షణ కవచాలు ధరించి విధులు నిర్వహించే ప్రతి పోలీసు వెనుక ఒక మనిషి ఉంటాడు. వారు తల్లులు, తండ్రులు, కుమారులు, కుమార్తెలు. ప్రతిరోజూ తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తూ, తమ కుటుంబాల వద్దకు సురక్షితంగా తిరిగి వెళ్లాలని కోరుకునే వారే. కొన్ని వారాలుగా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ భద్రతా సిబ్బంది ఎంతో సహనం, వృత్తి నైపుణ్యం, సంయమనంతో వ్యవహరించారు. దూషణలు, ఎగతాళి, నినాదాలు ఎదురైనా శాంతి భద్రతలను కాపాడే తమ బాధ్యతను నిర్వర్తించారు. అయితే పోలీసులపై భౌతిక దాడులకు దిగడం మాత్రం ప్రజాస్వామ్య నిరసనకు సంబంధించిన అన్ని హద్దులను దాటడమే. న్యాయం కోసం పోరాడుతున్నామనే పేరుతో అల్లకల్లోలాన్ని సమర్థించే ప్రమాదకర ధోరణి ఇటీవలి కాలంలో కనిపిస్తోంది. అయితే వ్యవస్థలో జవాబుదారీతనం కోరుతూ అదే సమయంలో ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం, పోలీసులపై దాడులు చేయడం, రోడ్లపై పూర్తిస్థాయి అరాచక పరిస్థితులు సృష్టించడం ద్వారా నిజమైన మార్పు సాధ్యం కాదు. సమాజం ఒక సామాజిక ఒప్పందంపై ఆధారపడి ఉంటుంది. ప్రజలు సామూహిక ప్రయోజనం కోసం రూపొందించిన చట్టాలను పాటించాలి. ప్రభుత్వం ప్రజలను రక్షిస్తూ న్యాయాన్ని అమలు చేయాలి. గుంపులు బారికేడ్లను కూల్చి పోలీసు బలగాలపై దాడి చేసినప్పుడు ఈ సామాజిక ఒప్పందాన్నే దెబ్బతీసినట్టవుతుంది.

**భిన్నాభిప్రాయాలకు గౌరవం అవసరం:**

జవాబుదారీతనం పారదర్శకత, చర్చ, చట్టపరమైన వ్యవస్థల ద్వారా సాధించాలి. భౌతిక బెదిరింపులు, గుంపుల ఆధిపత్యం ద్వారా కాదు. చట్టబద్ధ వ్యవస్థను ధ్వంసం చేస్తూనే ప్రభుత్వ సంస్థల నుంచి జవాబుదారీతనం కోరడం పరస్పర విరుద్ధమైన చర్య. జవాబుదారీతనం సాధించాలంటే ముందుగా చట్టబద్ధమైన వ్యవస్థ, క్రమశిక్షణ అవసరం. రాజధాని భద్రతను కాపాడటం పోలీసుల బాధ్యనిరసనలు పద్ధతి ప్రకారం నిర్వహించే కార్యక్రమాల నుంచి పోలీసు బలగాలపై ప్రణాళికాబద్ధమైన దాడులుగా మారినప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. అది ఇక సాధారణ నిరసన కాదు. ప్రజల భద్రత, జాతీయ భద్రత, చట్టబద్ధ పాలనకు ప్రత్యక్ష ముప్పుగా పరిణమిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో నగర భద్రతను, ప్రభుత్వ మౌలిక వసతులను, అమాయక ప్రజలను కాపాడాల్సిన చట్టపరమైన, నైతిక బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉంటుంది. పోలీసులు ఘర్షణను కోరుకోరు. ప్రజా భద్రతకు స్పష్టమైన ముప్పు ఏర్పడినప్పుడు స్పందించాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది అదుపు తప్పిన హింస, అల్లకల్లోలం నుంచి సామాన్య ప్రజలను కాపాడటం పోలీసుల ప్రాథమిక బాధ్యత. బారికేడ్లను రక్షించడం, హింసకు పాల్పడుతున్న వారిని అడ్డుకోవడం ద్వారా స్థానికంగా మొదలైన అల్లర్లు విస్తృత విధ్వంసానికి దారితీయకుండా నిరోధించవచ్చు.

**చట్టబద్ధ పాలన పరిరక్షణ:**

పోలీసులపై ఎలాంటి శిక్ష లేకుండా హింసకు పాల్పడేందుకు అనుమతిస్తే, చట్టం కంటే బలప్రయోగమే పైచేయి అనే ప్రమాదకర సందేశం వెళ్తుంది. ఇది చట్టంపై ఆధారపడే ప్రతి పౌరుడి భద్రతకు ముప్పుగా మారుతుంది. పోలీసు, భద్రతా సిబ్బందికి మన మద్దతు అవసరంభద్రతా బలగాలపై హింసను సాధారణ చర్యగా అంగీకరించడాన్ని సమాజం స్పష్టంగా తిరస్కరించాలి. ప్రభుత్వ విధానాలను విమర్శించడం, నిర్ణయాలను ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు. అయితే చట్టాన్ని అమలు చేసే బాధ్యతలో ఉన్న పోలీసు సిబ్బందిపై భౌతికంగా దాడి చేయడంమాత్రం నేరం. సమాజంగా మనం పోలీసు, భద్రతా సిబ్బందికి అండగానిలవాలి. ఉద్రిక్త పరిస్థితుల్లో వారు ప్రదర్శించిన సంయమనాన్ని గౌరవించాలి. ప్రజల భద్రత కోసం వారు చేస్తున్న త్యాగాలను గుర్తించాలి. శాంతిభద్రత లను కాపాడే తమ విధులను ఎలాంటి అనవసర హింసా భయం లేకుండా నిర్వర్తించే పరిస్థితిని కల్పించాలి. పరస్పర గౌరవం, చట్టబద్ధత, శాంతియుత నిరసనల ద్వారానే నిజమైన పురోగతి, న్యాయం, సంస్కరణ సాధ్యమవుతాయి. ప్రజలను రక్షించే వారిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత సమాజానిదే.



## కేంద్ర కేబినెట్ ప్రక్షాళనకు ముహూర్తం ఖరారు!
### 20 మంది మంత్రులపై వేటు లేదా శాఖల్లో మార్పు?

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందే కేంద్ర కేబినెట్ ప్రక్షాళన చేసేందుకు సిద్ధమైన ప్రధాని మోడీ వివిధ కారణాలతో అది కాస్తా వాయిదా వేసుకున్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా జాతీయ స్థాయిలో ఒక్కసారిగా పెనుమార్పులు సంభవించాయి. అదే సమయంలో వీటి ప్రభావం త్వరలో జరిగే మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై పడేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ముందుగా బిజెపి జాతీయ కార్యవర్గంలో మార్పులు చేర్పులు చేసిన మోడీ ఇప్పుడు తన కేబినెట్ ప్రక్షాళనకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ముహుర్తం కూడా ఖరారైనట్లు తెలుస్తోంది. దేశంలో మారిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యతల్ని మార్చుకోవడంతో పాటు తిరిగి జనంలో విశ్వాసం పెంచుకోవడానికి ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. ముఖ్యంగా రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా కేబినెట్లో మార్పులు చేసుకోవాలని మోడీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఈసారి కేబినెట్ మార్పులు కచ్చితంగా జాతీయ స్థాయిలో కీలక సంకేతాలు ఇచ్చే విధంగా ఉంటాయని చెప్తున్నారు. ఇప్పటికే కేబినెట్ ప్రక్షాళనకు రంగం సిద్ధంచేసుకున్న ప్రధాని మోడీ అందులో భాగంగానే ఇద్దరు మంత్రులకు రాజ్యసభ కొనసాగింపు ఇవ్వలేదు, అలాగే మరో ముగ్గురిని ఎన్నికలు జరిగేరాష్ట్రాలకు ఇన్‌ఛార్జులుగా పంపారు. ఇప్పుడు కేబినెట్లో మిగిలిన మంత్రుల్లోనూ పలువురికి ఉద్వాసన పలికేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరికొందరు శాఖల మార్పు తప్పనిసరిఅవుతోంది. ఇందులో ప్రధానంగా వినిపిస్తున్న పేరు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్. ఆమెను వేరే శాఖకు పంపి, ఆర్బీఐ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్‌ను ఆర్థికమంత్రిగా నియమించే అవకాశముంది. అలాగే రెగ్యులర్ విద్యాశాఖ మంత్రిని కూడా నియమించే అవకాశం ఉంది. పలు కీలక శాఖల్లోనూ మార్పులు ఉంటాయని తెలుస్తోంది. ఇలా చూస్తే మొత్తం మీద 20 మంది మంత్రుల వరకూ వేటు లేదా శాఖలమార్పు ముప్పు ఎదుర్కొంటున్నట్లు ఢిల్లీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఇందులో భాగంగా పలువురు జూనియర్ మంత్రులపై వేటుపడొచ్చని చెప్తున్నారు. లేదా వేరే శాఖలకూ పంపే అవకాశం ఉంది. అలాగే ఎన్నికలు జరిగే యూపీ, గుజరాత్, పంజాబ్ నుంచి కొత్త మంత్రులు కేబినెట్లోకి రాబోతున్నారు.

## మిస్ యూనివర్స్ ఇండియాగా కజియా లిజ్‌మెజో



**జైపూర్, ఆగస్టు 24:** కేరళకు చెందిన 19 యేళ్ల కజియా లిజ్‌మెజో మిస్ యూనివర్స్ ఇండియా 2026 కిరీటం దక్కించుకుంది. జైపూర్‌లోని జీ స్టూడియోస్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేలో ఆమె విజేతగా నిలిచింది. దేశవ్యాప్తంగా పోటీపడిన 52 మంది ఫైనలిస్టులను వెనక్కి నెట్టి టైటిల్ సొంతం చేసుకుంది. మిస్ యూనివర్స్ ఇండియా 2025 విజేత మానికా విశ్వకర్మ ఆమెకు కిరీటం అలంకరించారు. దీంతో నవంబర్‌లో ప్యూర్టోరికోలో జరిగే 75వ మిస్ యూనివర్స్ పోటీలో భారత్ తరఫున కజియా ప్రాతినిధ్యం వహించనుంది. కిరీటం దక్కిన అనంతరం కజియా ఆనందం వ్యక్తం చేసింది. ఈ కిరీటం కోసం మూడేళ్లకు పైగా కష్టపడ్డానని తెలిపింది. తన సొంత రాష్ట్రం కేరళకు ఈ విజయాన్ని తీసుకెళ్లడం ఎంతో గర్వంగా ఉందని చెప్పింది. 19 ఏళ్ల వయసులో ఇంత పెద్ద వేదికపై నిలవడానికి ఎంతో ధైర్యం అవసరమైందని కజియా పేర్కొంది. తనపై తనకు నమ్మకం పెంచుకోవడం అతిపెద్ద సవాలుగా భావించానని తెలిపింది. భారత్‌కు మిస్ యూనివర్స్ కిరీటం తీసుకురావడమే తన తొలి లక్ష్యమని కజియా చెప్పింది. తాను చేసే ప్రతి పనిలో భారత్, కేరళకు ప్రాతినిధ్యం వహించాలనుకుంటున్నట్లు తెలిపింది. విజేతను ఎంపిక చేసిన జడ్జింగ్ ప్యానెల్‌లో మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్, ఉర్వశి రౌతేలా, రియా సింఘా, పర్యావరణవేత్త ప్రగ్యా కపూర్ ఉన్నారు. సెలీనా జైట్లీ కూడా జడ్జిగా వ్యవహరించారు. వైష్ణవి గణేశ్ తొలి రన్నరప్‌గా నిలిచింది. ఆమెకు మిస్ ఇంటర్నేషనల్ ఇండియా 2026 టైటిల్ దక్కింది. అనుశ్రీ సాతవ్లేకర్ రెండో రన్నరప్‌గా నిలిచింది. తేజస్విని శ్రీవాస్తవ మూడో రన్నరప్, అనుభా వశిష్ఠ్ చౌదరి నాలుగో రన్నరప్‌గా నిలిచారు.



## విద్యార్థినులతో కలిసి ప్రిన్సిపల్ జలకాలాటలు
### సస్పెండ్‌చేసిన సెకండరీ విద్యాశాఖ

**ఆల్వార్, ఆగస్టు 24:** విద్యార్థినులతో కలిసి నీళ్లలో అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్‌పై అధికారులు వేటు వేశారు. విద్యార్థినులతో ఆయన జలకాలాటలు ఆడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌కావడంతో, విద్యాశాఖ అతడిని సస్పెండ్ చేసింది. ఈ ఘటన రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలో చోటుచేసుకుంది. అల్వార్ జిల్లాలోని ఒక ప్రభుత్వ సీనియర్ సెకండరీ పాఠశాల ప్రిన్సిపాల్ లాల్‌చంద్ మీనా, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సుమారు 200 మంది విద్యార్థులను పిక్నిక్‌కు తీసుకెళ్లారు. వీరిలో 11, 12వ తరగతి చదువుతున్న బాలికలు కూడా ఉన్నారు. పాఠశాలకు సమీపంలోని ఓ డ్యామ్ వద్దకు వెళ్లిన వీరంతా నీటిలో ఆడుకున్నారు. ఈ క్రమంలో ప్రిన్సిపాల్ లాల్‌చంద్ మీనా కూడా విద్యార్థులతో కలిసి నీళ్లలోకి దిగారు. విద్యార్థినుల ముందే దుస్తులులేకుండా నీటిలో ఈదినట్టుగా ఉన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో విస్తృతంగా వ్యాపించింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి విద్యార్థినుల పట్ల ప్రిన్సిపాల్ ప్రవర్తించిన తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వీడియో ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వారు వెంటనే స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగి ప్రవర్తనా నియమావళిని మీనా ఉల్లంఘించారని నిర్ధారించారు. ఈ మేరకు బికనీర్ సెకండరీ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ అతడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రిన్సిపాల్ లాల్‌చంద్ మీనాపై శాఖాపరమైన విచారణకు కూడా ఆదేశించింది. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది.

## యేడాదికి మూడు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు
### ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం



**చెన్నై, ఆగస్టు 24:** తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సోమవారం పలు సంక్షేమ పథకాలను ప్రకటించారు. యేడాదికి మూడు ఉచిత ఎల్పిజి సిలిండర్లు అందించే పథకంతో పాటు ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. అన్నపూర్ణి సూపర్ సిక్స్ పేరుతో గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి రానుంది. 2027 సంక్రాంతి నుంచి దీనిని ప్రారంభించనున్నారు. యేటా రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అర్హులైన కుటుంబాలు కొనుగోలు చేసే మూడు గ్యాస్ సిలిండర్ల ఖర్చును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకానికి ఏటా సుమారు రూ.4వేల కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులతో గ్యాస్ కొరత, ధరల పెరుగుదల కుటుంబాలపై అదనపు భారాన్ని మోపాయని విజయ్ తెలిపారు. మహిళల ఉచిత బస్సుప్రయాణ పథకం పరిధిని ప్రభుత్వం విస్తరించింది. ఇకపై సాధారణ బస్సులతో పాటు ఎక్స్‌ప్రెస్, ఎల్ఎస్ఎస్, డీలక్స్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. జిల్లాల మధ్య నడిచే బస్సుల్లోనూ ఈ సదుపాయం కల్పించనున్నారు. వెట్రి పయనం పేరుతో అక్టోబర్ 2 నుంచి ఈవిస్తరణ అమల్లోకి వస్తుంది. ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు విజయ్ ప్రకటించారు. చెన్నై సమీపంలోని పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టుపై విజయ్ మరో సారి తనవ్యతిరేకతను స్పష్టంచేశారు. ప్రాజెక్టుతో ప్రభావిత మయ్యే కుటుంబాల పక్షాన నిలుస్తామని చెప్పారు. ప్రత్యామ్నాయ ప్రాంతాలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలను గుర్తించినట్లుతెలిపారు. ప్రస్తుత మీనంబాక్కం, చెన్నై విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్5 నిర్మించనున్నట్లు కూడా ప్రకటించారు.

## హెచ్‌వన్-బి, ఒపిటిలపై షాకింగ్ ఫీజులు!
### అమెరికాకు వెళ్లే కల కలగానే మారుస్తున్న ట్రంప్




**వాషింగ్టన్, ఆగస్టు 24:** అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక భారతీయులకు ఏదో విధంగా నిత్యం షాకులు తగులుతూనే ఉన్నాయి. ఇదే క్రమంలో తాజాగా భారతీయులకు మరో షాక్ ఇచ్చేందుకు ట్రంప్ సర్కార్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా హెచ్1బీ వర్క్ వీసా, ఎఫ్1 ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెనింగ్ ప్రోగ్రామ్‌లపై కొత్త ఫీజుల్ని ప్రవేశపెట్టేందుకు అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం వైట్ హౌస్ బడ్జెట్ విభాగం పరిశీలనలో ఉన్నాయి. అమెరికా తాజా నిర్ణయం వల్ల అక్కడికి వెళ్లాలనుకునే లక్షలాది మంది భారతీయులపై ఆర్థిక భారం భారీగా పెరిగే అవకాశం ఉంది. అమెరికాలో 2024 ఆర్థిక సంవత్సరంలో మంజూరైన హెచ్1బీ వీసాలలో దాదాపు 71 శాతం భారతీయులకే దక్కాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తీసుకోబోయే ఫీజుల పెంపు నిర్ణయం నేరుగా మన ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపనుంది. న్యూయార్క్‌కు చెందిన ప్రముఖ ఇమ్మిగ్రేషన్ లా సంస్థ ఫ్రాగోమెన్ ప్రకారం, ఇప్పటికే ఈ ప్రతిపాదనల ముసాయిదా యూఎస్ బడ్జెట్ విభాగానికి చేరింది. గతంలో ట్రంప్ ప్రభుత్వం హెచ్1బీ వీసా పిటిషన్లపై ఏకంగా లక్ష డాలర్ల ఫీజు విధించాలని ప్రయత్నించగా, కోర్టు దాన్ని తిరస్కరించింది. దాంతో ఇప్పుడు హోంల్యాండ్ సెక్యూరిటీ మరో ప్రత్యామ్నాయ మార్గంలో ఫీజులు పెంచేందుకు చట్టపరమైన సన్నాహాలు చేస్తోంది.

మరోవైపు విద్యార్థుల విషయానికి వస్తే, ఉన్నత విద్య పూర్తి చేసిన తర్వాత ఉద్యోగం చేసుకునేందుకు ఉపయోగపడే ఎఫ్1 ఓపీటీ దరఖాస్తులపై కూడా ఈ పెరిగిన ఫీజుల ప్రభావం పడనుంది. ఈ ఫీజుల్ని కూడా భారీగాపెంచవచ్చని సమాచారం. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఒపిటి దరఖాస్తుకు 470 డాలర్లు, పేపర్ రూపంలో అయితే 520 డాలర్లు చెల్లించాల్సి ఉంది. సాధారణంగా హెచ్1బీ వీసా రుసుములను కంపెనీలే భరిస్తాయి. కానీ ఓపీటీ ఫీజులను విద్యార్థులే స్వయంగా చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుఖర్చులు భారీగా పెరిగితే భారతీయ విద్యార్థుల ఉన్నత చదువులపై, ఆ తర్వాతి ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది. అమెరికాలో స్థిరపడేందుకు చాలా కాలంగా ఉన్న ఎఫ్1 నుండి హెచ్1బీ మార్గం మరింత వ్యయ భరితంగా మారనుంది. తుది నోటిఫికేషన్ వచ్చే వరకు ఫీజు ఎంత పెరుగుతుందనే దానిపై పూర్తి స్పష్టత రాదు.

## భర్తను హత్యచేసి, పొట్టనుచీల్చి పేగులు సంచిలోకి
### ఇంటియజమాని చూడటంతో ఆత్మహత్యాయత్నం



**కురుక్షేత్ర, ఆగస్టు 24:** హర్యానాలోని కురుక్షేత్రలో అత్యంత దారుణమైన, ఒళ్లు గగుర్పొడిచే ఘటన వెలుగులోకి వచ్చింది. భర్తను కిరాతకంగా హత్య చేసిన ఓ మహిళ, అతని శరీరాన్ని ఛిద్రం చేసింది. ఈ క్రమంలో ఇంటి యజమానికి అడ్డంగా దొరికిపోవడంతో భయంతో టెర్రస్‌పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసుల వివరాల ప్రకారం, పీహోవా రోడ్డులోని రాజ్ ప్యాలెస్ సమీపంలో రాజేశ్, విమలా దేవి దంపతులు ఓ అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజేశ్ స్థానికంగా ఓ వాటర్ ట్రేడింగ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో వీరిద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.

వారి ఇంట్లోంచి పెద్దగా అరుపులు వినిపించడంతో ఇంటి యజమాని రింకూ వారిని చూసేందుకు టెర్రస్‌పైకి వెళ్లాడు. అక్కడ కనిపించిన దృశ్యం చూసి రింకూ షాక్‌కు గురయ్యాడు. రాజేశ్ రక్తపు మడుగులో పడి ఉండగా, అతని పొట్ట భాగం చీల్చి ఉంది. బయటకు వచ్చిన పేగులను విమల ఓ సంచిలో పెడుతుండటం అతను గమనించాడు. ఇంతలో తనను ఇంటి యజమాని చూశాడని గ్రహించిన విమల, కంగారుతో టెర్రస్‌పై నుంచి కిందికి దూకేసింది. గాయపడిన ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. పోస్టుమార్టం నివేదికలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. రాజేశ్ పొట్టపై సుమారు 35 సెంటీమీటర్ల పొడవున కోసి ఉంది.

అతని శరీరం నుంచి కాలేయంలో కొంత భాగం, కుడివైపు కిడ్నీ మాయమైనట్టు వైద్యులు గుర్తించారు. ఘటనా స్థలంలో మూడు వేర్వేరు పరిమాణాల్లో ఉన్న కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విమల క్షుద్రపూజలు, చేతబడి వంటివి చేస్తుండేదని, ఈ విషయమై దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవని ఇంటి యజమాని పోలీసులకు తెలిపాడు. కొన్నేళ్ల క్రితం వివాహం చేసుకున్న ఈ దంపతులకు పిల్లలు లేరు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విమల కోలుకుని వాంగ్మూలం ఇస్తేనే ఈ హత్య వెనుక ఉన్న పూర్తి వివరాలు, అసలు కారణాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

## వచ్చేనెల 28 నుంచి మూడురోజులు బ్యాంకు ఉద్యోగుల సమ్మె




**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మరోసారి సమ్మె గంటలు మోగనున్నాయి. తమ ప్రధాన డిమాండ్లను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఎ) విఫలమయ్యాయని ఆరోపిస్తూ బ్యాంకు ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక అయిన యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. వారానికి ఐదు రోజుల పనిదినాలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకం (పిఎల్ఐ) విధానంలో మార్పులు వంటి కీలక అంశాలపై ఉద్యోగ సంఘాలు పట్టుబడుతున్నాయి. ఈ మేరకు దశలవారీ ఆందోళనల షెడ్యూల్‌ను ప్రకటించాయి. యుఎఫ్‌బియూ ప్రకటించిన వివరాల ప్రకారం, సెప్టెంబర్ 11న ఒక రోజు దేశవ్యాప్త సమ్మె, సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మె నిర్వహించనున్నారు. అప్పటికీ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే, అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని యూనియన్లు స్పష్టం చేశాయి. ఈ సమ్మెల కారణంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల సేవలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. 2024 మార్చి 8న జరిగిన 12వ ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా, వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయడానికి ఐబీఏ అంగీకరించింది.

దీనికి బదులుగా సోమవారం నుంచి శుక్రవారం వరకు రోజుకు 40 నిమిషాలు అదనంగా పనిచేయడానికి ఉద్యోగులు అంగీకరించారు. ఐబీఏ ఈ ప్రతిపాదనను ప్రభుత్వ ఆమోదం కోసం పంపినప్పటికీ, రెండేళ్లు దాటినా ఇప్పటికీ ఆమోదముద్ర పడలేదు. ఈ జాప్యంపై ఉద్యోగ సంఘాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయి. కేంద్ర ఆర్థిక శాఖ ఇటీవల సవరించిన పీఎల్ఐ విధానం తీవ్ర వివక్షాపూరితంగా ఉందని యూనియన్లు ఆరోపిస్తున్నాయి. కొత్త విధానం ప్రకారం, స్కేల్4, ఆపై స్థాయి అధికారులకు వారి వ్యక్తిగత పనితీరు ఆధారంగా గరిష్ఠంగా 365 రోజుల బేసిక్ పే వరకు ప్రోత్సాహకం లభిస్తుంది. అదే సమయంలో, స్కేల్3 వరకు ఉన్న అధికారులు, ఇతర సిబ్బందికి కేవలం 15 రోజుల బేసిక్ పే, డిఎ మాత్రమే అందుతుంది. ఇది ఐబిఎతో చేసుకున్న ఒప్పందానికి విరుద్ధమని యూఎఫ్‌బీయూ వాదిస్తోంది.

# సంక్షిప్త వార్తలు

## ట్రంప్ తనయుడికి ఇరాన్ టివిలో బెదరింపులు



**టెహ్రాన్, ఆగస్టు 24:** ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడిపై టెహ్రాన్ ప్రత్యక్ష బెదరింపులకు పాల్పడింది. ట్రంప్ చిన్న కుమారుడు బారెన్ ట్రంప్‌ను హత్య చేస్తామని బెదరిస్తూ.. ఇరాన్ ప్రభుత్వ అనుబంధ మీడియా ఛానల్ ఓ విడియోను ప్రసారం చేసింది. అతడి తలపై 10 మిలియన్ డాలర్ల రివార్డును ప్రకటించింది. ఈ విడియోలో బారెన్ ఏ సమయంలో ఎక్కడ ఉంటారు? అతడిని లక్ష్యం చేసుకొనేందుకు సరైనచోటు ఏది? అనే విషయాలను గ్రాఫిక్స్‌లో చూపించింది. అంతేకాకుండా అతడి కదలికలపై నిఘా, ఆన్‌లైన్ కార్యకలాపాలు, చుట్టూ ఉండే వ్యక్తుల గురించి తెలియజేసింది.

## రష్యా 3లక్షల మంది సైనికులను సిద్ధం చేస్తోంది: జెలెన్‌స్కీ

**కీవ్, ఆగస్టు 24:** ఉక్రెయిన్-రష్యా మధ్య ఘర్షణ ఇటీవల మరింత తీవ్రమవుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమపై దాడులు మరింత పెంచేందుకు రష్యా సన్నాహాలు చేస్తోందని అన్నారు. దాదాపు 3 లక్షల మంది సైనికులను కొత్తగా సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. డొనెట్స్క్ ప్రాంతాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవడమే మాస్కో ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగానే కొత్తగా సమీకరించే బలగాలను అక్కడ మోహరించే అవకాశం ఉందని చెప్పారు. సెప్టెంబరులో రష్యా పార్లమెంటరీ ఎన్నికలు ముగిసిన తర్వాత ఈ ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు.

## బిచ్చగత్తె ఇంట్లో రూ.8.40 లక్షల నగదు

**మాండ్య, ఆగస్టు 24:** కర్ణాటకలో ఆశ్చర్యకర ఘటన వెలుగులోకి వచ్చింది. జీవితమంతా భిక్షాటన చేస్తూ గడిపిన 68 యేళ్ల మహిళ ఇంట్లో రూ.8.40 లక్షల నగదు బయటపడింది. 30కి పైగా బస్తాల్లో నోట్లను, నాణేలను దాచిపెట్టినట్లు గుర్తించారు. అయితే ఆ డబ్బు ఆమెకు ఉపయోగపడకుండానే కన్నుమూశారు. మాండ్యకు చెందిన హూర్ వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో నిన్న మృతి చెందారు. ఆమె మరణించిన తర్వాత స్థానికులు ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తాల్లో పెద్ద మొత్తంలో నగదు కనిపించింది. రూ.10, రూ.20, రూ.50 నోట్లు భారీగా ఉన్నాయి. వేల సంఖ్యలో నాణేలు కూడా బయటపడ్డాయి.

## పరందూర్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు వెనక్కి

**చెన్నై, ఆగస్టు 24:** తమిళనాడు రాజధాని చెన్నై సమీపంలో గతంలో ప్రతిపాదించిన విమానాశ్రయ ప్రాజెక్ట్ ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న టివికె, ప్రతిపక్ష డిఎంకె మధ్య తీవ్ర రాజకీయ వివాదానికి దారితీసింది. చెన్నైకి సుమారు 70 కిలో మీటర్ల దూరంలో ఉన్న పరందూర్ ప్రాంతంలో సారవంతమైన వ్యవసాయ భూములు, పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటాయని ఆందోళన చేపడుతున్న రైతులకు మొదటి నుంచీ మద్దతుగా నిలిచిన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తాజాగా ఆ ప్రాజెక్ట్‌ను పూర్తిగా విరమిస్తున్నట్లు ప్రకటిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

## నెదర్లాండ్స్‌లో ఊబర్‌కు రూ.9245 కోట్ల జరిమానా

**ఆమ్‌స్టర్‌డామ్, ఆగస్టు 24:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్ణయంతో ఉద్యోగం కోల్పోవాల్సి వస్తే ఈ ప్రశ్న ఇప్పుడు యూరప్‌లో తీవ్రచర్చకు దారితీస్తోంది. డ్రైవర్ల ఖాతాలను నిలిపివేయడంలో ఆటోమేటెడ్ వ్యవస్థలను ఉపయోగించినందుకు ఊబర్‌కు భారీ జరిమానా పడింది. నెదర్లాండ్స్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ ఊబర్‌పై 825 మిలియన్ యూరోల జరిమానా విధించింది. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.9,245 కోట్లకు సమానం.

## వెంటిలేటర్ పేలి ముగ్గురు శిశువులు మృతి

**అమ్రావతి, ఆగస్టు 24:** మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. అమ్రావతిలోని జిల్లా మహిళా ఆసుపత్రిలో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. వెంటిలేటర్ పేలిన ఘటనలో నవజాత శిశువుల ఐసియులో చికిత్స పొందుతున్న ముగ్గురు పసికందులు దట్టమైన పొగకు ఊపిరాడక మృతి చెందారు. మరో ఆరుగురు శిశువులను రక్షించి, స్థానిక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

25-8Pg6exHMNWJQE.qxd:25-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:04 AM Page 1



## తిరుమల సమాచారం



### శ్రీవారి ఆలయంలో పవిత్రాల సమర్పణ

**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్న తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రోత్సవాల్లో రెండో రోజు సోమవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది. ఈ సందర్భంగా ఉదయం యాగశాలలో హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఆ తరువాత సంపంగి ప్రాకారంలో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేద ఘోష, మంగళ వాయిద్యాల నడుమ శ్రీవారి మూలవర్లకు, ఉత్సవ మూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, వరదరాజస్వామివారికి, వకుళమాత అమ్మవారికి, ఆనంద నిలయం, యాగశాల, విష్వక్సేనులకి, యోగనరసింహ స్వామికి, భాష్యకార్లకు, పోటు తాయారుకు, ధ్వజస్తంభం, బలిపీఠం, భూవరాహ స్వామికి, బేడి ఆంజనేయస్వామికి పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 1516 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుండి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. స్వామివారి ఉత్సవమూర్తులకు కావలసిన పవిత్రాలు చేయడానికిగాను శ్రేష్టమైన జాతి పత్తి మొక్కలను అత్యంత పవిత్రమైన దైవమొక్కగా భావించే తులసి పెంచడానికి ఉపయోగించే పెరటి భూమిలో పెంచడం విశేషం. పవిత్రాలను తయారు చేయడానికి 20 మూరల పట్టుదారం గానీ 200 మూరల నూలుదారం గానీ ఉపయోగిస్తారు. ఈ దారాలకు తెలుపుతో పాటు నలుపు, ఎరుపు, ఆకుపచ్చ, పసుపుపచ్చ రంగులు అద్దకం చేస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ.వెంకయ్య చౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ,అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



### శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి: ప్రముఖులు



**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం తిరుమలకు ప్రముఖులు పోటెత్తారు. ఉదయం విఐపి బ్రేక్ లో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంపిలు సానా సతీష్, భాష్యం రామకృష్ణ, అప్పలనాయుడు, వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ, సినీనటి మంగ్లీ శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



### రూ.60లక్షల విలువైన కంప్యూటర్లు విరాళం

**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:**టిటిడి అవసరాలకు సంబంధించి దాత 60లక్షల విలువైన కంప్యూటర్లును విరాళంగా ఇచ్చారు. సోమవారం ఉదయం మాధవరాయుడుపాలెం గ్రామసర్పంచ్ (జేగురుపాడుతూర్పుగోదావరి) అన్నందేవుల వీరవెంకట సత్యనారాయణ 60లక్షలు విలువైన 50 హెచ్.పి. కంప్యూటర్లను టిటిడి అదనపుఇఒ వెంకయ్య చౌదరికి విరాళంగా అందించారు.



### విలువలతో కూడిన విద్యే ఉత్తమ సమాజానికి పునాది

#### 'సద్గమయ'లో డాక్టర్ మేడసాని మోహన్

**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల్లో నైతిక విలువలు సత్ప్రవర్తన, ఆధ్యాత్మిక అవగాహనతో సనాతన ధర్మంపై జ్ఞానాన్ని పెంపొందించడమే 'సద్గమయ' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్ తెలిపారు. టిటిడి డిపిపి ఆధ్వర్యంలో తిరుపతిలో సోమవారం సద్గమయ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు విలువలు, సంస్కారం, ఆధ్యాత్మిక చైతన్యం అందిం చినప్పుడే ఉత్తమ వ్యక్తిత్వం, బాధ్యతాయుత పౌరసమాజం నిర్మాణమవుతుందన్నారు. వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు, భగవద్గీతతో పాటు మహనీయుల జీవితాలు, వారి బోధనల ద్వారా విద్యార్థులకు విలువాధారిత విద్యను అందించనున్నట్లు తెలిపారు. నీతి పద్యాలు, సుభాషితాలు, ఎంపిక చేసిన పద్యాలను విద్యార్థులు నేర్చుకుని, వాటి భావాలను అర్థం చేసుకుని జీవితంలో ఆచరించేలా ప్రోత్సహిస్తామన్నారు. దీనివల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, వ్యక్తీకరణ సామర్థ్యంతో పాటు నైతిక వ్యక్తిత్వం కూడా వికసిస్తుందని వివరించారు. టిటిడి పాఠశాలల్లో 1,678 మంది విద్యార్థులకు సద్గమయ ఈనెల 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిపి అదనపు కార్యదర్శి కల్యాణి,ఎఇఒ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# లిక్కర్ స్కాం దోషులను వదలం

## లక్షల కోట్లు దోచుకుని విదేశాల్లో దాచుకున్నారు:మంత్రి పార్థసారథి




**విజయవాడ,ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కరు స్కామ్‌తో ప్రమేయం ఉన్న ఎవ్వరిని వదిలిపెట్టమని ఏపీ సమాచార శాఖా మంత్రి మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేసారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీ స్థాయిలో మద్యం కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సుమారు రూ.3,500 కోట్ల లిక్కర్ స్కామ్ జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మద్యం పాలసీని మార్చి వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. మద్యం తయారీ, రవాణా, హోలోగ్రామ్‌ల వ్యవహారాల్లో అక్రమంగా డబ్బులు సంపాదించి, వాటిని రహస్య ప్రాంతాల్లో దాచుకున్నారని మంత్రి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతుంటే.. రాజకీయ కక్ష సాధింపుగా చిత్రీకరిస్తూ ఎదురు దాడికి దిగుతున్నారని విమర్శించారు. లిక్కర్ స్కామ్‌లో స్పష్టమైన ఆధారాలు ఉండటం వల్లే సుప్రీంకోర్టు, హైకోర్టులు కూడా కారుమూరి కుటుంబానికి బెయిల్ ఇవ్వలేదని పార్థసారథి పేర్కొన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రానికి నష్టం కలిగించిన వారిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో బలహీన వర్గాలకు ప్రాధాన్యం, గౌరవం ఉంటాయని పార్థసారథి అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో మద్యం బ్రాండ్ల వ్యవహారంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని మంత్రి పార్థసారథి కోరారు. మద్యం వ్యాపారం ద్వారా వచ్చిన అక్రమ సొమ్మును విదేశాల్లో మైనింగ్, రియల్ ఎస్టేట్ వంటి వ్యాపారాల్లోకి మళ్లించారని పార్థసారథి ఆరోపించారు. తమపై కేసులు నమోదైతే కోర్టులపై నమ్మకం లేదంటూ, రాజకీయ కక్ష సాధింపుగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం బ్రాండ్లను రాష్ట్రంలోకి తీసుకువచ్చి ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించారని మంత్రి ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో కారుమూరి నాగేశ్వరరావు కూడా ఇరుక్కున్నారని ఆయన పేర్కొన్నారు.మద్యం రవాణా ఛార్జీల విషయంలోనూ అక్రమాలు జరిగాయని పార్థసారథి ఆరోపించారు. గతంలో రూ.13గా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీని ప్రభుత్వ మద్దతుతో రూ.35కు పెంచుకుని సుమారు రూ.400 కోట్ల మేర అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. మద్యం వ్యాపారం, రవాణా కాంట్రాక్టులకు సంబంధించిన విషయాలను కారుమూరి కుటుంబ సభ్యులే అంగీకరించారని మంత్రి పేర్కొన్నారు. మద్యం ద్వారా వచ్చిన అక్రమ సొమ్మును కుటుంబ సభ్యులు, సంస్థలతో పాటు మహిళల బ్యాంకు ఖాతాల్లోకి కూడా మళ్లించారని ఆరోపించారు. ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా అప్పటి సీఎం వైఎస్ జగన్ తన ఆర్థిక ప్రయోజనాల కోసమే మద్యం పాలసీని రూపొందించారని విమర్శించారు. చేసిన అవినీతి, అక్రమాల నుంచి తప్పించుకునేందుకు కులాలు, మతాలను అడ్డుపెట్టుకుంటున్నారని పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్ కసిరెడ్డి వంటి సలహాదారుల సహకారంతో ఈ విధానాన్ని రూపొందించారని ఆయన ఆరోపించారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను మద్యం వ్యవహారంలో పావులుగా ఉపయోగించుకుని, చివరకు వారినే బాధ్యులను చేశారని వ్యాఖ్యానించారు.

# పులివెందుల మంచి నీటి పథకానికి పునరుజ్జీవం

## డి.సిఎం పవన్ చొరవతో తీరనున్న ప్రజల దాహార్తి



**విజయవాడ,ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల మంచి నీటి పథకానికి పునరుజ్జీవం కల్పించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. డీసీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనను అనుసరించి జల్ జీవన్ మిషన్ అమరజీవి జలధార కింద రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మంచి నీటి ప్రాజెక్టులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. వైఎస్సార్ కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు పవన్ కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టారు. దాదాపు రూ. 426 కోట్ల విలువైన గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం. ఏడు మండలాల పరిధిలో ఐదున్నర లక్షల మంది ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంతో రూ. 480 కోట్ల అంచనా వ్యయంతో జల్ జీవన్ మిషన్ కింద ప్రారంభమైన పులివెందుల మెగా వాటర్ గ్రిడ్ పథకం పనులు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సమృద్ధిగా ఉన్నప్పటికీ పనులను ముందుకు తీసుకువెళ్లే అంశంలో శ్రద్ధ చూపలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జల్ జీవన్ మిషన్ పనుల మీద జరిగిన తొలి సమీక్షలోనే పవన్ కల్యాణ్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పథకాలను సైతం ప్రాధాన్య క్రమంలో ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి జల్ జీవన్ మిషన్ గడువు కూడా పూర్తి కావడంతో, కేంద్రం వద్ద ఉన్న మిగులు నిధులు ఖర్చు చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఉప ముఖ్యమంత్రి, కూటమి నాయకులు చేసిన ప్రయత్నాల ఫలంగా జల్ జీవన్ మిషన్‌ను మరో 4 ఏళ్ల పాటు పొడిగించేందుకు కేంద్రం అంగీకారం తెలపడంతో పులివెందుల మెగా తాగునీటి సరఫరా పథకం తిరిగి ఊపిరి పోసుకుంది.

అప్పటి నుంచి పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో దాదాపు రూ. 280 కోట్లు ఒక్క పులివెందుల పథకానికే కేటాయించి వేగంగా పనులు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో అరకొర పైప్‌లైన్లు వేయడం మినహా పెద్దగా పనులేమీ పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 96 శాతం పనులు పూర్తి చేశారు. అందులో పులివెందుల, సింహాద్రిపురం మండలాలకు ఇప్పటికే ఈ పథకం ద్వారా తాగునీరు అందుతోంది. పులివెందుల పట్టణానికి సంబంధించిన పనులు కూడా 100 శాతం పూర్తయ్యాయి. లింగాల మండలం పరిధిలో 27 ఆవాసాలకు గాను 24 ఆవాసాలకు త్వరలో తాగునీరు అందుతోంది. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో కీలకమైన ఇంటేక్ వెల్ పునరుద్ధరణ పనులు పూర్తి కాగా, 65 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. 1,111 కిలోమీటర్ల పైప్‌లైన్‌కుగాను 1,106 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ఓవర్‌హెడ్ ట్యాంకులు, గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్ల నిర్మాణం కూడా దాదాపు తుది దశకు చేరింది.

# గోదావరి పుష్కరాలకు భారీగా వైద్యసేవలు

## మంత్రి సత్యకుమార్ యాదవ్




సోమవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,ఆగస్టు 24,ప్రభాతవార్త :** గోదావరి పుష్కరాలు–2027ను పురస్కరించుకొని వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా భారీ ఎత్తున ఏర్పాట్లు జరగబోతున్నాయి.గత పుష్కరాల సందర్భంగా భక్తులకు వైద్యసేవల్ని అందించడంలో ఎదురైన ఇబ్బందుల్ని దృష్టి లో పెట్టుకొని ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని అధికారులను రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. 2027జూన్ 26నుంచి జూలై 7వరకు 12రోజులపాటు జరిగే పుష్కరాలకు 8నుంచి 10కోట్ల మంది భక్తులు వస్తారన్న అంచనాలకు అనుగుణంగా చర్యలు ఉండాలని స్పష్టంచేశారు. మంగళగిరి ఏపిఐఐసిలోని వైద్య,ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అన్ని విభాగాల అధిపతులతో మంత్రి సోమవారం రెండు గంటల పాటు గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై క్షుణ్ణంగా చర్చించారు. వైద్య,ఆరోగ్య శాఖ తీసుకునే చర్యలకు సుమారు 490సివిల్ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రాథమిక స్థాయిలో రూ.93 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేశారు. గత పుష్కరాల్లో 225ఘాట్లను ఏర్పాటు చేయగా,ఈసారి మరో 300ఘాట్లను ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు.తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, కాకినాడ,పోలవరం జిల్లాల్లో మొత్తం 525ఘాట్లను సిద్ధం చేయనున్నారు.ఘాట్లను భక్తుల రద్దీ ఆధారంగా మూడు కేటగిరిలుగా విభజించారు.అత్యధికంగా కోనసీమలో 175, తూర్పు గోదావరిలో 167 ఘాట్లు ఉన్నాయి. భక్తుల ఆరోగ్యరక్షణకు 1110 వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు.వీటికి అదనంగా 950ఫస్ట్ ఎయిడ్ పోస్టులు,300హెల్త్ పోస్టులు, 30ఫీల్డ్ ఆస్పత్రులు అందుబాటులోనికి తీసుకురానున్నారు. .పోలీసు,రెవెన్యూ శాఖల సమన్వయంతో గ్రీన్ కారిడార్‌ను అమలు చేస్తారు. మొత్తం 523వాహనాలను రంగంలోనికి దించనున్నారు. 108అత్యవసర అంబు లెన్స్‌లు, 104మొబైల్ హెల్త్ యూనిట్లు,మాతా శిశు సేవలకు ప్రత్యేక వాహనాలు వృద్ధులు, దివ్యాంగుల కోసం ఫీడర్ వాహనాలు 19బోటు అంబులెన్స్‌లు నడపనున్నారు.

సమావేశంలో వైద్య,ఆరోగ్య శాఖ కార్యదర్శి జి.వీరపాండియన్,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చక్రధర్‌బాబు,ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ,ఏపి శాక్స్‌ప్రాజెక్ట్ డైరెక్టర్ స్మరణ్ రాజ్,డైరెక్టర్ జనరల్ ఆఫ్ డ్రగ్ కంట్రోల్ ఆథార్టి అరుణ్‌బాబు,డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్థన్,డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ పద్మావతి,వివిధ హోదాల్లో ఉన్న ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్ట పగలే తలుపులు పగులగొట్టి చోరీ

### రూ. 5 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు, 15 వేలు నగదు అపహరణ

### లేగుంటపాడులో ఘటన

**కోవూరు (నెల్లూరు), ఆగస్టు 24, ప్రభాతవార్త :** వివాహ నిమిత్తం పక్క ఊరు వెళ్లి రెండు గంటల్లోపే కుటుంబ సభ్యులు వచ్చే సరికి ఇంటి తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న రూ. 5 లక్షలు విలువ చేసే నగదు, 15 వేలు నగదు గుర్తు తెలియని దొంగలు అపహరించిన సంఘటన కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ గ్రామానికి చెందిన దాసరి మురళి కుటుంబం వివాహం నిమిత్తం పక్క ఊరికి వెళ్లారు. తిరిగి సోమవారం ఉదయం 2 గంటల్లోగా తిరిగి వచ్చేలోగా ఇంటి తాళాలు పగలగొట్టడంతో వెంటనే కోవూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న సీఐ వి. సుధాకర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన ఇంటి పరిసరాలను నిశితంగా పరిశీలించి ఇంటి యజమాని దాసరి మురళితో దీనిపై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుట్టుపక్కల గ్రామస్తులతో సీఐ మాట్లాడుతూ పట్టపగలే దొంగతనం జరుగుతున్నా కనీసం చుట్టుపక్కల వారు స్పందించకపోతే ఎలా అని ప్రశ్నించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, పోలీసులు శివకృష్ణ, తదితరులు ఉన్నారు.



# వంశధార కాలువలోకి దూసుకెళ్లిన కారు

## డ్రైవర్ క్షేమం.. మృతదేహాల కోసం గాలింపు



**శ్రీకాకుళం, ఆగస్టు 24 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం కిన్నెరవాడ గ్రామ సమీపంలోని వంశధార ఎడమ కాలువలో సోమవారం మధ్యాహ్నం కారు అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు నీటిలో గల్లంతయ్యారు. స్థానికులు కారు డ్రైవర్ నాగరాజును సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. కాలువలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో కారు కొట్టుకుపోయింది. డ్రైవర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం అలుదు గ్రామంలో జరిగిన వివాహానికి వెళ్లి వడ్డీనివలస రోడ్డు మీదుగా బుడితి వైపు వస్తుండగా కిన్నెరవాడ పాత బ్రిడ్జి వద్ద ఎదురుగా వచ్చిన లగేజీ వ్యాన్‌కు సైడ్ ఇచ్చే క్రమంలో కారు అదుపుతప్పి కాలువలో పడిపోయింది. స్థానికులు వెంటనే స్పందించి డ్రైవర్‌ను నీటిలో నుంచి బయటకు తీశారు. కారును బయటకు తీసేందుకు స్థానికులు ప్రయత్నించినప్పటికీ కాలువలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో కారు నీటిలో కొట్టుకుపోయింది. కారులో ఉన్న కోటబొమ్మాళి మండలం శ్రీపురం గ్రామానికి చెందిన పీస రాము, ఆయన మేనల్లుడు విశాల్‌కుమార్ నీటిలో గల్లంతైనట్లు స్థానిక ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వంశధార కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన ఇద్దరిలో పీస రాము మృతదేహం లభించగా, విశాల్‌కుమార్ మృతదేహం లభించాల్సి ఉందని అధికారులు తెలిపారు. కాగా కారు డ్రైవర్ నాగరాజు మద్యం సేవించినట్లు స్థానికులు చెబుతున్నప్పటికీ, దీనిపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




### 15వ రోజుకు చేరిన జూడాల సమ్మె

#### గుంటూరులో కొనసాగిన శాంతియుత నిరసన

**గుంటూరు మెడికల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:**ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మె సోమవారం 15వ రోజుకు చేరుకుంది. మూడో దశలో భాగంగా 8వ రోజు కూడా జూనియర్ వైద్యులు తమ ఆందోళనను కొనసాగించారు. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన పీజీ వైద్యులు, వైద్య శిక్షణార్థులు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలోని పర్యవేక్షణాధికారి కార్యాలయం సమీపంలో శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఆందోళనలో భాగంగా సుమారు 15 మంది పీజీ వైద్యులు స్వచ్ఛందంగా మారుతూ చేపట్టే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఉదయం నుంచే తమ న్యాయ బద్ధమైన డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. రోజంతా ఆందోళన కార్యక్రమాలు కొనసాగాయి.

**వర్షాన్ని లెక్కచేయని నిరసన:** ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ జూనియర్ వైద్యులు, వైద్య శిక్షణార్థులు వెనక్కి తగ్గలేదు. వర్షంలోనే నినాదాలు చేస్తూ తమ డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా నిలిచారు.

### భక్తుల భద్రతకే తొలి ప్రాధాన్యత

#### ఆక్టోపస్ మాక్‌డ్రిల్

**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని సోమవారం రాత్రి తిరుమలలో ఆక్టోపస్ సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు. వీఐపీలు, ప్రముఖుల రాకపోకలు అధికంగా ఉండే గాయత్రి నిలయం పరిసర ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులను సమీక్షి ంచి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, వాహనాలపై తనిఖీలు చేపట్టారు. ప్రముఖుల కదలికల సమయంలో భద్రతా చర్యలు, సిబ్బంది అప్రమత్తత, అనుమానాస్పద కదలికల గుర్తింపు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన వంటి అంశాలను మాక్ డ్రిల్ ద్వారా పరిశీలించారు. అనుకోని సంఘటనలు ,అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు పోలీస్, విజిలెన్స్, ఫైర్, మెడికల్, రెవెన్యూ అక్టోపస్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయడం, ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించడం, వెంటనే సమాచారం చేరవే యడం పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం వంటి అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

### నాన్ జీఎంఓ మొక్కజొన్న వంగడాల సృష్టి వ్యవసాయ రంగ విప్లవంలో కీలక మైలురాయి: డిసిఎం పవన్

**విజయవాడ,ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త వంగడాన్ని ఆవిష్కరించిన గోర్మె పాప్ కార్నికా సంస్థకు పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. మొక్కజొన్న సాగులో రైతులకు నాణ్యమైన, అధిక దిగుబడులు అందించే వంగడాలను అభివృద్ధి చేసిన ఏలూరు జిల్లా, ముసునూరు గోర్మె పాప్ కార్నికా సంస్థకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ "ఎక్స్" వేదికగా అభినందనలు తెలియజేశారు. వ్యవసాయ రంగ విప్లవంలో ఈ వంగడం కీలక మైలురాయిగా పేర్కొన్నారు. గోర్మె పాప్ కార్నికా సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన జన్యుపరంగా మార్పులు చెందని ) పాప్ కార్న్ మొక్కజొన్న వంగడాన్ని గౌరవ భారత ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ , గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరిం చడం రాష్ట్ర వ్యవసాయ రంగానికి గర్వకారణమన్నారు. ఈ పరిశోధనలు రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జన్యుపరంగా మార్పులు చెందని వంగడాల అభివృద్ధి రైతులతోపాటు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వినూత్న ఆవిష్కరణను విజయవంతంగా రూపొందించిన గోర్మె పాప్ కార్నికా సంస్థ యాజమాన్యానికి, శాస్త్రవేత్తలకు, పరిశోధక బృందానికి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.



### నోటీసు జారీచేస్తే ఓటు తొలగింపు కాదు: కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ, ఆగష్టు 24, ప్రభాతవార్త :**సర్ కార్యక్రమంలో భాగంగా జారీ చేస్తున్న నోటీసులపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని నోటీసు జారీచేస్తే ఓటుహక్కు కోల్పోయినట్లు కాదని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా స్పష్టం చేసారు. సోమవారం విజయవాడ తూర్పునియోజకవర్గ పరిధిలోని అయ్యప్పనగర్ స్వర్ణవార్డు కార్యాలయం వద్ద జరిగిన సర్‌నోటీసుల విచారణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా విచారణకు హాజరైన ప్రజలతో మాట్లాడి సర్ కార్యక్రమం గురించి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటీసులు జారీ వివరాలు పరిశీలించి వాస్తవాలను నిర్ధారించుకునే ప్రక్రియలో భాగమన్నారు. జిల్లావ్యాప్తంగా 1,88,769 మందికి నోటీసులు జారీచేసామని, వీటిలో 61284 మంది విచారణ పూర్తయ్యిందన్నారు. 64,252మందికి విచారణ గడువు ముగియటంతో రీషెడ్యూల్ చేస్తామని తెలిపారు. సందేహాల నివృత్తికోసం బిఎల్‌ఓలను స ంప్రదించాలని, కొత్తగా ఓటు నమోదుకు ఫారం–6తోపాటు ఫారం–7, ఫారం–8లుకూడా బిఎల్‌ఓల వద్ద ఉంటాయని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

### 100 టన్నుల చికెన్ వ్యర్థాలు సీజ్

#### ఎపికి తరలిస్తుండగా పట్టుకున్న అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 24,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో చికెన్ వ్యర్థాల అక్రమ రవాణా వ్యవహారం మరోసారి తీవ్ర కలకలం రేపింది. నగరంలో ఉన్న కోళ్ల దుకాణాలు, చికెన్ సెంటర్లు, ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి భారీ మొత్తంలో చికెన్ వ్యర్థాలను సేకరించి ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న చేపల చెరువులకు తరలిస్తున్న ముఠాపై సైబరాబాద్ పోలీసులు, పశువైద్య శాఖ అధికారులు జాయింట్ ఆపరేషన్ చేపట్టి దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో దాదాపు 100 టన్నుల చికెన్ వ్యర్థాలను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కోళ్ల దుకాణాలు, మాంసం ప్రాసెసింగ్ కేంద్రాల నుంచి వెలువడే చికెన్ వ్యర్థాలను కొందరు వ్యక్తులు సేకరిస్తున్నారు. ఆతర్వాత వాటిని లారీల్లో నింపి.. ఆంధ్రప్రదేశ్‌కు తరలించి.. అక్కడ చేపల చెరువుల యజమానులకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ చికెన్ వ్యర్థాల అక్రమ రవాణాకు సంబంధించి.. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన సైబరాబాద్ పోలీసులు, వెటర్నరీ అధికారులు నగరంలోని అత్తాపూర్, మియాపూర్, అమీన్‌పూర్, కూకట్‌పల్లి, జీడిమెట్ల, చింతల్ వంటి ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా లారీల్లో తరలిస్తున్న చికెన్ వ్యర్థాలను గుర్తించి సీజ్ చేసుకున్నారు. భారీ మొత్తంలో వ్యర్థాలు పట్టుబడటంతో ఈ అక్రమ రవాణా వెనుక పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ చికెన్ వ్యర్థాలను ప్రధానంగా రాత్రి వేళల్లో ఏపీకి తరలించి అక్కడి చేపల చెరువు యజమానులకు అమ్ముతున్నట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 31 మందికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రూ.21.2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం అందజేశారు. జీవీఎంసీ 2, 3, 4, 5, 6, 7, 8, 98 వార్డులకు చెందిన 15 మందికి రూ. 9,92,025 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఆనందపురం మండలానికి చెందిన 8 మందికి రూ. 4,46,883.. భీమిలి మండలంలో ఐదుగురికి రూ.4,30,747 పద్మనాభం మండలానికి చెందిన ఇద్దరికి రూ.1,67,217ల చెక్కులు అందించారు. విజయనగరం జిల్లాకు చెందిన ముని రాజేశ్వరికి రూ.83,359 చెక్కు ఇచ్చారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, సరగడ అప్పారావు, కసిరెడ్డి దామోదరరావు, కోరాడ రమణ, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, గంటా నూకరాజు, కానూరు అచ్యుతరావు, (తరువాయి 8వ పేజీలో)

## నేత్రదానంపై విస్తృత
# అవగాహన కల్పించాలి

**జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



**విశాఖపట్నం, ఆగస్టు 24ప్రభాత వార్త :** నేత్రదానం ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం నేత్రదానంపై అవగాహన పోస్టర్‌ను సంబంధిత అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహించనున్న 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ప్రజల్లో నేత్రదానంపై విస్తృత అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు. అపోహలను తొలగించి, ప్రజలను స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందుకు వచ్చేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను (తరువాయి 8వ పేజీలో)

## అర్జీదారుల సమస్యలపై అధికారులు
# నిర్లక్ష్యం వహించొద్దు

**జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:** పి జి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్ లకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం-1, 2 లలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, డి.ఆర్వో వై.సత్యనారాయణ రావు లు జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజన్, మండల, గ్రామ, వార్డు స్థాయి లలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే (తరువాయి 8వ పేజీలో)

# వీఎంఆర్‌డీఏ ప్రజాదర్బార్‌కు 11 వినతులు



**విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు 11 వినతులు వచ్చాయి. వీఎంఆర్‌డీఏ సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వీఎంఆర్‌డీఏ కార్యదర్శి మురళీకృష్ణ పాల్గొని అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. అర్జీదారులతో ఆయన స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి, సత్వరమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వినతల పరిష్కారం చూపటంలో అలసత్వం వహించవద్దని సూచించారు. అర్జీదారులకు శాఖాపరంగా తీసుకున్న చర్యలను గడువులోగా సమాచారం అందించాలని సూచించారు. ప్రజాదర్బార్‌కు మొత్తం 11 వినతులు రాగా, వాటిలో ప్లానింగ్ విభాగానికి 8 వినతులు, పరిపాలన విభాగానికి 1,ఏస్టేటు విభాగానికి 2 చొప్పున వినతులు వచ్చాయి. కార్యక్రమంలో ఈవో దయానిధి, అదనపు కార్యదర్శి రుషిబాబు, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ మెట్రోలో..
# డబుల్ డెక్కర్ ట్విస్ట్!

- 21 కి.మీకి సవరణ?
- 46.23 కి.మీ ఫేజ్-1లో కీలక మార్పులు
- ట్రాఫిక్ రద్దీ ఉన్న మార్గాలకే డబుల్ డెక్కర్ పరిమితి?



**(ప్రభాతవార్త-విశాఖపట్నం)**

విశాఖ నగర ప్రజల చిరకాల స్వప్నమైన మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక మార్పు తెరపైకి వచ్చింది. ఇప్పటికే మూడు కారిడార్లతో 46.23 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన ఫేజ్-1లో డబుల్ డెక్కర్ మెట్రో వ్యవస్థకు సంబంధించి తాజాగా ప్రణాళికలో మార్పులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం. డబుల్ డెక్కర్ విభాగాన్ని సుమారు 21 కిలోమీటర్ల పరిధిలో పునఃసమీక్షిస్తున్నట్లు తాజా సమాచారం వెల్లడిస్తోంది.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రాజెక్టు వివరాల ప్రకారం స్టీల్‌ప్లాంట్ జంక్షన్-కొమ్మాది, గురుద్వారా-ఓల్డ్ పోస్టాఫీస్, తాటిచెట్లపాలెం--చిన్నవాల్తేరు/ఆర్‌కే బీచ్ మార్గాలను కలుపుతూ మొత్తం 46.23 కి.మీ ఫేజ్--1 ప్రతిపాదించారు. ఇందులో 42 ఎలివేటెడ్ మెట్రో స్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రణాళికలో ఉంది.

ఒకే నిర్మాణంలో రోడ్డు.. మెట్రో..

విశాఖ మెట్రో ప్రాజెక్టుకు ప్రత్యేక ఆకర్షణగా భావిస్తున్న డబుల్ డెక్కర్ విధానంలో కింది స్థాయిలో రహదారి, పైస్థాయిలో మెట్రో వయాడక్ట్ ఏర్పాటు చేయాలన్నది ప్రతిపాదన. గతంలో అధికారిక డీపీఆర్‌లో సుమారు 20 కిలోమీటర్ల డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ అవకాశం పేర్కొనగా, 2025లో పిలిచిన సివిల్ వర్క్స్ టెండర్‌లో 20.16 కి.మీ డబుల్ డెక్కర్ ఫోర్ లేన్ ఫ్లైఓవర్--కమ్--మెట్రో వయాడక్ట్‌గా స్పష్టంగా పేర్కొన్నారు.

అయితే తాజాగా డబుల్ డెక్కర్ విభాగాన్ని సుమారు 21 కి.మీ మేరకు సవరించినట్లు సమాచారం రావడం ప్రాజెక్టులో మార్పులపై ఆసక్తిని పెంచుతోంది. ఈ మార్పు తుది రూపం దాల్చిందా? లేక ఇంకా పరిశీలన దశలోనే ఉందా? అన్నదానిపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

### ట్రాఫిక్ అవసరాలే ప్రాతిపదిక!

విశాఖలో ప్రధాన రహదారులపై రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీ, భవిష్యత్ రవాణా అవసరాలు, రహదారి అందుబాటు, నిర్మాణ సాధ్యాసాధ్యాలను దృష్టిలో పెట్టుకుని డబుల్ డెక్కర్ వ్యవస్థను అమలు చేయాలని తొలుత నిర్ణయించారు. ముఖ్యంగా జాతీయ రహదారి-16పై రహదారి, ఫ్లైఓవర్, మెట్రోను ఒకే నిర్మాణ వ్యవస్థలో అనుసంధానించే ఆలోచన ముందుకు వచ్చింది.

### మధురవాడ నుంచి తాటిచెట్లపాలెం వరకు కీలకం..

తొలినాటి ప్రతిపాదనల్లో మధురవాడ-తాటిచెట్లపాలెం మార్గంలో సుమారు 15 కి.మీ, గాజువాక--స్టీల్‌ప్లాంట్ మధ్య మరో 4 కి.మీ మేర డబుల్ డెక్కర్ వ్యవస్థను ప్రతిపాదించినట్లు అప్పట్లో ప్రభుత్వం వెల్లడించింది. దీంతో నగర ఉత్తర, మధ్య, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించే మెట్రో వ్యవస్థలో డబుల్ డెక్కర్ కారిడార్ ఏ మేరకు కొనసాగుతుంది? ఏ ప్రాంతాల్లో కుదింపు లేదా మార్పులు వస్తాయి? అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

### ఖర్చు.. ట్రాఫిక్.. భవిష్యత్ అవసరాలు..

డబుల్ డెక్కర్ నిర్మాణం సాధారణ ఎలివేటెడ్ మెట్రోతో పోలిస్తే సాంకేతికంగా సంక్లిష్టమైనది. నిర్మాణ వ్యయం, రహదారి సామర్థ్యం, ట్రాఫిక్ నిర్వహణ, యుటిలిటీల మార్పిడి, భవిష్యత్ ప్రయాణికుల డిమాండ్ వంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మార్గాన్ని ఖరారు చేయాల్సి ఉంటుంది.

అందుకే తాజాగా వెలువడుతున్న 21 కి.మీ సమాచారం విశాఖ మెట్రో ప్రాజెక్టులో మరో కీలక ప్రణాళికా మలుపుగా మారింది.

మొత్తంగా 46.23 కి.మీ ఫేజ్--1లో డబుల్ డెక్కర్ భాగం తుది రూపం ఏమిటి? ఏ కారిడార్లలో డబుల్ డెక్కర్ కొనసాగుతుంది? ఎంత మేరకు మార్పులు వస్తాయి? అన్నదానిపై అధికారిక ప్రకటన కోసం విశాఖ నగరం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

## మెట్లెక్కే ముందు గోడు విన్నారు..
# మానవత్వంతో స్పందించారు

**దివ్యాంగుడి సమస్య పరిష్కారానికి భరోసా ఇచ్చిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్**



**విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాత వార్త :** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కలెక్టరేట్ కు వచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్.. ఓ దివ్యాంగుడి సమస్యను అక్కడికక్కడే తెలుసుకుని, పరిష్కారానికి భరోసా ఇచ్చారు. వీలైనంత వేగంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తన వాహనం దిగి మెట్లు ఎక్కేందుకు వెళ్తుండగా.. అదే సమయంలో రెడ్‌క్రాస్ వాలంటీర్ సహాయంతో లిఫ్ట్ వైపు వెళ్తున్న ఓ దివ్యాంగుడు ఆయన దృష్టిలో పడ్డారు. వెంటనే ఆగి.. దివ్యాంగుడి వద్దకు వెళ్లి అతనితో మాట్లాడారు. "ఏమైంది.. మీ సమస్య ఏమిటి?" అంటూ ఆప్యాయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

భీమిలి మండలం చిప్పాడ గ్రామానికి చెందిన జి. రాంబాబు అనే ఈ మానసిక దివ్యాంగుడికి ప్రస్తుతం వికలాంగుల కోటాలో రూ.6,000 పింఛను వస్తోంది. తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. రాంబాబు పోషణకు ఇప్పుడొస్తున్న ఆర్థిక సాయం సరిపోవటం లేదని, బెడ్ రిడెన్ కేటగిరీలో రూ.15,000 పింఛను మం జూరు చేయాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పం దించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు చెప్పి సమస్యను పరిష్కరి స్తామని, ఇకపై ఇలా రాంబాబును ఇక్కడికి తీసుకు రావొద్దని, కష్టపెట్టొద్దని.. మీ ఇంటికే అధికారులు వస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యను చెప్పేందుకు కలెక్టర్‌ను ప్రత్యేకంగా కలవాల్సిన అవసరం లేకుండా.. ఆయనే తమ వద్దకే వచ్చి ఆప్యాయంగా పలకరించి గోడు విన్నారని దివ్యాంగుడి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## విద్యార్థి దశ నుంచే భవిష్యత్ లక్ష్యాన్ని
# నిర్దేశించుకోవాలి



కొమ్మాదిలోని పి.ఎం.జవహర్ నవోదయ స్కూల్లో నేషనల్ క్రికెట్ మీట్-2026 ప్రారంభించిన విశాఖ ఎంపీ శ్రీభరత్





**విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాత వార్త :** విద్యార్థి దశ నుంచే భవిష్యత్తు క్రీడా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భారత్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పీఎం జవహర్ నవోదయ విద్యాలయం, కొమ్మాది క్యాంపస్‌లో నేషనల్ క్రికెట్ మీట్‌ను సోమవారం శ్రీభరత్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 10 రీజన్ల నుంచి సుమారు 560 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్నారు. ఒక్కో రీజన్ నుంచి నాలుగు కేటగిరీల్లో నాలుగు జట్ల చొప్పున మొత్తం 40 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. వీరంతా నవోదయ విద్యాలయ (తరువాయి 8వ పేజీలో)

# అధికారులు కర్మయోగి కోర్సులు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, ఆగస్టు 24 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐగోట్ కర్మయోగి ఆన్‌లైన్ శిక్షణ కోర్సును జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. కర్మయోగి కోర్సు ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల్లో వృత్తి నైపుణ్యాలు, సామర్థ్యాలు, ప్రజాసేవ పట్ల అవగాహన పెంపొందుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు నిరంతర అభ్యాసం, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సోమవారం పీజీఆర్ఎస్ అనంతరం అధికారులకు జిల్లా కలెక్టర్ ఈమేరకు సూచించారు. జిల్లాలోని ప్రతి అధికారి, ఉద్యోగి సంబంధిత కోర్సులను పూర్తి చేసి సర్టిఫికెట్లు పొందేలా శాఖాధిపతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కోర్సుల పురోగతిని శాఖల వారీగా పర్యవేక్షించాలని, ఇంకా కోర్సులు పూర్తి చేయని అధికారులు, సిబ్బందితో వెంటనే పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఇంటింటి ప్రచారంపై
# గంటా సమీక్ష



**విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఇంటింటికి తెలుగుదేశం లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. సోమవారం ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో జీవీఎంసీ వార్డులు, భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఇంటింటి ప్రచారం మందకొడిగా జరుగుతోందని అసంతృప్తి (తరువాయి 8వ పేజీలో)

## గిరిజన సంక్షేమ వసతి గృహాలను పరిశీలించిన
# డైరెక్టర్ భార్గవి



**విశాఖపట్నం, ఆగస్టు 24 ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్. భార్గవి సోమవారం సాయంత్రం విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీ-1, 2 మహిళా వసతి గృహాలను సందర్శించి, అక్కడి వసతులను పరిశీలించారు. వసతి గృహాల్లో విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, వసతి, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పట్టభద్రుల దినోత్సవ (స్నాతకోత్సవం) చిత్రమాలిక












(ప్రభాతవార్త-విశాఖపట్నం)

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆనందపురం, ఆగస్టు 24, ప్రభాతవార్త:

విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ పనుల కారణంగా మంగళవారం గిడిజాల, పరదేశి పాలెం సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విశాఖ పట్నం ఆపరేషన్ జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. సింహాచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గిడిజాల 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలోని శొంఠ్యం రూరల్ ఫీడర్, పరదేశిపాలెం 33/11 కెవి సబ్‌స్టేషన్‌లోని 11 కెవి బోయపాలెం ఇండస్ట్రి యల్ ఫీడర్ వద్ద మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గంభీరం బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, బోయపాలెం ఇండస్ట్రియల్ ఏరియా, కళ్లివానిపాలెం, నీలకుండీలు జంక్షన్, గొంతినవానిపాలెం, అబోతువానిపాలెం, శొంఠ్యం, దిబ్బమీదపాలెం తది తర ప్రాంతాల్లోని గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిచి పోనుందని ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని అధికారులు కోరారు.

## ఎన్‌ఎస్‌ఎస్ అధికారులకు ఘన సత్కారం

గాజువాక,ఆగష్టు 24,ప్రభాతవార్త :



జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) సీనియర్ ప్రోగ్రామ్ అధికా రులు ఈపీఎస్ భాగ్యలక్ష్మి, వై. అనసూయ దేవిలు ఘన సత్కారా న్ని పొందారు. సెయింట్ ఆన్స్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా వీరిని విశిష్టంగా గౌరవించారు. గత 25 ఏళ్లకు పైగా అధ్యాపకులుగా సేవలందిస్తుండటంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం, జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిష్ఠాత్మక అవార్డులు సాధించినందుకు గాను వీరిని సత్కరించారు. సెయింట్ ఆన్స్ సొసైటీ సుపీరియర్ జనరల్ సిస్టర్ పౌలిన అగస్టీన్, విశాఖ ప్రావిన్షియల్ సుపీరియర్ సిస్టర్ సాండ్రీనా చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. సత్కారం పొందిన అధికారులను ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం అధికారులు, కార్యకర్తలు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు ప్రత్యేకంగా అభినందించారు.

## వైభోగంగా రెండో రోజు ఝులన్ సేవ



గంభీరం, ఆగష్టు 24, ప్రభాతవార్త:

మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠం శ్రీ రాధా మదన్ మోహన్ మందిరంలో నిర్వహిస్తున్న ఝులన్ యాత్ర రెండో రోజు సోమవారం వైభవంగా జరిగింది. శ్రావణ శుక్ల ఏకాదశి (పవిత్రోపణ ఏకాదశి) సందర్భంగా ప్రారంభమైన ఝులన్ యాత్ర శ్రావణ పూర్ణిమ వరకు కొనసాగనుంది. సోమవారం సాయంత్రం శ్రీ రాధా మదన్ మోహన్ విగ్రహాలకు రెండో రోజు ఝులన్ సేవను హరే కృష్ణ మూవ్మెంట్ అధ్యక్షుడు శ్రీమాన్ నిష్కించిన భక్త దాస ప్రారంభించారు. అనంతరం భక్తులు, దాతలు భక్తిశ్రద్ధలతో స్వామివారికి ఝులన్ సేవ నిర్వహించారు. శ్రీ శ్రీ రాధా మదన్ మోహన్ వారికి అలంకరించిన అందమైన ఉయ్యాలపై నిర్వహించిన ఈ ఝులన్ సేవలో భక్తులు దివ్యానందాన్ని పొందారు. ఈ సందర్భంగా శ్రీమాన్ నిష్కించిన భక్త దాస భక్తులకు ఝులన్ ఉత్సవం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఉత్సవాలు ఆగస్టు 28వ తేదీ వరకు కొనసాగుతాయని హరే కృష్ణ మూవ్మెంట్ విశాఖపట్నం వైస్ ప్రెసిడెంట్ శ్రీ యదురాజ దాస తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

(7వ పేజీ తరువాయి)

పిల్లా వెంకట్రావు, శాఖారి శ్రీనివాస్, లొడగల అప్పారావు, చెట్టుపల్లి గోపీ, పాసి నరసింగరావు, కాళ్ల నగేష్ కుమార్, చెట్టుపల్లి సన్యాసిరావు, మీసాల సత్యనారాయణ, అనిల్ ప్రసాద్, గరికిన ఎల్లాజీ, కనకల అప్పలనాయుడు, కోరాడ వైకుంఠం, నాగోతి సూర్య ప్రకాష్, బోయి రమాదేవి, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంపై విస్తృత అవగాహన కల్పించాలి

(7వ పేజీ తరువాయి)

ఆదేశించారు. నేత్రదానం చేయాలనే సంకల్పాన్ని కుటుంబ సభ్యులకు ముందుగానే తెలియజేయడం ద్వారా మరణానంతరం నేత్రదానం సులభంగా జరిగేలా చూడవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమం లో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ప్రభుత్వ రీజనల్ కంటి ఆసుపత్రి సూపరింటెంటెంట్ డాక్టర్ వి . మీనాక్షి, డీఎంహెచ్వో డాక్టర్ జగదీశ్వరరావు, ఎన్టీఆర్ వైద్యసేవ కో-ఆర్డినేటర్ డాక్టర్ అప్పారావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ . నరేంద్ర సింగ్, ప్రాంతీయ కంటి ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ నవీన్ కుమార్, మోహిసేన్ ఐ బ్యాంకు మేనేజర్ అభినిత్ జైన్ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, నేత్రదాన సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంపై గంటా సమీక్ష

(7వ పేజీ తరువాయి)

వ్యక్తం చేస్తూ.. ఏమైనా ఇబ్బందులుంటే తనకు తెలియజేయాలన్నారు. భీమిలి నియోజకవర్గం టీడీపీకి కంచుకోటని, గత ఎన్నికల్లో 93 వేల మెజారిటీ సాధించడం సహా లక్ష సభ్యత్వాలు చేసిన సంగతి గుర్తు చేశారు. ఇంటింటి ప్రచారంలో సరిగా పని చేయని బూత్ కన్వీనర్ లు, యూనిట్ ఇంచార్జీలను మార్చాలన్నారు. పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, సరగడ అప్పారావు, తాట్రాజు అప్పారావు, కోరాడ రమణ, తమ్మిన సూరిబాబు, జీరు సత్యం, గొలగాని నరేంద్ర, పాసి త్రినాథ్, నాగోతి సత్యనారాయణ, లొడగల జానకిరాం, కానూరు అచ్యుతరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, పంచదార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫుట్‌బాల్ పోటీలు

### క్రీడాకారుల్ని అభినందించిన అతిథులు



విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త :

ది ఈస్టర్న్ ఫుట్‌బాల్ అకాడమీ ఆధ్వర్యంలో ఎండాడలోని సెయింట్ లూక్స్ కళాశాలలో నిర్వహించిన యాన్యువల్ ఇంటర్ అకాడమీ లీగ్ ఫుట్‌బాల్ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. జూనియర్ డివిజన్‌లో పాల్గొన్న క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకున్నారు. కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు వెంకట్, అకాడమీ డైరెక్టర్ జోస్ విచ్చేసి క్రీడాకారుల్ని అభినందించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తామెంతోమందిని తీర్చిదిద్దామని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు. కోచ్‌లు బెర్నార్డ్, అవినాష్, సాయి, నాయుడు యువ ఫుడ్‌బాల్ క్రీడాకారుల్ని తీర్చిదిద్దడంలో తమ వంతు కృషి చేశారన్నారు.

# దళిత సంక్షేమానికి నిధులు విడుదల చేయాలి

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించడం చట్ట విరుద్ధం
- డిహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

విశాఖపట్నం, ఆగస్టు 24 ప్రభాతవార్త :




దళితుల సంక్షేమానికి పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు జె.వి. ప్రభాకర్ డిమాండ్ చేశారు. సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించడం చట్ట వ్యతిరేకమని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ రూ 3.20 లక్షల కోట్లు ఉండగా అందులో ఎస్సీలకు 16 శాతం ఎస్టిలకు 7 శాతం ప్రకారం సుమారు రూ. 50 వేల కోట్లు రావాల్సి ఉందన్నారు. కేటాయిం చామని చెబుతున్న రూ .25 వేల కోట్ల రూపాయలు వారి విద్య, ఉపాధి, సాగుభూమి, మంచినీరు, రోడ్లు, గృహనిర్మాణం లాంటి పథకాలకు వినియోగించాల్సి ఉందన్నారు . దళిత సంక్షేమంతో సంబంధంలేని ఇతర అభివృద్ధి పనులకు ఆ నిధులను దారి మళ్లించడం దారుణమన్నారు. గత రెండున్నర ఏళ్లుగా మాల,మాదిగ, రెల్లి కార్పొరేషన్ లకు విడుదల చేసిన నిధులు శూన్యమన్నారు. ఎస్సీలకు గత రెండున్నర ఏళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి రుణాలు మంజూరు చేయలేదని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్ పెన్యూర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇ.అన్నార్ బాబు మాట్లాడుతూ గతంలో స్వయం ఉపాధి కోసం ఇచ్చిన రుణాలకు సంబంధించిన రూ. 970 కోట్ల రూపాయల సబ్సిడీ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వారికి మంజూరు చేయకుండా ఆర్థిక ఇబ్బందులకు గురి చేసిందని పేర్కొన్నారు.

ఆ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్)లో జిల్లా కలెక్టర్ అభిశక్త్ కిషోర్ కు అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల రాంబాబు , రెల్లి సంక్షేమ సంఘం నాయకులు ఇంటి గురుమూర్తి, కస్తూరి వెంకట్రావు, మాదిగ సంక్షేమ సంఘం నాయకుడు పి. దుర్గారావు, భారత్ సమాజ్ డెవలప్ పార్టీ జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్యం, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ సహాయ కార్యదర్శి బత్తుల గౌతం బాబు, భీమ్ సేన వార్ ఉపాధ్యక్షుడు వి.వి .దుర్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి రవికుమార్ , ఆర్టీసీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామ్యూల్ రత్నకుమార్, ఎయిమ్ ఉమ్మడి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి రావాడ ప్రకాష్ , సరస్వతి,వనజాక్షి , పుష్పలత,దేవుడమ్మ ,జి జయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

(7వ పేజీ తరువాయి)

మైదానంలో మార్చ్ ఫాస్ట్ చేశారు. అంతకు ముందు ఎంపీ శ్రీ భరత్, నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజన్ డిప్యూటీ కమిషనర్ చక్రపాణితో కలిసి క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భం గా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో విస్తరించివున్న నవోదయా విద్యాలయా నుంచి అత్యుత్తమ క్రికెట్ జట్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు విశాఖకు రావడం సంతోషకరమని తెలిపారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా బాలికలు కూడా క్రికెట్‌లో పాల్గొంటుండటం పట్ల ఎంపీ శ్రీభరత్ హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో మహిళల భాగస్వా మ్యం క్షేత్రస్థాయి నుంచే పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం పోటీల్లో పాల్గొంటున్న వారిలో కొందరు భవిష్యత్తులో భారత జాతీయ క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి దేశానికి, తమ విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ వి.దురా ్గప్రసాద్, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడా సిబ్బంది, వివిధ రీజన్ల నుంచి క్రీడాధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. నేషనల్ క్రికెట్ మీట్ ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగనుంది.

## గాజువాకలో 29న మెగా జాబ్ మేళా

### పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

### 3,000 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు

గాజువాక,ఆగష్టు 24,ప్రభాతవార్త :




గాజువాక నియోజకవర్గ నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఈనెల 29న భారీ మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీని వాసరావు తెలిపారు. గాజువాక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన గురువారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... శ్రీనగర్‌లోని టీఎస్ ఆర్ టీబీకే కళాశాల మైదానంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి ఈ మేళా ప్రారంభమవుతుందని వెల్లడించారు. సుమారు 100కు పైగా ప్రముఖ కంపెనీలు హాజ రై, వివిధ రంగాల్లో 3,000కు పైగా ఆఫర్ లెటర్లు వచ్చేలా విస్తృత ఏర్పాట్లు చేసి నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ ఇతర అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ ధ్రువపత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అధికారులు డి.అరుణ, గోవిందరావు, కమలాకర్, నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు

## అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

### డ్రాఫ్ట్ రోల్ పై అభ్యంతరాలుంటే తగిన ఆధారాలతో ఫిర్యాదుచేయాలి

### 18-19 సంవత్సరాల నూతన ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### ఎస్.ఐ.ఆర్. రోల్ అబ్జర్వర్ ఎస్. భార్గవి



విశాఖపట్నం, ఆగష్టు 24, ప్రభాతవార్త :

పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, డ్రాఫ్ట్ రోల్ పై అభ్యంతరాలుంటే తగిన ఆధారాలతో వ్రాతపూర్వకంగా పిర్యాదుచేయాలని విశాఖపట్నం జిల్లా రోల్ అబ్జర్వర్, గిరిజన సంక్షేమ డైరెక్టర్ ఎస్. భార్గవి అన్నారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సమీక్ష (ఎస్.ఐ.ఆర్.-2026) ప్రక్రియ పై రోల్ అబ్జర్వర్ ఎస్. భార్గవి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఇ.ఆర్.ఒ.లతో ఎస్. ఐ. ఆర్. ప్రక్రియ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఫారాలు జారీ, సేకరణ మరియు ముసాయిదా జాబితా ప్రచురణ, తొలగించిన, మరణించిన, వలసపోయిన ఓటర్లు, ఫారాలు తిరిగి ఇవ్వని వారికి నోటీసులు జనరేషను, జారీ, ఫారం-6,7 మరియు 8 తదితర వివరాలపై అధికారులు సమర్పించిన నివేదిక లపై రోల్ అబ్జర్వర్ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో రోల్ అబ్జర్వర్ ఎస్. భార్గవి మాట్లాడుతూ జిల్లా అంతటా నగర ప్రాంతమైనప్పటికీ ఓటర్ ఎన్యుమరేషన్ శాతం ఇతర జిల్లాల కంటే మెరుగ్గా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్, సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు. ఓటర్ నమోదును మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యాపింగ్ లేని ఓటర్ల ఐడెంటిటీ కోసం ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల అధికారిక గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని పరిగణనలోకి తీసుకోవచ్చని స్పష్టం చేశారు. దీనిపై ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఫారాలు తిరిగి ఇవ్వని, వలసపోయిన, చనిపోయిన ఓటర్ల జాబితాపై క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు చేపట్టాలని సూచించారు. 18-19 ఏళ్ల యువ ఓటర్లు 2026 నాటికి అంచనా వేసిన జనాభా ప్రకారం 1,04,866 మంది నమోదు కావాల్సి ఉండగా, ప్రస్తుతం 4,787 మాత్రమే నమోదయ్యారని, 18-19 సంవత్సరాలు నిండినయువతను ఓటర్లుగా చేర్చాలని, దానిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు బూత్ లెవల్ స్థాయిలో వారి సహకారాన్ని అందించాలని, పేర్ల సవరణలు, డూప్లికేట్ నమోదులకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వక ఆధారాలతో సమర్పిస్తే, అధికారులు త్వరితగతిన రీ-వెరిఫికేషన్ చేసి పరిష్కరిస్తారని తెలిపారు. ఫారం 6,7 మరియు 8 పెండింగు ధరఖాస్తులపై ఇ. ఆర్. ఒ. లు ప్రత్యేక దృష్టి సాధించాలని, సకాలంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబందించిన డేటాను నియోజకవర్గం వారీగా తీసు కోవాలని, యాక్షన్ ప్లాను తయారు చేసుకోవాలన్నారు. డూప్లికేట్ ఓటర్లపై రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అభ్యంతరాలపై లిఖితపూర్వక ఫిర్యాదు ఇచ్చినట్లయితే ఈఆర్వోలు తగిన చర్యలు తీసుకుంటారని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు.

జిల్లా కలెక్టరు అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ ఆబ్సెంట్, వలసపోయిన లేదా తొలగించిన పేర్లు మళ్లీ ఫారమ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకుంటే అందుకు గల కారణాలు మరియు ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటుచేసిన 163 పోలింగు కేంద్రాలకు కూడా రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని కోరారు. డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్స్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయడం జరిగిందని, బి ఎల్ ఓ స్థాయి అధికారులు సహకరించకపోయినట్లయిన వ్రాతపూర్వక ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జి.వి.ఎం.సి. కమీషనరు ఖేతన్ గార్గ్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు, ఇ.ఆర్.ఒలు, బిజెపి రాజకీయ పార్టీల ప్రతినిధి ఎం.ఎం.ఎన్.పవన్ రామరాజు, ఐ.ఎన్.సి. ప్రతినిధి ఎస్. సుధాకర్, బి.ఎస్.పి. ప్రతినిధి పి.శివప్రసాదరావు, సి.పి.ఐ.(ఎం) ప్రతినిధి జి. కాంతారావు, టి.డి.పి. ఎల్.రామకృష్ణ, వై.ఎస్.ఆర్.సి. పి. ప్రతినిదులు ఎన్. రవి, కె.కృష్ణకాంత్, జనసేన ప్రతినిధి కె.దుర్గాప్రసాదరావు పాల్గొన్నారు

## అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దు

(7వ పేజీ తరువాయి)

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించా లని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖ కు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఉచిత భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ , డీఆర్ఓ స్వయంగా అర్జీదారులకు భోజనం వడ్డించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పి జి ఆర్ ఎస్, ఎన్ ఎ ఓ బి, ఐ సి డి ఎస్ పి డి సూర్య లక్ష్మి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, సి పి ఓ జి. రామారావు, జిల్లా సర్వే , భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా, జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి, ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-2 (18241), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది 16.06.2026 నాటికి మొత్తం రూ.25,22,579/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఇరవై రెండు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది 16.06.2026 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత/లు: 1. శ్రీమతి కొల్లి రాజేశ్వరి భర్త: లంక బుజ్జి, నివాస ఫ్లాట్ నెం. 302, భాగ్య ఎన్‌క్లేవ్, గల్లావానిపాలెంలో నివసిస్తున్నారు, అగనంపూడి, పిన్ - 530046, మరొక చిరునామా: శ్రీమతి కొల్లి రాజేశ్వరి భర్త: లంక బుజ్జి, నివాస ఫ్లాట్ నెం 406, మూడవ అంతస్తు, "సూర్య టవర్స్", అగనంపూడి, పిన్-530046 వారిని కోరుతూ తేది 16.06.2026 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది 20.08.2026న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మందిసాధారణప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా తేది 16.06.2026 నాటికి మొత్తం రూ.25,22,579/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఇరవై రెండు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ జమలు ఉన్నచో వాటిని తగ్గింపబడును.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడముకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, గాజువాక మండలం, అగనంపూడి గ్రామం, సర్వే నెం. 45/39 లో ప్లాట్ నెంలు. 10, 11 & 12 నందు మొత్తం 1226.93 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 28 చ॥గ॥లు లేదా 23.41 చ॥మీ॥ల స్థలంతో "సూర్య టవర్స్" మూడవ అంతస్తులో ప్లింత్ ఏరియా 900 చ॥అ॥లు (అన్ని ఉమ్మడి ఏరియాలతో) ఫ్లాట్ నెం. 406 కలదు. డోర్ నెం. 3-299/13/30, TF-406; అసెస్మెంట్ నెం. 1086325336; విద్యుత్ మీటర్ సర్వీస్ నెం: 1174767701006112. హద్దులు: మొత్తం స్థలానికి హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెంలు: 6, 7, 8, 9, 9A స్థలం. కొలతలు: తూర్పు వైపు: 65.00 అ॥లు లేదా 19.81 మీటర్లు, దక్షిణం వైపు: 138.50 అ॥లు లేదా 42.25 మీటర్లు, పడమర వైపు: 61.50 అ॥లు లేదా 18.90 మీటర్లు, ఉత్తరం వైపు: 210.00 అ॥లు లేదా 64.00 మీటర్లు. "సూర్య టవర్స్" మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 406 కు హద్దులు: తూర్పు: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా మరియు మెట్ల దారి, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: ఉమ్మడి వరండా.

తేది : 20.08.2026
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

LIC HFL LIC HOUSING FINANCE LTD
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.

(రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన సెక్షన్ 13(4) క్రింద సర్ఫేసి యాక్ట్, 2002 (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత/లుకు దిగువ పేర్కొనబడిన బకాయి సొమ్ములు, తదుపరి వడ్డీ / వ్యయాలు మొ॥నవి సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

1. ఋణగ్రహీత పేరు : శ్రీ బుచ్చి రాజా చోడిశెట్టి, నివాస డోర్ నెం.3-66, ఎస్. అన్నవరం, తుని, తూర్పు గోదావరి. లోన్ అకౌంట్ నెం: 711500008230, ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం, డిమాండ్ నోటీసు తేది : 15.04.2026, బకాయి మొత్తం : తేది.15.04.2026 నాటికి రూ.4,58,020.57/- (అక్షరాల నాలుగు లక్షల యాభై ఎనిమిది వేల ఇరవై రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) + తేది.16.04.2026 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి. లాంఛనాత్మక స్వాధీనత తేది: 20.08.2026.
షెడ్యూల్ ఆస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, ఎస్. రాయవరం మండలం, పెదగుమ్ములూరు పంచాయితీ, పెదగుమ్ములూరు గ్రామం యొక్క పాత సర్వే నెం.202, కొత్త సర్వే నెం.202/3, పాత సర్వే నెం.203, కొత్త సర్వే నెం.203/4, పంచాయితీ ఆమోదిత నెం.9 లే-అవుట్ నందు మొత్తం విస్తీర్ణం ఎ. 3.20 సెంట్లులోని ప్లాట్ నెంలు.12, 13, 14, 15 మరియు ప్లాట్ నెం.16 యొక్క భాగం నందు మొత్తం విస్తీర్ణం 865.5 చ॥గ॥లు లేదా 721.827 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 45 చ॥గ॥లు. హద్దులు: ఐటమ్ నెం.1 - విస్తీర్ణం 194.3 చ॥గ॥లులోని ప్లాట్ నెం.12 కు హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల రోడ్డు - 33 అ॥లు లేదా 10.23 మీటర్లు, పడమర: 33 అ॥ల వెడల్పు గల రోడ్డు - 33 అ॥లు లేదా 10.23 మీటర్లు, ఉత్తరం: ప్లాట్ నెం.23 - 33 అ॥లు లేదా 10.23 మీటర్లు, దక్షిణం: ప్లాట్ నెం.13 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు. ఐటమ్ నెం.2 - విస్తీర్ణం 194.3 చ॥గ॥లులోని ప్లాట్ నెం.13 కు హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల రోడ్డు - 33 అ॥లు లేదా 10.23 మీ॥లు, పడమర: ప్లాట్ నెం.22 - 33 అ॥లు లేదా 10.23 మీ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.12 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.14 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు. ఐటమ్ నెం.3: విస్తీర్ణం 194.3 చ॥గ॥లులోని ప్లాట్ నెం.14 కు హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల లే-అవుట్ రోడ్డు - 33 అ॥లు లేదా 10.23 మీటర్లు, పడమర: ప్లాట్ నెం.21 - 33 అ॥లు లేదా 10.23 మీటర్లు, ఉత్తరం: ప్లాట్ నెం.13 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.15 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు. ఐటమ్ నెం.4 - విస్తీర్ణం 194.3 చ॥గ॥లులోని ప్లాట్ నెం.15 హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు - 33 అ॥లు లేదా 10.23 మీ॥లు, పడమర: ప్లాట్ నెం.20 - 33 అ॥లు లేదా 10.23 మీ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.14 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.16 భాగం - 53 అ॥లు లేదా 16.43 మీటర్లు. ఐటమ్ నెం.5: విస్తీర్ణం 88.3 చ॥గ॥లులోని ప్లాట్ నెం.16 భాగం హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల లే-అవుట్ రోడ్డు - 15 అ॥లు లేదా 4.65 మీ॥లు, పడమర: ప్లాట్ నెం.29 - 15 అ॥లు లేదా 4.65 మీ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.15 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.16 భాగం - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు.
షెడ్యూల్-బి: పెదగుమ్ములూరు గ్రామం యొక్క పాత సర్వే నెం.202, కొత్త సర్వే నెం.202/3, పాత సర్వే నెం.203, కొత్త సర్వే నెం.203/4, పంచాయితీ ఆమోదిత నెం.9 లే-అవుట్ నందు మొత్తం విస్తీర్ణం ఎ. 3.20 సెంట్లు ప్లాట్ నెంలు.12, 13, 14, 15 మరియు ప్లాట్ నెం.16 యొక్క భాగం నందు మొత్తం విస్తీర్ణం 865.5 చ॥గ॥లు లేదా 721.827 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 45 చ॥గ॥లుతో "ప్రయుత క్యాజిల్" రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1125 చ॥అ॥లుతో (కామన్ ఓపెన్ ఏరియాలు మరియు బాల్కనీలు మొ॥వితో కలిపి) ఫ్లాట్ నెం.SF-1 మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 60 చ॥అ॥లుతో ప్రత్యేకమైన కార్ పార్కింగ్ స్థలం కలదు. హద్దులు: తూర్పు: ఓపెన్ టు సెట్‌బ్యాక్ స్పేస్, పడమర: ఓపెన్ టు సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం: ఓపెన్ టు సెట్‌బ్యాక్ స్పేస్, దక్షిణం: ఫ్లాట్ నెం.SF-2.

2. ఋణగ్రహీత పేరు : శ్రీమతి అనంత లక్ష్మి పన్నీరు, నివాస డి నెం.3-67, ఎస్. అన్నవరం, తుని, తూర్పు గోదావరి జిల్లా. లోన్ అకౌంట్ నెం: 711500008228, ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం, డిమాండ్ నోటీసు తేది : 09.06.2026, బకాయి మొత్తం : తేది.09.06.2026 నాటికి రూ.3,26,139.97/- (అక్షరాల మూడు లక్షల ఇరవై ఆరు వేల నూట ముప్పై తొమ్మిది రూపాయల తొంభై ఏడు పైసలు మాత్రమే) + తేది.10.06.2026 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి. లాంఛనాత్మక స్వాధీనత తేది: 20.08.2026.
షెడ్యూల్ ఆస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, ఎస్. రాయవరం మండలం, పెదగుమ్ములూరు పంచాయితీ, పెదగుమ్ములూరు గ్రామం యొక్క పాత సర్వే నెం.202, కొత్త సర్వే నెం.202/3, పాత సర్వే నెం.203, కొత్త సర్వే నెం.203/4, పంచాయితీ ఆమోదిత నెం.9 లే-అవుట్ నందు మొత్తం విస్తీర్ణం ఎ. 3.20 సెంట్లులోని ప్లాట్ నెంలు.12, 13, 14, 15 మరియు ప్లాట్ నెం.16 యొక్క భాగం నందు మొత్తం విస్తీర్ణం 865.5 చ॥గ॥లు లేదా 721.827 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 45 చ॥గ॥లు. హద్దులు: ఐటమ్ నెం.1 - విస్తీర్ణం 194.3 చ॥గ॥లులోని ప్లాట్ నెం.12 కు హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల రోడ్డు - 33 అ॥లు లేదా 10.23 మీటర్లు, పడమర: 33 అ॥ల వెడల్పు గల రోడ్డు - 33 అ॥లు లేదా 10.23 మీటర్లు, ఉత్తరం: ప్లాట్ నెం.23 - 33 అ॥లు లేదా 10.23 మీటర్లు, దక్షిణం: ప్లాట్ నెం.13 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు. ఐటమ్ నెం.2 - విస్తీర్ణం 194.3 చ॥గ॥లులోని ప్లాట్ నెం.13 కు హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల రోడ్డు - 33 అ॥లు లేదా 10.23 మీ॥లు, పడమర: ప్లాట్ నెం.22 - 33 అ॥లు లేదా 10.23 మీ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.12 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.14 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు. ఐటమ్ నెం.3: విస్తీర్ణం 194.3 చ॥గ॥లులోని ప్లాట్ నెం.14 కు హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల లే-అవుట్ రోడ్డు - 33 అ॥లు లేదా 10.23 మీటర్లు, పడమర: ప్లాట్ నెం.21 - 33 అ॥లు లేదా 10.23 మీటర్లు, ఉత్తరం: ప్లాట్ నెం.13 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.15 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు. ఐటమ్ నెం.4 - విస్తీర్ణం 194.3 చ॥గ॥లులోని ప్లాట్ నెం.15 హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు - 33 అ॥లు లేదా 10.23 మీ॥లు, పడమర: ప్లాట్ నెం.20 - 33 అ॥లు లేదా 10.23 మీ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.14 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.16 భాగం - 53 అ॥లు లేదా 16.43 మీటర్లు. ఐటమ్ నెం.5: విస్తీర్ణం 88.3 చ॥గ॥లులోని ప్లాట్ నెం.16 భాగం హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు గల లే-అవుట్ రోడ్డు - 15 అ॥లు లేదా 4.65 మీ॥లు, పడమర: ప్లాట్ నెం.29 - 15 అ॥లు లేదా 4.65 మీ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం.15 - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.16 భాగం - 53 అ॥లు లేదా 16.43 మీ॥లు.
షెడ్యూల్-బి: పెదగుమ్ములూరు గ్రామం యొక్క పాత సర్వే నెం.202, కొత్త సర్వే నెం.202/3, పాత సర్వే నెం.203, కొత్త సర్వే నెం.203/4, పంచాయితీ ఆమోదిత నెం.9 లే-అవుట్ నందు మొత్తం విస్తీర్ణం ఎ. 3.20 సెంట్లు ప్లాట్ నెంలు.12, 13, 14, 15 మరియు ప్లాట్ నెం.16 యొక్క భాగం నందు మొత్తం విస్తీర్ణం 865.5 చ॥గ॥లు లేదా 721.827 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 45 చ॥గ॥లుతో "ప్రయుత క్యాజిల్" రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1125 చ॥అ॥లుతో (కామన్ ఓపెన్ ఏరియాలు మరియు బాల్కనీలు మొ॥వితో కలిపి) ఫ్లాట్ నెం.SF-4 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥లుతో ప్రత్యేకమైన కార్ పార్కింగ్ స్థలం కలదు. హద్దులు: తూర్పు: ఓపెన్ టు సెట్‌బ్యాక్ స్పేస్, పడమర: ఓపెన్ టు సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం: ఫ్లాట్ నెం.SF-3, దక్షిణం: ఓపెన్ టు సెట్‌బ్యాక్ స్పేస్.

ఇప్పటి నుండి "సెక్యూర్డ్ ఆస్తులు" అని పిలువబడును.
పైన పేర్కొన్న ఋణగ్రహీతలు, సదరు బకాయి సొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ పైన తెలిపిన ఆస్తిని పైన పేర్కొన్న తేదీలో లాంఛనాత్మకంగా స్వాధీనపరచుకున్నారని తెలియచేయడమైనది.
ప్రత్యేకముగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన పైన పేర్కొనబడిన బకాయి మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి. సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీతలు తమ యొక్క తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.
తేది.20.08.2026 న నా స్వహస్తములతో కంపెనీ ముద్రతో జారీచేయబడినది.

తేది: 20.08.2026, ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు సొంత నిధులతో

## బర్సింగి ఘాటే రోడ్డు మరమ్మతులకు శ్రీకారం

### హర్షం వ్యక్తం చేసిన మూడు పంచాయితీల గిరిజనులు



పాడేరు,ఆగస్టు24,ప్రభాతవార్త

పాడేరు మండలం బర్సింగి, గబ్బంగి, దోకులూరు పంచాయితీ పరిధిలో ఉన్న సుమారు పదిహేను గిరిజన గ్రామాలకు ప్రధాన రహదారి బర్సింగి సిమెంట్ హాట్ గత ఐదేళ్లుగా అధ్వాన్నం గురై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి తరుచు ఘాట్లో వాహనాలు ప్రమాదాలకు గురై గిరిజనులు గాయాలు పాలవుతున్నారు. ఎన్నిసార్లు అధికార్లు దృష్టికి ఆయా పంచాయితీ ప్రజలు తీసుకు వెళ్ళినా పట్టించుకునే నాదులు కరువయ్యారు. అయితే తెలుగుదేశ. పార్టీ అధిష్టానశీ, పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రతింటికీ వెళ్ళి ప్రచారం చేస్తూ పార్టీని మన్యంలో బలోపేతం చేయాలని ఇచ్చిన ఆదేశాలు మేరకు తువుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావుగత బుదవారం బర్సింగి పంచాయితీలో ఇంటింటికీ తెలుగు దేశం పార్టీ కార్యక్రమం చేపట్టారు.కూటమి ప్రభుత్వ. అభివృద్ధి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై ఇంటింటికీ ప్రచారం చేస్తుండగా బర్సింగి, గబ్బంగి, డొకులూరు పంచాయితీ గ్రామాల గిరిజనులు బర్సింగి ఘాట్ రోడ్డు అధ్వానంగా ఉన్న పరిస్థితిని, గుంతలు ఏర్పడి వాహనాలు ప్రమాదాలను గురువుతున్న విషయాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు దృష్టికి తీసుకు వెళ్ళారు. దీంతో గ్రామస్తుల అభ్యర్థనను సుబ్బారావు స్పందిస్తూ బర్సింగి ఘాటే రోడ్డులో పడిన గుంతలను పూడ్చడానికి చర్యలు తీసుకుంటానని ఘాట్ రోడ్డు వాహన రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచేస్తానని గ్రామస్తులకు సుబ్బారావు హామీ ఇచ్చిన మూడు రోజుల వ్యవధిలో తన సొంత నిధులతో బర్సింగి ఘాట్ రోడ్డు గుంతల ను సిమెంట్తో పూడ్చే కార్యక్రమానికి ఆయా గ్రామాల గిరిజనులు,యువతి యువకుల భాగస్వామ్యంతో ఘాట్లో గుంతలను పూడ్చి ఘాట్ రోడ్డులో వాహనాలు రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు బర్సింగి ఘాటే రోడ్డు మరమ్మత్తులకు తన సొంత నిధులతో సిమెంట్ నిర్మాణ పనులు చేయించి మూడు పంచాయితీల గిరిజనులు రవాణా రాకపోకలకు సౌకర్యం కల్పించి ఈ పంచాయితీ ప్రజలకు సహాయం చేసినందుకు మూడు పంచాయితీల గ్రామస్తులు, స్థానిక గ్రామ తాజా మాజీ సర్పంచులు ప్రత్యేక కృతజ్ఞతలు సుబ్బారావుకు తెలియజేసారు.

## జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహణ

పాడేరు,ఆగస్టు24,ప్రభాతవార్త:



పాడేరు:ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కమిషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆదేశాలు/ప్రొసీడింగ్స్ మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ అంతరిక్ష దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో ఇస్రో సాధించిన విజయాలు, చంద్రయాన్–3 విజయాన్ని, అంతరిక్ష విజ్ఞానం ద్వారా దేశ అభివృద్ధికి కలుగుతున్న ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు, భౌతిక శాస్త్ర విభాగాధిపతి పి.కామేశ్వరరావు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు పి. చంద్రశేఖర్, గణితశాస్త్ర అధ్యాపకురాలు కుమారి ప్రసన్న కుమారి పాల్గొన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానం, ఉపగ్రహ సాంకేతికత, అంతరిక్ష పరిశోధనల ప్రాధాన్యత, భవిష్యత్‌లో అంతరిక్ష శాస్త్రం ద్వారా అందుబాటులోకి రానున్న సాంకేతిక అవకాశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, అంతరిక్ష విజ్ఞానంపై తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## సప్ప నానాజీ కుటుంబానికి 1999 టెన్త్ బ్యాచ్ భరోసా

పాడేరు,అగస్టు24, ప్రభాతవార్త;



పాడేరు పట్టణంలో చిన్ననాటి మిత్రుడి అకాల మరణం కుటుంబ సభ్యులను, పాఠశాల మిత్రులను తీవ్ర విషాదం లో ముంచెత్తింది. పాడేరు పరిధిలోని 1999 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన సప్ప నానాజీ అకస్మాత్తుగా కన్ను మూయడంతో, సుదూర ప్రాంతాల నుంచి హుటాహుటిన తరలివచ్చిన బాల్య మిత్రులు ఆయన భౌతికకాయాన్ని దర్శించి కన్నీటి నివాళులర్పించారు. బాల్యం నుంచి ఒకే పాఠశాలలో చదువుకుని, కష్టసుఖాలు పంచుకున్న ఆప్తమిత్రుడు తమ మధ్య లేడనే సత్యాన్ని జీర్ణించుకోలేక మిత్రబృందం తీవ్రంగా విలపించింది. రోదనలతో మునిగిపోయిన గంపరసి హోటల్ నానాజీ నివాసంలో వాతావరణం అత్యంత హృదయ విదారకంగా మారింది. పుట్టెడు దుఃఖంలో ఉన్న నానాజీ ధర్మపత్నిని, కుటుంబ సభ్యులను ఓదార్చిన మిత్రులుతమ మిత్రుడి భార్యను సొంత ఇంటి ఆడపడుచుగా భావిస్తూ జీవితాంతం కొండంత అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న పెదబయలు జెడ్పీటీసీ బొంజుబాబు మాట్లాడుతూ లోకంలో ఎటువంటి స్వార్థం లేని స్నేహబంధం అత్యంత మిన్నయైనదని భావోద్వేగానికి గురయ్యారు. తోటి మిత్రుడి కుటుంబానికి నీడలా నిలిచిన 1999 టెన్త్ బ్యాచ్ మిత్రుల ఐక్యత, ఆత్మీయత అందరినీ కదిలించా యని పేర్కొన్నారు. పాల్గొన్న వారంతా నానాజీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## పీఎం జన్మన్ గృహ నిర్మాణం బిల్లులు చెల్లించాలి

డుంబ్రిగుడ, ఆగస్టు 24, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం బకాయి పడ్డ పీఎం జన్మన్ బిల్లులు చెల్లించి లబ్ధిదారులకు ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని తూటంగి పంచాయతీ బల్లగెడ్డ, ఇసుకలు, తోకలాసేరు, బుడ్డింగి గ్రామాల్లో ఆ సంఘం నాయకులతో కలిసి సందర్శించారు. సమస్యలను గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. పీఎం జన్మన్ బిల్లుల చెల్లింపు ప్రక్రియలో జాప్యంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడు తున్నారన్నారు. ఉన్న గుడిసెలను తొలగిం సొంతింటి కలను సాకారం చేసుకోవాలనే ఆకాంక్ష తీరక పీటీజీ గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో ఆందోళన చేస్తా మని ఆయన హెచ్చరించారు. ఆ సంఘం నాయకులు సత్యారావు, సింహాచలం, అచ్యుతరావు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌లో సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం

డుంబ్రిగూడ, ఆగస్టు 24 ప్రభాతవార్త



మండలంలో గుంట గన్నెల పంచాయతీ సచివాలయంలో సోమవారం స్థానిక ఎంపీడీవో లాలం.సీతయ్య ఆధ్వర్యంలో పి జి ఆర్ ఎస్ నిర్వహించారు. పంచాయతీ పరిధిలో గల అన్ని గ్రామాల సమస్యలను శాఖల వారీగా వినతి పత్రలను అరకు నియోజకవర్గం అధికార ప్రతినిధి తడబారికి చిన్న గేన్ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు స్థానిక ఎంపిటిసి గద్దంగి పద్మ పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ పాంగి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు శాఖ గ్రంథాలయానికి రైటింగ్ ప్యాడ్‌లు వితరణ

పాడేరు,ఆగస్టు24, ప్రభాతవార్త



పాడేరు శాఖ గ్రంథాలయంలో పాఠకుల కు సౌకర్య వంతంగా ఉండేందుకు పాఠకుల ను దృష్టి పెట్టుకుని తుంపాడ గ్రామ సచివాల యం సెక్రటరీ వై.యమున రైటింగ్ ప్యాడ్‌లను పాడేరు లైబ్రియన్ వి.మానస సోమవారం గ్రంథాలయంలో అందజేశారు. రైటింగ్ ప్యాడ్‌లను గ్రంథాల యానికి అందజేసిన సెక్రటరీ యమునకు మానస ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## నేడు 12, 13 వార్డుల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం

### ఇంటర్ కనెక్షన్ పనులతో పలు ప్రాంతాలకు నీటి సరఫరా నిలిపివేత -అత్యవసర ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త

జీవీఎంసీ ముడసర్లోవ రిజర్వాయర్‌కు సంబంధించిన 350 ఎం.ఎం. దయా పంపింగ్ లైన్‌ను టీఎస్ఆర్ నుంచి వచ్చే పంపింగ్ లైన్‌కు ఇంటర్ కనెక్షన్ చేసే పనుల కారణంగా మంగళవారం (ఆగస్టు 25) నగరం లోని 12, 13 వార్డుల పరిధిలో పలు ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు జీవీఎంసీ తాగునీటి విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్ సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఇంటర్ కనెక్షన్, మరమ్మతు పనుల కారణంగా 13వ వార్డులోని భగత్‌సింగ్ నగర్, 40 గజాల రోడ్డు, 12వ వార్డులోని నెహ్రూ నగర్–1, నెహ్రూ నగర్–2, దుర్గానగర్, ఎర్నీ దుర్గానగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా కు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. పనుల కారణంగా ప్రజలకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నా మని, ఇంటర్ కనెక్షన్ పనులకు ప్రజలు సహకరించాలని జీవీఎంసీ అధికారులు కోరారు. అత్యవసర పరిస్థితులు ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీటి ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కార్యనిర్వాహక ఇంజినీర్ సుధాకర్ తెలిపారు. ప్రజలు ముం దస్తుగా అవసరమైన తాగునీటిని నిల్వ చేసుకుని జీవీఎంసీకి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## స్వయం పాలన రాష్ట్ర సాధనకు కామ్రేడ్ చెందా ఏలియా స్ఫూర్తితో ఉద్యమిద్దాం

పాడేరు,ఆగస్టు24,ప్రభాతవార్త:




భారత దేశానికి స్వాతంత్రానికి పూర్వం స్వయంపాలన కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా పోరాటం చేసిన ఆదివాసి వీరులు బాబా తిల్క మాంజి, బీర్సముండా, గుండదూర్, కొమరం భీమ్ కాగా, స్వతంత్రా నంతరం భారత రాజ్యాంగం అమలుకు ముందు రాజ్యాంగ సభలో స్వయంపాలనకోసం టంకించిన ఆదివాసి మేధావి జయపాల్ సింగ్ ముండా మాత్రమే...ఐతే 1950 భారత రాజ్యాంగం అమలులోకొచ్చిన అనంతరం స్వయంపాలనకోసం మాట్లాడిన ఏకైక వ్యక్తి డా.చెండా ఏలీయా మాత్రమేనని వ్యక్తలు గుర్తు చేశారు. స్వయం పాలన రాష్ట్ర సాధన ఉద్యమ నిర్మాత కామ్రేడ్ చెండా ఏలియా ప్రథమ వర్ధంతి దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర మార్క్‌రాజ్ ఆధ్వర్యంలో పాడేరు కాఫీ హౌస్‌లో ఏర్పాటు చేసారు ముందుగా కామ్రేడ్ ఏరియా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సందర్భంగా జరిగిన సభలో దండకారణ్య విమోచన సమితి– కేంద్ర కమిటిసలహా దారులు డా.కేశవరావు, గుజ్జెలి కొండబాబు దండకారణ్య ఉద్యోగ సమితి. జాతీయ కార్యదర్శి సమరెడ్డి మాణిక్యం, కేంద్ర కమిటి సభ్యులు.బోనింగి సత్యనారాయణ పడాల్, దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోడా అన్నాంద్, దండకారణ్య విమోచన సమితి జిల్లా అధ్యక్షులు కిముడు కొత్తయ్య మాట్లాడుతూ కామ్రేడ్ ఎలియా ప్రదానంగా స్వయంపాలనతో కూడిన ప్రత్యేక రాష్ట్ర సాదన తోనే ఆదివాసులకు విముక్తి అని దాని సాధనకోసం 1994 లో దండకారణ్య విమోచన సమితి స్థాపించారు. అంతేకాకుండా ఏలీయా డిమాండ్తోనే నేడు ఆదివాసి వీరులను ప్రభుత్వాలు గుర్థిస్తున్నాయని, విగ్రహాలు పెడుతున్నారన్నారు.ఏలీయా డిమాండ్ తోనే ఆదివాసి విశ్వావిద్యాలయాలు నెలకొల్పుతున్నారని 1994కి పూర్వం ఇవేవి లేవని వ్యక్తలు పేర్కొన్నారు.అంతేకాకుండా నేడు పాఠశాలల్లో అమలుచేస్తున్న ఒకటోవా తరగతి నుండి ఆంగ్ల బోధన 1997లో డా.చెండా ఏలీయా ప్రభుత్వాలకు సూచించిన సూచనవేనని ఆయన సంస్మరణ సభలో స్మరించుకున్నారు. ఏలీయా ఆశయ సాధనకై స్వయం పాలనకు ఉద్యమిద్దామని వ్యక్తులు పిలుపు నిచ్చారు. ఈ సభలో దండకారణ్య విమోచన సమితి. రాష్ట్ర నాయకురాలు కవడం కాసులమ్మ .ఎన్.మల్లేశ్వరవు, రాష్ట్ర నాయకులు, కొండపల్లి కాంతరావు, భీమేశ్వరావు, మనోజ్ కుమార్ కవడం మచ్చమ్మ, రీమలి దారాలమ్మ, దండకారణ్య విమోచన సమితి. సభ్య, అభిమానులు,ఆదివాసీలు పాల్గొన్నారు.

## పాడేరు డిగ్రీ కళాశాలలో రక్తదానంపై అవగాహన

### రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడుదాం -చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పెనుమాక

పాడేరు,ఆగస్టు24,ప్రభాతవార్త:




"రక్తదానం చేయండి – ప్రాణాలను కాపాడుదాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పెనుమాక పిలుపునిచ్చారు. సోమవారం పాడేరు డిగ్రీ కళాశాలలో రక్తదానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ, పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి అత్యవసర చికిత్సల కోసం వచ్చే రోగులకు రక్తం అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు, తలసేమియా, సికిల్ సెల్ సేమియా వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి తరచూ రక్తం అవసరమవుతుందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందు బాటులో లేక ఇబ్బందులు తలెత్తకుండా పాడేరు ఆసుపత్రిలో తగినంత రక్త నిల్వ ఉండేలా ప్రజల్లో రక్తదానం పై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతులైన యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన సూచించారు. రక్తదానం చేసే ముందు వైద్యుల సూచనల మేరకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, అర్హత ఉన్నవారు మాత్రమే రక్తదానం చేయాలని తెలిపారు. కళాశాల విద్యార్థులు, యువత రక్తదానంపై అపోహలను తొలగించుకొని సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కోరారు. చైతన్య చారిటబుల్ ట్రస్ట్ గత 20 సంవత్సరాలుగా పాడేరు, గిరిజన ప్రాంతాల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని రవికుమార్ పెనుమాక తెలిపారు. ఉపాధి శిక్షణ,ఏపీఎస్ఎస్ డిసి ,ఐటిడిఎ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో పాటు వైద్య సేవలు, రక్తదాన కార్యక్రమాలు, ప్రజల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు.గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రిటైర్డ్ ఆర్మీ ఇంజనీర్ లకే అబ్బాయి దొర మాట్లాడుతూ యువతలో సేవాభావాన్ని పెంపొందించడంలో రక్తదాన అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు వీలైనప్పుడు రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు సహకరించాలని కోరారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ రెడ్‌క్రాస్ ఇన్‌చార్జి గౌరీశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం పట్ల ఆసక్తి చూపాలని, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా రిటైర్డ్ ఉపాధ్యాయులు కుడుముల వెంకట రమణ, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాస పాపిటి రాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. "ఒక్క యూనిట్ రక్తం– ముగ్గురి ప్రాణాలకు ఆశాకిరణం కావచ్చు. రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుదాం" అని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

హుకుంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త



మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సిఐ విజయ్ కుమార్ వాహనదాలను హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం ప్రత్యేక వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు జరగకుండా ముందస్తు వాహన తనిఖీలు నిర్వహించి మద్యం సేవించిన వాహదారులపై కేసులు నమోదు చేస్తున్నమన్నారు. అదే కాకుండా మైనర్ బాలురు వాహనాలు నడిపి ఎక్కువగా ప్రమాదాలకు కారకులు అవుతున్నారని పిల్లలకు వాహనాలు ఇచ్చిన యజమానులపై కేసు లు నమోదు చేస్తామన్నారు. అలాగే గంజాయి వంటి మాదక ద్రవ్యాలను అక్రమ రవాణా చేసి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గిరిజన ప్రాంతాలలో గంజాయి వంటి మత్తు పదార్థాలల సరఫరా చేయడంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించి మత్తు పదార్థాలు సేవించకుండా వాహనాలకు తగినన్ని కాగితాలు ఉండాలని కోరారు.

## టీటీడీ కల్యాణ మండపానికి మహర్దశ..

### అత్యాధునికంగా పునరాభివృద్ధి -రాష్ట్రంలోనే ఉత్తమ కల్యాణ మండపంగా తీర్చిదిద్దే యోచన -టీటీడీ స్థలాలపై సమగ్ర సర్వేకు కలెక్టర్ ఆదేశం -క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త :



నగరంలోని ఈస్ట్ జోన్ ఎంవీపీ కాలనీలో ఉన్న టీటీడీ కల్యాణ మండపానికి మహర్దశ పట్టనుంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో దీనిని పునరాభివృద్ధి చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోంది. సోమ వారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి టీటీడీ కల్యాణ మండపం జంక్షన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపం, కార్యాలయ భవనం, ఖాళీ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా స్థలాల విస్తీర్ణం, ప్రస్తుత వినియోగం, భవనాల పరిస్థితి, ఖాళీ స్థలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. టీటీడీకి చెందిన మొత్తం స్థలాలను సమగ్రంగా సర్వే చేసి, వాటి పూర్తి వివరాలతో నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

**రాష్ట్రంలోనే అత్యుత్తమ కల్యాణ మండపంగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళిక**

టీటీడీ కల్యాణ మండపాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడంతో పాటు, పరిసరాల్లో ఉన్న భవనాలు, ఖాళీ స్థలాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకు అవసరమైన భూవిస్తీర్ణం, ఆస్తుల వివరాలు, ప్రస్తుత వినియోగంపై స్పష్టమైన నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. టీటీడీ కల్యాణ మండపం, పరిసర ప్రాంతాల్లోని టీటీడీ స్థలాలపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి వెంటనే నివేదిక అందించాలని సీతమ్మధార తహసీల్దార్ ప్రసాద్, టీటీడీ మేనేజర్ వెంకటరమణ, ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్‌లను కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకరరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్, కల్యాణ మండపం మేనేజర్ హైమవతి, సహాయక వైద్యాధికారి బి. ప్రసాదరావు, రెవెన్యూ సర్వేయర్, జీవీఎంసీ టీపీఓ ప్రమీల, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై అలసత్వం సహించేది లేదు

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త :



ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ హెచ్చరించారు. పెందుర్తి జోన్ పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి నేరుగా 24 అర్జీలు స్వీకరించిన ఆయన, ప్రతి సమస్యను నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. వీటిలో టౌన్ ప్లానింగ్‌కు 11 ఫిర్యాదులు రావడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను ప్రారంభ దశలోనే గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని, విధుల్లో అలసత్వం వహిస్తే "ఇదే ఆఖరి హెచ్చరిక" అని అధికారులను హెచ్చరించారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు కమిషనర్ జోనల్ స్థాయిలో పీజీఆర్ఎస్‌లో పాల్గొనడాన్ని అభినందించారు.




## అరకులోయ ఏరియా ఆసుపత్రికి జనరేటర్ సౌకర్యం కల్పించండి : సిపిఎం డిమాండ్

అరకులోయ, ఆగస్టు 24, ప్రభాతవార్త



అరకులోయ ఏరియా ఆసుపత్రి లో జనరేటర్ సౌకర్యం లేక విద్యుత్తుకు అంతరాయం ఏర్పడిన ప్పుడు రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం పత్రిక ప్రకటన చేశారు. బుధవారం అనారోగ్యంతో హాస్పటల్లో చికిత్స పొందుతున్న పద్మాపురం మాజీ ఉప సర్పంచ్ సిపిఎం నాయకులు భగత్ రాం ను పరామర్శించడానికి వెళ్ళినప్పుడు చికిత్స జరుగుతుండగా కరెంటు పోయిందని, గంట వరకు రాకపోవడంతో సిబ్బంది, రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆసుపత్రి నిర్మించినా, జనరేటర్ సౌకర్యం లేదని అన్నారు. తాత్కాలికంగా చార్జింగ్ లైట్లు ఉన్నా కొంతవరకే పనిచేస్తున్నాయని చెప్పారు. అత్యవసర పరిస్థితి వస్తే వైద్యం చేయడం కష్టమని అన్నారు. తక్షణమే అరకులోయ ఏరియా ఆసుపత్రికి జనరేటర్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం అరకులోయ మండల కార్యదర్శి కే రామారావు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం డీఎంహెచ్‌ఓగా డా.నరేష్ కుమార్

### జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారిగా సేవలకు కమిషనర్ కేతన్ గార్గ్ ప్రశంసలు

### -ప్రజారోగ్యం, పారిశుధ్యం, వ్యాధుల నియంత్రణలో విశేష సేవలు



విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త

జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారిగా సేవలందించిన డాక్టర్ ఈ.ఎన్. వి. నరేష్ కుమార్ శ్రీకాకుళం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా (డీఎంహెచ్‌ఓ) పదోన్నతి పొందిన సందర్భంగా జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు ఘనంగా అభినందించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి. నల్లనయ్యతో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది డాక్టర్ నరేష్ కుమార్‌ను అభినందించి, ఆయన సేవలను కొనియాడారు. అంతకుముందు పెందుర్తిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఫోన్ ద్వారా డా.నరేష్ కుమార్‌ను అభినందించారు. జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారిగా ఆయన అందించిన సేవల ను ప్రశంసించిన కమిషనర్, పదోన్నతితో కొత్త బాధ్యతలు చేపడుతున్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు.

**ప్రజారోగ్య పరిరక్షణలో ప్రత్యేక ముద్ర..**

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ పి. నల్లనయ్య మాట్లాడుతూ జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారిగా డాక్టర్ నరేష్ కుమార్ అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ, స్వర్ణ ఆంధ్ర––స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలతో పాటు ప్రజారోగ్య పరిరక్షణ, పారిశుధ్యం, ప్లాస్టిక్ నిర్మూలన, దోమల నియంత్రణ, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణలో ఆయన కీలకంగా పనిచేశారని పేర్కొన్నారు. కొత్తగా శ్రీకాకుళం జిల్లా డీఎంహెచ్‌ఓగా బాధ్యతలు చేపడుతున్న డాక్టర్ నరేష్ కుమార్ అక్కడ కూడా సమర్థవంతమైన సేవలు అందించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిటీ వెటర్నరీ ఆఫీసర్ కిరణ్ కుమార్, బయాలజిస్ట్ సాంబమూర్తి, సహాయ వైద్యాధికారులు, ప్రజారోగ్య విభాగం అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని డాక్టర్ నరేష్ కుమార్‌కు అభినందనలు తెలిపారు.

## జీవీఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 105 వినతులు

### పట్టణ ప్రణాళికపైనే అత్యధిక ఫిర్యాదులు.. 49 అర్జీలు -సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు.. అదే రోజు కార్యాచరణ చేపట్టాలి -ప్రతి వారం ఒకే ఫిర్యాదు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త :



జీవీఎంసీ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సోమవారం భారీగా వినతులు వెల్లువెత్తాయి. జీవీఎంసీ పరిధిలోని వివిధ విభాగాలు, జోన్లకు సంబంధించి మొత్తం 105 అర్జీలు, ఫిర్యాదులు స్వీకరించినట్లు అదనపు కమిషనర్లు ఎస్.ఎస్. వర్మ, డి.వి. రమణమూర్తి తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు, ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.

**పట్టణ ప్రణాళికపైనే అత్యధిక ఫిర్యాదులు..**

స్వీకరించిన 105 ఫిర్యాదుల్లో పట్టణ ప్రణాళిక విభాగానికి అత్యధికంగా 49 ఫిర్యాదులు రావడం గమ నార్హం. ఇంజినీరింగ్ విభాగానికి 26, రెవెన్యూ విభాగానికి 10, యూసీడీకి 8, ప్రజారోగ్య విభాగానికి 5, డీడీహెచ్ విభాగానికి 3, అడ్మినిస్ట్రేషన్ అండ్ అకౌంట్స్‌కు 3, జోనల్ అడ్మినిస్ట్రేషన్‌కు ఒక ఫిర్యాదు అం దాయి. జోన్ల వారీగా చూస్తే మధురవాడ జోన్‌లో 18, ఈస్ట్ జోన్‌లో 17, సౌత్ జోన్‌లో 12, నార్త్ జోన్‌లో 10, గాజువాకలో 10, పెందుర్తిలో 9, వెస్ట్ జోన్‌లో 4, అగనంపూడిలో 4, అనకాపల్లిలో 2, భీమిలిలో ఒక ఫిర్యాదు నమోదయ్యాయి. జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి మరో 18 ఫిర్యాదులు అందాయి.

**అదే రోజు కార్యాచరణ.. నిర్ణీత గడువులో పరిష్కారం..**

ప్రజలు సమర్పించిన అర్జీలు, ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని అదనపు కమిషనర్లు ఆదేశించారు. జోనల్ స్థాయి అధికారులు అదే రోజు ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత ఫిర్యాదుదారులను సంప్రదించి సమస్య పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఒకే సమస్యపై ప్రజలు ప్రతి వారం తిరిగి అర్జీలు సమర్పించాల్సిన పరిస్థితి రాకుండా నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్లు, సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి..**

పురమిత్ర, పీజీఆర్ఎస్‌లో నమోదైన ఫిర్యాదుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ప్రజలకు అధికారులు మరింత అందుబాటులో ఉండేలా ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జోనల్ కమిషనర్లు, జోనల్ అధికారులు కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదులను కేవలం స్వీకరించడంతో సరిపెట్టకుండా, వాటిపై క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుని నిర్ణీత సమయంలో పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు, పర్యవేక్షక ఇంజినీర్లు, జోనల్ అధికారులు, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వైద్య సాంకేతికత ప్రజలకు మరింత చేరువ కావాలి

### నగరంలో విర్జిల్ హెల్త్ కేర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త




విర్జిల్ హెల్త్ కేర్ ప్లాట్‌ఫామ్ నూతన కార్పొరేట్ కార్యాలయాన్ని పిఠాపురం కాలనీలో సోమవారం విశాఖ ఎంపీ శ్రీ భరత్‌తో కలిసి విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ సందర్శించి కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. తక్కువ సమయంలోనే వందలాది రకాల వైద్య పరీక్షలను నిర్వహించే సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ల్యాబ్ అందుబాటులో ఉండటం విశాఖపట్నం ప్రజలకు ఎంతోఉపయోగకరమనిపేర్కొన్నారు.విశాఖపట్నంలో వైద్య రంగంలో సాంకేతికత, నాణ్యమైన సేవలు మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ఆధునిక హెల్త్‌కేర్ ప్లాట్‌ఫామ్‌లు ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య పరీక్షలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విర్జిల్ హెల్త్ కేర్ ప్లాట్‌ఫామ్ సీఈఓ, డైరెక్టర్లు, వైద్య సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

## జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్



అనకాపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం-1, 2లలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్‌ల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, డి.ఆర్వో వై.సత్య నారాయణ రావులు జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజన్, మండల, గ్రామ, వార్డు స్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఉచిత భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్, డీఆర్ఓ స్వయంగా అర్జీదారులకు భోజనం వడ్డించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిజిఆర్ఎస్, ఎన్ఎటిబి, ఐసిడిఎస్ పిడి సూర్య లక్ష్మి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, సిపిఓ జి. రామారావు, జిల్లా సర్వే, భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా, జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 9 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

అనకాపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త




అనకాపల్లి వర్తక సంఘం రోటరీ ఐ హాస్పిటల్ నందు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డిచే 9 మందికి ఉచితంగా ఐ ఓ ఎల్ ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి సోమవారం ఉచితంగా మందులు, కళ్ళజోడు రోటరీ సభ్యులు ఉప్పల రామకృష్ణ సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు బి అప్పలరాజు, కార్యదర్శి రవికుమార్ రోటరీ అధ్యక్షులు సోమ సుందర్, కార్యదర్శి కుష్వంత్, ఐ హాస్పిటల్ చైర్మన్ బుద్ధ రమణాజీ, కో చైర్మన్ కే సతీష్ మల్లేశ్వరరావు, సానా త్రినాథ్ మల్ల సూరిబాబు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

## 56 ఫిర్యాదుల స్వీకరణ -అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఆదేశం

అనకాపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త



ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారికి భరోసా కల్పించడమే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ పనిచేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ ఎల్ మోహన్ రావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్గదర్శకత్వంలో జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు బాధితుల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 56 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ప్రధానంగా భూ తగాదాలు, ఆస్తి సంబంధిత సమస్యలు, భార్యాభర్తల మధ్య కలహాలు, వేధింపులు మోసపూరిత వ్యవహారాలు, ఆర్థిక నేరాలు, ఇతర ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన అంశాలు పై ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం అదనపు ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి కీలక సూచనలు చేశారు. ప్రతి ఫిర్యాదుపై 7 రోజుల్లోపు సమగ్ర విచారణ పూర్తి చేయాలి. ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా వాస్తవాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధితులకు చేపట్టిన చర్యల గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి. విచారణ అనంతరం తీసుకున్న చర్యల నివేదికను తప్పనిసరిగా జిల్లా కార్యాలయానికి సమర్పించాలి. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయం అందించడమే పోలీసు యంత్రాంగం ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యల పరిష్కారంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు తెలిపారు. ఎస్సై బి.శ్రీనివాసరావు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల, మేధో వికాసంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## జ్ఞానజ్యోతి శిక్షణలో సీడీపీవో రమణ కుమారి

కశింకోట, ఆగస్టు 24, ప్రభాతవార్త



చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల, మానసిక వికాసంలో అంగన్వాడీ కేంద్రాలు అమ్మ స్థానంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని సీడీపీవో ఎం.వి రమణ కుమారి అన్నారు. సోమవారం స్థానిక డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు కార్యమంలో సీడీపీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు తల్లి స్థానంలో ఉండి చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల, మేధో వికాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆటపాటల ద్వారా పిల్లలను చురుకుగా తీర్చిదిద్దడంతో పాటు వారి ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు విద్యతో పాటు మేధో వికాసం కలిగించే విధానాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. నవచేతన ఆధారశిల యాప్ వినియోగంపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. శిశువుల్లో వివిధ దశల్లో జరిగే శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో డి.అర్.పి.ఎస్ డీ.దేముడు బాబు, అర్.జి.ఎస్.వి ప్రసాద్,శివశ్రీ,కే.సునీత అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి 50 వేల 116 రూపాయలు అందజేత

అగనంపూడి,ప్రభాత వార్త

అగనంపూడి శాంతినగర్ శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం 50 వేల 116 రూపాయలు తోట సత్య నారాయణ అనురాధ దంపతులు సోమవారం ఆలయ ప్రతినిధులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సాహిబ్ నాయుడు, కృష్ణారావు, మోహిని,గురునాథ్, ఉమామహేశ్వరరావు ఆలయ ప్రధాన అర్చకుల సత్యనారాయణ, చిన్ని తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా యువకులకు ప్రాధాన్యతనిద్దాం:

## హైకోర్టు న్యాయవాది "దేవవరపు రాంబాబు"

(నక్కపల్లి, ప్రభాతవార్త)




'మన ఊరు – మన బాధ్యత' నినాదంతో రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వస్తున్న యువతను రానున్న ఎన్నికల్లో ఆదరించి ఎన్నుకోవాలని హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు పిలుపునిచ్చారు. పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామ దళిత కాలనీలో ఆదివారం రాత్రి నాలుగవ సభ నిర్వహించారు. పాల్తేరు అంకంపేట గ్రామాలకు చెందిన యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి హాజరైన న్యాయవాది రాంబాబు తొలుత బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ,బాబు జగజీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గోసల తాతారావు నివాసంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరయ్యారు. రాంబాబు, మాధవి దంపతులను గ్రామస్తులు దుశ్శాలువాలతో ముందుగా సత్కరించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాజకీయాలను యువతే నడిపిస్తుందని, ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు అందుతున్నప్ప టికీ గ్రామం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందకపోవడం బాధాకరమన్నారు. తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకులను వ్యక్తిగతంగా విమర్శించడం లేదని, కొందరు పనిగట్టుకుని మండల, జిల్లా స్థాయి నాయకులను విమర్శిస్తున్నట్లు పుకార్లు పుట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి తాను వచ్చింది కేవలం గ్రామ అభివృద్ధి కోసమే తప్ప రాజకీయ స్వలాభం కోసం కాదని స్పష్టం చేశారు. ఇంతవరకు జరిగింది ఒక లెక్క ఇకపై జరిగేది మరో లెక్క అంటూ విమర్శకులకు పరోక్షంగా చురకలం టించారు. ఏ పని చేతకాక కేవలం రాజకీయాలపై బతికే కొందరు వ్యక్తులు గ్రామ సభలకు వస్తున్న వారిని బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజలను ప్రభుత్వ పథకాలను తీసేస్తామంటూ బెదిరించడం కాదని ,దమ్ముంటే తమను ఎదుర్కోవాలని సవాలు విసిరారు. యువతకు పెద్దలు మార్గదర్శకులుగా ఉండి ముందుండి నడిపించాలన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను డిజిటల్ రూపంలో చిత్రీకరించి భద్రపరచుకోవాలని, ఐదేళ్ల తర్వాత జరిగే మార్పును చూసి రాష్ట్రం మొత్తం మన గ్రామం వైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాంబిల్లి మండలంలో పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణ

(రాంబిల్లి ఆగస్ట్ 24 ప్రభాతవార్త)

మండలంలో ప్రకటించిన పోలింగ్ కేంద్రాల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 26వ తేదీ సాయంత్రం లోపు తెలియజేయాలని స్థానిక ఎంపీడీవో ఎన్.జయమాధవి తెలిపారు. మండలంలో పంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాల ప్రతిపాదిత జాబితాను ప్రకటించినట్లు ఆమె పేర్కొన్నారు. మండలంలోని మొత్తం 30 గ్రామ పంచాయతీల పరిధిలో 282 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ప్రస్తుతం 246 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన జాబితాను ప్రకటించినట్లు ఎంపీడీవో తెలిపారు. అయితే కోర్టు వివాదంలో ఉన్న పంచదారల, జడ్.చింతువా, అప్పరాయుడుపాలెం, ఎం.చింతువా తదితర పంచాయతీలకు సంబంధించిన 36 పోలింగ్ కేంద్రాలను ప్రస్తుత జాబితాలో ప్రకటించలేదని ఆమె అన్నారు. ప్రకటించిన పోలింగ్ కేంద్రాల జాబితాపై ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత వర్గాల నుంచి అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే నిర్ణీత గడువులోగా అధికారులకు తెలియజేయాలని ఎంపీడీవో సూచించారు. అందిన అభ్యంతరాలు, సూచనలను పరిశీలించిన అనంతరం అవసరమైన మార్పులు, చేర్పులు చేపడతామని తెలిపారు. అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఈనెల 31వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటిస్తామని జయమాధవి వెల్లడించారు. ప్రజలు ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకుని తమ అభ్యంతరాలను గడువులోగా తెలియజేయాలని ఆమె కోరారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణపు స్లాబ్ కూలిపోవడంపై మండిపడ్డ హోంమంత్రి అనిత

## కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)




మండలంలోని పెదబోదిగల్లం సమీపంలోని ఆర్ఆర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంకు ప్రమాదంలో, కార్మికులకు తీవ్ర గాయాలు కావడం బాధాకరమని ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ అధికారులపై మండిపడ్డారని తక్షణమే వారిపై చర్యలు తీసుకునేందుకు జిల్లా అధికారులను ఆదేశించారని పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చెప్పారు. వాటర్ ట్యాంకుపై స్లాబ్ వేస్తుండగా నిర్మాణం ఒక్కసారిగా కూలిపోయిందన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించి, అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టేలా ఆదేశించారని వెంకటేష్ పేర్కొన్నారు. ప్రమాదానికి కారణాలను పూర్తిస్థాయిలో విచారించి, బాధ్యులైన సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌పై మంత్రి అనిత అదేశాలతో కఠిన చర్యలు తీసుకుంటు న్నామని వెంకటేష్ చెప్పారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు, భద్రతా చర్యలను నిర్లక్ష్యం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. కొంతమంది వైసీపీ నాయకులు నియోజకవర్గంలో జరిగే ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూడటం సరికాదని వెంకటేష్ మండిపడ్డారు. ప్రజలకు సంబంధించిన సమస్యలు, ప్రమాదాలను రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం బాధ్యతారాహిత్యమన్నారు. పాయకరావుపేట నియోజకవర్గాన్ని హోం మంత్రి వంగలపూడి అనిత అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఎస్.రాయవరం మండలం పెట్టుగొల్లపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ ప్రారంభ కార్యక్రమానికి వెళ్లిన సమయంలో, ట్యాంక్ నుంచి నీరు లీక్ అవుతుందని గుర్తించిన మంత్రి అనిత వెంటనే స్పందించి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై హోం మంత్రి అనిత పనితీరు, స్పందించే తీరు ఇదే విధంగా ఉంటుందని వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, జిల్లా పార్టీ నాయకులు లాలం కాశీనాయుడు, కురుందాసు నూకరాజు, అయినంపూడి అప్పల రాజు, గింజల శ్రీనివాసరావు, వెలగ శ్రీనివాసరావు,ప్రగడ వీరబాబు తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం

## - పార్టీ బలోపేతానికి పిలుపు

ఎలమంచిలి, ఆగస్టు 24, ప్రభాతవార్త



పట్టణములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ (నానాజీ) అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లా డుతూ ప్రతి వార్డులో 'ఇంటింటా తెలుగుదేశం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం అంకితభావంతో, కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గుర్తించి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. అధిష్టానం సూచనలు మేరకు వార్డుల రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులు ఎంపిక జరుగుతుందని తెలియజేశారు. మాజీ ఎంపీ చలపతిరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి వార్డు నుండి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆశావాహులు ఆది నాయకుల ముందు పోటీ చేసే ఆలోచనలు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ కార్యదర్శి ఆడారి ఆదిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు కొటారు సాంబ, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, ఏవీఎస్ నాయుడు, యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, మాజీ కౌన్సిలర్ పందూరి శ్రీను, పిల్ల గంగాధర్, ఎల్లపు గోపి, దంట్ల వెంకటస్వామి, ఆడారి రమణబాబు, ఎస్. రమణబాబు, ముమ్మిని శ్రీను, ఎల్లపు శ్రీను, పిల్ల ఆదిబాబు, రాజ మహేష్, ఎస్. తులసీరామ్, ఊట సతీష్, విశ్వేశ్వరరావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

నక్కపల్లి ,ప్రభాతవార్త



మండలంలోని న్యాయంపూడి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు సోమవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు సీఐ జూరెడ్డి మురళి తెలిపారు. ఎలమంచిలి మండలం సోమలింగపాలెం గ్రామానికి చెందిన బొడ్డేడ మహేష్(30) తో పాటు ఇరువురు స్నేహితులతో కలసి ఈనెల 10వ తేదీన అన్నవరం నుంచి ఎలమంచిలి వైపు బైకుపై వస్తుండగా న్యాయంపూడి సమీపంలో ఉన్న అమృత హోటల్ వద్ద డివైడర్ను ఢీకొట్టిన సంఘటనలో ఈ ప్రమాదం జరిగింది. ఈ మేరకు గాయపడిన మహేష్ తో పాటు కిషోర్, పెంటకోట ప్రీతం లు గాయపడ్డారు. జరిగిన సంఘటనపై నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. విశాఖపట్నం కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బొడ్డేడ మహేష్ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారని సిఐ మురళి తెలిపారు.




# విద్యుత్ సరఫరాకి అంతరాయం

ఎలమంచిలి, ఆగస్టు 24, ప్రభాతవార్త

రూరల్ పరిధిలో నేటి నుండి 27,29, తేదీ వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆర్డీఎస్ ఎస్ పనుల కారణంగా ఎలమంచిలి విద్యుత్ విభాగం పరిధిలోని 33/11 కేవీ పురుషోత్తపురం, పోతిరెడ్డిపాళెం, రేగుపాలెం, రుక్మిణపురం, లైన్ కొత్తూరు, సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు,ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండదని, వినియోగదారులు సహకరించాలని కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్. రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

# ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటనలో ఒకరికి తీవ్రగాయాలు

నక్కపల్లి,ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు జాతీయ రహదారి పైన ఆదివారం రాత్రి రోడ్డు దాటుతున్న సమయంలో ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటనలు ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తెలంగాణ రాష్ట్రం జిల్లా కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన వంకాయలపాటి అనిల్ కుమార్ అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా విశాఖపట్నం నుంచి తుని వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఈ సంఘటన జరిగింది. అనిల్ కుమార్‌కు బలమైన గాయాలు కావడంతో కాకినాడలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. బాధితుడు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ మురళి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాదిక్ ఖాన్ లవ్ జిహాద్‌పై చర్య తీసుకోవాలని నక్కపల్లి సర్కిల్లో ఫిర్యాదు

(నక్కపల్లి, ప్రభాతవార్త)




సాధిక్ ఖాన్ లవ్ జిహాదీ కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఈ సంఘటన కు పాల్పడిన సాదిక్ ఖాన్ లవ్ జిహా దీనీ కఠినంగా శిక్షించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ ఆధ్వర్యంలో స్థానిక సర్కిల్ కార్యాలయంలో సోమవారం సీఐ మురళికి ఫిర్యాదు చేశారు. ఈ కేసులో వంచన మోసం దోపిడి హత్య లవ్ జిహాదీ ఉగ్రవాదం ఉన్నదని, షాదిక్ ఖాన్‌ని కఠినంగా శిక్షించాలని ఆ ఫిర్యాదులు పేర్కొ న్నారు. తక్షణమే రాష్ట్ర బిజెపి, హోం మంత్రి సంఘటనపై స్పందించాలని కోరారు. ఆయనతోపాటు బిజెపి జిల్లా బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిఈగల వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి ఈశ్వరరావు పట్టణ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణపు స్లాబ్ కూలిన సంఘటనపై ఆర్డీవో పరిశీలన

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని బోధిగల్లం సమీపంలో నిర్మిస్తున్న ఆర్ అండ్ ఆర్ కాలనీ లో వాటర్ ట్యాంక్ నిర్మాణపు స్లాబ్ కూలిన సంఘటన పై అడ్డరోడ్డు ఆర్డీవో రామలక్ష్మి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. స్లాబ్ కూలిన విషయంపై డిఈ జయరాం, ఏఈ శివప్రసాద్ లతో మాట్లాడారు. అనంతరం కాకినాడ జిల్లా తుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వైద్యులతో మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# లవ్ జిహాద్ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి : బీజేపీ నాయకులు

(రాంబిల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త)



కాకినాడలో సాదిక్ ఖాన్ వ్యవహారం కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ బీజేపీ రాంబిల్లి మండల అధ్యక్షుడు కారే రాముడు ఆధ్వర్యంలో సోమవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు సిహెచ్ నరసింగరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కారే రాముడు మాట్లాడుతూ లవ్ జిహాద్ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధర్మాల వరాహ గోవింద్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీను, వాడ నర్సాపురం గ్రామ అధ్యక్షుడు చింతకాయల గగన్‌కుమార్, యువమోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మతేజ, యువమోర్చా మండల అధ్యక్షుడు రవితేజ, మండల ఉపాధ్యక్షుడు సత్యారావు, ప్రధాన కార్యదర్శి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్‌పై కేసు నమోదు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని పెద్ద బోధిగల్లం వద్ద నిర్మిస్తున్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణపు స్లాబ్ కూలి పోయిన సంఘటనపై నిర్లక్ష్యం వహిం చిన కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ జూరెడ్డి మురళి సోమ వారం తెలిపారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో 30 అడుగుల వాటర్ ట్యాంక్ నిర్మాణపు స్లాబ్ హఠాత్తుగా కూలిపోయి ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన పాఠకులకు తెలిసినదే.! ఈ మేరకు సోమవారం సిఐ మురళి నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాంట్రాక్టర్ బాధ్యతారహితంగా వ్యవహరించడం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని గుర్తించి కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు.

# రేపు విద్యుత్ సౌకర్యానికి అంతరాయం

నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక సబ్ స్టేషన్ పరిధిలో గల నక్కపల్లి హెడ్ క్వార్టర్ నందు పలుచోట్ల మరమ్మత్తులు నిమిత్తం బుధవారం కొంత సమయం విద్యుత్ సౌకర్యానికి అంతరాయం కలగనున్నదని ఈఈఎస్ రామకృష్ణ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నక్కపల్లి ఉపమాక సారిపల్లి వాణి పాలెం గ్రామాల్లో విద్యుత్ సౌకర్యానికి అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అప్పన్నకు రూ.2.11 కోట్ల ఆదాయం



**సింహాచలం, ఆగస్టు 24, ప్రభాత వార్త :** శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి భక్తులు ఆలయ హుండీలలో సమర్పించిన కట్నకా నుకల రూపంలో సుమారు రూ.2.11కోట్ల ఆదాయం సమ కూరింది. ఈవో వెంకట రావు ఆధ్వర్యంలో సోమవారం పరకామణి కేంద్రంలో హుండీలను తెరిచి ఆదాయం లెక్కింపు చేపట్టారు. గత 21రోజులకుగాను రూ.2,11,97,273 నగదు లభించింది. 60 గ్రాముల బంగారం, 5.025 కిలోల వెండి ఆభరణాలు లభించాయి. 201 యూఎస్ఏ డాలర్లు, కెనడా, యుఏఈ, సింగపూర్, ఇండోనేషియా, ఇంగ్లండ్, ఖతార్, టర్కీ, మలేషియా, మయన్మార్, సౌదీ అరేబియా, బంగ్లాదేశ్, భూటాన్, వియత్నాం, కువైట్, థాయిలాండ్, నైజీరియా దేశాల కరెన్సీ ఖజానాకు చేరింది. కార్యక్రమంలో ఏఈవో లు, పర్యవేక్షణాధి కారులు పాల్గొన్నారు.

## నార్త్ జోన్ పీజీఆర్ఎస్ కు 9 ఫిర్యాదులు



**మాధవధార, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మాధవధార ఉడా కాలనిలో గల జీవీఎంసీ నార్త్ జోన్ ఆఫీసులో సోమ వారం నిర్వహించిన పీజీఆర్ ఎస్కు 9 వినతులు వచ్చాయి. ఈ వినతులను జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము పరిశీలించి లబ్ధి దారులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని వినతులు స్వీకరించారు. వీటిలో టౌన్ ప్లానింగ్-2, ఇంజనీరింగ్-6, మొక్కలు విభాగం-1 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సూపర్ ఇండెంట్ శ్రీనివాస్ ,అధికారులు ఉన్నారు.

## వందేమాతరం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు

### యాక్మి ఆధ్వర్యంలో మాజీ సైనికులకు వివిధ రంగాల్లో ప్రతిభా వంతులకు సత్కారం



**విశాఖపట్నం, ఆగస్టు 24 ప్రభాతవార్త :** జాతి సమైక్యతను పెంపొందించే వందేమాతరం గీతం 150 పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 29న వందేమాతరం శీర్షికన ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్న ట్టు యాక్మి స్వచ్ఛంద సాంస్కృతిక సేవాసంస్థ అధ్యక్షుడు యాక్మి ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమా నికి సంబంధించిన పోస్టర్ను సోమవారం సీతమ్మధారలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్రాజు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా యాక్మి ప్రతాప్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఈనెల 29న ఉదయం 10 గంటలకు ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంథాలయంలో 25 మంది వీర జవాన్లతో పాటు క్రీడా, సాహిత్యం, రంగ స్థలం, నృత్యం సంగీతం, కళా, సామాజిక రంగాల్లో సేవలందిస్తున్న వారికి ఘనం గా సత్కరిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా మన జాతీయ గేయం వందేమాతరం ఔన్నత్యాన్ని ప్రమోట్ చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ప్రతాప్ కుమార్ తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాలునికి ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



**ఆరిలోవ, ఆగస్టు 24, ప్రభాతవార్త :** తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు పాత ఆరిలోవకు చెందిన మొల్లి రాంజీ వెంకటలక్ష్మి దంపతుల కుమారుడు మొల్లి సోనిక్ శ్రీరాజ్ అనారోగ్య సమస్య తో బాధపడు తుండంతో సదరు బాలునికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎల్ ఓ సి ద్వారా రూ. 2,00,441/- చెక్కును తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చేతులు మీదుగా వారి ఇంటికి వెళ్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, పార్టీ నాయకులు కాకి గంగరాజు, రాగతి అచ్యుత్రావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, బిజెపి నాయ కులు మధుపాడ సన్యాసిరావు, జనసేన వార్డు అధ్యక్షులు సారిపల్లి రాము, మూది అప్పారావు, పేపర్ నాయుడు, లింగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలి



**పద్మనాభం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** సాధిక్ ఖాన్ లవ్ జిహాది కారణం గా ఆత్మహత్య చేసుకున్న ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాదవ్ పిలు పు మేరకు సోమవారం మండల బిజెపి అధ్యక్షురాలు టి నాగమణి, ఇనచార్జి ఆర్ రవికుమార్ పద్మ నాభం పోలీసులకి ఫిర్యాదు చేసారు. ఈ కేసులో వంచన,మోసం,దోపిడీ హత్య లవ్ జీహాదీ ఉగ్రవాదం ఉందని రవికుమార్ అన్నారు. సాధిక్ ఖాన్ను కఠినంగా శిక్షిం చాలని, ఇతనికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి ప్రతినిధులు కృష్ణారావు,వెంకటరావు,శ్రీనివాసరావు, రమణ,పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలలో 1625 మొక్కలు నాటిన అధికారులు,విబిజీ రాంజీ సిబ్బంది



**పద్మనాభం, ఆగస్టు 24,ప్రభాతవార్త :** మండలంలో కృష్ణపురం గ్రామం లో ఉన్న కెజిబివి పాఠశాలలో సోమవారం అనంత అరణ్య పథకంలో బాగంగా విబిజీ రాంజీ పద కం ఆధ్వర్యంలో మండల అధికారులు,విబిజీ రాంజీ సిబ్బంది పన్నెండు రకాల గల 1625 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మల్లె, సన్నజాజి, గులాబి,బంతి, నేరేడు, వేప, తదితర మొక్కలను నాటారు. అయితే వీటి సంరక్షణకు లక్షా ఐదు వేల రూపాయలు కేటాయించినట్లు ఎండిఒ చిన్నారావు అన్నారు. అలాగే మండల మొత్తం మీద అనంత అరణ్య పదకంనకు ఐదు లక్షల రూపాయలు విడుదలైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గ్రేసలిల్లీ, ఎపిఒ గౌరి, సిబ్బంది పాల్గొన్నారు.

## నిండు కుటుంబ ఆత్మహత్యకు కారకుడైన సాధిక్ ఖాన్ను శిక్షించాలి



**ఆనందపురం, ఆగస్ట్ 24, ప్రభాతవార్త:** కాకినాడలో ఇటీవల చోటుచేసు కున్న ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య ఘటనపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనకు బాధ్యుడిగా ఆరోపణలు ఎదుర్కొం టున్న సాదిక్ ఖాన్ను చట్ట ప్రకారం అత్యంత కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి, ఆనందపురం మండల ఇన్చార్జి కేఎన్పీ చక్రవర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆనందపురం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సూర్య నారాయణను కలిసి ఫిర్యాదు చేశారు. మహిళలను పరిచయం చేసుకుని, వారి వ్యక్తిగత ఫొటోలను సేకరించి బ్లాక్మెయిల్ చేయడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు మహిళల నుంచి వచ్చే చిన్న ఫిర్యాదులను సైతం తీవ్రంగా పరిగణించి తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. కాకినాడ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చక్రవర్తి కోరారు. మహిళలు, యువతుల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షురాలు పిళ్లా విజయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు వేదుల దక్షిణామూర్తి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వర్షం వెంకట్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మీసాల రామునాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి డి.పీ. రాజు, మండల ఉపాధ్యక్షులు పాండ్రంకి గోవింద్, కోశాధికారి గండ్రెడ్డి వెంకటరావు, ఇల్లిపిల్లి అచ్యుత్రావు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు 50లో రూ.1.01 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మాధవధార, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఉత్తర నియోజకవర్గం వార్డు నం.50 పరిధిలో రూ.1.01 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు శంకుస్థాపన చేశారు. మురళీనగర్లోని భరద్వాజ్ క్షేత్రం సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. మాధవధార నార్త్ జోన్ జీవీఎంసీ వార్డు కార్యాలయానికి మొదటి అంతస్తు నిర్మాణం, పలు ప్రాంతాల్లో వీఆర్సీసీ సైడ్ డ్రెయిన్ల నిర్మాణం, వంశీనగర్ రాజక కమ్యూనిటీ హాల్ వద్ద రన్నింగ్ వాటర్ సదుపాయంతో టాయిలెట్ బ్లాక్, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం ఆరు అభివృద్ధి పనులకు రూ.1.01 కోట్ల వరకు నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రజా సౌకర్యాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. వార్డు నం.50లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని పనులను దశలవారీగా చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ రాము, ఈఈ పద్మావతి, ఏఈ, కూటమి నాయకులు శ్యామల దీపిక, సనపల వరప్రసాద్, కూన వెంకట్రావు, పద్మజ, లోహిత రావు, బంగారు రాజు, రాంబాబు, శ్రీనివాస్, చక్రీ తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## మాతృభాష పరిరక్షణకు ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

### తెలుగుదండు అధ్యక్షుడు పరవస్తు సూరి



**విశాఖపట్నం ఆగస్టు 24 ప్రభాతవార్త :** మాతృభాష పరిరక్షణకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని తెలుగుదండు అధ్యక్షుడు పరవస్తు సూరి కోరారు. తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ తెలుగుభాష రక్షణకు ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన వర్షాకాల శాసనసభ సమావేశాల్లో విద్యాశాఖ బిల్లు సందర్భంగా తెలుగుభాషను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు నివేదిక సమర్పించారని తెలిపారు. దీనిపై స్పందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాతృభాషను పరిరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించి, తెలుగుభాష అమలుకు సభా సంఘాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని సూరి గుర్తుచేశారు. తెలుగుభాష రక్షణ కోసం రెండేళ్లుగా భాషాభిమానులు, భాషోద్యమకారులు ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేస్తున్నా, హామీలు ఆచరణలోకి రాలేదని విమర్శించారు. సుప్రీంకోర్టులో గత ప్రభుత్వం దాఖలు చేసిన తెలుగుభాషకు వ్యతిరేకమైన వ్యాజ్యాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రాథమిక విద్యాబోధన తెలుగులోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఆంగ్లాన్ని ఒక పాఠ్యాంశంగా బోధించాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన 'మాతృభాషాభివృద్ధి ప్రాధికార సంస్థ'ను ఏర్పాటు చేసి తెలుగుభాష రక్షణకు అధికారిక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఔషధం పేరు చెప్పినంత మాత్రాన రోగం తగ్గదని, తగిన చర్యలు తీసుకున్నప్పుడే ఫలితం ఉంటుందని సూరి వ్యాఖ్యానించారు. ఈ నెల 29న గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని నిర్వహించే తెలుగుభాషా దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వం తెలుగుభాష రక్షణపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. హామీలను అమలు చేయకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని సూరి హెచ్చరించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో తెలుగుభాషాభిమానులు తమ ప్రభావాన్ని చూపుతారని తెలిపారు. తెలుగుభాష, సంస్కృతుల పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## ప్రత్యక్ష మేయర్ ఎన్నికలను స్వాగతిస్తున్నాం..

### స్టాండింగ్ కమిటీ చైర్మన్ను కార్పొరేటర్ల నుంచే ఎన్నుకోవాలి

### :జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.వి. వామనరావు



**విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు చైర్మన్లు, మేయర్లను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకునేలా ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని స్వాగతిస్తున్నామని జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.వి. వామనరావు తెలిపారు. సోమవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరోక్ష ఎన్నికల కంటే ప్రత్యక్ష ఎన్నికలే పట్టణాల అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయని వామనరావు అన్నారు. జీవీఎంసీలో ఇప్పటివరకు ఆరు పర్యాయాలు ఎన్నికలు జరగ్గా.. మూడు పర్యాయాలు ప్రత్యక్షంగా, మరో మూడు పర్యాయాలు పరోక్ష పద్ధతిలో మేయర్ల ఎన్నిక జరిగిందన్నారు. ప్రత్యక్ష పద్ధతిలో డి.వి. సుబ్బారావు, సబ్బం హరి, రాజన రమణి మేయర్లుగా ఎన్నికయ్యారని తెలిపారు. స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఎన్నిక కూడా ప్రత్యక్ష విధానంలోనే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మేయర్ స్థాయి సంఘం చైర్మన్గా నియమించడం సరైన విధానం కాదని, స్థాయి సంఘం సభ్యులుగా ఎన్నికైన కార్పొరేటర్లలో ఒకరిని చైర్మన్గా ఎన్నుకునేలా చట్టాన్ని సవరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ ఎన్నిక తరహాలోనే స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఎన్నిక కూడా నిర్వహించాలని సూచిం చారు. ప్రత్యక్ష మేయర్ ఎన్నికతో ప్రజలకు సమర్థవం తమైన, విశాఖ అభివృద్ధిపై స్పష్టమైన దార్శనికత కలిగిన నాయకుడిని ఎన్నుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. జీవీఎంసీలో 98 వార్డులకు ఎన్నికలు జరుగుతాయా? లేక 120 వార్డులకు ఎన్నికలు జరుగుతాయా? అన్నది ఇంకా స్పష్టత రావాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద గ్రేటర్ కార్పొరేషన్గా ఉన్న విశాఖపట్నం మేయర్కు ప్రత్యేక అధికారాలు కల్పించాలని వామనరావు కోరారు. ట్రాఫిక్, ఆర్టీసీ, విద్యుత్ తదితర శాఖల అధికారులు ప్రతి కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మేయర్కు తగిన అధికారాలు కల్పిస్తేనే విశాఖ నగర అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## విష్ణువర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు



**గాజువాక,ఆగస్టు 24,ప్రభాతవార్త :** బిజెపి నూతన జాతీయ ఆల్-సెల్స్ జాయింట్ కోఆర్డినేటర్గా నియమితు లైన సోమగుట్ట విష్ణువర్ధన్ రెడ్డికి శు భాకాంక్షలు వెల్లు వెత్తుతున్నాయి. న్యూఢిల్లీ లోని పార్టీ జాతీయ కార్యా లయంలో ఆయనను గాజు వాక నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ ఆర్), సోషల్ మీడియా ఇన్ఛార్జ్ బొట్చ దిలీప్ మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలల తో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి శ్రమిస్తున్న సీనియర్ నాయకుడికి జాతీయ స్థాయిలో బాధ్యతలు అప్పగించడం సంతోషకరమని, ఈ నిర్ణయం తీసుకున్న జాతీయ నాయకుడు నితిన్ నబీన్, రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్లకు కేఎన్ఆర్, బొత్స దిలీప్ ధన్యవాదాలు తెలియజేశారు.

## విశాఖ జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయండి

### డీఆర్సీ అనంతరం మూడో అక్రిడేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తామన్న కలెక్టర్



**విశాఖపట్నం, ఆగస్టు 24 ప్రభాత వార్త :** విశాఖ జిల్లాలో మూడో మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని తక్షణమే ఏర్పాటు చేసి, జర్నలిస్టుల పెండింగ్ అక్రిడేషన్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ ఎం.అభిషిక్త్ కిషోర్ను జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు, గంట్ల శ్రీనుబాబు కోరారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ను శ్రీనుబాబు కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. జిల్లాలో మూడో అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించి, అర్హులైన జర్నలిస్టుల పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన అక్రిడేషన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కమిటీ సమావేశం కోసం జిల్లాలో పలువురు అర్హులైన జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ త్వరలో డీఆర్సీ సమావేశం జరగనుందని, ఆ సమావేశం పూర్తయిన అనంతరం మూడో మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యపై సానుకూలంగా స్పందించి సమావేశం ఏర్పాటుకు హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్కు శ్రీనుబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ జిల్లాలో ఇంకా అర్హత కలిగిన జర్నలిస్టులు అక్రిడేషన్ కోసం దరఖాస్తు చేసుకోకపోతే తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని గంట్ల శ్రీనుబాబు కోరారు.

## ఖేల్కుద్ పోటీల్లో గుడిలోవ సమితి విద్యార్థుల ప్రతిభ



**ఆనందపురం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా పామిడిలోని బీవీకే పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రాంతస్థాయి ఖేల్కుద్ క్రీడా పోటీల్లో గుడిలోవ సమితికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. యోగాలో అండర్-14 బాలుర విభాగంలో గుడిలోవ సమితి విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. 600 మీటర్ల పరుగు పందెంలో పి. బాలరాజు ప్రథమ స్థానం, బి.స్నేహ మాధురి ద్వితీయ స్థానం సాధించారు. అలాగే 400 మీటర్ల పరుగు పందెంలో వై. హరినాథ్ ద్వితీయ స్థానం, జావెలిన్ త్రోలో కే. కౌశిక్ ద్వితీయ స్థానం, 100 మీటర్ల పరుగు పందెంలో ఏ.అమృత ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ విజయాలతో విద్యార్థులు హైదరాబాద్లో జరగనున్న దక్షిణ మధ్య క్షేత్రస్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఏయూ డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షలు వాయిదా

**ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలోని బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీహెచ్ఎంసీటీ, బీసీఏ తదితర యూజీ కోర్సుల రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ థియరీ పరీక్షను వాయిదా వేశారు. ఆగస్టు 26న జరగాల్సిన పరీక్షను మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ప్రభుత్వ సెలవు తేదీలో మార్పు నేపథ్యంలో ఆగస్టు 27కు మార్చినట్లు పరీక్షల విభాగం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష సమయాల్లో ఎలాంటి మార్పు లేదని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు సవరించిన తేదీని గమనించి, హాల్టికెట్తో పాటు విశ్వవిద్యాలయం అధికారిక పరీక్షల సమాచారాన్ని పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు.


కెనరా బ్యాంక్ Canara Bank — భారత ప్రభుత్వ రంగ సంస్థ / A Government of India Undertaking

ఎఆర్ఎమ్ బ్రాంచ్ (13591)
మెలొడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం. ఫోన్: 8332956773

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టంగా" పరిగణించబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ సత్యనారాయణ కుర్రు (ఇక్కడ ఋణగ్రహీతగా పిలుస్తారు)** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 23,67,899.42 (అక్షరాల ఇరవై మూడు లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది రూపాయలు మరియు నలభై రెండు పైసలు మాత్రమే)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.09.06.2026 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **20.08.2026 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

యావన్మంది ప్రజానీకమును మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)ను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలిసిన బకాయి మొత్తం తేది 20.08.2026 నాటికి రూ.24,24,925.42/-** + వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
ASSET ID : 200039031236 : విశాఖపట్నం జిల్లా, జివిఎమ్సి ఏరియా, గాజువాక ఎస్ఆర్ఓ, కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం.86 భాగం & 87, ఉడా లే-అవుట్, ఫేజ్-III, ప్లాట్ నెం.HIG-32 నందు మొత్తం విస్తీర్ణం 266.67 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని విస్తీర్ణం 33.33 చ॥గ॥లుతో "సూర్య చంద్ర ఎన్క్లేవ్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్లోని ప్లింత్ ఏరియా 960 చ॥అ॥లుతో ఫ్లాట్ నెం.G-2. హద్దులు: **తూర్పు** : ప్లాట్ నెం.HIG-31, **పడమర** : HIG-33, **దక్షిణం** : 30 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : HIG-30/P & 34/P. **ఫ్లాట్ యొక్క హద్దులు : తూర్పు** : ఓపెన్ సెట్బ్యాక్ స్పేస్, **పడమర** : ఓపెన్ సెట్బ్యాక్ స్పేస్, **దక్షిణం** : కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్ & ఫ్లాట్ నెం.G-1, **ఉత్తరం** : ఓపెన్ సెట్బ్యాక్ స్పేస్.

తేది : 20.08.2026 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం — కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank — భారత ప్రభుత్వ రంగ సంస్థ / A Government of India Undertaking

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలొడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020.
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 10.09.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

**ఇ-వేలం తేది & సమయం: 10.09.2026, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు** (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
**ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 10.09.2026, మధ్యాహ్నం 1.50 గం॥ల లోపు**

| క్ర. నెం. | ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి) | తనఖాలో ఉన్న ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|---|
| 1 | M/s నాగసుధా & కో, ప్రొప్రయిటర్: శ్రీమతి. దానరి శేషా రత్నం, భర్త: డి. కృపాచార్యులు మరియు హామీదారు : శ్రీ దానరి వేణుగోపాలరావు, తండ్రి: డి. కృపాచార్యులు. తేది 31.07.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 540.55 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే). | విజయనగరం జిల్లా, నెల్లిమర్ల ఎస్ఆర్ఓ, నెల్లిమర్ల మండలం, కొండగుంపం గ్రామం మరియు గ్రామపంచాయతీ, శ్రీ గృహ జ్యోతి వ్యాలీ అనే పేరు గల లే-అవుటు, సర్వే నెం.94/6, ప్లాట్ నెంలు. 30,31,34 & 35 నందు 841.6 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం శ్రీమతి దానరి శేషారత్నం పేరున గలదు. హద్దులు డీడ్ ప్రకారం. | రూ. 12,87,000 | రూ. 1,28,700 |
| 2 | M/s. నందా అండ్ కో, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ దేవర వెంకట కాశి నూక రాజు, తండ్రి: డి అప్పారావు తేది 31.07.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 936.83 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే). | నెల్లిమర్ల సబ్-జిల్లా, నెల్లిమర్ల మండలం, కొండ గుంపం పంచాయతీ, కొండ గుంపం గ్రామం, ఎల్.పి.నెం.33/2007/V1, ఎస్.నెం. 98p, 99p, 116p, 100/1p, ప్లాట్ నెం. 134, 135 మరియు 208, మొత్తం విస్తీర్ణం 926.57 చ॥గ॥. హద్దులు డీడ్ ప్రకారం. | రూ. 14,18,000 | రూ. 1,41,800 |
| 3 | మెస్సర్స్ దేవర ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ డైరెక్టర్లు: 1. శ్రీ దేవర వెంకట కాశి నూకరాజు, 2. శ్రీమతి దేవర నాగ సునాంద దేవి, 3. శ్రీ. గొలగాని అశోక్ కుమార్ తేది 31.07.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 2031.25 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే). | విజయనగరం జిల్లా-535217, నెల్లిమర్ల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లిమర్ల మండలం, కొండగుంపం గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే నెం. 94/6, 97/1, 98 పార్ట్, 99 పార్ట్, 100/1 పార్ట్, 116 పార్ట్ మరియు 120/2 పార్ట్, ఎల్.పి. నెం. 33/2007/VI తేది: 11.06.2007 ప్రకారం డైరెక్టర్ ఆఫ్ టౌనింగ్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే అమోదించబడిన 'శ్రీ గృహ జ్యోతి వ్యాలీ' అనే పేరు గల డెవలప్డ్ లేఅవుటు, ప్లాట్ నెంలు. 68, 69, 70, 73, 74, 88, 90, 91, 92, 93, 94, 100, 101,108, 109, 110, 111, 115, 128, 132, 133, 186, 193 మరియు 215 ఖాళీ ప్లాట్లు. | రూ. 1,00,96,000 | రూ. 10,09,600 |

| ప్లాట్ వివరాలు | రిజర్వు ధర | ధరావత్తు (ఇ.ఎం.డి) |
|---|---|---|
| ప్లాట్ నెం 68: విస్తీర్ణం 222 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,40,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 34,000 |
| ప్లాట్ నెం 69: విస్తీర్ణం 221.6 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,39,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 33,900 |
| ప్లాట్ నెం 70: విస్తీర్ణం 221.6 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,39,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 33,900 |
| ప్లాట్ నెం 73: విస్తీర్ణం 307.38 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,70,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 47,000 |
| ప్లాట్ నెం 74: విస్తీర్ణం 110 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 1,68,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 16,800 |
| ప్లాట్ నెం 88: విస్తీర్ణం 208 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,18,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 31,800 |
| ప్లాట్ నెం 90: విస్తీర్ణం 202.22 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,09,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 30,900 |
| ప్లాట్ నెం 91: విస్తీర్ణం 365 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5,58,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 55,800 |
| ప్లాట్ నెం 92: విస్తీర్ణం 324.4 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,96,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 49,600 |
| ప్లాట్ నెం 93: విస్తీర్ణం 324.4 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,96,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 49,600 |
| ప్లాట్ నెం 94: విస్తీర్ణం 324.4 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,96,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 49,600 |
| ప్లాట్ నెం 100: విస్తీర్ణం 370 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5,66,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 56,600 |
| ప్లాట్ నెం 101: విస్తీర్ణం 375 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5,74,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 57,400 |
| ప్లాట్ నెం 108: విస్తీర్ణం 254 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,89,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 38,900 |
| ప్లాట్ నెం 109: విస్తీర్ణం 254 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,89,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 38,900 |
| ప్లాట్ నెం 110: విస్తీర్ణం 254 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,89,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 38,900 |
| ప్లాట్ నెం 111: విస్తీర్ణం 259.77 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,97,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 39,700 |
| ప్లాట్ నెం 115: విస్తీర్ణం 267 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,09,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 40,900 |
| ప్లాట్ నెం 128: విస్తీర్ణం 267 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,09,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 40,900 |
| ప్లాట్ నెం 132: విస్తీర్ణం 324.44 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,96,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 49,600 |
| ప్లాట్ నెం 133: విస్తీర్ణం 324.44 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,96,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 49,600 |
| ప్లాట్ నెం 186: విస్తీర్ణం 286.66 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,39,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 43,900 |
| ప్లాట్ నెం 193: విస్తీర్ణం 265 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,05,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 40,500 |
| ప్లాట్ నెం 215: విస్తీర్ణం 267 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,09,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 40,900 |

**ఆస్తి తనిఖీ తేది & సమయం : 03.09.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు**
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 83329 56773, 70951 99455

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్కు బిడ్డర్ లాగిన్ అయి తేది.10.09.2026, మ॥ 1:50 గం.ల లోపుగా చెల్లించవలెను. * బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 100 లక్షల నుండి 500 లక్షల వరకు ఉన్నట్లయితే రూ. 1,00,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 500 లక్షల ఎక్కువ ఉన్నట్లయితే రూ. 5,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్బి అలయన్స్(baanknet), వెబ్పోర్టల్ https://baanknet.com. హెల్ప్డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 21.08.2026, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ప్రతిభే కొలమానంగా జాబ్ కేలెండర్ ద్వారా

# పోస్టులు భర్తీ: డిసిఎం పవన్



**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** యువతకు ప్రతిభే కొలమానంగా జాబ్ క్యాలెండర్ ద్వారా పోస్టులు భర్తీ చేస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీకి కట్టుబడి కూటమి ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి ఇదొక నిదర్శనంగా అభివర్ణించారు. ఈ జాబ్ క్యాలెండర్ ప్రకారం గ్రూప్1లో 149 పోస్టులు, గ్రూప్2లో 673 ఉద్యోగాలు, డీఎస్సీ ద్వారా 2,991 ఉపాధ్యాయ పోస్టులతో పాటు పోలీస్, ఫైర్, జైళ్లు, అటవీ, పశుసంవర్ధక శాఖలు, ఎక్సైజ్, ఇంజినీరింగ్, విద్యుత్ శాఖలలో ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. మొదటి దశలో ఉన్నత విద్యాశాఖకు చెందిన 1,523 పోస్టులకు సెప్టెంబర్ నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యాశాఖ ద్వారా మే 15న నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ ప్రక్రియ ప్రారంభించాం. మిగిలిన మూడు దశల నోటిఫికేషన్ల కోసం ఆర్థికశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రెండో దశ నోటిఫికేషన్ సెప్టెంబర్ 15 విడుదల కానుంది. ఈ దశలో మొత్తం 3,231 పోస్టులకు నోటిఫికేషన్లు రానున్నాయి.ఇందులో 149 గ్రూప్1 పోస్టులు ఉన్నాయి. డిప్యూటీ కలెక్టర్లు 11, డీఎస్పీ సివిల్ 36, పంచాయతీ రాజ్ డీఎల్పీవోలు 35 పోస్టులతో పాటు మున్సిపల్ కమిషనర్, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు ఇందులో ఉన్నాయి. ఇక ఇదే దశలో పోలీస్, ఫైర్, జైళ్ల శాఖలో భారీగా కొలువులు భర్తీ చేయనున్నారు. 542 సివిల్ కానిస్టేబుల్స్, 205 ఏఆర్ కానిస్టేబుల్స్, 182 సివిల్ ఎస్సై, 116 ఏఆర్ ఎస్సై పోస్టులు నోటిఫై కానున్నాయి. ఫైర్ మెన్, జైలు వార్డర్ పోస్టులు, 164 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ఈ ఫేజ్ లోనే భర్తీ కానున్నాయి.మూడో దశ అక్టోబర్ 15న నోటిఫికేషన్ రానుంది. ఈ దశలో మొత్తం 2,311 పోస్టులను భర్తీ చేస్తారు. ప్రధానంగా గ్రూప్2 అభ్యర్థులకు ఇది కీలకమైన దశ. 673 గ్రూప్2 పోస్టుల్లో రెండు వందలు డిప్యూటీ తహసీల్దార్, 176 డిప్యూటీ ఎంపీడీవో, 40 జీఎస్టీ ఆఫీసర్ (ఓిఇజివీ) పోస్టులు ఉన్నాయి.ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్లు 25, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు 400 పోస్టులు భర్తీ చేయనున్నారు. అలాగే ఇంజనీరింగ్, విద్యుత్ శాఖల్లో ఏఈఈ పోస్టుల భర్తీ కూడా ఇదే దశలో ఉండబోతోంది. ఐరిగేషన్‌లో 224, పంచాయతీరాజ్‌లో 173, రోడ్లుభవనాల శాఖలో 79 ఏఈఈ పోస్టులతో పాటు ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలలో ఏఈగా 629 ఏఈఈ పోస్టుల భర్తీకి అక్టోబర్ 15న ప్రకటన వెలువడనుంది. నాలుగో దశ అక్టోబర్ 15న నోటిఫికేషన్ రానుంది. ఈ దశ పూర్తిగా ఉపాధ్యాయ కొలువులకు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ ద్వారా 2,995 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్లు, ఎస్టీటీ తదితర ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడమే జాబ్ క్యాలెండర్ లక్ష్యమని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారు ఈ క్యాలెండర్‌ను అనుగుణంగా సిద్ధం కావాలన్నారు. కష్టపడి చదివి తమ ప్రతిభను నిరూపించుకునే వారికి ఈ నియామకాలు మంచి అవకాశంగా నిలుస్తాయని పవన్ తెలిపారు. మెరిట్ ఆధారంగా పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.



సోమవారం గన్నవరం విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

# గన్నవరం విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం

**గన్నవరం, ఆగస్టు24, ప్రభాతవార్త:** భారత ఉపరాష్ట్రపతి సీపీ.రాధాకృష్ణన్‌కు పలువురు ప్రముఖులు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. ఏలూరుజిల్లా ముసునూరులో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉపరాష్ట్రపతి వాయుసేన ప్రత్యేక విమానంలో సోమవారం ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. రాష్ట్రగవర్నర్ అబ్దుల్ నజీర్, ఐటిశాఖా మంత్రి నారా లోకేష్, సమాచారశాఖామంత్రి కొలుసు పార్థసారధి, ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, శాసనమండలి ఛీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజ, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, బోడే ప్రసాద్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా తదితరులు విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, జిల్లాకలెక్టర్ డికె.బాలాజీ, ఏలూరురేంజ్ ఐజి అశోక్‌కుమార్, జిల్లాఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, జాయింట్ కలెక్టర్ నవీన్, సహాయకలెక్టర్ నమ్రత, తది తరులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన గవర్నర్‌తో కలిసి ప్రత్యేక కాన్వాయ్‌లో రోడ్డుమార్గాన ముసునూరు తరలి వెళ్ళారు.

**ఉపరాష్ట్రషపతికి వీడ్కోలు**

ముసునూరులో కార్యక్రమం అనంతరం గన్నవరం విమానాశ్రయా నికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ అబ్దుల్ నజీర్, ఐటిశాఖామంత్రి నారా లోకేష్, వైద్య ఆరోగ్యశాఖామం త్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్, శాసనమండలి ఛీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ, పలువురు అధికారులు విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన వాయుసేన ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ తరలి వెళ్ళారు.

# కడప బేసిన్‌లో లక్షల కోట్ల విలువైన ఖనిజ నిక్షేపాలు: మంత్రి రవీంద్ర

## సిఎస్ఐఆర్- ఎన్‌జిఆర్‌ఐతో ఎపి ప్రభుత్వం చరిత్రాత్మక ఒప్పందం



క్రిటికల్ మినరల్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఇంటరాక్షన్ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,ఆగస్టు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని కడప ప్రాంతం దేశ ఇంధన, పారిశ్రామిక రంగాల భవిష్యత్తును మార్చే ప్రధాన ఖనిజ కేంద్రంగా అవతరించబోతోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్ సీఎస్ఐఆర్ -నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిటికల్ మినరల్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఇంటరాక్షన్ సమావేశంలో పాల్గొన్నారు. ఆర్ అండ్ డి కేంద్రంలోని'సీఎస్ఐఆర్- ఎన్‌జీఆర్ఐ ల్యాబ్స్ పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కడప వెంపల్లె పరిధిలో ముఖ్యంగా తుమ్మలపల్లె ప్రాంతంలో అత్యంత విలువైన వ్యూహాత్మక ఖనిజాలైన లిథియం, గాలియం నిక్షేపాలు భారీగా ఉన్నట్లు శాస్త్రవేత్తల పరిశోధనల్లో వెల్లడైంది. ఈ నిక్షేపాల అధునాతన అన్వేషణ కోసం ఆంధ్రప్రదేశ్ గనులు, భూగర్భ వనరుల శాఖ.. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరిశోధనా సంస్థ నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌తో చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకుంది. సుమారు రూ. 13 లక్షల కోట్లకు పైగా విలువైన నిక్షేపాలు కడప బేసిన్ వెంపల్లె ఫార్మేషన్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడి భూగర్భంలో 1000 పిపిఎం వరకు లిథియం, 250 పిపిఎం వరకు గాలియం ఉన్నట్లు గుర్తించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం.. సుమారు రూ.2 లక్షల కోట్ల విలువైన లోహాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ నిక్షేపాలను పూర్తిగా వెలికితీసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తోంది. 2027లో ప్రారంభమయ్యే ఈ ప్రాజెక్టు 2032 నాటికి పూర్తి కానుంది. ఈ ఐదేళ్ల అన్వేషణ కార్యక్రమానికి అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ భరిస్తుంది. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్‌పై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడదు. కడప బేసిన్ పరిధిలో ఖనిజాలు ఎక్కడెక్కడ విస్తరించి ఉన్నాయో గుర్తించడానికి, లోతైన భూగర్భ పరిశోధనల కోసం అత్యాధునిక సాంకేతికతలను ఉపయోగించనున్నారు. వైమానిక భూభౌతిక సర్వేలు, శాటిలైట్ రిమోట్ సెన్సింగ్, ఖనిజ లక్ష్యకరణ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ త్రీడీ సబ్ సర్ఫేస్ మోడలింగ్ చేపట్టనున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ వాహనాలు, సెమీకండక్టర్లు, అధునాతన ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ మరియు రక్షణ రంగాలకు లిథియం, గాలియం వంటి క్రిటికల్ మినరల్స్ అత్యంత కీలకం. ప్రస్తుతం భారతదేశం వీటి కోసం ఇతర దేశాల దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఖినేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ఖి లో భాగంగా ఈ ప్రాజెక్టు దేశానికి వ్యూహాత్మక ఆస్తిగా మారబోతోంది. కేవలం ఖనిజాల తవ్వకమే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న విస్తారమైన తీరప్రాంతం, ఓడరేవులు మరియు అనుకూల పారిశ్రామిక విధానాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలోనే ఖనిజ ప్రాసెసింగ్, రిఫైనింగ్, మరియు బ్యాటరీల తయారీ వంటి దిగువశ్రేణి పరిశ్రమలను కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాం. తద్వారా స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డా.ప్రకాశ్ కుమార్ నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్త డా.బి.శ్రీనివాస్ గారు, ఇతర మైన్స్ అండ్ జియాలజీ శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.



# సౌదీఅరేబియా సమీపంలో ట్యాంకర్‌కు నిప్పు

## గుర్తుతెలియని క్షిపణి దాడి

**జెడ్డా, ఆగస్టు 24:** సౌదీ అరేబియాలోని ఎర్ర సముద్ర తీరానికి సమీపంలో సోమవారం ఓ చమురు ట్యాంకర్‌ను గుర్తుతెలియని క్షిపణి ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ట్యాంకర్‌లోని సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని బ్రిటన్‌కు చెందిన సముద్ర రవాణా సంస్థ యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ తెలిపింది. మంటల కారణంగా ఎలాంటి పర్యావరణ ముప్పు ఏర్పడినట్టు సమాచారం లేదని పేర్కొంది.సౌదీ అరేబియాలోని యన్బు నగరానికి 63 నాటికల్ మైళ్ల పశ్చిమాన ఈ ఘటన జరిగినట్టు యుకెఎంటిఓ వెల్లడించింది. యెమెన్‌కు వందల కిలోమీటర్ల దూరంలో ఉత్తరంగా యిన్బు ఉంది. ఇరాన్ మద్దతుతో పనిచేస్తున్న హౌతీల నుంచి ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలకు భద్రతా ముప్పులు పెరుగుతున్న నేపథ్యంలో తాజా ఘటన చోటుచేసుకుంది.ఈ నెల ప్రారంభంలోనూ సౌదీ సంబంధాలున్న ఓ ట్యాంకర్‌పై దాడి చేసినట్టు హౌతీ గ్రూప్ ప్రకటించింది. ఎర్ర సముద్రంలో జరిగిన ఆ దాడిలో కనీసం ఆరుగురు మరణించగా, మరో 10 మంది గాయపడినట్లు సమాచారం. తొలిదాడిలో ముగ్గురు పాకిస్తానీలు, ఒక ఇండోనేషియా వ్యక్తి సహా నలుగురు సిబ్బంది మృతి చెందారు. అనంతరం నౌకలోని వారిని తరలించేందుకు వచ్చిన సహాయక బృందాన్ని లక్ష్యంగా చేసుకుని రెండో క్షిపణి దాడి జరిగిందని యెమెన్ కోస్ట్ గార్డ్ తెలిపింది. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెలు ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన తర్వాత ఓ నౌకపై హౌతీలు జరిపిన తొలి ప్రాణాంతక దాడి ఇదే. జూలై 29న కూడా హౌతీలు ఓ సౌదీ చమురు ట్యాంకర్‌పై దాడి చేశారు. అంతకుముందు జూలైలో ఎర్ర సముద్రం మీదుగా సౌదీ అరేబియా నుంచి, సౌదీ అరేబియాకు వెళ్లే నౌకా రవాణాను దిగ్బంధిస్తామని హౌతీలు ప్రకటించారు. మరోవైపు, మార్చి నుంచి ఇరాన్ హోర్ముజ్ జలసంధిని ఇరాన్‌దిగ్బంధం చేయడంతో సౌదీ అరేబియా తన చమురు ఎగుమతుల కోసం ఎర్ర సముద్రంలోని నౌకాశ్రయాలపై మరింతగా ఆధారపడాల్సి వస్తోంది.యెమెన్‌లోని ఎర్ర సముద్ర తీరప్రాంతంలో, ముఖ్యంగా బాబ్ అల్‌మందబ్ జలసంధి సమీపంలోని ప్రాంతాల్లో హౌతీలకు నియంత్రణ ఉంది. ఎర్ర సముద్రాన్ని హిందూ మహాసముద్రంతో అనుసంధానించే ఈ మార్గం ప్రపంచంలోని అత్యంత రద్దీగా ఉండే సముద్ర రవాణా మార్గాల్లో ఒకటి. ఇక్కడ నౌకా రవాణాకు దీర్ఘకాలిక అంతరాయం ఏర్పడితే ఆసియా మార్కెట్లకు వెళ్లే సరకు రవాణాపై ప్రభావం పడటంతో పాటు, నౌకలు మరింత సుదీర్ఘమైన ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

# సంగంబండ రైట్ హైకెనాల్ కాల్వకు గండి

## చివరి ఆయకట్టుకు అందని సాగునీరు

## సాగునీటి కోసం రైతుల ఎదురుచూపు

## పట్టించుకోని సంబంధిత అధికారులు

**మాగనూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రైట్ హై లెవెల్ కాల్వకు సోమవారం తెల్లవారుజామున నేరడగం శివారులో గండి పడింది. నీటి ప్రవాహానికి వర్కూర్ శివారులో ఉన్న దాదాపు 30 ఎకరాల పొలంలోకి నీరు చేరి పంటలకు నష్టం కలిగించిందని రైతులు వాపోతున్నారు. కాలువలు అస్తవ్యస్తంగా మారడంతో నీటి ప్రవాహం ముందుకు పోకుండా మధ్యలో ఇలా గండ్లు పడుతున్నాయని రైతులు చెబుతున్నారు. రైతులు మాట్లాడుతూ రిజర్వాయర్ రైట్ హై లెవెల్ కెనాల్ కాల్వకు గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మత్తులు చేయడం లేదని, నామమాత్రంగా పెరిగిన తుంగను అక్కడక్కడ తీసి వదిలేస్తున్నారని అన్నారు. పూర్తిస్థాయిలో కాలువ పూడిక తీయకపోవడంతో పంటలకు సరిపడా సాగు నీరు అధికారులు విడుదల చేసినప్పుడు కాల్వలలో చెత్త చెదారం అడ్డు పడడంతో కాల్వ కోతకు గురై గండ్లు పడుతున్నాయని రైతులు అస హనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాలపై పలుమార్లు సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకెళ్లిన ఏ ఒక్కరు పట్టించు కోవడంలేదని కాలువల వెంబడి బండి తోవలు కూడా చేసుకున్న సంఘటనలు ఉన్నాయని ఈ విషయాలపై ఏ ఒక్క అధికారి పట్టించుకోవడంలేదని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా గండిలను సరిచేసి సాగునీరు వృధాగా పారకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కాలువలు పూడికలు తీసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని రైతన్నలు ఆకాంక్షి స్తున్నారు.



కాల్వకు గండి పడడంతో పొలాల్లోకి భారీగా నీరు చేరిన దృశ్యం

# రైతు నాయకుడు, సిపిఎం సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి కన్నుమూత

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 24, ప్రభాతవార్త:** అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడు, సిపిఎం సీనియర్ నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి (90) సోమవారం తెల్లవారుజామున కన్నుమూశారు. వయోభారంతోపాటు శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన, గత నాలుగు రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆరోగ్యం మరింత క్షీ ణించడంతో వైద్యులు అత్యవసర చికిత్స అందించి నప్పటికీ ఫలితం లేకపోయింది. సోమవారం తెల్ల వారుజామున 3.30 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచి నట్లు నిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. జీవితాంతం వ్యవసాయరంగ పరిరక్షణ, రైతాంగ హక్కుల కోసం పోరాడారు. అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడిగా దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాలను ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. సిపిఎం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేస్తూ, సామాజిక, రాజకీయ పోరాటాల్లో నిత్యం ముందుభాగాన నిలిచారు. కార్మిక, గిరిజన సమస్యలు, రైతుల సమస్యలతోపాటు కౌలు రైతులు, వ్యవ సాయ కార్మికుల హక్కుల కోసం ఎన్నో ఆందోళన కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.



హుండీ లెక్కింపులు పరిశీలిస్తున్న చైర్మన్

# సెప్టెంబర్ 4న సామూహిక వరలక్ష్మి వ్రతాలు, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** సెప్టెంబర్4న దుర్గమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఉదయం 7 నుండి 9 వరకు సామూహిక ఉచిత వరలక్ష్మి వ్రతాలు, ఉద యం 10 నుండి 11 వరకు ఉభయ దాతలు రు.1,500 ల టికెట్‌పై వరలక్ష్మి వ్రతాలు జరిపిస్తామన్నారు.

**సెప్టెంబర్4న శ్రీకృష్ణాష్టమి వేడుకలు:** దుర్గమ్మవారి ఆలయంలో సెప్టెంబర్ 4న శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. సాయంత్రం 6.30కు ఉట్టికొట్టడం కూడా నిర్వహిస్తామన్నారు. శ్రీ మహాలక్ష్మి దేవిగా అలంకరిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. శ్రావణ శుక్రవారం పూజలు శ్రీ అమ్మవారికి అర్చకస్వాములు ఏకాంతంగా నిర్వహిస్తారని ఇఓ తెలిపారు. టికెట్లు కావాల్సిన భక్తులు పాల్గొనాలనుకునే భక్తులు ముందస్తుగా అధికారిక మనమిత్ర వాట్సాప్ సేవలు ద్వారా లేదా దేవస్థానం కౌంటర్ల వద్ద టికెట్లు పొందవచ్చునని ఇఓ తెలిపారు.

**27 నుండి పవిత్రోత్సవాలు:** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 27 నుండి 29 వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

**హుండీ లెక్కింపుల్లో రు.3కోట్ల 91లక్షలు:** దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.3,91,17,684 ల నగదు తో పాటు యుఎస్ఎ డాలర్స్ 663, మలేషియా రింగెట్స్ 107, యుఎఇ దిర్హమ్స్ 840, సింగపూర్ డాలర్స్ 28, యూరోలు 85, సౌదీ రియాల్స్ 21, కువైట్ దినార్లు 15.25, ఖతార్ రియాల్స్ 2, ఒమని రియాల్స్ 6, ఒమని బైంసాలు 4100, హాంకాంగ్ డాలర్స్ 20, కెనడా డాలర్స్ 90, న్యూజిలాండ్ డాలర్స్ 20, సౌతాఫ్రికా రౌండ్స్ 200, బహ్రైనీ దినార్లు 11, బంగారం 306 గ్రాములు, వెండి 4కెజిల 170 గ్రాములు లభించినట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116ల విరాళాన్ని కడపకు చెందిన చల్ల లక్ష్మిరెడ్డి సోమవారం అందించారు. పశ్చిమగోదావరికి చెందిన రేణుక స్వాతి రు.2,11,116 విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



లలిత (ఫైల్) చంద్రకళ (ఫైల్) నాగరాజు (ఫైల్)

# అకస్మాత్తుగా అంగన్‌వాడీ టీచర్ మృతి

## అంత్యక్రియలకు వస్తూ ప్రమాదంలో కోడలు, అల్లుడు దుర్మరణం

**లింగాల, ఆగస్టు 24, ప్రభాతవార్త :** విధులు నిర్వర్తించడానికి వస్తూ కూర్చున్న చోటనే కుప్పకూలి మృతి చెందిన అంగన్‌వాడీ టీచర్ లలిత (40) అంత్యక్రియల్లో పాల్గొనడానికి వస్తూ మార్గమధ్యంలోనే రోడ్డు ప్రమాదంలో మృతురాలి అల్లుడు నాగరాజు(35), కోడలు చంద్రకళ (32) మృతి చెందగా కొడుకు శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉన్నది. మండల పరిధిలోని రాయవరం గ్రామానికి చెందిన లలిత అంగన్‌వాడీ టీచర్‌గా అదే గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్నారు. అచ్చంపేటలో ఉంటున్న ఆమె సోమవారం ఉదయం విధులకు హాజర య్యేందుకు రాయవరం రావడానికి బస్టాండ్‌కు చేరుకున్నారు. అయితే అక్కడ కొద్దిసేపటి తర్వాత ఆమెకు కళ్లు తిరగడంతో పక్కనే కూర్చున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కూర్చున్నచోటే ఆమె మృతి చెందినట్లు పేర్కొన్నారు. లలిత మృతి చెందిన విషయం కుటుంబసభ్యులకు తెలియడంతో హైదరాబాద్‌లో ఉంటున్న ఆమె కుమారుడు శ్రీకాంత్, కోడలు చంద్రకళ (32), అల్లుడు నాగరాజు (35) అచ్చంపేటకు బయలుదేరారు. ముగ్గురూ ఒకే బైక్‌పై అచ్చంపేటవైపు వస్తుండగా నల్గొండ జిల్లా డిండి సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. అచ్చంపేట నుంచి వెళ్తున్న కారు బైక్‌ను బలంగా ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో చంద్రకళ, నాగరాజు మృతి చెందగా శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. లలిత మృతి పట్ల తోటి అంగన్వాడీ టీచర్లు తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేసి, ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జీవితాన్ని రైతుల సంక్షేమానికి అంకితం చేసిన నాయకుడు

## సారంపల్లి మల్లారెడ్డి మరణంపై తెలంగాణ సిఎం సంతాపం

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు24:** రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడిన రైతు నాయకుడు, కమ్యూనిస్టు నేత సారంపల్లి మల్లారెడ్డి మరణించారని తెలిసి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.రైతుల హక్కులు, వ్యవసాయ సమస్యల పరిష్కారం కోసం ముందుండి అనేక ఉద్యమాలు నడిపిం చారని గుర్తుచేశారు. రైతు సంఘం నేతగా, అఖిల భారత కిసాన్‌సభ ఉపాధ్యక్షుడిగా ఆయన అందిం చిన సేవలు చిరస్మరణీయమని పేర్కొ న్నారు. భూమి హక్కులు, సాగునీరు, వ్యవసాయ రుణా లు, విత్తనాలు వంటి వ్యవసాయ రంగానికి సంబంధించిన విస్తృత అంశాలపై నిరంతరం కృషి చేస్తూ జీవితాన్ని రైతుల సంక్షేమం కోసం అంకితం చేసిన నాయకుడు మల్లారెడ్డి అని పేర్కొన్నారు.

# ఉద్యోగం రాలేదని డిప్రెషన్‌లోకి..

## అమెరికాలో హైదరాబాద్ యువకుడి ఆత్మహత్య



**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** అమెరికా (యుఎస్ఎ)లో ఉన్నత విద్య పూర్తిచేసి మంచి భవిష్యత్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న హైదరా బాదీ యువకుడు సాయిప్రదీప్ జీవితం విషాదాంతమైంది. హైదరాబాద్‌లోని దమ్మాయిగూడ శ్రీనివాస నగర్ కాలనీకి చెందిన సాయిప్రదీప్ 2024 లో ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. టెక్సాస్ రాష్ట్రంలోని శాన్ ఆంటోనియోలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. చదువు పూర్తయిన తర్వాత అక్కడే ఉద్యోగం సాధించి స్థిరపడాలని భావించాడు.అయితే గత నాలుగు నెలలుగా ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నా ఆశించిన ఫలితం దక్కలేదు. వరుసగా అవకాశాలు చేజారడంతో తీవ్ర ఒత్తిడికి లోనైన సాయిప్రదీప్ మానసికంగా కుంగిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 21న శాన్‌ఆంటోనియోలోని తన గదిలో సాయిప్రదీప్ ఆత్మహత్య చేసుకున్నాడు.

# కేన్సర్ కణాల్లోనే పనిచేసే స్మార్ట్ డ్రగ్




## కిమోథెరపీకి ప్రత్యామ్నాయంగా కొత్త ఆశలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** కేన్సర్ కణాల్లోకి ప్రవేశించిన తర్వాత మాత్రమే యాక్టివేట్ అయి, ఆరోగ్యకరమైన కణాలకు హాని కలిగించకుండా పనిచేసే కొత్త స్మార్ట్ కేన్సర్ ఔషధాన్ని భారత శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సంప్రదాయ కీమోథెరపీలో కేన్సర్ కణాలతోపాటు ఆరోగ్యకరమైన కణాలు కూడా దెబ్బతినడం వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతాయి.

ఈ నేపథ్యంలో సాధా రణ కణజాలాల్లో నిష్క్రియంగా ఉండి, కేవలం కణితి ప్రాంతంలోనే క్రియాశీలమయ్యే చికిత్సల అభివృద్ధికి ఈ పరిశోధన కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ ఆధ్వర్యంలోని స్వయం ప్రతిపత్తి సంస్థకు చెందిన డాక్టర్ అసిస్ బాలా, ఐఐటీ గువాహటి పరిశోధకుడు డాక్టర్ కె.పి భబక్ నేతృత్వంలోని సంయుక్త బృందం ఆర్‌కె-251 అనే కొత్త స్మార్ట్ కేన్సర్ డ్రగ్‌ను అభివృద్ధి చేసింది. కేన్సర్ కణాల్లోనే యాక్టివేట్ అయి కేన్సర్ కణాల్లో.. సాధారణ కణాలతో పోలిస్తే రియాక్టివ్ ఆక్సీజెన్ స్పెసీస్ ఆర్వోఎస్ అనే హానికర అణువులు అధిక స్థాయిలో ఉంటాయి.

ఆర్‌కె-251 కేన్సర్ కణంలోకి చేరినప్పుడు అక్కడి అధిక ఆర్వోఎస్ స్థాయి ఔషధాన్ని యాక్టివేట్ చేస్తాయి. దీంతో ఎన్బీడిహెచ్ఇఎక్స్ అనే శక్తివంతమైన యాంటీకేన్సర్ సమ్మేళనం విడుదలవుతుంది. ఈ సమ్మేళనం కేన్సర్ కణాలు జీవించడానికి, చికిత్సను తట్టు కోవడానికి ఉపయోగించుకునే కీలక టార్గెట్ ప్రోటీన్లను అడ్డుకుంటుంది. తద్వారా కేన్సర్ కణాలపై ప్రభావం చూపేలా ఈ ఔషధాన్ని రూపొం దించారు. ప్రాథమిక దశ ప్రయోగాల్లో ఆర్‌కె-251 దూకుడైన ట్రిపుల్ నెగెటివ్ బ్రెస్ట్ కేన్సర్ కణాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపించింది. అదే సమయంలో ఆరోగ్యకరమైన కణాలపై దీని ప్రభావం చాలా తక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. జీబ్రాఫిష్ పిండాలపై నిర్వహించిన ప్రవర్తనా అధ్యయనంలోనూ ఔషధం వల్ల స్పష్టమైన విషపూరిత లక్షణాలు కనిపించలేదు. అలాగే ఆర్వోఎస్ సమక్షంలో అవసరమైన ఫ్లోరోసెన్స్‌ను ప్రదర్శించింది. ఈ ఫలితాలు ఆర్‌కె-251 మరింత పరిశోధన, భద్రతా ధ్రువీకరణకు అనుకూలంగా ఉండవచ్చనే సూచనలు ఇస్తున్నాయి.

ఈ ఔషధాన్ని మనుషులపై పరీక్షించే దశకు చేరుకోవడానికి ముందు మరిన్ని ప్రయోగాలు, భద్రతా పరీక్షలు అవసరం. ఈ పరిశోధన ఎసిఎస్ జర్నల్ ఆఫ్ మెడికల్ కెమిస్ట్రీలో ప్రచురితమైంది.

శ్రీకాకుళం వార్త



# వెయిట్‌లిఫ్టింగ్‌లో ఐతం విద్యార్థుల సత్తా!



## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**టెక్కలి, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తాచాటిన టెక్కలి సమీపంలోని ఐతం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎన్.కిరణ్, జి.వెంకట్‌సాయి, చిన్నికృష్ణ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి, ఈ నెల 24 నుంచి 27 వరకు తిరుపతిలో నిర్వహించనున్న అమరావతి ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ సత్తాచాటి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.ఎస్.శ్రీనివాసరావు, జిమ్ శిక్షకుడు వెంకటేష్, పీడీలు లక్ష్మణమూర్తి, మురళీమోహన్, తేజేశ్వరి అభినందించారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు మహిళలు అరెస్ట్

**ఇచ్ఛాపురం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**



ఒడిశా నుండి వెస్ట్ బెంగాల్‌కు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు మహిళలను ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో పట్టుకొని అరెస్ట్ చేసినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మీసాల చిన్నంనాయుడు తెలిపారు. సోమవారం విలేఖర్ల సమావేశంలో పట్టుబడిన గంజాయికి సంబందించిన వివరాలు వెల్లడించారు. పట్టణ ఎస్సై ఎమ్.ముకుందరావు సిబ్బందితో రైల్వేస్టేషన్లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన ఇద్దరు మహిళలు వద్ద ఉన్న సూట్ కేసులను తనిఖీ చేయగా అందులో 12 కేజీల 520 గ్రాముల గంజాయిని గుర్తించి పట్టుకోవటం జరిగిందని తెలిపారు. వివరాల్లోకి వెళ్తే పశ్చిమ బెంగాల్ రాష్ట్రం హౌరా జిల్లా శశిభూషన్ శంకర్తైన్ సల్కియా ఏరియాకు చెందిన పాయల్ పాల్(43), బల్లి దుర్గాపూర్ గ్రామం బల్లీ జగచ్ఛా పంచాయితీ సమబానియాపల్లికి పోస్ట్‌కి మోవ ఏరియాకు చెందిన మోమకల్ (అలియాస్ తనిషా)(43) ఈ ఇద్దరు మహిళలు ఆర్థిక పరిస్థితి బాగులేకపోవటంతో పాయల్ పాల్‌కు పరిచయం ఉన్న గంజాయి వ్యాపారం చేసే సమీర్దాస్ అనే వ్యక్తి వద్దకు వెళ్లి వీరి ఆర్థిక ఇబ్బందులును తెలియజేసినట్లు చెప్పారు. సమీర్ చెప్పినట్లు గంజాయిని తీసుకొస్తే ప్రతీ మారు రూ10వేలు చొప్పన డబ్బు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకుని ఒప్పుకున్న ఈ ఇద్దరు మహిళలు గతంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రం అటవీ ప్రాంతం కుచ్ బీహార్ నుండి పలుమార్లు గంజాయిని తీసుకొచ్చారు. ఈ మద్య జరిగిన ఎన్నికల కారణంగా పోలీస్ తనిఖీలు ఎక్కువగా ఉండటంతో ఈసారి అక్కడ గంజాయి వ్యాపారం చేసే రంజిత్ కుమర్ సాహు వద్ద గంజాయిని కొనుగోలు చేశారని వీరంతా గంజాయి పట్టుకొని బస్సులో ఇచ్ఛాపురం చేరుకున్నారని, బస్టాండ్ నుంచి వెస్ట్ బెంగాల్ రైలులో వెళ్లేందుకు ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కి చేరుకున్నారని చెప్పారు. పాయల్ పాల్, మహల్ ఇద్దరు స్టేషన్లో కూర్చొని ఉండగా సమీర్ టికెట్లు తీయటానికి వెళ్లాడని, ఆ సమయంలో అనుమానస్పందంగా కనిపించిన ఇద్దరు మహిళలు వద్ద పట్టణ ఎస్సై ముకుందరావు తనిఖీలు చేపట్టగా గంజాయి పట్టుబడిందని సీఐ తెలిపారు. వీరి వద్ద ఉన్న గంజాయితోపాటు రెండు సెల్‌ఫోన్‌లు సీజ్ చేసి అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితులను సోంపేట కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

# మండపల్లిలో ఇంటింటికి తెలుగుదేశం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త:**

మండపల్లి పంచాయితీలో బూత్ నెంబర్ 11లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లోపింటి పద్మనాభం, బూత్ ఇన్‌చార్జ్ కాళ్ల గోపి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల సంక్షేమ పాలన అభివృద్ధిపై ప్రజలకి వివరించారు.

# జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినులు

**సంతబొమ్మాళి, ఆగస్టు 24, ప్రభాతవార్త :**



అస్మిత లీగ్ టోర్నమెంట్‌లో సంతబొమ్మాళి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు రగ్బీ క్రీడలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ ఘనతను సాధించారు. విద్యార్థినులు సాధించిన ఈ విజయంపై సంతబొమ్మాళి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో విద్యార్థినులను ప్రోత్సహిస్తూ వారికి చక్కని శిక్షణ అందించిన పీఈటీ సైలజను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ యు.లక్ష్మి విద్యార్థినులను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థినులు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఎంపీటీసీ దూబ వేణు కుటుంబాన్ని వైసీపీ నాయకులు పరామర్శ



**సంతబొమ్మాళి, ఆగస్టు 24, ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి ఎంపీటీసీ దుబ వేణు మాత్యమూర్తి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకొని రాష్ట్ర వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రటరీ కెళ్ళి జగన్నయ్యకులు (గోవింద్), పలువురు వైసిపీ నాయకులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వేణు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంత బొమ్మాళి మండల ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, వైసిపీ నాయకులు మార్పు నాగభూషన్, నక్కిట్ల అప్పన్న, అట్టాడ అప్పలనాయుడు, రేయ్య ఆనంద్, కొన్న శ్రీరాములు, అట్టాడ రమణ, కళింగపట్నం నాగరాజు, కల్లూరు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై 600 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ

**సంతకవిటి, ఆగస్టు 24 ప్రభాతవార్త :**



పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిం చాలనే లక్ష్యంతో రాజాం వికాస తరంగిణి ఆధ్వ ర్యంలో సోమవారం సంతకవిటిలో భారీ అవగా హన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సంతకవిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, వైజ్ స్కూల్ విద్యార్థులు కలిపి సుమారు 600 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్లకార్డులు, నినాదాలతో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీ విజయ కోదండరామ ఆశ్రమం అధ్యక్షులు టిటివి రమణమూర్తి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచులను వినియోగించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కలిగించి వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సిహెచ్ భాస్కరరావు, కోటగిరి నారాయణరావు ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో రాజాం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, పోలీస్ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయిశ్రీ, వ్యాయామ ఉపాధ్యాయు లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భవాని, సిబ్బంది, వైజ్ స్కూల్ యాజమాన్యం, మానవతా సంస్థ ప్రతినిధి బొత్స జానకిరామ్, ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు, రెడ్డి శ్రీనివాసరావు లావేటి గోవిందరావు తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల భారీ ర్యాలీ ద్వారా సంతకవిటి పరిసర ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజల్లో మంచి అవగాహన ఏర్పడింది. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# గడ్డికారంలో ఇంటిపై కూలిన చెట్టు... ముగ్గురికి గాయాలు



**సీతంపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన వర్షాలకు గడ్డి కారం గిరిజన గ్రామంలో ఇంటిపై చెట్టు పడిపోవడంతో ముగ్గురికి గాయాలు తగలడంతో వారిని సీతంపేట ఏరియా ఆసు పత్రికి వైద్య నిమిత్తం గ్రామస్తులు తీసుకువచ్చారు. కిల్లక సోమయ్య తన ఇల్లును శాశ్వత గృహంగా నిర్మించుకుంటుండగా ప్రక్కనే ప్రస్తుతం ఉండడానికి రేకుల షెడ్డు వేసుకున్నాడు. ఆ షెడ్డులో భార్య అప్పమ్మ కుమార్తె విజయ్ కలిసి ఉంటున్నారు. ఒక్కసారి గా చెట్టు రేకుల ఇంటిపై పడడంతో ఆ సమయంలో ఇంటి వద్దనే సోమయ్య కుటుంబ సభ్యులు ఉన్నారు. ఒకసారి చెట్టు ఇంటి మీద పడడంతో రేకులన్నీ విరిగిపోవడంతో వారి మీద రేకులు పడిపోయాయి దీంతో తీవ్ర గాయాలు పాలవడంతో వెంటనే అంబులెన్స్‌లో సీతంపేట ఏరియా ఆసుపత్రికి వైద్య నిమి త్తం గ్రామస్తులు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు జరిగిన సంఘటనపై వివరాలు సేకరించి నివేదికను తహసిల్దార్‌కు అందజేయడం జరిగిందని వీఆర్వో సుబ్బారావు తెలిపారు.

# కృష్ణాపురం రోడ్డుకు రూ.2 కోట్లు మంజూరు



## ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి కమిటీ ఛైర్మన్ కూన

**ఆమదాలవలస, ఆగస్టు24 ప్రభాతవార్త:**

మున్సిపాలిటీలో రెండవ వార్డు కృష్ణాపురం నుండి సిఎస్‌పి రోడ్డు లక్ష్మడిపేట వరకు 2 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాపురం నుండి లక్ష్మడుపేట వరకు ఒక కిలోమీటర్ 80 అడుగుల పొడవు గల రోడ్డును పాలనాపరమైన అనుమతులు మంజూరైనట్లు తెలిపారు. ఈ రోడ్డు వేయడం వలన పురపాలక సంఘంలో ప్రజలకు మెరుగైన సేవలకు, అభివృద్ధికి ఈ రోడ్డు చాలా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. ఈ నిధులు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణకి ఎమ్మెల్యే రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థినికి జాతీయ స్థాయి బహుమతి

**ఆముదాలవలస, ఆగస్టు 24, ప్రభాతవార్త :**



శ్రీ వాణీ విద్యా నికేతన్‌లో ఏడవ తరగతి చదువుతున్న పి.పరిమళ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన విశ్వం ఎడ్యుటెక్ నిర్వహించిన జాతీయ స్థాయి స్పెల్ బీ పోటీల్లో తృతీయ బహుమతి సాధించిందని ప్రిన్సిపాల్ బలివాడ సంపత్ కుమార్ తెలిపారు. జిల్లా, జోనల్ స్థాయిల్లో విజేతగా నిలిచి, ఫైనల్స్ పోటీల్లో అనర్గళంగా సమాధానాలు చెప్పి ప్రశంసా పత్రంతో పాటు మెడల్ గెలుచుకున్న పరిమళను, శిక్షణ ఇచ్చిన టీచర్లను శ్రీ వాణీ విద్యా నికేతన్ అధినేతలు బలివాడ వేంకటేశ్వర్లు, బలివాడ నారాయణమూర్తి సోమవారం అభినందించారు.

# రక్తదానంతో ప్రాణదాతలుగా నిలుద్దాం



**కొత్తూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త**

స్థానిక కొత్తూరు పంచాయతీ పరిధిలో విశ్వబంధుత్వ దినోత్సవాన్ని పురస్కరించుకున్న సందర్భంగా శివదర్శన్ భవన్‌లో బ్రహ్మకుమారీస్ రాజయోగ విద్యాలయం ఆధ్వర్యంలో, రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లోతుగెడ్డ తులసి వరప్రసాద్‌రావు, ఎస్సై వెంకటేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి వరప్రసాద్‌రావు మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎస్సై కె.వెంకటేష్ మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. అనంతరం ఆయనే స్వయంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సభ్యులు, లోతుగెడ్డ లక్ష్మీనారాయణ, కోయిలాపు శ్రీనివాసరావు, పడాల వెంకటకృష్ణ, పెద్దిన అమర్, పొగిరి రవి, పడాల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో మరిచిపోయిన విలువైన బ్యాగ్‌ను అప్పగించిన సీఐ

**రాజాం, ఆగస్టు 24, ప్రభాతవార్త :**



గత రెండు రోజుల క్రితం తూర్పుగోదావరి నుంచి రాజాం బంధువులు ఇంటికి శుభకార్యం కోసం ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సులో స్వాతి అనే మహిళ తన బ్యాగ్‌ను బస్సులోనే మర్చిపోయారు. ఆ మరిచిపోయిన బ్యాగ్‌లో సుమారు ఒకటిన్నర తులాల బంగారం, 8 వేలు నగదు ఉన్నాయి. ఒక్కసారి బ్యాగ్ కనిపించకపోవడంతో ఆందోళనకు గురై రాజాం పోలీసులను ఆశ్రయించారు. వెంటనే పట్టణ సీఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలోని పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో బస్సును గుర్తించి దర్యాప్తు చేపట్టారు. బస్సు డ్రైవర్‌ను సంప్రదించగా, డ్రైవర్ సీట్ల మధ్యలో బ్యాగ్‌ను గుర్తించి రాజాం పోలీసులకు సమాచారం అందించారు.పోలీసుల ఆధ్వర్యంలో బంగారం, నగదుతో కూడిన బ్యాగ్‌ను ఆమెకు సురక్షితంగా అప్పగించారు. ఆమె ఎంతో ఆనంద పడుతూ పోయిన బ్యాగు తిరిగి అప్పజెప్పినందుకు గాను ఎస్పీ ఏ.ఆర్.దామోదర్‌కు అలాగే రాజాం పట్టణ సీఐ నవీన్ కుమార్‌కు మరియు మిగతా పోలీసు సిబ్బందికి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.

# కంటి చూపుపై అప్రమత్తత అవసరం

**కొత్తూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త :**



కురుగాం పీహెచ్‌సీ పరిధిలోని శ్రీరాజ్ శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో 313 మంది విద్యార్థులకు ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య కంటి పరీక్షలు చేశారు. వారిలో 22 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. వీరికి ప్రభుత్వం త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అందించనుంది. పాఠశాల డైరెక్టర్ భూలక్ష్మి, హెచ్ఎం కె.తిరుపతిరావు, జి.సింహాచలం మాస్టర్ సహకారంతో పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విటమిన్ ఎ సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవడంతో పాటు తగినంత నీరు తాగాలని, సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# ఇంటింటికీ కూటమి ప్రభుత్వం

**సంతకవిటి, ఆగస్టు 24, ప్రభాతవార్త :**



ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న కొల్ల అప్పలనాయుడు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కొల్ల అప్పలనాయుడు సోమవారం సంతకవిటి మండలం గారన్నాయుడుపేట గ్రామంలో 'రెండేళ్ల నమ్మకంసంక్షేమ విజయాలు,ప్రజా పాలనఇంటింటికీ అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌తో కలిసి కృషి చేస్తానని కొల్ల అప్పలనాయుడు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొల్ల అప్పలనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులు,మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు సహా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.అనంతరం అదే గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన కనుగుల చిన్నమనాయుడు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తారపురం పంచాయతీ టీడీపీ నాయకులు, గారన్నాయుడుపేట గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్‌కు 14 వినతులు



**సీతంపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

ఐటిడిఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా గ్రీవెన్స్‌కు 14 వినతులు వచ్చినట్లు పిఓ పవర్ స్వప్నిల్ తెలిపారు. ప్రజా గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలు సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి పి.నారాయుడు. పీహెచ్ఓ వెంకట గణేష్. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయ పార్వతి. వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సాగునీటి కోసం కళింగదళ్ ప్రాజెక్టు వద్ద జలహారతి : గౌతు శిరీష

**శ్రీకాకుళం (మందస), ఆగస్టు 24 ప్రభాతవార్త :**



రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మందస మండలంలోని కళింగదళ్ ప్రాజెక్టు వద్ద పలాస శాసనసభ్యులు గౌతు శిరీష సోమవారం జలహారతి కార్యక్రమంలో పాల్గొని, ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కళింగదళ్ ప్రాజెక్టు నీటితో ఆయకట్టు పరిధిలోని రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుని రైతులు మంచి దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మందస మండల అధ్యక్షులు భావన దుర్యోధన గారు శాలిన మాధవరావు, దాసరి తాతారావు, లబ్బ రుద్రయ్య, తమిరియా భాస్కరరావు, రట్టి లింగరాజు, నవీన్, చంద్రశేఖర్, ఈశ్వరరావు, సంతోష్ పండా దేబాసిస్ పండా బాలకృష్ణ మాస్టారు సురేంద్ర మాస్టారు బాబురావు, భీమారావు, హడియా కృష్ణ ఇతర కూటమి నాయకులు స్థానిక నాయకులు అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు పార్టీ వంచనపై బీసీ గర్జనలో చింతాడ



**ఆముదాలవలస, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

వైసిపి కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో సోమవారం వెన్నుపోటు పార్టీ వంచనపై బీసీ గర్జన కార్యక్రమంలో ఆముదాలవలస సమన్వయకర్త చింతాడ రవికుమార్ పాల్గొని మాట్లాడారు. బీసీలకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వెన్నుపోటు తప్ప ఇంకేం రకమైన మేలు జరగలేదని అన్నారు. బీసీలకు వెన్నుపోటు వంచన చేసిన కూటమి ప్రభుత్వం మాయమాటలు చెబుతుందని అన్నారు. వంచనకు వ్యతిరేకంగా బీసీ గర్జన కార్యక్రమాన్ని వైసీపీ నిర్వహించ తలపెట్టిందని అన్నారు. హక్కులు, ఆత్మగౌరవం, న్యాయం కోసం వైసిపి పోరాటం చేస్తుందని తెలిపారు. బీసీలు అంటే తెలుగుదేశం పార్టీకి గిట్టదని వారిని అనగదొక్కేందుకే ప్రయత్నాలు చేస్తుంటారని విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగే వరకూ గర్జనలో పోరాటం చేస్తామని తెలిపారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో పలువురు నాయకులు బీసీ గర్జనపై సమాచారాన్ని తెలుసుకుని, వాటికి అనుగుణంగా కార్యరూపం దాల్చాలని, అధిష్టానం పిలుపు మేరకు గ్రామస్థాయి వరకు బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



## జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం, ఆగస్టు 24, ప్రభాతవార్త :**

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, చట్ట పరిధిలో పరిష్కర చర్యలు చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్)లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి జిల్లా ఎస్పీ మొత్తం 56 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, వారితో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా జాప్యానికి తావు ఉండరాదని స్పష్టం చేశారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో నేరుగా ఫోన్‌లో (జూమ్ కాన్ఫరెన్స్) ద్వారా మాట్లాడి, ఆయా ఫిర్యాదులపై తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కుటుంబ వివాదాలు, పౌర సంబంధిత సమస్యలు, ఆస్తి వివాదాలు, మోసపూరిత ఘటనలు,సైబర్ మోసాలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 56 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి.

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, ఆగస్టు 24 ప్రభాతవార్త :**



కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదాములను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాము ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘా పనితీరును పరిశీలించిన ఆయన, 24 గంటల పోలీసు బందోబస్తు వివరాలపై ఆరా తీశారు. అనంతరం లాగ్ పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్ల నిర్వహణను సరి చూసి, విధుల్లో ఉన్న రెవెన్యూ, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేయడంతో పాటు గోదాము భద్రతలో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, కలెక్టర్ కార్యాలయ సి సెక్షన్ సిబ్బంది ఉన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 171 అర్జీలు

## గ్రీవెన్స్‌కు జిల్లా స్థాయి అధికారులే హాజరు కావాలి : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి ప్రజల నుంచి 171 వినతులు నమోదయ్యాయి. సాయంత్రం 6.50 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా అందిన ఈ ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు మాత్రమే హాజరు కావాలని, సెకండ్ లెవెల్ అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని తేల్చి చెప్పారు. ప్రజలు ఇచ్చే అర్జీలను స్వయంగా జిల్లా అధికారులే పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.

### రెవెన్యూ శాఖకే అత్యధిక వినతులు :

పీజీఆర్ఎస్‌కు అందిన మొత్తం 171 అర్జీల్లో అత్యధికంగా రెవెన్యూ (సీసీఎల్ఏ) శాఖకు సంబంధించి 88 వినతులు వచ్చాయి. పంచాయతీ రాజ్ శాఖకు 18, సర్వే సెటిల్మెంట్స్ మరియు ల్యాండ్ రికార్డ్స్ 9, సెర్ప్ 9, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 9, విద్యుత్ శాఖ 8, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు 6, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ 4, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 3, సమగ్ర శిక్ష 3 చొప్పున అర్జీలు నమోదయ్యాయి. అదేవిధంగా ఏపీ ఎస్సీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, జలవనరులు, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖలకు చెరో 2 చొప్పున వినతులు వచ్చాయి. గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, గ్రామీణాభివృద్ధి, ఏపీఎస్ఆర్టీసీ, హౌసింగ్ కార్పొరేషన్, పోలీసు, సివిల్ సప్లైస్, వ్యవసాయ శాఖ, మహిళా శిశు సంక్షేమం, టిడ్కో, మత్స్య శాఖ, ఆర్థిక శాఖలకు చెరో 1 చొప్పున అర్జీలు అందినట్లు అధికారులు వెల్లడించారు.

# కంబాలరాయుడుపేటలో రూ.20 లక్షలతో నూతన హెల్త్ సెంటర్ ప్రారంభం

**పలాస, ఆగస్టు 24 ప్రభాతవార్త :**



వజ్రపుకొత్తూరు మండలం కంబాలరాయుడుపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన నూతన హెల్త్ సెంటర్‌ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన హెల్త్ సెంటర్ అందుబాటులోకి రావడంతో కంబాలరాయుడుపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పుచ్చ ఈశ్వరరావు, కర్ని రమణ, గోవింద పాపారావు, దానేష్, వాసు, రామారావు, ఇతర నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# సుమ్మాదేవి జంక్షన్ నుండి ..కిల్లోయి రహదారి అభివృద్ధికి శంకుస్థాపన

## రూ.5.72 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, ఆగస్టు 24, ప్రభాతవార్త :**

పలాస నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మందస మండలంలో మరో కీలక రహదారి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. మందస మండలం ఎన్‌హెచ్ 16 సుమ్మాదేవి జంక్షన్ నుంచి కిల్లోయి వరకు రూ.5.72 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పలాస శాసనసభ్యులు గౌతు శిరీష శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రజల ప్రయాణ ఇబ్బందులను తొలగించడం లక్ష్యంగా రహదారుల అభివృద్ధి పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. సుమ్మాదేవి జంక్షన్ నుంచి కిల్లోయి వరకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడటంతో పాటు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మందస మండల అధ్యక్షుడు కార్యదర్శులు మండల ముఖ్య నాయకులు స్థానిక టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.



## చిన్నారి సృజనకు స్క్రాచ్ బుక్

బుజ్జాయిల కలల ప్రపంచాన్నంతా కళ్ల ముందు ఆవిష్కరించేలా చేస్తుంది 'స్క్రాచ్ బుక్' ఇందులో పేజీపై పాపాయి గీసే ప్రతి గీత రంగుల వారివిల్లుగా ఆరిపోతుంది. కళాప్రపంచాన్ని వారెదుట ప్రత్యక్షమయ్యేలా చేసే ఈ బుల్ల పుస్తకం గురించి తెలుసుకుందాం..

ఆర్ట్.. చిన్నా, పెద్ద సైజుల్లో మార్కెట్‌లో లభ్యమయ్యే 'ఆర్ట్ స్క్రాచ్ బుక్‌లోవన్నీ నల్లని పేజీలే. ఈ డ్రాయింగ్ బుక్‌పై చెక్క. పెన్సిల్‌నే ఉపయోగిం చాలి. కందేలు, ఏనుగు, ప్రకృతిదృశ్యం, సూర్య చంద్రులు, అంతరిక్ష మంటూ మనసు కు నచ్చిన వాటిని పెన్సిల్‌తో ఈ పేజీలపై గీస్తే చాలు. రంగురంగుల బొమ్మలు ప్రత్యక్షమవుతాయి. చిన్నారుల సృజనాత్మకతను వెలికి తీస్తాయి. పిల్లలు గీసే ఈ చిత్రలేఖనాలను జ్ఞాపకాలుగా ఫ్రేమ్స్ చేసివారి గదికి అలంకరణగా మార్చితే చాలు. వారి కళ్లల్లో ఆనందం ఇంటినంతటినీ కళకళలాడేలా చేస్తుంది. ప్రేమగా.. స్క్రాచ్ పేపర్‌నోట్ బుక్‌లో తమ మనసులోని మాటకు పిల్లలు రంగులద్దొచ్చు. ప్రత్యేక రోజుల్లో అమ్మానాన్నలకు, స్నేహితులకు ప్రేమగా ఈ పేజీలపై రంగురంగుల అక్షరాలతో శుభాకాంక్షలు రాయొచ్చు. ఆరి మనసులో భావాలను అందంగా తీర్చిదిద్ది మరీ కానుకగా అందించొచున.వీటిని తల్లిదండ్రులు ఫ్రేమ్‌లుగా మార్చి ఇంటి అలంకరణలోనూ భాగం చేసుకోవచ్చు. ఇంట్లోనే స్వయంగా.. చిన్నారుల ఆలోచనలను రంగులుగా మార్చే స్క్రాచ్ బుక్‌ను ఇంట్లోనూ తయారు చేసుకోవచ్చు. ముందుగా దళసరి షీట్‌ను సిద్ధం చేసుకొని దానిపై రంగురంగుల క్రేయాన్స్‌తో పేజి మొత్తంగా గీయాలి. రెండు చెంచాల సబ్బు నీటిలో నలుపు రంగు అక్రిలిక్ పెయింట్ గంటలు అరనిస్తేచాలు.

ఆర్ట్ స్క్రాచ్ పేజీ సిద్ధమైనట్టే.

## ఫేస్‌వాష్ వాడుతుంటే..

మీ చర్మ సౌందర్యానికి పేస్‌వాష్ ఎంతగానో ఉపయోగపడు తుంది. ఎవరినో గుడ్డిగా అనుసరించక.. మీకు అనువైనదేదో మీరే ఎంచుకోండిలా..



ముఖం శుభ్రం చేసుకోవడానికేగా.. ఏదైతేనేం చాలామంది ఇలాగే అనుకుని అశ్రద్ధ చేస్తారు. క్రీములపై పెట్టన శ్రద్ధ దీనిపై పెట్టరు. కానీ అదే తగదు. మీది జిడ్డుచర్మం, యాక్నే కూడా ఉంటే జెల్, క్లే రకాలను ఎంచుకోండి. ఇవి నూనెల విడుదలనుతగ్గించడమే కాదు..యాక్నేకి కారణ మయ్యే బ్యాక్టీ రియానూ దూరం చేస్తాయి. పొడి, సెన్సిటివ్ చర్మాల వాళ్లకి క్రీమ్ తరహావి నప్పు తాయి. ఫోమ్ క్లెన్సర్లు కాంబి నేషన్ చర్మం ఉన్నవారికి సరిపోతాయి. అదే మిసెల్లర్ రకాలనుకోండి.. ఏచర్మరకమైనా ఎంచుకోవచ్చు. ఇక యాక్నే, బ్లాక్, వైట్ హెడ్స్ ఇబ్బంది పెడుతోంటే సాల్సిలిక్ యాసిడ్, బెంజైల్ పెరాక్సైడ్ ఉండేలా చూసుకోవాలి. టీట్రీ ఆయిల్ రకాల్లోని యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలూ యాక్నేకి చెక్ పెడతాయి. చర్మం పొడిబారి ముడతలు, గీతలు వస్తోంటే హైలురోనిక్ యాసిడ్, సెరమైడ్ రకాలు కావాలి. ఇవైతే కావాల్సిన తేమను అందించి, స్కిన్ నిగనిగలాడేలా చేస్తాయి. చరనమం నునుపుగా కనిపించాలి. పిగ్మెంటేషన్ పోవాలంటే నియాసినమైడ్ చక్కని పరిష్కారం.. మీ ఫేస్‌వాష్‌లో దీనికి చోటివ్వాల్సిందే. చర్మం తీరేదైనా.. ఎంచుకున్నా క్లెన్సర్‌లో సల్ఫేట్స్, కృత్రిమ, సింథటిక్ సువాసనలు, ఆల్కహాల్, థాలేట్స్, పారాబెన్స్ వంటివి ఉండకుండా చూసుకోండి. ఇవి చర్మానికి హాని కలిగించడమే కాదు.. అప్పటికే ఉన్న సమస్యలనీ తీవ్రతరం చేయగలవు. కాబట్టి..

ఎంచుకునేప్పుడే సరిచూసుకోండి. ▫



## వాన జల్లు కురువగానే..

ఎన్ని సార్లు శుభ్రం చేసు కున్నా ముఖం జిడ్డుగా మారడం, ఎంత దువ్వుకున్నా జుట్టు పిచ్చుక గూడులా తయార వడం.. వర్షాకాలంలో అధిక హ్యూమిడిటీ వల్ల తలెత్తే సమస్యలివి! ఇలాంటి వాతావరణాన్ని ఎదుర్కొని అందాన్ని సంరక్షించుకోవడ మంటే సవాలనే చెప్పాలి. ముఖ్యంగా కుదుళ్ల జిడ్డుగా మారడం, జుట్టు రాలడం, గడ్డిలా తయారవడం.. వంటి కేశ సంబంధిత సమస్యలు ఈ కాలంలో అమ్మాయిలకు ఎక్కువగా ఎదురవు తుంటాయి. అయితే జుట్టు ఆరోగ్యాన్ని సంరక్షించుకునే క్రమంలో కొన్ని చిట్కాలు పాటిస్తే హ్యూమిడిటీలోనూ కేశాలపట్టులా మెరిపించ వచ్చని చెబుతున్నారు చిట్కాలేంటో తెలుసుకుందాం..

**వానలో తడిశారా? ...** వానలో తడవడమంటే అందరికీ ఇష్టమే.. ముఖ్యంగా అమ్మాయిలైతే వర్షాన్ని మరింతగా ఎంజాయ్ చేస్తారు. అయితే ఇలా తడిసిన తర్వాత జుట్టును అలాగే ఆరబెట్టుకోవడం మనలో చాలామందికి అలవాటుకానీ అలా చేయకుండాచల్లటి నీటితో ఓసారి తలస్నానంన చేసి జుట్టు ఆరబెట్టు కోవాలి.

**స్టైలింగా..? వద్దే వద్దు....** జుట్టుతో రోజుకో రకమైన కొప్పు వేసుకోవడం లేదంటే వివిధ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించడం మనకు అలావాటే! అయితే ఈ క్రమంలో వేడి ఉత్పత్తి చేసే హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడక తప్పదు. అలాగని వాడితే జుట్టు ఆరోగ్యందెబ్బతినడం ఖాయం. అసలే హ్యూమిడిటీ కారణంగా జుట్టు గడ్డిలా తయారవుతుంది. దానిపై నుంచి హెయిర్‌స్టైలింగ్ చేశామంటే అది పిచ్చుక గూడులా మారిపోతుంది. కాబట్టి స్టైల్ అంటూ జుట్టును అలాగే వదిలేయడం, వివిధ రకాల హెయిర్ స్టైల్స్ ప్రయత్నించడం, హెయిర్ స్టైలింగ్ టూల్స్ వాడడంకంటే.. చక్కగా పైకి ముడే సుకోవడం/బన్ వేసుకోవడం లేదంటే నీట్‌గా జడ వేసు కోవడం మంచిది.

**నూనె పెట్టుకోవద్దు !.....** జుట్టు, కుదుళ్ల ఆరోగ్యంగా ఉండానికి తరుచు నూనె పెట్టుకోవాలి.,వర్షాకాలంలో మాత్రం ఈ అలవాటును కాస్త తగ్గించు కోవడం మంచిదంటున్నారు. ఎందుకంటే నూనెకు వర్షాకాలంలో ఉండే హ్యూమిడిటీ కూడా తోడవడంతో జుట్టు మరింత జిడ్డుగా మారుతుంది. దీనివల్ల కుదుళ్లలో చుండ్రు, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువ మరి, జుట్టుకు నూనె లేకపోతే ఎలా? అనుకోకడి. నూనెకు బదులు నీటి ఆధారిత సీరమ్స్ వాడవచ్చు. తద్వారా జిట్టు జిడుడ్డగా మారకుండా జాగ్రత్త పడచ్చు. అయితే మరీ అంతగా నూనె పెట్టుకోవాలనుకునే వారు పడుకునే ముందు కుదుళ్ళుజిట్టుకు నూనె పట్టించి.. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేసేయాలి.

**ఇలాంటప్పుడు సీరమ్ మంచిదే !..** కొంతమంది జుట్టు ఎంత దువ్వినా కాసేపటికే చెదిరిపోతుంది. దీంతో పదే పదే దువ్వుకోవడం, ఎక్కడికక్కడ హెయిర్ పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటారు. నిజానికి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటాయి నిజానికి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్ తీసేశాక మరింత గడ్డిలాగా మారుతుంది. అందుకే అలాటి వారు జడ/హెయిర్‌స్టైల్ వేసుకోవడానికి ముందు కాస్త హెయిర్ సీరమ్‌ని అప్లై చేసుఎకుంటే ఫలితం ఉంటుందంట! ▫

## తులసి పవిత్రం



మహిళలు భక్తి శ్రద్ధలతో తులసి మాతను పూజిస్తారు. ఈ తులసి శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైనది. అందుకే శ్రీ మహా విష్ణువును పూజించడానికి తులసిదళం ఉపయోగిస్తారు. దేవతారాధనలో తులసి ఎంతో విశిష్టమైన స్థానం వున్నది. తులసి మొక్కలు పెరటిలో పెంచుతారు. అక్కడ పవిత్రంగా ఉంచాలి. అపరి శుభ్రత ఉండరాదు. తులసి ఆకులను మాత్రమే తుంచాలి. కొమ్మలను విరువకూడదు. పవిత్రమైన మొక్క తులసి మొక్కగా భావించాలి. సమస్త తీర్థాలు, పవిత్ర నదులు, దేవతలు అందరూ తులసి దళాల్లోనే నివసిస్తారు. అనిపురాణాలు చెబుతున్నాయి. గోదాదేవి కళ్యాణం తులసి అలంకరణతోనే జరగడం విశేషం. గంగానదిలో స్నానం చేస్తే ఎంత ఫలితం కలుగుతుందో అంతట ఫల తులసిని పూజిస్తే కలుగుతుంది. పెళ్లికాని యువతులు తులసికోటని ప్రతి నిత్యం పూజిస్తే చక్కటి ఫలితం లభిస్తుంది. తులసి పరిమళం పవిత్రంగా ఉంటుంది. భక్తి శ్రద్ధలతో తులసిని పూజిస్తే చేసిన పాపాలన్నీ పోతాయి ఓమ్‌నమో నారాయణాయ అని తలచి తులసి ఆకు తుంచాలి. ౭తులసి కోట వద్ద సంధ్యా దీపం వెలిగిస్తే శివకేశవులు కొలువుంటారు. శ్రీ కృష్ణుడు, శ్రీ మహావిష్ణువు ఆరాధనలో తులసి దళం వాడకం విశిష్టమైనది. తులసి దళం ప్రాముఖ్యత గురించి విష్ణుపురాణంలో వివరించడం జరిగింది. అనవసరంగా ఎప్పుడు పడితే అప్పుడు తులసి దళాలు తుంచరాదు. పవిత్రమైన తులసి దళాలు తిరుమల శ్రీవారి అలంకారములలో తులసి దళం ఉపయోగిస్తాం. ఇంటి వాకిట తులసి కోట కళకళ లాడుతూ ఉండాలి. ప్రతి నిత్యంఅలికి ముగ్గు వేసి పరిశుభ్రత పాటించాలి. ఆయుర్వేదం లో తులసి ప్రాముఖ్యత అద్భుతంగా వివరించారు. రోజూ రెండు తలసి ఆకులనుతింటే మంచిది ఆరోగ్యకరం.

## జ్ఞాపక వృద్ధికి..



ఒకప్పుడు పెద్దవాళ్లు మాత్రమే మతిమరపుతో బాధపడేవారు. ఇప్పుడలా కాదు. అందరికీ జ్ఞాపకశక్తి తగ్గిపోతోంది. దీనికి ఒత్తిడీ, ఆందోళనే ముఖ్య కారణం. యోగా, వ్యాయామాలతో చాలావరకూ ఒత్తిడి తగ్గుతుంది. మెదడు ఉత్సాహంగా పనిచేయాలంటే.. జీవనశైలి కూడా సరిగ్గా ఉండాలి. రాత్రి పదింటిలోపు పడుకుని ఉదయం ఐదింటికల్లా నిద్రలేవాలి. దాంతో పాటు ఈ ఆహార పదార్థాలనూ క్రమం తప్పకుండా తింటుండాలి. ◉ ఆకలి తీరితే చాలనుకుని అన్నంలో పచ్చడో, రసమో కలిపి తినడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. ప్రొటీన్లు ఉన్న పప్పుధాన్యాలు తినాలి. మంచి పోషకాహారం అందితే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ◉. ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్, యాటీ ఆక్సిడెంట్స్ ఉన్న బాదం, పిస్తా, వాల్‌నట్స్, జీడిపప్పు లాంటివి తినడం వల్లమెదడులో కణాలు పాడు కావు. దాని పనితీరూ మెరుగవు తుంది. ◉. బ్రోకోలీలో మెదడుకు చాలా అవసరమైన కె-విటమిన్ విస్తారంగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తి తగ్గకుండా కాపాడుతుంది. ◉. నేరేడు, స్ట్రాబెర్రీస్, రేగుపండ్లు, ఉల్లి, వెల్లుల్లి, అవొకాడోల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరు బాగుండేలా చేస్తాయి. అప్పుడప్పుడూ డార్క్ చాక్లెట్ తిన్నా మెదడు పనితీరులో సమస్య రాదు. ◉ చివరగా మరో విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఏదో తప్పదన్నట్టుగా కాకుండా. ఆస్వాదిస్తూ తినడం వల్ల ఆహారం చక్కగా వంటబడుతుంది.



## భావోద్వేగాల కలబోత

టాలీవుడ్‌లో కమెడియన్‌గా, విలక్షణ నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రంగస్థలం ఫేమ్ ఆచంట మహేష్ ఇప్పుడు కథానాయకుడిగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు. ఆయన కథానాయకుడిగా, కాంచన దీప్తిరెడ్డి కథానాయికగా రూపొందుతున్న నూతన చిత్రం శివాలయం హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం ఛాంబర్‌లో పూజా కార్యక్రమాలతో సోమవారం ఘనం గా ప్రారంభమైంది. వెంకట్ రెడ్డి నంది స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, ఆధ్యా త్మికతను, భక్తి భావాన్ని మానవ భావోద్వేగాలతో సమ్మిళితం చేస్తూ సాగనుంది. ముహూర్తపు సన్నివేశానికి దిల్ రమేష్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, నటుడు ఘర్షణ శ్రీనివాస్ తొలి క్లాప్ కొట్టారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యవసాయవేత్త కళ్లెం నరసింహారెడ్డితో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరై చిత్రయూనిట్‌కు అభినందనలు తెలిపారు. దేవుడి నేపథ్యంలో వచ్చే కథలకు ప్రేక్షకుల్లో ఎప్పుడూ ఆదరణ ఉంటుందని, ఈ సినిమాలో తాము ఒక మంచి భక్తిరస కథాంశంతో పాటు బలమైన భావోద్వేగాలను చూపించబోతున్నామని చిత్రబృందం పేర్కొంది. ఈ ప్రాజెక్ట్ కోసం గత ఆరు నెలలుగా ప్రీప్రొడక్షన్ పనులు వేగంగా సాగాయని, త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిం చనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.



## ప్రియురాలితో మూడు ముళ్లు

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ప్రిన్స్ సెసిల్ వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. తన సుదీర్ఘకాల ప్రియురాలు సాయి ప్రతిమను ఆయన పెళ్లి చేసుకున్నారు. న్యూజిలాండ్‌లోని అత్యంత రమణీయమైన వనాకా ప్రాంతంలో హిందూ సంప్రదాయ పద్ధతిలో వీరి వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ప్రకృతి ఒడిలో జరిగిన ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో వధువు సాయి ప్రతిమ ఎరుపు రంగు పట్టుచీర, సంప్రదాయ ఆభరణాలతో రాయల్ లుక్‌లో మెరిసిపోగా.. వరుడు ప్రిన్స్ ఐవరీ కలర్ ప్రింటెడ్ పైజామాలో రాజకుమారుడిలా కనిపించారు. వీరిద్దరి ప్రేమ ప్రయాణం ఒక ఆసక్తికర పరిణామంతో మొదలైంది. ప్రముఖ నటుడు ప్రియదర్శి ద్వారా ఒక కామన్ ఫ్రెండ్ పెళ్లిలో ప్రిన్స్, సాయి ప్రతిమలకు తొలిసారి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కొద్దిరోజుల్లోనే స్నేహంగా, ఆ తర్వాత ప్రేమగా మారి ఇప్పుడు పెళ్లి పీటల వరకు తీసుకెళ్లింది.

# తెర

## సూరి కోసం అప్సరసలు ఎందుకు వచ్చారు?



ఒకప్పుడు కామెడీ కింగ్‌గా వరుస విజయాలతో అలరించిన అల్లరి నరేష్, గత కొన్నేళ్లుగా సీరియస్ కథాంశాలు ఉన్న సినిమాలు చేస్తూ వస్తున్నారు. నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను సాధించలేకపోయారు. ఈ క్రమంలో మళ్లీ తనకు అలవాటైన సొంత జోనర్ వైపు అడుగులు వేస్తూ, అవుట్ అండ్ అవుట్ ఫన్ అండ్ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా రంభ ఊర్వశి మేనక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ పతాకాలపై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి చంద్రమోహన్ చింతడ దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ఆకట్టుకోగా, సెప్టెంబర్ 4న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో మేకర్స్ తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. చిన్నతనం నుంచి సూరి (అల్లరి నరేష్) దేవలోకం నుండి రంభ, ఊర్వశి, మేనక అనే ముగ్గురు అప్సరసలు భూమిపైకి వచ్చి తన కోరికలు తీరుస్తారని గట్టిగా నమ్ముతుంటాడు. అనుకోకుండా దేవేంద్రుడికి తెలియకుండా ఆ ముగ్గురు అప్సరసలు సూరి కోసం భూమిపైకి వస్తారు. ఈ విషయం తెలుసుకున్న దేవేంద్రుడు ఆగ్రహంతో వారి శక్తులను తీసివేస్తాడు. దీంతో సూరి ఆశలు ఆవిరైపోతాయి. అసలు సూరి కోసం వారు ఎందుకు వచ్చారు? ఆ తర్వాత ఎదురైన విచిత్రమైన, హాస్యభరితమైన పరిస్థితులు ఏంటి? దేవేంద్రుడికి సూరిపై ఉన్న కోపానికి కారణమేంటి? సూరి అసలు కోరికలు నెరవేరాయా లేదా? అనేదే ఈ చిత్ర ప్రధాన కథాంశం. అల్లరి నరేష్ తనదైన కామెడీ టైమింగ్, పంచ్ డైలాగులతో ట్రైలర్‌ను ఆద్యంతం వినోదాత్మకంగా నడిపించారు. దర్శకుడు బోయపాటి శ్రీను సిగ్నేచర్ హావభావాలను ఇమిటేట్ చేయడం, అలాగే చివర్లో ఓజీ సినిమాలోని వాషీ.. ఓ వాషీ డైలాగ్‌ను తన శైలిలో పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సిద్ధార్థ్ మల్హోత్రా, తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న బాలీవుడ్ భారీ చిత్రం ది వీవాన్ నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. దీపక్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టీజర్ విడుదల తేదీని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 25న టీజర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వెల్లడించారు. తాజాగా సూర్యాస్తమయం తర్వాత ఎక్కడికి వెళ్లడం నిషిద్ధమో.. కథ అక్కడి నుంచే మొదలవుతుంది.

## చీకటి పడ్డాక నిషిద్ధ ప్రాంతం నుంచే..

సెప్టెంబర్ 25న ఆ గర్జన వినిపించబోతోంది అనే శక్తివంతమైన డైలాగ్‌తో మేకర్స్ కొత్త వీడియో గ్లింప్స్‌ను విడుదల చేశారు. శతాబ్దాలుగా ఎదురుచూస్తున్న ది వీవాన్ ఎవరు? అతడి రహస్యమేంటి? అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ కథనం సాగనుందని తెలుస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాను ఇప్పటివరకు చూడని విభిన్నమైన అవతార్‌లో చూపించబోతుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అరుణాభ్ కుమార్ కథను అందించిన ఈ చిత్రాన్ని బాలాజీ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్, అరుణాభ్ కుమార్, నీరజ్ కొఠారి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సునీల్ గ్రోవర్, మనీష్ పాల్, శ్వేతా తివారీ, సోనియా అన్ను కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

## ధర్మాధర్మాల మధ్య పోరు



హనుమాన్ ప్రపంచవ్యాప్త విజయం తర్వాత ప్రశాంత్ వర్మ క్రియేటివ్ యూనివర్స్ నుంచి రాబోతున్న అత్యంత ప్రతిష్టాత్మక పౌరాణిక ఫాంటసీ చిత్రం మహాకాళి. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ తాజాగా విడుదల చేసిన శుక్రాచార్య వార్ క్రై గ్లింప్స్ ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల ధురంధర్ చిత్రంతో ఆకట్టుకున్న బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా, ఈ సినిమా ద్వారా తెలుగులోకి అరంగేట్రం చేస్తూ అసుర గురువు శుక్రాచార్యుడిగా కనిపించనున్నారు. పొడవైన తాపసి గడ్డం, రుద్రాక్షలు, జటాజూటంతో గుర్తు పట్టలేనంత తీవ్రమైన విలనిజం నిండిన అక్షయ్ ఖన్నా లుక్ ఈ గ్లింప్స్‌కి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గ్లింప్స్‌లో శంకరాచార్య గొంతుతో సాగే ఏది ధర్మం.. ఏది అధర్మం? అనే ప్రశ్నలు దేవతలు, అసురుల మధ్య ఉన్న వైరాన్ని లోతుగా విశ్లేషించేలా ఉన్నాయి. క్షీ రసాగర మథనంలో అమృతం కేవలం దేవతలకే దక్కడం, అసురులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ సాగే డైలాగ్స్ ధర్మాధర్మాల గీతను ప్రశ్నించేలా రూపొందించారు. వీడియో ముగింపులో నటి శ్రియా రెడ్డి పెద్దమ్మ చూస్తుంది రా!... అంటూ పవర్‌ఫుల్ అవతారంలో మెరిసి సర్‌ప్రైజ్ చేశారు. భూమి శెట్టి, రోహిత్ సరాఫ్, సముద్రఖని తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని 2027 జనవరి 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ఆర్కేడీ స్టూడియోస్ అధికారికంగా ప్రకటించింది.



## 1500 మందితో డబ్బింగ్

దర్శధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబుల క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ పాన్ వరల్డ్ మూవీ వారణాసి. గ్లోబల్ ప్రేక్షకులను రీచ్ అవ్వడం కోసం ఈ చిత్రాన్ని 50 కంటే ఎక్కువ భాషల్లో డబ్బింగ్ చేయాలని జక్కన్న నిర్ణయించారు. ప్రస్తుత ట్రెండ్ ప్రకారం సింథటిక్ వాయిస్ ఉపయోగించి సులభంగా డబ్బింగ్ చేసే వెసులుబాటు ఉన్నప్పటికీ, రాజమౌళి మాత్రం నాణ్యత, సహజత్వంకే ప్రాధాన్యతనిస్తున్నారు. ఏ దేశ ప్రేక్షకుడు చూసినా ఆ పాత్రలోని భావోద్వేగాలు నేరుగా కనెక్ట్ అవ్వాలనే ఉద్దేశంతో ఒరిజినల్ వాయిస్ ఆర్టిస్టులనే ఎంపిక చేస్తున్నారు. దీని కోసం దాదాపు 1500 మందికి పైగా డబ్బింగ్ ఆర్టిస్టులతో ఆడిషన్లు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## సబ్‌స్క్రిప్షన్ లేకుండా ఓటీటీ ప్లాట్‌ఫామ్

సామాజిక సేవా సంస్థ యువర్ బ్యాకర్స్ ఫౌండేషన్ డిజిటల్ వినోద రంగంలోకి అడుగుపెడుతూ యువర్ బ్యాకర్స్ ప్లే పేరుతో ప్రపంచంలోనే మొట్టమొదటి లాభాపేక్ష లేని డిజిటల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించింది. నగరంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ వేడుకకు తమిళ చిత్రసీమకు చెందిన ఫెఫ్సీ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి, సీనియర్ నటుడు ఎస్వీ శేఖర్ తదితర ప్రముఖులు హాజరై యాప్‌ను ప్రారంభించారు. ఈ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో సినిమాలు చూసేందుకు ఎలాంటి సబ్‌స్క్రిప్షన్ లేదా నెలవారీ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. వీక్షకులు ఉచితంగానే సినిమాలు తిలకించవచ్చని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కిశోర్ ఆదిత్య తెలిపారు.

## పుస్తక రూపంలో రజనీకాంత్ జీవితకథ

సూపర్ స్టార్ రజనీకాంత్ తన సుదీర్ఘ సినీ ప్రయాణాన్ని, వ్యక్తిగత అనుభవాలను పుస్తక రూపంలో అభిమానులకు అందించబోతున్నారు. ఈ విషయాన్ని ఆయన కుమార్తె సౌందర్య రజనీకాంత్ ఒక ఇంటర్వ్యూలో అధికారికంగా వెల్లడించారు. ఐదు దశాబ్దాల సినీ ప్రయాణంలో రజనీ సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లతో ఈ పుస్తకం ప్రత్యేకంగా రూపుదిద్దుకుంటోంది. పరమహంస యోగానంద రాసిన ఒక యోగి ఆత్మకథలాగే ఈ పుస్తకం కూడా తరతరాలకు స్ఫూర్తినిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.



మూవింగ్ డ్రీమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై మేరుం భాస్కర్ నిర్మాణంలో, జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ధర్మస్థల నియోజకవర్గం.

## మైసూరు ప్యాలెస్‌లోన ఉండాల్సిందాన్ని..

తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన న్యాయం చేయరా దేవుడా థియేట్రికల్ ఎక్స్‌టెండెడ్ వీడియో సాంగ్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటూ ట్రెండ్ అవుతోంది. ఆస్కార్ అవార్డ్ గ్రహీత, ప్రముఖ గేయ రచయిత చంద్రబోస్ ఈ పాటకు శక్తివంతమైన సాహిత్యాన్ని అందించగా, ఆయన చేతుల మీదుగానే ఈ సాంగ్‌ను విడుదల చేశారు. స్టార్ సింగర్ సునీత ఉపద్రష్ట తన మధురమైన, హుషారైన గాత్రంతో ఆలపించగా, సంగీత దర్శకుడు మహావీర్ యేలేందర్ అదిరిపోయే మాస్ బీట్‌ను సమకూర్చారు. ఈ పాటకు శ్రష్టి వర్మ అద్భుతంగా డ్యాన్స్ చేయడంతో పాటు, స్వయంగా కొరియోగ్రఫీ కూడా చేయడం విశేషం.

## శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల తేదీలు ప్రకటన

**అక్టోబర్ 1 నుంచి నవంబర్ 11 వరకు (నెల పండుగ) వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు -అక్టోబర్ 26న తోలేళ్ళ ఉత్సవం -అక్టోబర్ 27న సిరిమాను ఉత్సవం -నవంబర్ 03న తెప్పోత్సవం -నవంబర్ 04న ఉయ్యాల కంబాల -ఆలయ సహాయ కమిషనర్ కె.శిరీష**



విజయనగరం, ఆగస్టు 24, ప్రభాతవార్త:

విజయనగరం ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మ వారి జాతర మహోత్సవాలకు సంబంధించిన కార్యక్రమాల తేదీలను ఆలయ సహాయ కమిషనర్ కె.శిరీష, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు ప్రకటిం చారు. సోమవారం ఆలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికే యుల సమావేశంలో శిరీష మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీ నుంచి నవంబర్ 11వ తేదీ వరకు నెల రోజులు పాటు అమ్మవారి ఆలయం లో వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతర మహోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 1న మండల దీక్ష ప్రారంభం కానుందని తెలిపారు. అదే రోజు ఉదయం 8 గంటలకు మండల దీక్ష ప్రారంభ కార్యక్రమం, ఉదయం 9.30 గంటలకు చదురు గుడి వద్ద, 11.00 గంటలకు వనం గుడి వద్ద పందిరి రాట వేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 22న అష్టమి సందర్భంగా అర్ద మండల దీక్ష ప్రారంభం, అక్టోబర్ 26న తోలేళ్ళ ఉత్సవం, అక్టోబర్ 27న సిరిమాను ఉత్సవం, నవంబర్ 03న తెప్పోత్స వం, నవంబర్ 10న ఉయ్యాల కంబాల ఉత్సవం నిర్వహించనున్నారు. అదేవిధంగా నవంబర్ 7న కలశ జ్యోతి ఊరేగింపు, నవంబర్ 11న చండహోమం, పూర్ణాహుతి, మండల దీక్ష విరమణ జరుగుతాయని వివ రించారు. జాతర మహోత్సవాలకు భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎటువంటి అసౌక ర్యం కలగకుండా ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు జాతర మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. పాత్రికేయుల సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు కె.కామేశ్వరరావు, డి.కృష్ణమూర్తి, కె.గోపాలరెడ్డి, పి.రామయ్య పంతులు, యల్.స్వాతి కుమారి, ఎల్ కుమారి, వి.వెంకట లక్ష్మి, కె తులసి, డి.పద్మావతి, పాల్గొన్నారు.

## గోల్డెన్ బుక్ అవార్డ్, జీనియస్ బుక్ ఆఫ్ అవార్డు సాధించడం అభినందనీయం ఎమ్మెల్యే

బొబ్బిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త



బొబ్బిలి బేబీనాయన సౌజన్యంతో జానపద కళా కారులు ప్రపంచ దినోత్సవం సందర్భంగా రెండు రికార్డులు సాధించడం చాలా అభినందనీయమని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. సోమవారం దర్బార్ మహల్లో ఆదివారం జానపద కళాకారుల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఆగస్టు 22న ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా కోలా బలరాం మేషారు ఆధ్వర్యంలో బొబ్బిలి నియోజకవర్గ కళాకారులు (3333 మంది కళాకారులు) మెన్నా రాజా కాలేజ్ (గ్రౌండ్ నుంచి వేణుగోపాల స్వామి ఆలయం వరకు నాట్యం చేసి "గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్స్"జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్"లో స్థానం సంపాదించి, "గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్"లో స్థానం కోసం ప్రదర్శన ఇచ్చేందుకు ఎంపికయిన సందర్భంగా సోమవారం బొబ్బిలి కోటలో శాసనసభ్యులు ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) కలిసి సత్కరించుకున్నారు చూపించారు. కోలా బలరాం మాట్లాడుతూ తమకు ఎప్పుడూ సహకరించే ఎమ్మెల్యే బేబీనాయనకి కళాకారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బేబీనాయన కళాకారులందరికీ అభినందనలు తెలుపుతూ, తరతరాలుగా తమ కుటుంబా నికి కళాకారులను గౌరవించే సాంప్రదాయం ఉందని, తాను ఎప్పుడు వారికి అందుబాటులో ఉంటా ఎలాంటి సహకారం కావాలన్నా చేస్తానని అన్నారు. అలాగే, కళాకారులకు సంబంధించి ఏ సమస్యలు ఉన్నా వాటిని అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## జనసేన కార్యాలయంలో ఉచితంగా భోజనం

**క్యాంటీన్లో ఎమ్మెల్యే లోకం మాధవితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన**

బొబ్బిలి, ఆగస్టు 23, ప్రభాతవార్త



బొబ్బిలి జనసేన కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ డా.గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ తో ప్రతి సోమవారం పేదలకు ఉచితంగా భోజనం అందిస్తు న్నారు. ఈ కార్యక్రమానికి నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గిరడ అప్పల స్వామి ఆహ్వానం మేరకు శాసనసభ్యులు ఆర్.వీ. ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) కూడా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వేమకోటి గిరిబాబు, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ లంక రమేష్, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విజయనగరం, ఆగస్టు 23, ప్రభాతవార్త



విజయనగరం మండలం జొన్నవలస అడ్డు రోడ్డు నుండి జొన్నవలస, రాకోడు జంక్షన్, పిన వేమలి మీదుగా పెదవేమలి జంక్షన్ వరకు రూ.2.15 కోట్ల రూపాయలతో రహదారి అభివృద్ది పనులకు జొన్నవలస గ్రామంలో శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు శంకుస్థాపన చేయడం జరిగింది. విజయనగరం నియోజకవర్గానికి చెందిన 16 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు కాబడిన రూ.15,86,402ల విలువల గల చెక్కులను సోమవారం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు వారి క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ ఆరోగ్య రీత్యా ఎదుర్కొంటున్న మా కష్టాలను ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు దృష్టికి తీసుకురాగానే వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మాకు ఆర్ధిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యేకి, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు.

## బెస్ట్ పోలీసు ఇకలేరు..

**రోడ్డు ప్రమాదంలో రమణ మృతి.. ఎస్పీ చేతుల మీదగా అవార్డు.. ఎస్.కోటతో ఆయనకు మంచి అనుబంధం..**

శృంగవరపుకోట,ఆగష్టు24, ప్రభాతవార్త




అవార్డు గ్రహీత హెడ్ కానిస్టేబుల్ సీర వెంకట రమణ మృతి చెందిన ఘటన ఎస్.కోట ప్రాంత వాసులకు ఒక్కసారిగా కలిచి వేసింది. జిల్లా కేంద్రంలోని ఈనెల 23వ తేదీన కొండక రకరాం లో ఒక కేసు దర్యాప్తు నిమిత్తం పోలీసు వాహనంలో వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో రమణ మృతి చెందాడు. ఎస్. కోట పోలీసు స్టేషన్‌లోని క్రైమ్ డిపార్టుమెంట్‌లో రమణ ఎన్నో ఏళ్లుగా పనిచేశారు. గత ఏడాది క్రితం విజయనగరం రూరల్ స్టేషన్‌కు రమణ బదిలీపై వెళ్ళారు. ఉద్యోగ నిర్వహణలో నేరాలు, దొంగతనాల కేసులను ఛేధించడంలో రమణ చాకచక్యంగా వ్యవహరించేవా రని తెలు స్తోంది. ఈవిషయంలో స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది కూడా ఆయనకు కితాబు పలికే వారు. అంతే కాకుండా 2023లో జిల్లా ఎస్పీగా పనిచేసిన దీపికా పాటిల్ చేతుల మీదుగా రమణ బెస్ట్ పోలీసు అవార్డును కూడా అందుకున్నారు.ఇక రమణకు ఎస్.కోట ప్రాంత వాసులతో మంచి అనుబంధం ఉండేదని ఒక పోలీ సుగా కాకుండా అందరితో ఒక సోదర భావంతో కలిగి ఉండేవాడని ఎస్.కోట ప్రాంతం వాసులు చెప్పుకుం టున్నారు. రమణ మృతి పట్ల ఇటు ప్రజలు అటు స్థానిక పోలీసు మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్‌పై శిక్షణ

పాచిపెంట ఆగస్టు 24 ప్రభాతవార్త



పికోనవలస రైతు సేవా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవ సాయ కషాయాలు, ఘన ద్రవ జీవామృతాలు తయారీపై రెండు రోజులు శిక్షణ తరగతులలో భాగంగా మొదటి రోజు బిఆర్ సి పాయింట్ పర్సన్స్ కు శిక్షణ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి జమ్ము శంకర్రావు పాల్గొని రైతులం దరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని తద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగి నాణ్యమైన ఆరోగ్యకరమైన రసాయన రహితమైన పంటలను పండించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. అలాగే బయో రీసెర్చ్ సెంటర్స్‌లో రైతులకు కషాయాలు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం నుండి అడిషనల్ డీపీఎం ప్రవీణ్, ఎన్ ఎఫ్ ఏ తిరుపతి ఎఫ్ఎంపి సురేష్, ప్రోగ్రాం ట్రైనర్ కొండేటి ఉమా పాల్గొన్నారు.

## కెమిస్ట్రీలో బోధించడకు మహిళ అభ్యర్థులు కావలెను

**ప్రిన్సిపాల్ శారదా బాయి..**

శృంగవరపుకోట, ఆగష్టు24, ప్రభాతవార్త



మండలంలోని తాటిపూడి ఏపీఆర్జేసీ మహిళ కళాశాలలో తాత్కాలిక ప్రాధిపతికన కెమిస్ట్రీలో భోదించటకు మహిళ అభ్యర్థులు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ సి.శారదా బాయి ఒక ప్రకటనలో తెలిపారు. కెమిస్ట్రీ సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ కలిగి 50శాతం మార్కులు మించి కలిగి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈనెల 31వ తేదీ సాయంత్రం నాలుగు గంటలు ల్లోగా దరఖాస్తులను తాటిపూడి కళాశాల కార్యాలయానికి అందజేయాలని తెలిపారు. ఇంకా వివరాలు కోసం 8712625071 మొబైల్ నెంబర్ కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ శారదా బాయి తెలిపారు.

## విశాలాంధ్ర విలేకరి గోవిందపై దాడి ప్రజాస్వామ్య విరుద్ధం..

**దాడికి పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలి : ఏపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎల్.కోటలో నిరసన**

లక్కవరపుకోట, ఆగష్టు 24 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలంలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై వార్త రాశారనే కార ణంతో విశాలాంధ్ర విలేకరి గోవిందుపై సంబంధిత ఆక్రమణ దారుడు దాడికి పాల్పడిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ... ఏపియుడబ్ల్యూజే, లక్కవరపు కోట ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లక్కవరపు కోట డిప్యూటీ తహసీల్దార్ టి.రమేష్, స్థానిక ఎస్సై జే.రామకృష్ణలను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యూజే జిల్లా అడహాక్ కమిటీ సభ్యులు ఎల్.శివకుమార్ (లీడర్) మాట్లాడుతూ విలేకరి గోవిందు పై దాడికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులు తక్షణమే అరెస్ట్ చేసి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా, నిబద్ధతతో ప్రజా సమస్యలపై వార్తలు రాస్తున్న జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం ఆందోళనకరమన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై వార్త రాయడం జర్నలిస్టుల విధిలో భాగమని, వార్తపై అభ్యంతరం ఉంటే సంబంధిత వ్యక్తి తన వద్ద ఉన్న భూ హక్కులకు సంబంధించిన ఆధారాలను అధికారులకు సమర్పించి చట్టపరంగా పరిష్కరించుకోవాలేకానీ జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులంతా ఐక్యంగా నిలిచి పాత్రికేయులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు జి.సింహాద్రి(విశాలాంధ్ర), బి.గోవింద్(సూర్య), ఎన్.వి.రమణ (ఆంధ్రప్రభ), జి.వి.రమణ(మనభూమి), జి.రాంబాబు(10టి.వి), కె.మాలిబాబు (ప్రజా ఆశయం), ఆర్.నాయుడు (జనం న్యూస్), బి.నరేంద్ర(ప్రభ న్యూస్) తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**పాల్గొన్న రీజనల్ టెక్నికల్ లీడ్ ఆఫీసర్ ప్రకాష్**

లక్కవరపుకోట, ఆగష్టు 24, ప్రభాతవార్త



లక్కవరపు కోట మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్ర క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం కు రీజనల్ టెక్నికల్ లీడ్ ఆఫీసర్ ప్రకాష్ హాజరై రైతులందరిని ప్రకృతి వ్యవసాయం వైపు మార్చే ప్రయత్నం చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ బృహత్తర కార్యక్రమం రైతుల బజస్కందాల పైన ఉందని ప్రతి గ్రామంలో వేసిన ప్రతి పంటకి అవసరమైన కషాయాలు ద్రావణాలు గ్రోత్ భూస్టర్స్ పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇక్కడ హాజరైన ప్రతి ఒక్కరు కూడా పూర్తిస్థాయి ప్రకృతి వ్యవసాయం చేసి గ్రామంలో మిగిలిన రైతులకి ఆదర్శవంతంగా ఉండాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుకు పంటకు ఏ అవసరం వచ్చినా ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం వైపు చూడాలని రసాయనక ఎరువులు గాని పురుగుల మందులు గాని పూర్తిగా వాడ కుండా ప్రకృతి వ్యవసాయం చేయాలని ఆ విధంగా రైతులకు మనం అవగాహన కల్పించాలని ఆయన సిబ్బంది కి రైతులకు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రతి గ్రామంలో కూడా ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా కాకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అదనపు ప్రాజెక్టు మేనేజర్ గారు స్వామి నాయుడు ఎన్ ఎఫ్ ఏ వర ప్రసాద్ , సుస్థిర వ్యవసాయ కేంద్రం కోఆర్డినేటర్ వెంకటరావు పాల్గొనడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



మక్కువ ఆగష్టు 24 ప్రభాతవార్త

మక్కువ 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఆర్డిఎస్ఎస్ బ్రేకర్ వర్క్ కారణం గా మంగళవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మక్కువ 33/11కెవి పరిధిలో గల అన్ని 11కేవీ ఫీడర్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది అని పార్వతీపురం మన్యం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.రాము నాయుడు వెల్లడించారు. ఈ పనుల కారణంగా మక్కువ టౌన్, భైరిపురం, వెంకంపేట, కన్నంపేట, చెప్ప బుచ్చుంపేట, గోపాలపురం, తూరుమామిడి, సరాయివలస, కవిరిపల్లి, చెముడు, సంబర అగ్రికల్చర్ ఫీడర్స్ విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. కావున ప్రజలు, వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## 26 నుండి పోలీసు రక్షణతో పారిశుద్ధ్య పనులు నిర్వహణ

**కొండపాలెం మేజర్ పంచాయతీ ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం వెల్లడి**

గరివిడి,ఆగష్టు 24, ప్రభాతవార్త

కొండ పాలెం(గరివిడి)మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య సిబ్బంది సమ్మె ప్రభావంతో పేరుకు పోయిన చెత్తను పోలీసులు రక్షణ తో తొలగించే చర్యలు చేపట్టి నట్లు కొండ పాలెం (గరివిడి)మేజర్ పంచాయతీ ప్రత్యేక అధికారి, గరివిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవిబి సుబ్రహ్మణ్యం వెల్లడించారు. పోలీసులకి ఈ మేరకు లిఖిత పూర్వక సమాచారం అందించారు. వారు అను మతులు, రక్షణ కోరారు.ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కొండ పాలెం మేజర్ పంచాయతీలో 26 మంది పారిశుద్ధ్య కాం ట్రాక్టు సిబ్బంది బకాయి జీతాలు కోసం గత18 రోజులుగా సమ్మె చేస్తున్నారు. 15 నెలలు బకాయి వేతనాల్లో 5 నెలలు వేతనాలు చెల్లించేందుకు ముం దుకు వచ్చినా సిబ్బంది సమ్మె విరమణకు ససేమిరా అన్నారు. పంచాయతీలో చెత్త నిల్వలు పేరుకు పోయి ప్రజలు దుర్గంధ వాతావరణంలో ఉండ టం, ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉం డేందుకు గాను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నెల 26 నుండి పోలీసుల రక్షణ వలయంలో జేసిబి, ట్రాక్టర్లు ఇతర వాహనాలతో చెత్తను తొలగించే చర్యలుచేపట్టామని సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. సమావేశంలో కొండపాలెం ఈఓ వేణుగోపాల్ రావు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థి అదృశ్యం

గరివిడి, ఆగష్టు 24, ప్రభాతవార్త



నెల్లిమర్ల మిమ్స్ కళాశాలలో నర్సిం గ్ విద్య నభ్యసిస్తున్న కొండపా లెంలో నివా సముంటున్న జమ్ము సౌమ్య అనే విద్యార్థి అదృశ్యం మైంది. ఈ మేరకు విద్యార్థి ని తండ్రి జమ్ము రమణ గరివిడి పోలీసులకి పిర్యాదు చేశారు. పిర్యాదు వివరాల్లోకి వెళితే గుర్ల మండలం చింతల పేట గ్రామానికి చెందిన జమ్ము రమణ కుటుంబం ఉద్యోగ రీత్యా కొండపాలెం (గరివిడి) పట్టణంలో నివాసముంటు న్నారు. నెల్లిమర్ల మిమ్స్ కళాశాలలో నర్సింగ్ విద్య నభ్యసిస్తున్న రమణ కుమార్తె సౌమ్య ప్రతీ రోజూ గరివిడి నుండి నెల్లిమర్లకు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రతీ రోజు మాదిరిగానే ఈ నెల 22 న ఉదయం కళాశాలకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి చేరుకోలేదు. అన్ని ప్రాంతాలు గాలించిన తన కుమార్తె ఆచూకీ లభించలేదని సౌమ్య తండ్రి పేర్కొంటూ పోలీసులకి ఆశ్రయించారు. విద్యార్థిని తండ్రి రమణ పిర్యాదు మేరకు గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## నెల్లిమర్ల పేదల ఇళ్ల పట్టాల సమస్య పరిష్కరించాలి

**బీజేపీ నేతల డిమాండ్**

నెల్లిమర్ల, ఆగష్టు 24, ప్రభాతవార్త



నెల్లిమర్ల లోని ఇళ్లు లేని వందలాది మంది పేదలకు తక్షణమే ప్రభుత్వం ఇళ్ల పట్టాలు, ఇల్లు మంజూరు చేయాలని బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ్ ప్రసాద్ డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో సుమారు 1450 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి పట్టాలను మాత్రమే పంపిణీ చేశారని స్థలాలు అప్పగించలేదని ఆయన విమర్శించారు. ఇళ్ల పట్టాల బాధితులతో కలిసి బిజెపి నాయకుడు మైపాడ ప్రసాద్ ఆధ్వర్యంలో నెల్లిమర్ల లో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. తొలిత నగర పంచాయతీ కార్యాలయానికి చేరుకొని కమిషనర్ గోవింద్ రాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ కార్యాలయం వద్ద తాసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో హెచ్‌డి టి కళ్యాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బూర్లె శ్రీధర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అందరికీ ఇల్లు పేరిట నెల్లిమర్లలోని 1450 మంది పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారని, కానీ నేటికీ స్థలాలు అప్పగించలేదని విమర్శించారు. ఎప్పటికైనా పేదలకు స్థలాలు అప్పగించాలని, ఇల్లు మంజూరు చేయాలని ప్రసాద్, శ్రీధర్ డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించకపోతే మున్ముందు ఉద్యమించక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బూర్లె శ్రీధర్, మహిళా నాయకురాలు మైపాడ మహేశ్వరి, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి ఆల్తి నల్లి బాబు, చందక గోవిందరావు, విశాఖపట్నం యువ మోర్చా ఇంచార్జ్ పిల్లా నవీన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మజ్జి రమేష్ బాబు, సరిది దుర్గాప్రసాద్, పూర్వ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పిన్నింటి వాసు, శ్రీనివాస్, గంట్యాడ మండల కమిటీ అధ్యక్షుడు రవివర్మ, నడిపేన నారాయణమూర్తి, ఇళ్ల స్థలాల బాధితులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండాలి

**జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు (డిపిఎం) ఎం.శ్రావణ్ కుమార్**



గరుగుబిల్లి, ఆగష్టు 24, ప్రభాతవార్త

మండలంలోని తోటపల్లి జట్టు సంస్థ ప్రాంగ ణంలో బయో రిసోర్స్ సెంటర్ పాయింట్ పర్సన్స్ ట్రైనింగ్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడు తూ నేషనల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్‌లో భాగం గా గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడానికి అన్ని రకాల కషాయాలు, ద్రావణాలు అమ్మకం చేయటానికి ఈ పాయింట్ పర్సన్స్ పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకుని అన్ని రకాల పంటలకు అవసరమైన కాషాయలు, ద్రావణాలు తయారీ చేయటం నేర్చుకుని రైతులకు అందుబాటులో కషాయాలు, ద్రావణాలు, నవధాన్యాలు మొదలగునవి ఉండేటట్లు పాయింట్ పర్సన్ చూసుకోవలసిన బాధ్యత ఉందన్నారు. జట్టు వ్యవస్థాపకులు, రైతు సాధికార సంస్థ సిలబస్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డి.పారినాయుడు మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలు పాయింట్ పర్సన్స్ తప్పనిసరిగా పాటించాలని తమ ఆచరిస్తూ మిగతా రైతులకు ఆచరించేటట్లు చేయవలసిన అవసరం ఉందన్నారు.ప్రతి గ్రామంలో ప్రతి రైతుచే పూర్తి స్థాయిలో ప్రకృతి వ్యవసాయ విధానలు పాటించి, పెట్టుబడులు తగ్గించి ,ఆదాయాలు పెంచే విధంగా అడుగులు ముందుకు వేయాలని సూచించడం జరిగినది. యంగ్ ప్రొఫెషనల్ సునీల్, మండల ఇంచార్జీ వి. పోలి నాయుడు, వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ
A Government of India Undertaking

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూలిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 10.09.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

**ఇ-వేలం తేది & సమయం: 10.09.2026, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు** (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

**ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 10.09.2026, మధ్యాహ్నం 1.50 గం॥ల లోపు**

| క్ర. నెం. | ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం (బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి) | తనఖాలో ఉన్న ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|---|
| 1 | M/s నాగసుధా & కో, ప్రొప్రయిటర్: శ్రీమతి. దాసరి శేషారత్నం, భర్త: డి. కృపాచార్యులు మరియు హామీదారు : శ్రీ దాసరి వేణుగోపాలరావు, తండ్రి: డి. కృపాచార్యులు. తేది 31.07.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 540.55 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే). | విజయనగరం జిల్లా, నెల్లిమర్ల ఎస్ఆర్ఓ, నెల్లిమర్ల మండలం, కొండగుంపం గ్రామం మరియు గ్రామపంచాయతీ. శ్రీ గృహ జ్యోతి వ్యాలీ అనే పేరు గల లే-అవుటు, సర్వే నెం.94/6, ప్లాట్ నెంలు. 30,31,34 & 35 నందు 841.6 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం శ్రీమతి దాసరి శేషారత్నం పేరున గలదు. హద్దులు డీడ్ ప్రకారం. | రూ. 12,87,000 | రూ. 1,28,700 |
| 2 | M/s. నందా అండ్ కో, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ దేవర వెంకట కాశి సూక రాజు, తండ్రి: డి అప్పారావు తేది 31.07.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 936.83 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే). | నెల్లిమర్ల సబ్-జిల్లా, నెల్లిమర్ల మండలం, కొండ గుంపం పంచాయతీ, కొండ గుంపం గ్రామం, ఎల్.పి.నెం.33/2007/V1, ఎస్.నెం. 98p, 99p, 116p, 100/1p, ప్లాట్ నెం. 134, 135 మరియు 208, మొత్తం విస్తీర్ణం 926.57 చ॥గ॥. హద్దులు డీడ్ ప్రకారం. | రూ. 14,18,000 | రూ. 1,41,800 |
| 3 | మెస్సర్స్ దేవర ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ డైరెక్టర్లు: 1. శ్రీ దేవర వెంకట కాశి సూకరాజు, 2. శ్రీమతి దేవర నాగ సునాంద దేవి, 3. శ్రీ. గొలగాని అశోక్ కుమార్ తేది 31.07.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 2031.25 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే). | విజయనగరం జిల్లా-535217, నెల్లిమర్ల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లిమర్ల మండలం, కొండగుంపం గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే నెం. 94/6, 97/1, 98 పార్ట్, 99 పార్ట్, 100/1 పార్ట్, 116 పార్ట్ మరియు 120/2 పార్ట్, ఎల్.పి. నెం. 33/2007/VI తేది: 11.06.2007 ప్రకారం డైరెక్టర్ ఆఫ్ టౌనింగ్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే ఆమోదించబడిన 'శ్రీ గృహ జ్యోతి వ్యాలీ' అనే పేరు గల డెవలప్డ్ లేఅవుటు, ప్లాట్ నెంలు. 68, 69, 70, 73, 74, 88, 90, 91, 92, 93, 94, 100, 101,108, 109, 110, 111, 115, 128, 132, 133, 186, 193 మరియు 215 ఖాళీ ప్లాట్లు. | రూ. 1,00,96,000 | రూ. 10,09,600 |

| | | |
|---|---|---|
| ప్లాట్ నెం 68: విస్తీర్ణం 222 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,40,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 34,000 |
| ప్లాట్ నెం 69: విస్తీర్ణం 221.6 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,39,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 33,900 |
| ప్లాట్ నెం 70: విస్తీర్ణం 221.6 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,39,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 33,900 |
| ప్లాట్ నెం 73: విస్తీర్ణం 307.38 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,70,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 47,000 |
| ప్లాట్ నెం 74: విస్తీర్ణం 110 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 1,68,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 16,800 |
| ప్లాట్ నెం 88: విస్తీర్ణం 208 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,18,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 31,800 |
| ప్లాట్ నెం 90: విస్తీర్ణం 202.22 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,09,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 30,900 |
| ప్లాట్ నెం 91: విస్తీర్ణం 365 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5,58,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 55,800 |
| ప్లాట్ నెం 92: విస్తీర్ణం 324.4 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,96,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 49,600 |
| ప్లాట్ నెం 93: విస్తీర్ణం 324.4 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,96,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 49,600 |
| ప్లాట్ నెం 94: విస్తీర్ణం 324.4 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,96,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 49,600 |
| ప్లాట్ నెం 100: విస్తీర్ణం 370 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5,66,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 56,600 |
| ప్లాట్ నెం 101: విస్తీర్ణం 375 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5,74,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 57,400 |
| ప్లాట్ నెం 108: విస్తీర్ణం 254 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,89,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 38,900 |
| ప్లాట్ నెం 109: విస్తీర్ణం 254 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,89,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 38,900 |
| ప్లాట్ నెం 110: విస్తీర్ణం 254 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,89,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 38,900 |
| ప్లాట్ నెం 111: విస్తీర్ణం 259.77 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3,97,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 39,700 |
| ప్లాట్ నెం 115: విస్తీర్ణం 267 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,09,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 40,900 |
| ప్లాట్ నెం 128: విస్తీర్ణం 267 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,09,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 40,900 |
| ప్లాట్ నెం 132: విస్తీర్ణం 324.44 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,96,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 49,600 |
| ప్లాట్ నెం 133: విస్తీర్ణం 324.44 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,96,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 49,600 |
| ప్లాట్ నెం 186: విస్తీర్ణం 286.66 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,39,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 43,900 |
| ప్లాట్ నెం 193: విస్తీర్ణం 265 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,05,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 40,500 |
| ప్లాట్ నెం 215: విస్తీర్ణం 267 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4,09,000 | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 40,900 |

**ఆస్తి తనిఖీ తేది & సమయం : 03.09.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 83329 56773, 70951 99455

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది.10.09.2026, మ॥ 1:50 గం.ల లోపుగా చెల్లించవలెను. * బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 100 లక్షల నుండి 500 లక్షల వరకు ఉన్నట్లయితే రూ. 1,00,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 500 లక్షల ఎక్కువ ఉన్నట్లయితే రూ. 5,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పీఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com. హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 21.08.2026, ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

25-08pg10.qxd:25-08pg10.qxd 1/1/02 6:14 AM Page 1



ఆట




# వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు.. భారత్ పురుషుల హాకీ జట్టు అగ్నిపరీక్ష

**న్యూఢిల్లీ:** వర్ల్డ్ కప్ సెమీఫైనల్స్ అర్హత సాధించడం భారత పురుషుల హాకీ జట్టుకు అగ్నిపరీక్ష అయింది. ప్రస్తుతం బెల్జియంలోని వావ్రే, నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టెల్వీన్‌లలో సంయుక్తంగా నిర్వహిస్తున్న 2026 ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచ కప్‌లో పోటీపడుతోంది. తమ గ్రూప్‌లో రెండో స్థానంలో నిలిచిన భారత్, ఫేజ్ 2కు చేరుకుంది. వేల్స్‌పై 3–1 తేడాతో గెలుపుతో ప్రారంభించిన భారత్, ఆ తర్వాత ఇంగ్లాండ్ చేతిలో 2–4 తేడాతో ఓటమి చవిచూసింది. అనంతరం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5–3 తేడాతో విజయం సాధించి పుంజుకున్న భారత్, ఫేజ్ 2లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఫేజ్ 2లో భారత్ ఇప్పుడు నెదర్లాండ్స్, అర్జెంటీనా, ఇంగ్లాండ్‌లతో పూల్ ఈ లో ఉంది. రెండో రౌండ్‌ను భారత్ నెదర్లాండ్స్‌తో 1–3 తేడాతో ఓటమితో ప్రారంభించింది. ఈ ఓటమి సెమీఫైనల్స్‌కు మరింత కష్టతరం చేసినా, అవకాశాలు ఇంకా సజీవంగా ఉన్నాయి. సెమీఫైనల్స్‌కు అర్హత సాధించడానికి భారత్ ముందు మూడు అవకాశాలు ఉన్నాయి. వీటిలో భారత్ ముందుగా అర్జెంటీనాను ఓడించి, వీలైనన్ని ఎక్కువ గోల్స్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఒకవేళ భారత్ అర్జెంటీనాను 2 గోల్స్ తేడాతో ఓడించి, సెమీఫైనల్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే నెదర్లాండ్స్ ఇంగ్లాండ్‌ను 3 గోల్స్ తేడాతో ఓడించాల్సి ఉంటుంది. భారత్ అర్జెంటీనాను 3 గోల్స్ తేడాతో ఓడిస్తే, నెదర్లాండ్స్ ఇంగ్లండ్‌ను 2 గోల్స్ తేడాతో, 4 గోల్స్ తేడాతో ఓడిస్తే, నెదర్లాండ్స్ ఇంగ్లండ్‌ను ఒక గోల్ తేడాతో ఓడించాల్సి ఉంటుంది. అర్జెంటీనాపై భారత్ సాధించే విజయ మార్జిన్ ఎంత ఎక్కువగా ఉంటే, ఇంగ్లాండ్‌పై నెదర్లాండ్స్‌కు అవసరమయ్యే మార్జిన్ అంత తక్కువగా ఉంటుంది. జట్టు ఇప్పుడు నెదర్లాండ్స్ ఇంగ్లాండ్ మ్యాచ్‌పై దృష్టి సారిస్తూనే, అర్జెంటీనాపై అవసరమైన ఫలితాన్ని సాధించడంపై దృష్టి పెట్టాలి. ఫలితంతో పాటు, గెలుపు అంతరం కూడా అంతే ముఖ్యం. ఇవన్నీ జరిగితేనే పురుషుల జట్టు హాకీ ప్రపంచ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకునే అవకాశం ఇంకా ఉంది.



# వరల్డ్ బ్యాడ్మింటన్ క్వీన్‌గా అన్‌సే యంగ్

**న్యూఢిల్లీ:** దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచ నంబర్ 1 క్రీడాకారిణి ఆన్ సేయంగ్ న్యూఢిల్లీలో జరిగి బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుని ప్రపంచ బ్యాడ్మింటన్ క్వీన్‌గా నిలిచింది. ఆమె జపాన్‌కు చెందిన అకానె యమగుచిని ఫైనల్‌లో కేవలం 49 నిమిషాల్లోనే 21–17, 21–14 తేడాతో ఓడించింది. పాదపు గాయంతో బాధపడుతూ ఆడినప్పటికీ, ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా ఆరు మ్యాచ్‌లనూ గెలిచి, (2023 విజయం తర్వాత) తన రెండవ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. హోరాహోరీగా సాగిన ఆరంభ పోరు తర్వాత, 7–7తో సమంగా ఉన్న స్కోరు నుండి సేయంగ్ ఊపు అందుకుని, వరుసగా పాయింట్లు సాధిస్తూ విరామ సమయానికి 11–8 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే, యమగుచి ఆమెను అంత సులభంగా గెలవనివ్వలేదు. 15–15 స్కోరు వద్ద, జపనీస్ క్రీడాకారిణి కొద్దిసేపు ఊపుతో ఆడించి. అయితే 17–17 స్కోరుతో ఆట సమంగా ఉన్నప్పుడు, కొరియన్ నిర్ణయాత్మక విజృంభణ చేసి వరుసగా నాలుగు పాయింట్లుతో 21–17తో ఆధిక్యంకి వచ్చింది. రెండవ సెట్‌లో, యమగుచి 6–5 ఆధిక్యంతో ప్రారంభించినప్పటికీ, సేయంగ్ నిలకడగా ఆడి 7–7తో సమం చేసింది. తర్వాత 8–7 స్కోరు వద్ద, సేయంగ్ వేగంగా డౌన్‌దిలైన్ స్మాష్‌ను కొట్టింది. యమగుచి తన రాకెట్‌ను షటిల్‌కు తగిలించగలిగింది, కానీ తేరుకునే ప్రయత్నంలో ఆమె కోర్టులో కుప్పకూలిపోయింది. సేయంగ్ మళ్ళీ డౌన్ ది లైన్ స్మాష్‌కు ప్రయత్నించి విరామ సమయానికి, ఆమె 11–7 ఆధిక్యంలో ఉంది. అదృష్టవశాత్తూ నెట్ కార్డ్ తగలడంతో యమగుచి స్కోరు అంతరాన్ని 11–9కి, ఆపై 11–10కి తగ్గించగలిగింది. 13–11 వద్ద సేయంగ్ తడబడినా 16–11 స్కోరు వద్ద యమగుచి కొట్టిన షాట్ గురితప్పింది. సేయంగ్ ఆ తర్వాతి మూడు పాయింట్లను 18–14. 19–14. 20–14తో విజయాన్ని కైవసం చేసుకుంది.

# మహిళల ఛాంపియన్స్.. గ్రూప్‌స్టేజ్‌కు అర్హత సాధించిన బెంగాల్

**న్యూఢిల్లీ:** వరుసగా రెండుసార్లు ఏఎఫ్‌సి మహిళల ఛాంపియన్స్ లీగ్ గ్రూప్ స్టేజ్‌కు అర్హత సాధించి ఈస్ట్ బెంగాల్ చరిత్ర సృష్టించింది. మ్యాచ్‌లో మలేషియా క్లబ్ సబాను 2–0 తేడాతో ఓడించిన ఈస్ట్ బెంగాల్ ఎఫ్‌సి, ఎఎఫ్‌సి మహిళల ఛాంపియన్స్ లీగ్ గ్రూప్ దశలో వరుసగా రెండుసార్లు ఆడిన తొలి భారతీయ క్లబ్‌గా నిలిచింది. కోట కినాబాలులోని లికాస్ స్టేడియంలో రెండవ అర్ధభాగంలో ఒలివియా అనోక్యే (67వ నిమిషం) మరియు సౌమ్య గుగులోత్ (87) చేసిన గోల్స్‌తో హోరాహోరీగా సాగిన పోరు ముగిసింది. దీంతో ఈస్ట్ బెంగాల్ గరిష్ట పాయింట్లతో గ్రూప్ ఎ లో అగ్రస్థానంలో నిలిచింది. ఐడబ్ల్యూఎల్ ఛాంపియన్లు అంతకుముందు రాజ్‌షాహి స్టార్స్ (బంగ్లాదేశ్)ను 4–0తోను, రోవర్స్ (గ్వామ్)ను 12–0తో ఓడించారు. ఆట ఉత్కంఠభరితంగా ప్రారంభమైన తర్వాత, 21వ నిమిషంలో మిసాకి నకయామా కొట్టిన హాఫ్‌వాలీ గోల్ పోస్ట్ పైనుంచి వెళ్ళిపోవడంతో సబా అవకాశాలను



సృష్టించడం మొదలుపెట్టింది. మైలిసా అటిస్ ఫస్ట్‌టైమ్ క్రాస్‌ను అందించగా, ఎంజీ బ్రౌసార్డ్ ప్రయత్నాన్ని విఫలం చేసింది. రెండవ అర్ధభాగంలో ఆట మరింత సమంగా సాగింది. జూలియానా బారెక్ స్లాలోమింగ్ చేస్తూ బాక్స్‌లోకి దూసుకెళ్లింది, కానీ అది విఫలమైంది. 55వ నిమిషంలో సౌమ్య దూసుకెళ్లి బంతిని అందించగా, సులంజనా రౌల్ బలంగా హెడర్ చేయగా, సబా గోల్ కీపర్ జునైదీ దానిని అడ్డుకున్నాడు. ఈస్ట్ బెంగాల్ ఊపందుకుంటున్న తరుణంలో, స్టెఫీ నుండి తప్పించుకుంటూ ముందుకు దూసుకెళ్తున్న ఒలివియాకు తర్వాతి అవకాశం లభించగా, జునైదీ చేసిన ధైర్యమైన బ్లాక్ ఆమెను అడ్డుకుంది.

సులంజన ఇచ్చిన త్రూ పాస్‌ను అందుకున్న ఒలివియా వేగంతో సితి నుర్ఫైజాను అధిగమించి, రెండవ ప్రయత్నంలో గోల్ చేసింది. సబ్స్టిట్యూట్ రింపా హాల్దార్ అందించిన క్రాస్‌ను సౌమ్యగోల్‌గా మలచడంతో మోషల్‌గర్ల్స్ విజయాన్ని ఖాయం చేసుకుంది.



# తొలి రెండు టెస్టుల తర్వాత.. అత్యధిక వికెట్లు తీసిన భారత్ బౌలర్లు

## టాప్ 5లో నరేంద్ర హిర్వానీ

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో టెస్ట్ కెరీర్‌ను ఘనంగా ప్రారంభించడం చాలా అరుదు. తొలి రెండు మ్యాచ్‌లలోనే అత్యధిక వికెట్లు తీయడం మరింత అరుదు. గత కొన్నేళ్లుగా భారత బౌలర్లు కొన్ని అద్భుతమైన ఆరంభ ప్రదర్శనలు కనబరిచారు. కేవలం రెండు టెస్టుల తర్వాత అత్యధిక వికెట్లు తీసిన వారి జాబితాలో 1980ల చివర్లో ఆడిన ఒక లెగ్ స్పిన్నర్ అగ్రస్థానంలో ఉండగా, ఇటీవలి స్టార్లు కూడా ఈ జాబితాలో ఉన్నారు. భారత్ స్టార్ ప్లేయర్ నరేంద్ర హిర్వానీ 24 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ యువ లెగ్ స్పిన్నర్ 1988 జనవరిలో చెన్నైలో వెస్టిండీస్ మ్యాచ్‌లో టెస్ట్ చరిత్రలోనే అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శనలలో ఒకటి కనబరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 61 పరుగులు ఇచ్చి 8 వికెట్లు, ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో 75 పరుగులకు 8 వికెట్లు పడగొట్టాడు. దీంతో అరంగేట్రంలోనే ఒకే టెస్టులో 16 వికెట్లు తీసిన అతని రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది. ఆ ఏడాది చివర్లో బెంగళూరులో న్యూజిలాండ్‌తో జరిగిన రెండవ టెస్టులో, హిర్వానీ మరో 8 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండవ ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల ప్రదర్శన కూడా ఉంది. రెండు మ్యాచ్‌ల తర్వాత అతను తీసిన మొత్తం 24 వికెట్లు అత్యధికంగా నిలిచింది. ఇక అక్షర్ పటేల్ 18 వికెట్లతో ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు. ఈ ఎడమచేతి వాటం స్పిన్నర్ 2021 ప్రారంభంలో ఇంగ్లాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో 11 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మొదటి ఇన్నింగ్స్‌లో 38 పరుగులకు 6 వికెట్లు, ఆ తర్వాత రెండవ ఇన్నింగ్స్‌లో 32 పరుగులకు 5 వికెట్లు ఉన్నాయి. తదుపరి ఇంగ్లాండ్ టెస్టులో అతను మరో 9 వికెట్లు పడగొట్టాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను అతను 27 వికెట్లతో ముగించాడు. అలాగే 17 వికెట్లతో ఎడమచేతి వాటం స్పిన్నర్ మానవ్ సుతార్ జూన్ 2026లో ముల్లన్‌పూర్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు, రెండవ ఇన్నింగ్స్‌లో మరో వికెట్ పడగొట్టాడు. 2026 ఆగస్టులో గాలేలో శ్రీలంక రెండవ టెస్టులో, అతను మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు, రెండవ ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు తీసి, మ్యాచ్ గణాంకాలను 131 పరుగులకు 10 వికెట్లతో ముగించాడు. 1980 లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆఫ్ స్పిన్నర్ నందలాల్ యాదవ్ తన మొదటి రెండు మ్యాచ్‌లలో 13 వికెట్లు పడగొట్టాడు. పొడగరి అయిన కుడిచేతి మీడియం పేసర్ వెంకటేష్ ప్రసాద్ తన తొలి రెండు టెస్ట్ మ్యాచ్‌ల తర్వాత 13 వికెట్లు కూడా పడగొట్టాడు. బంతిని స్వింగ్ చేయగల సామర్థ్యానికి, క్రమశిక్షణతో కూడిన లైన్ అండ్ లెంగ్త్‌ను పాటించగలగడానికి అతను గుర్తింపు పొందాడు.

# శ్రీలంకతో 2వ టెస్ట్: భారీస్కోర్ 503 వద్ద భారత్ డిక్లేర్డ్!

**కొలంబో:** శ్రీలంకతో రెండో టెస్టులో టీమిండియా భారీ స్కోర్ చేసింది. ధ్రువ్ జురెల్(115 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగడంతో తొలి ఇన్నింగ్స్‌ను భారత్ 503/9 భారీ స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసింది. రిషభ్ పంత్(63) హాఫ్ సెంచరీతో రాణించాడు. 300/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు సోమవారం ఓవర్‌నైట్ బ్యాటర్ సారాన్ష్ జైన్(6) రెండు పరుగులు మాత్రమే చేసి అసితా ఫెర్నాండో బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దాంతో రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు దిగి ధ్రువ్ జురెల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను వ ు ం ద ు క ు నడిపించాడు.




ముఖ్యంగా పంత్ భారీ షాట్లతో లంకబౌలర్లపై విరుచుకుపడి 81 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకోగా, ధ్రువ్ జురెల్ 97 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. దాంతో భారత్ 419/6 స్కోర్ వద్ద లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. తర్వాత పంత్ భారీ సిక్సర్లతో విరుచుకుపడగా, అతన్ని కుశార నువాంత క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో 7వ వికెట్‌కు నమోదైన 112 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి మానవ్ సుతార్ రాగా జురెల్ తన జోరును కొనసాగించాడు. మానవ్(18)ను ప్రబాత్ జయసూర్య పెవిలియన్ చేర్చగా, సిరాజ్‌తో కలిసి ధ్రువ్ రెండో సెషన్‌ను ముగించాడు. ఆఖరి సెషన్‌లో ధ్రువ్ 171 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకోగా, సిరాజ్(3) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. దూకుడుగా ఆడిన ధ్రువ్ వేగంగా పరుగులు రాబట్టి స్కోర్‌ను 500 ధాటించడంతో భారత్ తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. అనంతరం శ్రీలంక బ్యాటింగ్‌కు దిగగా 2 బంతులు పడగానే వర్షం అంతరాయం కలిగించింది. ఆ తర్వాత ఆట తిరిగి ప్రారంభం కాగా, శ్రీలంక 3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 8 పరుగులు చేసింది. లాహిరు ఉడారా(1) ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయగా, ప్రభాత్ జయసూర్య(2)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. వర్షం కారణంగా రెండో రోజు 56 ఓవర్ల ఆటనే సాధ్యమైంది.

వాణిజ్యం



# మరో 9దేశాలతో వాణిజ్య ఒప్పందాలకు చర్చలు!

## 75% ప్రపంచ వాణిజ్యంలో భారత్‌కు వాటా

### జపాన్‌లో కేంద్ర మంత్రి పియూష్ గోయల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ప్రపంచ వాణిజ్యంలో భారత్ తన భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తోందని మరో 8–9 దేశాల సమూహాలు, వ్యక్తిగత దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కోసం చర్చలు జరుపుతోందనికేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు.15 ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన ఆర్థిక వ్యవస్థలతో మార్కెట్ ప్రాప్యత లభిస్తుందని చెప్పారు.భారత్ గత నాలుగేళ్లలో 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందాలు కలిపి సుమారు 60 ట్రిలియన్ డాలర్ల జీడీపీ కలిగిన 38 అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలను కవర్ చేస్తున్నాయని వివరించారు. జపాన్, కొరియా, ఆసియాన్ ప్రాంతంతో గతంలో కుదిరిన వాణిజ్య ఒప్పందాలను కలుపుకుంటే మరో 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలకు భారత్ ప్రాధాన్య మార్కెట్ లభిస్తోందన్నారు.దీంతో ప్రస్తుతం భారత్ సుమారు 70 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలకు ప్రాధాన్య మార్కెట్ ప్రాప్యత కల్పించే ఒప్పందాలను కలిగి ఉందని గోయల్ చెప్పారు. కొత్తగా చర్చలు జరుగుతున్న ఒప్పందాలు పూర్తయితే ప్రపంచ వాణిజ్యంలో దాదాపు 75 శాతం భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పరిధిలోకి వస్తుందని తెలిపారు. జపాన్ పర్యటనలో భాగంగా భారత్, జపాన్ వ్యాపార ప్రతినిధులను ఉద్దేశించి గోయల్ మాట్లాడుతూ, భారత్‌కు భారీ దేశీయ మార్కెట్ ఉందని, అదే సమయంలో ప్రపంచానికి తన మార్కెట్లను తెరిచి ఉంచుతోందని అన్నారు. పీయూష్ గోయల్ 27 వరకు జపాన్‌లో పర్యటిస్తున్నారు. భారత్ నుంచి ఇప్పటివరకు వెళ్లిన అతిపెద్ద వ్యాపార ప్రతినిధి బృందానికి ఆయన నేతృత్వం వహిస్తున్నారు. టోక్యో, నాగోయా, ఒసాకా నగరాల్లో ఆయన పర్యటన కొనసాగనుంది.ఈ ప్రతినిధి బృందంలో 200 మందికి పైగా వ్యాపార ప్రతినిధులు పాల్గొంటున్నారు. తయారీ, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, ఉక్కు, ఆటోమొబైల్, ఆర్థిక సేవలు, ఆరోగ్య సంరక్షణ, స్టార్టప్‌లు తదితర రంగాలకు చెందిన ప్రతినిధులు ఇందులో ఉన్నారు.భారత్‌లో వచ్చే పదేళ్లలో జపాన్ నుంచి 10 ట్రిలియన్ యెన్‌ల పెట్టుబడులు వచ్చేలా ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గోయల్ తెలిపారు.2025–26 ఆర్థిక సంవత్సరంలో భారత్–జపాన్ ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 27.5 బిలియన్ డాలర్లుగా ఉందని, అయితే ఇరు దేశాల మధ్య ఉన్న వాణిజ్య సామర్థ్యంతో పోలిస్తే ఇది చాలా తక్కువేనని ఆయన పేర్కొన్నారు. జపాన్ నుంచి భారత్‌కు వచ్చిన సమీకృత పెట్టుబడులు 48 బిలియన్ డాలర్లను మించాయి. ప్రస్తుతం భారత్‌లోని వివిధ పారిశ్రామిక కేంద్రాల్లో 1,400కు పైగా జపాన్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.



# గోధుమ పిండి ఉత్పత్తుల ఎగుమతులపై నిషేధం ఎత్తివేత

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** గోధుమ పిండి, దానికి సంబంధించిన ఉత్పత్తుల ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సోమవారం తక్షణమే ఎత్తివేసింది. ఈ మేరకు గోధుమ పిండి ఎగుమతి విధానంలో సవరణలు చేసినట్లు కేంద్రం అధికారిక ప్రకటనలో వెల్లడించింది. గతంలో నిషేధిత కేటగిరీలో ఉన్న గోధుమ పిండి, సంబంధిత ఉత్పత్తులను ఇకపై స్వేచ్ఛా ఎగుమతి కేటగిరీలోకి మార్చినట్లు విదేశీ వాణిజ్య విధానాల డైరెక్టరేట్ జనరల్ నోటిఫికేషన్ జారీ చేసింది.

ఈ మార్పులు వెంటనే అమల్లోకి వస్తాయి. సవరించిన విధానం కింద మైదా, సేమోలినా రవ్వ/సూజీ, సంపూర్ణ గోధుమ పిండి హోల్‌మీల్/ఆట్టా, రిజల్టెంట్ ఆట్టా తదితర ఉత్పత్తులు ఎగుమతి చేసుకోవచ్చు. అయితే సాధారణ ఎగుమతి నిబంధనలు వర్తిస్తాయి. నాలుగేళ్ల తర్వాత పూర్తి స్థాయిలో అనుమతిదే శంలో గోధుమ, ఆట్టా ధరలు భారీగా పెరగడంతో కేంద్ర ప్రభుత్వం 2022 జూలై 12న గోధుమ ఎగుమతులపై నిషేధం విధించింది. రష్యాఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లలో గోధుమ ధరలు దాదాపు 40 శాతం పెరగడంతో భారత్ నుంచి ఎగుమతులు కూడా భారీగా పెరిగాయి. దీంతో దేశీయంగా గోధుమ, పిండి ధరలు పెరగకుండా ఎగుమతులపై ఆంక్షలు విధించారు.

# రూ.19,400 కోట్లతో జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భారీ విస్తరణ

**న్యూఢిల్లీ,ఆగస్టు 24:** దేశీయ విమానయాన రంగంలో ప్రయాణికుల సంఖ్య వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్ భారీ విస్తరణ ప్రణాళికలను చేపడుతోంది. న్యూఢిల్లీ, హైదరాబాద్ విమానాశ్రయాల విస్తరణ, ఆధునికీకరణ కోసం రాబోయే ఐదేళ్ల నుంచి ఏడేళ్లలో సుమారు రూ.19,400 కోట్లు పెట్టుబడి పెట్టాలని సంస్థ నిర్ణయించిందని సంస్థ ఫైనాన్స్, స్ట్రాటజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సౌరభ్ చావ్లా వెల్లడించారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా విమానాశ్రయాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు మౌలిక వసతులను ఆధునికీకరించేందుకు ఈ పెట్టుబడులు వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు.హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణకు సుమారు రూ.13,800 కోట్లు, న్యూఢిల్లీ విమానాశ్రయానికి రూ.5,600 కోట్లు కేటాయిస్తున్నట్లు చావ్లా చెప్పారు. ఆయా విమానాశ్రయ సంస్థలు రుణం, ఈక్విటీ కలయికతో ఈ పెట్టుబడులను సమకూర్చుకుంటాయని, ఇవి జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్ కంపెనీకి నేరుగా సంబంధించిన పెట్టుబడులు కావని వివరించారు.ప్రస్తుతం అమెరికా, చైనా తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా



భారత్ ఉంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం వచ్చే 14 ఏళ్లలో దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య ఆరు రెట్లు పెరిగి సుమారు 110 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. వాణిజ్య విమానాల సంఖ్య కూడా 2014లో ఉన్న 400 నుంచి 2040 నాటికి 2,350కి పైగా పెరుగుతుందని అంచనా. విస్తరణ పూర్తయిన తర్వాత హైదరాబాద్ విమానాశ్రయం ఏడాదికి సుమారు 8 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని చావ్లా తెలిపారు. జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ పరిధిలో ప్రస్తుతం భారత్‌లో ఆరు విమానాశ్రయాలు, ఫిలిప్పీన్స్‌లో ఒక విమానాశ్రయం ఉన్నాయి. గ్రీస్‌లో మరో విమానాశ్రయం నిర్మాణంలో ఉంది. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ, హైదరాబాద్‌లో చేపడుతున్న విస్తరణ సంస్థ ఆధునికీకరణ కార్యక్రమాలకు ఆరంభం మాత్రమే కావచ్చని చావ్లా పేర్కొన్నారు.



# రివ్వున ఎగసిన పసిడి, వెండి ధరలు!

## బంగారం రూ.880, వెండి రూ.5వేలు పెరుగుదల

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** దేశీయంగా బంగారం ధరలు సోమవారం స్వల్పంగా పెరిగాయి.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో బంగారం ధర 0.4 శాతం లాభపడి, 10 గ్రాములకు రూ.1.62 లక్షల స్థాయిలో ప్రారం భమైంది.మార్కెట్ గణాంకాల ప్రకారం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1. 62–1.64 లక్షల పరిధిలో కొనసాగుతోంది. దేశీయ మార్కెట్లో 24 క్యారెట్ల (99.9 శాతం స్వచ్ఛత) బంగారం గ్రాము ధర రూ.16,397గా, 22 క్యారెట్ల (91.6 శాతం స్వచ్ఛత) బంగారం గ్రాము ధర రూ.15,030గా ఉంది. 18 క్యారెట్ల (75%స్వచ్ఛత) బంగారం గ్రాము ధర రూ.12,293గా నమోదైంది.అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధరలు మూడు నెలలకు పైగా గరిష్ఠ స్థాయికి చేరాయి. బలహీనంగా ఉన్న అమెరికా డాలర్, కీలకమైన అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలపై మార్కెట్ దృష్టి, ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ కెవిన్ వార్ష్ ఈ వారం చేయనున్న ప్రసంగం వంటి అంశాలు పసిడి ధరలకు మద్దతునిస్తున్నాయి. సోమవారం అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ఔన్స్ ధర 4,649.08 డాలర్లకు చేరింది. దేశంలోని ముంబయిలో పదిగ్రాముల 24 కేరట్ల బంగారా రూ.1,63.397గాను, 22కేరట్లు రూ.1,50, 030 గాను, 18 కేరట్లు రూ.1,22,930గానున నడుస్తోంది. అదే హైదరాబాద్‌లో రూ.163. 970, 22 కేరట్లు రూ.1, 50,030, 18 కేరట్లు రూ.1,22,930గాను ఉన్నాయి.

# స్టాక్ మార్కెట్లకు గ్లోబల్ ఎఫెక్ట్!

## నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఆగస్టు 24:** బలహీనమైన అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో దేశీయ ఈక్విటీ సూచీలు సోమవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. దీంతో వరుసగా రెండు సెషన్ల లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 24,250 మార్క్ దిగువన ముగిసింది. పీఎస్‌యూ బ్యాంక్, మీడియా, బ్యాంకింగ్ షేర్లు నష్టపోగా మెటల్, రియల్టీ, ఐటీ షేర్లు లాభపడ్డాయి. సెన్సెక్స్ 171.72 పాయింట్లు నష్టపోయి 77,369.11 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచీ 32.95 పాయింట్లు తగ్గి 24,219.05 వద్ద ముగిసింది. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 0.82 శాతం, నిఫ్టీ 0.72 శాతం చొప్పున లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.01 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.17 శాతం క్షీణించాయి. బీఎస్ఈలో మొత్తం 2,041 షేర్లు లాభపడగా, 2,393 షేర్లు నష్టపోయాయి. మరో 254 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 0.93 శాతం తగ్గి 8,539.75 వద్ద ముగిసింది. పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లలో బ్యాంక్ ఆఫ్ బరోడా 2.55 శాతం, కెనరా బ్యాంక్ 2.29 శాతం, ఎస్‌బీఐ 1.20 శాతం, బ్యాంక్ ఆఫ్



ఇండియా 1.18 శాతం, ఇండియన్ బ్యాంక్ 1.17 శాతం, పంజాబ్ నేషనల్ బ్యాంక్ 1 శాతం చొప్పున నష్టపోయాయి. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ 0.90 శాతం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 0.39 శాతం, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 0.26 శాతం తగ్గాయి. హెరాన్బా ఇండస్ట్రీస్ షేరు 8.99 శాతం దూసుకెళ్లింది.అర్బన్ కంపెనీ 6.05 శాతం లాభపడింది.విశాల్ మెగా మార్ట్ 9.31 శాతం పెరిగింది.కెల్టన్ టెక్ సొల్యూషన్స్ 1.18 శాతం ఎగిసింది.మరోవైపు క్యాప్లిన్ పాయింట్ ల్యాబొరేటరీస్ 2.70 శాతం పడిపోయింది. టాటా పవర్ 0.76 శాతం తగ్గింది. సీగల్ ఇండియా 2.69 శాతం లాభపడింది. లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్అండ్‌టీ) 0.07 శాతం నష్టపోయింది.ఎల్అండ్‌టీకి సంబంధించి 'అల్ట్రామెగా' కేటగిరీ కింద వచ్చిన కాంట్రాక్ట్ విలువ రూ.15,000 కోట్లకు పైగా ఉన్నట్లు పేర్కొంది.డాలరుతో రూపాయి మారకం విలువలు 97.74వద్ద ముగిసింది.




# పదేళ్లలో 13 వేల రెట్లు పెరిగిన యుపిఐ లావాదేవీలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** దేశంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ యుపిఐ లావాదేవీలు గత పదేళ్లలో భారీగా పెరిగింది. పదేళ్లక్రితం 1.78 కోట్లుగా ఉన్న వార్షిక యూపీఐ లావాదేవీలు.. ప్రస్తుతం 24,162 కోట్లకు పైగా చేరుకున్నాయని కేంద్ర ఆర్థిక శాఖ సోమవారం వెల్లడించింది. దాదాపు 13 వేల రెట్లు పెరిగినట్లు తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2016 ఆగస్టు 25న యూపీఐని ప్రారంభించింది. అప్పటి నుంచి ఇది దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థకు వెన్నెముకగా మారడంతో పాటు ఆర్థిక సేవలను మరింత విస్తృత ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. యూపీఐ ద్వారా జరిగే లావాదేవీల విలువ కూడా గణనీయంగా పెరిగింది. పదేళ్ల క్రిందట రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న మొత్తం లావాదేవీల విలువ ప్రస్తుతం రూ.314 లక్షల కోట్లకు చేరుకుంది. దశాబ్ద కాలంలో 4,000 రెట్లకు పైగా పెరిగింది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో యూపీఐ కీలకంగా మారింది. వివిధ బ్యాంకులు, చెల్లింపు సంస్థల మధ్య అనుసంధానాన్ని కల్పిస్తూ తక్షణ చెల్లింపులకు అవకాశం కల్పిస్తోంది. వ్యక్తి నుంచి వ్యక్తికి (పి2పి), వ్యక్తి నుంచి వ్యాపారికి సులభంగా చెల్లింపులు చేసే వెసులుబాటు కల్పిస్తోంది. లావాదేవీల పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద రియల్‌టైమ్ పేమెంట్ వ్యవస్థగా యూపీఐని అంతర్జాతీయ ద్రవ్య నిధి గుర్తించింది. ఒక్క మే నెలలో తొలిసారిగా నెలవారీ లావాదేవీల సంఖ్య 2,300 కోట్ల మార్కును దాటింది. ఆ నెలలో 2,320 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. జూలైలో ఈ సంఖ్య మరో రికార్డును సృష్టించి 2,366 కోట్లకు చేరింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No.1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.